ఇది ఖచ్చితమైన అన్యాయమైన వ్యవహారమే. ఒకవేళ ఇందులో నిజం ఉంటే ఏ పార్టీ వారు అయినా ఇలాంటి వక్రమార్గంలో పయనించడం అనేది ముమ్మాటికీ చట్టాన్ని ఉల్లంఘించడమే కిందకు వస్తుంది.ఇప్పటికైనా వారుచేసిన తప్పు సరిదిద్దుకోకపోతే ఎప్పుడైనా, ఎప్పటికైనా వారు భారీ మూల్యం చెల్లించక తప్పదు.ఎందుకంటే చట్టందృష్టిలో అందరూసమానమే. చట్టంతో చెలగాటమనేది ప్రాణసంకటమైన విషయం. అలాంటి శక్తివంతమైన చట్టంతో ఆటలాడుకోవాలని చూస్తే మాత్రం ఎంతటి వారికైనా ఏదోఒక రోజు చుక్కెదురు తథ్యం. ఎందుకంటే కరెంటు తీగను పట్టుకుంటే ఎలా మన ప్రాణాలకు హాని కలుగుతుందో ఆవిధంగా చట్టంతో జగడాలకుపోతే మాత్రం ఏదోఒక రోజు ఎంతటి వారైనా మాడిమసికాకతప్పదు.చట్టాన్ని ధిక్కరించడం అంటే మన గొయ్యిని మనమే దోక్కోవడం వంటిది అనివారు గుర్తుంచుకోవాలి.ఏమైనాస్ఫూర్తిదాయక సేవాతత్ప రత మెండుగా ఉన్నజర్నలిస్టుల ఆస్తుల జోలికివెళ్లే హక్కు ఎవరికీ లేదు.

-బుగ్గన మధుసూదనరెడ్డి, నంద్యాలజిల్లా

### గ్రామాల అభివృద్ధే దేశాభివృద్ధి

తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న దాదాపు 35వేల మంది పారిశుధ్య కార్మికులను లేబర్ కాంట్రాక్టు పనులను సిబ్బంది నియామకం, పనిగంటలు, ఆరోగ్య సమస్యలు,వేతనాలు,వంటి అంశాలను ప్రభుత్వం దళిత సంక్షేమశాఖ, సామాజిక కార్యకర్తలు, విద్యావంతుల చేత అధ్యయనం చేయించాలి. గ్రామాల అభివృద్ధియే దేశ అభివృద్ధి. కనుక గ్రామంలో గ్రామ సర్పంచ్ సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# దేశ ప్రజల హృదయభాష హిందీ

**స్వాతంత్ర్య ఉద్యమంలో ఈ భాష కీలకపాత్ర పోషించింది. ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే భాషల జాబితాలో హిందీ భాష రెండోస్థానం దక్కించుకుంది. ఆధునికత వైపు వేగంగా దూసుకెళ్తున్న కొందరు భారతీయులు ఇంగ్లీషులో మాట్లాడుతున్నందుకు గర్వంగా భావించవచ్చు. కానీ నిజం ఏమిటంటే ప్రపంచంలోని అనేక దేశాల్లో హిందీకి గౌరవప్రదమైన హోదా లభించింది. ఇది మాత్రమే కాదు. మన అధికార భాష హిందీ వల్ల ప్రపంచస్థాయిలో ప్రతి భారతీయుడికి గౌరవం లభిస్తోంది. హిందీ ప్రపంచంలోని పురాతన, గొప్ప,సరళమైన భాషలలో ఒకటి.**

డా.కమలేకర్ నాగేశ్వరరావు

ఏ దేని దేశ సంస్కృతికి వాహకము ఆ దేశ భాషయే. భాష లేకుండా సంస్కృతి వెలుగులోకి రావడం అసంభవం. ఆ విధంగా భాషకు, సంస్కృతికి అవినాభావ సంబంధం ఉంటుంది. ప్రాచీన భారతదేశం బహుభాషా దేశం.ఇక్కడ విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు ఒక్కో ప్రాంతంలో ఒక్కో భాష మాట్లాడటం జరుగుతుంది. ఆయా ప్రాంతాల్లో మాట్లాడే భాషలను ప్రాంతీయ భాషలంటారు. వీటి ద్వారా కేవలం ఆ ప్రాంతంలోనే కార్యకలాపాలు జరపవచ్చు. ఆ ప్రాంతం దాటి ఇతర ప్రాంతాల్లో వ్యవహారాలు కొనసాగించాలంటే అందరికీ అర్థమయ్యే ఒక భాష అవసరం. నాటి నుండి నేటి వరకు ఆ అవసరం తీర్చుతున్న భాష హిందీ. స్వాతంత్ర్యం కోసం ఉద్యమం ఊపందుకున్నప్పుడల్లా హిందీ ప్రగతి రథం కూడా వేగంగా ముందుకు సాగింది. హిందీ జాతీయ చైతన్యానికి చిహ్నంగా మారింది. స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించిన నాయకులు గత 600-700 సంవత్సరాలుగా భారతదేశ ఐక్యతకు కారణం హిందీ అని గుర్తించారు. హిందీకి జాతీయ భాష హోదా కల్పించేందుకు అవిశ్రాంతంగా కృషి చేసిన జాతీయ నాయకులలో మహాత్మాగాంధీకి అత్యంత ప్రాధాన్యత ఉంది. హిందీని భారతదేశమంతటా వాడుక భాషగా మార్చడంలో దానిని అనుసంధాన భాషగా అభివృద్ధి చేయడంలో జాతీయ భాష హోదా కల్పించడంలో మహాత్మాగాంధీపాత్ర సాటిలేనిది. గాంధీజీ దక్షిణాఫ్రికాలో హిందీ ప్రాముఖ్యతను అంచనా వేశారు. దక్షిణాఫ్రికాలో బ్రిటిష్ వారి వర్ణవివక్ష విధానాలకు, దురాగతాలకు నిరసనగా గాంధీజీ సత్యాగ్రహ ఉద్యమాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. హిందీ, బెంగాలీ, తమిళం, తెలుగు మొదలైన భాషలు మాట్లాడే పిల్లలు నెటాల్ సత్యాగ్రహ ఆశ్రమంలో నివసించారు. వివిధ భాషల పిల్లలు ఆడుకుంటూ హిందీ మాట్లాడడం గాంధీజీ గమనించారు. దీని నుండి అతను హిందీ వివిధ భాషలవారి మధ్య కమ్యూనికేషన్ భాష అని గుర్తించాడు. ఆ పిల్లలకు హిందీ ద్వారా బోధించడం ప్రారంభించాడు. భారతదేశానికి తిరిగి వచ్చిన తరువాత గాంధీజీ దేశం మొత్తం పర్యటించారు. దేశ సమైక్యతలో హిందీ ప్రాధాన్యతను గుర్తించి, దేశవ్యాప్తంగా హిందీ భాషాభివృద్ధికి పాటుపడ్డారు. 1910లో గాంధీజీ ఇలా అన్నారు. 'భారతదేశం నిజంగా స్వతంత్ర దేశంగా మారాలంటే, ఎవరి విశ్వాసమేదైనా సరే హిందీని జాతీయ భాషగా స్వీకరించాల్సిందే'. 1916లో లక్నో కాంగ్రెస్ సమావేశంలో గాంధీజీ హిందీలో ప్రసంగిస్తూ స్పష్టంగా ఇలా ప్రకటించారు. 'స్వరాజ్య స్థాపన ఎంత ముఖ్యమో హిందీ ప్రచారం కూడా అంతే ముఖ్యం' అదే సెషన్‌లో డిసెంబరు 26న 'ఆర్యసమాజ్ పెవిలియన్'లో గాంధీజీ అధ్యక్షతన 'ఒక భాష ఒకే లిపి' అనే అంశంపై దేశం ప్రయోజనం, ఐక్యతను స్థాపించడం కోసం హిందీ భాష, దేవనాగరి ప్రచారం జరగాలని' ఏకగ్రీవ తీర్మానం చేశారు. తమిళం మాట్లాడే శ్రీరామస్వామి అయ్యర్, శ్రీ రంగస్వామి అయ్యర్ ఈ ప్రతిపాదనకు మద్దతుదారులుగా నిలిచారు. భారతదేశంలో అత్యధికంగా మాట్లాడే భాష, అర్థం చేసుకునే భాష హిందీ. దేశంలోని అన్ని రాష్ట్రాలను కలిపే సమర్థత కలిగిన భాష హిందీ. హిందీ ఒక ప్రాచీన భాష, స్వాతంత్రోద్యమ కాలం కంటే ముందు నుండే దేశ ప్రజలను ఐక్యతా భావంతో నింపిన భాష హిందీ. గొప్పసాహిత్యం కలిగినటువంటి భాష. ప్రేమ్‌చంద్, హజారీ ప్రసాద్ ద్వివేది, కాకా కాలేల్కర్, సేఠ్ గోవింద్ దాస్, బిహార్ రాజేంద్ర సింహ, మాఖన్‌లాల్ చతుర్వేది, మహాదేవి వర్మ, సుమిత్రానందన్, పంత్ సుభద్ర కుమారి చౌహాన్ లాంటి ఎందరో గొప్ప సాహితీకారులు, కవులను కలిగినటువంటి భాష హిందీ. అలాంటి హిందీని భారత్ అధికారిక భాషగా గుర్తించడంలో బిహార్ రాజేంద్ర సింహాగారి కృషి ఎనలేనిది. వారికృషి ఫలితమే సెప్టెంబర్ 14,1949న హిందీని అధికారిక భాషగా ప్రకటించడం జరిగింది. అంతేకాదు సెప్టెంబర్ 14 బిహార్ రాజేంద్ర సింహ పుట్టినరోజు కావడం కూడా మరో విశేషం. రాజ్యాంగంలోని ఆర్టికల్ 343(1)ప్రకారం దేశంలోని గుర్తించబడ్డ 22భాషల్లో




హిందీని అధికారిక భాషగా గౌరవించిన ఈరోజు హిందీభాష కోసం విశేషంగా కృషి చేసిన వ్యక్తులకు లేదా సంస్థలకు రాజ్ భాషా కీర్తి పురస్కార్ లేదా రాజ్ భాషా గౌరవ పురస్కార్ లాంటి అవార్డులను అందచేయడం జరుగుతుంది. అంతేకాదు పాఠశాల, కళాశాల స్థాయిలో వివిధ కార్యక్రమాలను నిర్వహించి ఘనంగా హిందీ దివస్ వేడుకలు జరుపుకుంటారు. ఇలా సెప్టెంబర్ 14న జాతీయ దినోత్సవం జరుపుకుంటే 1975లో నాగపూర్‌లో జనవరి 10వ తేదీన జరిగిన తొలి అంతర్జాతీయ హిందీ సమావేశానికి గుర్తుగా ప్రతి సంవత్సరం జనవరి 10వ తేదీన అంతర్జాతీయ హిందీ దినోత్సవం జరుపుకుంటారు. నేడు హిందీ ప్రపంచవ్యాప్తంగా వేగంగా మారుతోంది. ఈ ప్రపంచీకరణ యుగంలో హిందీ తన ఉపయోగాన్ని నిరూపించుకోవడంలో విజయం సాధించింది. హిందీ భారతదేశ ప్రజల హృదయ భాష మాత్రమే కాదు. అది ప్రపంచంలోని ప్రతి మూలలో కూడా కనిపిస్తుంది అనటంలో సందేహం లేదు.ఒకవైపు దక్షిణాఫ్రికా, ఫిజీ, మారిషస్, గయానా, ట్రినిడాడ్, సురినామ్, వంటి దేశాల్లోనూ, మరోవైపు అమెరికా, రష్యా, జపాన్,బ్రిటన్, జర్మనీ, ఇటలీ వంటి అన్ని ప్రధాన దేశాల్లోనూ హిందీ మూలాలు నిరంతరంగా సాగుతున్నాయి. కొరియా, చైనా, పోలాండ్ మొదలైనవి ఈ ప్రపంచీకరణ యుగంలో తమ మనుగడ సాగించడానికి హిందీపై ఆధారపడవలసి వస్తుంది. దీనికి ప్రత్యేకంగా స్పష్టమైన రుజువు అవసరం లేదు. నేడు ప్రపంచంలోని నలభైకి పైగా దేశాలలో 600కుపైగా విశ్వవిద్యాలయాలు, పాఠశాలల్లో హిందీ బోధించబడుతోంది. హిందీ విదేశాల్లో ఉన్న ఎన్ఆర్ఐలకు కమ్యూనికేషన్ భాష మాత్రమే కాదు, ఇతర వ్యక్తులకు కూడా ఆసక్తికరమైన భాషగా మారింది. దేశంలో హిందీ సర్వవ్యాప్తి తెలిసిందే. తూర్పు, పశ్చిమ, ఉత్తర లేదా దక్షిణ భారతీయులు తమ మాతృభాష మాట్లాడతారో లేదోఅనే తేడా లేకుండా, వారందరూ హిందీ భాషలోనే సంభాషిస్తారు. 'హిందీ అబ్ దేశ్‌కో జోడ్నే వాలీ భాషా హీ నహీ, దిలోంకో జోడ్నే వాలీ భాషా హై' (హిందీ ఇప్పుడు దేశాన్ని ఏకతాటిపై కలిపే భాష మాత్రమే కాదు. ఖండాలను దాటి హృదయాలను కలిపే భాష కూడా. భారతదేశంతోపాటు ప్రపంచదేశాల్లోని ఈ భాష నేర్చుకునేందుకు అధికంగా ఆసక్తి చూపుతున్నారు. హిందీ భాష లిపి దేవనాగరి లిపి. ఈ లిపి ప్రత్యేకత ఏమిటంటే ఏదైతే రాస్తారో, అదే చదువుతారు.అంటే ఇందులో నిశ్శబ్ద పదాలుండవు. ప్రస్తుత పరిస్థితు ల్లో ఉన్నత విద్యనభ్యసించాలనుకునేవారికి, విదేశాల్లో చదువు, ఉద్యోగానికై వెళ్లే వారికి సివిల్‌సర్వీసెస్ లాంటి ఉద్యోగాల సాధన లోనూ ఈ భాషపాత్ర అత్యంత కీలకం. మారుతున్న కాలానికి అనుగుణంగా హిందీకి ప్రాముఖ్యత పెరిగింది. పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా హిందీ మాట్లాడేవారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతుంది. స్వాతంత్ర్య ఉద్యమంలో ఈ భాష కీలక పాత్ర పోషించింది. ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే భాషల జాబితా లో హిందీ భాష రెండోస్థానం దక్కించుకుంది. ఆధునికత వైపు వేగంగా దూసుకెళ్తున్న కొందరు భారతీయులు ఇంగ్లీషులో మాట్లా డుతున్నందుకు గర్వంగా భావించవచ్చు. కానీ నిజం ఏమిటంటే ప్రపంచంలోని అనేక దేశాల్లో హిందీకి గౌరవప్రదమైన హోదా లభించింది. ఇది మాత్రమే కాదు. మనఅధికార భాష హిందీ వల్ల ప్రపంచస్థాయిలో ప్రతి భారతీయుడికి గౌరవం లభిస్తోంది. హిందీ ప్రపంచంలోని పురాతన, గొప్ప,సరళమైన భాషలలో ఒకటి. ఇది భారతదేశంలోనే కాకుండా ప్రపంచంలోని అన్ని దేశాలలోమాట్లాడబడుతుంది. 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో 54 శాతం హిందీ మాట్లాడేవారున్నారు. ఉత్తర మధ్య భారత ప్రాంత 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు హిందీని మొదటి భాషగా ఎంపిక చేసుకున్నారు. పంజాబ్, గోవా, మహారాష్ట్ర, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లోకూడా అత్యధికులు హిందీని రెండవ లేదా మూడో భాషగా ఎంచుకున్నారు.త్రిభాషా సూత్రం ప్రకారం పలు రాష్ట్రాల్లో ప్రత్యేకంగా దక్షిణాది రాష్ట్రాల్లో మాతృభాషలకున్న ప్రాధాన్యత హిందీకిలేదు. బ్యాంకులో తదితర కేంద్ర పాలన సంస్థల ఉద్యోగ ఉపాధి వ్యవహారాలలో హిందీ రాజభాషగా చెలామణి అవుతుంది. దక్షిణ భారతదేశంలో 73 శాతం హిందీ భాషా ప్రచారకులు, దక్షిణ భారత హిందీ ప్రచారసభలో చురుకుగా హిందీ నేర్పుతున్నారు. ఉత్తర భారత్ నుంచి దక్షిణాది వైపు అసంఖ్యాకంగా వలస వచ్చే కార్మికుల అవసరాలకు సంభాషణ సౌకర్యాలకు హిందీ భాషనే ఉపయోగిస్తున్నారు. ఈ విధంగా హిందీని జాతీయ అను సంధాన భాషగా చెప్పవచ్చు. భారత జాతి ఐక్యత దృష్ట్యా హిందీ భాష అవశ్యకతను గుర్తించి హిందీ భాషను మరింత సుసంపన్నం చేసేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా హిందీని పాఠశాల, కళాశాల,డిగ్రీ కళాశాల, విశ్వవిద్యాలయ స్థాయిలో ఖచ్చితంగా ఒక సబ్జెక్టుగాఉంచి భాషాభివృద్ధికి కృషిచేయాలి. ప్రభుత్వాలు భాషాబోధకులకు పదోన్నతులు కల్పించి ప్రమాణాలు పెంచే ప్రయత్నాలు చేస్తే పాఠశాల స్థాయిలోనే భాషావికాసానికి ప్రోత్సాహం కల్పించినట్లవుతుంది. ●

# చైనా వైఖరి మార్చుకోకపోతే ముప్పే!

కనుమ ఎల్లారెడ్డి

చైనా ఏం మాట్లాడుతుందో,ఎప్పుడు, ఎలా ప్రవర్తిస్తుందో అర్థం కాని విషయం. భారత్‌లో అంతర్భాగమైన అరుణాచల్‌ప్రదేశ్ మాదే అని వితండ వాదం చేస్తోంది. ఏకంగా స్టాండర్డ్ మ్యాప్‌ను విడుదల చేయడం ఆ దేశ పైత్యాన్ని చూపిస్తోంది. ఈ యేడాది ఏప్రిల్‌లో అరుణాచల్‌ప్రదేశ్‌లోని పదకొండు ప్రాంతాల పేర్లు మార్పు చేయాలనే చైనా చేసిన ప్రయత్నాలను భారత్ తిప్పి కొట్టింది. ఎన్నోసార్లు భారత్ ప్రాంతాలను తమవే అని చెప్పుకుంటున్న చైనాకు భారత్‌తో ఎలాగైనా ఘర్షణ పడాలానే ధోరణిలోనే ఉంది. శాంతి,సుస్థిరత అనేవి చైనా చెబుతున్నా అవి బూటకపు మాటలే. భారత్‌లోని ప్రతిదీ మాదే అనే మాట చైనా అహంకారాన్ని చూపిస్తోంది. ఒకసారి సిక్కిం మాదే, మరోసారి అరుణాచల్‌ప్రదేశ్ మాదే అని అంటోంది. అంతెందుకు మొత్తం భారత్ అంతా మాదే అంటే మేలు కదా! చైనా నాయకులకు భారత్ అంటే ఎందుకంతా అలుసో తెలియడం లేదు. ఆసియాలోనే కాక విశ్వవ్యాప్తంగా భారత్ ప్రతిభ వెలుగుతుండటం చైనా జీర్ణించుకోలేకపోతోంది. ఇటీవలే సాంకేతిక రంగంలో కూడా భారత్ అపూర్వ విజయం సాధించడం, చంద్రయాన్ ప్రయోగం సఫలం కావడం, అగ్ర దేశాల సరసన భారత్ చేరటం చైనాకు మంట కలిగిస్తున్నట్లు ఉంది. విశ్వంలోని ప్రతి దేశం భారత్‌కు చంద్రయాన్ విజయం పట్ల అభినందనలు వెల్లువెత్తుతుంటే చైనా, ఇంకా కొన్ని దేశాలు మౌనంగా ఉండటం దేనికి సంకేతం? జి20 దేశాధినేతలు భారత్‌కు రావడం, జి-20కి భారత్ నేతృత్వం వహించడం చైనాకు సరిపోవడం లేదు.అందుకే ఆ దేశ అధ్యక్షుడు జిన్‌పింగ్ హాజరు కాలేదు. జి-20 భారత్‌లో జరగడం దాదాపు దేశాధినేతలు, ప్రతినిధులు హాజరు కావడం భారత్ సహనశీలతను గుర్తించి, గౌరవించడం అపూర్వం. వారికి ఎప్పుడు ఏదేశ పర్యటనలోనూ కలగని ఆనందం కీర్తి భారత్ సందర్శనం ద్వారా లభించింది. సదస్సుకు హాజరు అయిన వారిని భారత్



ప్రధాని సాదరంగా ఆహ్వానించడం భారత్‌కే చెల్లింది. ఒకదేశ కూటమిలో ఉన్నప్పుడు కచ్చితంగా ఆ దేశ అధ్యక్షుడు హాజరు కావాలి. భారత్‌ను ఎలాగైనా ఇరుకున పెట్టాలనే యోచనతోనే చైనా ఉంది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో కూడా భారత్ శాశ్వత సభ్యత్వానికి చైనాయే మోకాలొడ్డుతుంది. ఆసియాలో మాదే అగ్రాధిపత్యం కావాలనే చైనా కాంక్ష. చైనాకు సరైన బుద్ధి, జ్ఞానం ఉంటే భారత్‌తో సరైన సంబంధాలు ఏర్పరుచుకునేది. జి-20 సదస్సుకు ముఖం చూపలేక జిన్‌పింగ్ మొహం చాటేశారు అనేది సత్యం లేకపోతే అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం మావే అనే ధైర్యం చైనాకు ఎక్కడ నుంచి వచ్చింది. అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం ఎప్పటి నుంచో భారత్‌లో అంతర్భాగాలు. అక్కడ భారత్ పరిపాలన ఉంది. రాష్ట్ర గవర్నర్లు ఉన్నారు. ఎన్నికలు రాజ్యాంగబద్ధంగా జరుగుతున్నాయి.పరిపాలనసవ్యంగా సాగుతున్న దశలో చైనా, అరుణాచల్‌ప్రదేశ్ మాదే అనడంఎంత దుర్మార్గం. సిక్కిం విషయంలో అలాగే అంటున్నప్పుడు భారత్ తీవ్ర అభ్యంతరం తెలిపింది. దానితో సిక్కిం విషయంలో చైనా వెనక్కి తగ్గింది. ఇప్పుడు మళ్లీ అరుణాచల్‌ప్రదేశ్ మాదే అని కొత్తపల్లవి ఎత్తుకుంది. ఇది చైనాకు మామూలే అని భారత విదేశీ మంత్రిత్వశాఖ వెల్లడించింది.వీటిపై భారత్ తీవ్ర అభ్యంతరం తెలిపితే మాత్రమే చైనా వెనుక్కు తగ్గుతుంది. ఒప్పందాలు చేసుకోవడం, నాయకులతో కరచాలనం చేసుకోవడం,ఒప్పందాలు విస్మరించడం చైనాకు వెన్నతో పెట్టిన విద్య. ఇప్పటికి పంచశీల ఒప్పందంపై చైనా ఉల్లంఘించిన భారత్‌ను నివ్వెరపరచింది. 1954లో చేసుకున్న ఒప్పందం నీరుగార్చింది. పంచశీల ఒప్పందం ఓచరిత్రత్మక ఒప్పందం అని 'హిందీ,చీని బాయి బాయి' అనే నినాదం ఉభయ దేశాలలోనే కాక ఆఫ్రికా, ఆసియా అంతా మార్మోగింది. అయితే పంచశీల ఒప్పందానికి 1962లో తీరని విఘాతం ఏర్పడింది. అప్పుడు చైనా అధ్యక్షుడుగా ఉన్న మావో సెటుంగ్ నాయకత్వంలో భారత్‌పై సైనికదాడి చేసింది. ఇలా చైనా దాడిచేయడం విశ్వాన్నే నివ్వెరపరచింది. ఏదిఏమైనా చైనా తన వైఖరి మార్చుకోక తప్పదు. సరైన నిర్ణయాలు తీసుకుంటే చైనాను అన్ని దేశాలు గౌరవిస్తాయి. ●

# విపత్తుల నిర్వహణ జాతీయ భావన

డా.ముట్నూరు ఉపేంద్ర శర్మ

ప్రపంచంలోనే పెద్ద లిఖిత రాజ్యాంగం మనది. ఇది భారత్ మౌలిక వ్యవస్థ స్వరూపాన్ని ఆవిష్కరించింది. కొన్ని విలువల పునాదుల మీద అది నిర్మితమైంది. ప్రతి భారత పౌరునికి సమధర్మాన్ని, సమన్యాయాన్ని అందించేలా రాజ్యాంగ రూపకర్తలు శ్రద్ధ తీసుకున్నారు. ఈ రోజు ఆలోచనలకు అనుగుణంగానే పౌరులకు ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో చేర్చారు. పౌరులకు కల్పించిన ఈ రోజు ప్రాథమిక హక్కులను తిరస్కరించే హక్కు ఏ ప్రభుత్వానికి లేదని రాజ్యాంగం విస్పష్టంగా చెప్పింది. ఈ హక్కులు, బాధ్యతల నిర్వహణ సమతూకంగా ఉండాలి. మహాత్మాగాంధీజీ అన్నట్టు హక్కు అంటేనే బాధ్యత. అందులో భాగమే ఈ జాతీయ విపత్తుల నిర్వహణ. ఈ మధ్యకాలంలో మనం చూస్తున్నాం. చాలా ప్రాంతాల్లో తుఫానులు, వరదలు, భూకంపాలు, అగ్నిపర్వత విస్ఫోటనం, అడవుల కార్చిచ్చు ఇటువంటి విపత్తులను ఎదుర్కోవడానికి ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందాలు పనిచేస్తాయి. వారికి తోడుగా స్వచ్ఛందంగా ప్రజల సహకారం కూడా ఉంటే అనతికాలంలో ఉపశమనం పొందవచ్చు. ఈ విపత్తులు ప్రకృతిపరంగా, మానవ తప్పిదాల వల్ల వస్తున్నాయి. మొన్న ఒడిశాలో బాలాసోర్ వద్ద జరిగిన ముక్కోణపు రైలు ప్రమాదం మానవ తప్పిదం వల్ల జరిగిన విపత్తు. ఇది చాలా దురదృష్టం. విపత్తు వల్ల ప్రధానంగా ఒకదేశ ఆర్థిక, సామాజిక వ్యవస్థ బాగా దెబ్బతింటుంది. అయితే ఒక సమగ్ర విపత్తు నిర్వహణ ద్వారా మాత్రమే వీటిని ఎదుర్కోవచ్చును. సాధారణంగా ఈ నిర్వహణలో మూడు అంశాలు ఉంటాయి. ఒకటి విపత్తు పూర్వ నిర్వహణ, విపత్తు స్పందన, విపత్తు తర్వాత నిర్వహణ, పూర్వ నిర్వహణలో విపత్తు సంభవించిన ప్రాంతాన్ని గుర్తించి, నిర్మూలన చర్యలను చేపట్టాలి. భవిష్యత్తులో అటువంటి సమస్య తలెత్తకుండా ఆలోచన చేయాలి. దీనివల్ల నష్టాన్ని నివారించవచ్చు. అంటే వర్షాకాలం వచ్చే ముందు పూడికలు తీయించడం కొండ చరియలు విరిగిపడకుండా మొక్కలు నాటడం వంటివి చేయాలి. ఇక విపత్తు సమయంలో నిర్వహించే కార్యక్రమాలన్నింటిని విపత్తు స్పందన అంటారు. ఈ సమయంలో



నష్టాన్ని నివారించడానికి ఎమర్జెన్సీ రెస్పాండ్ సిస్టం ఏర్పాటు తప్పనిసరి. స్వల్ప వ్యవధిలో ప్రజలందరికి హెచ్చరికలు జారీ చేసే వ్యవస్థ. సత్వర ఆరోగ్య సేవలు, ప్రమాదంలో చిక్కుకున్న వారిని గుర్తించి, రక్షించే సేవలన్నీ ఈ ఆర్ఎస్‌లో భాగమవుతాయి. విపత్తు అనంతర నిర్వహణ అంటే ఆపద సంభవించిన తర్వాత నిర్వహించే చర్యలన్నింటిని కలిపి విపత్తు అనంతర నిర్వహణ చర్య అంటారు. అత్యవసర సేవల పునరుద్ధరణ, కమ్యూనికేషన్ వ్యవస్థల పునర్వ్యవస్థీకరణ, పునరావాస సేవల కల్పన ఆరోగ్య సేవలు, తాగునీరు లాంటివి విపత్తు అనంతర నిర్వహణలో ముఖ్యాంశాలు. ఆపద రకం తీవ్రతను బట్టి ఈ చర్యలు కొన్ని వారాలు లేదా నెలలుపాటు కొనసాగుతాయి. 2005కి ముందు మనదేశంలో విపత్తు నిర్వహణ వ్యవస్థ అంటూ ఏదీ లేదు. 1994లో జపాన్‌లోని ఏకోహమో నగరంలో ఐక్యరాజ్యసమితి నిర్వహించిన సదస్సులో తొలిసారిగా విపత్తు సంసిద్ధతను చర్చించారు. ఇదే సదస్సులో 1991-2000 దశకాన్ని ఇంటర్నేషనల్ డికేడ్ ఫర్ నేచరల్ డిజస్టర్ రెడక్షన్‌గా గుర్తించారు. ఈ స్ఫూర్తితో భారత్ ఒక హైపవర్ కమిటీని ఏర్పాటు చేసింది. 10వ పంచవర్ష ప్రణాళికలో తొలిసారిగా విపత్తు నిర్వహణ అంశాన్ని చేర్చారు. 2005 డిసెంబరు 23న భారత ప్రభుత్వం జాతీయ విపత్తు నిర్వహణ చట్టం తీసుకొచ్చింది. తరువాత నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌ను న్యూఢిల్లీలో ఏర్పాటు చేశారు. విపత్తు నిర్వహణలో వివిధ శిక్షణ కార్యక్రమాలు రూపొందించడం పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాలను ప్రోత్సహించడం. విపత్తు నిర్వహణకు సంబంధం ఉన్న అన్ని అంశాల్లో మానవ వనరులను అభివృద్ధి చేసే ప్రణాళికలను రూపొందించి అమలు పర్చడం. జాతీయ స్థాయి విపత్తు ప్రణాళికలు రూపొందించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు సూచనలు ఇవ్వడం, సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించడం వారిని భాగస్వామ్యం చేయడం. పాఠశాల, కళాశాల,స్థాయిల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సాంకేతిక నిపుణులతో కలిసి విపత్తు నిర్మూలన, సంసిద్ధతలపై అవగాహన కల్పించడం చేయాలి. విపత్తులు లేదా ఆపదలు సంభవించినప్పుడు ప్రజలంతా ఏకమై కుల,మత, వర్ణ విబేధాలు లేకుండా సవయే పరమావధి అనే ఆలోచనలతో ప్రభుత్వానికి సహకారం అందిస్తూ ముందుకుపోవాలి. జాతీయ దేశభక్తి భావనతో విపత్తుల నుండి బయటపడాలి. ●

# మీడియా ట్రయల్స్ వల్ల గోప్యతకు భంగం

## మీడియా బ్రీఫింగ్‌పై హోంశాఖ గైడ్‌లైన్స్ రూపొందించాలి

## చీఫ్‌జస్టిస్ చంద్రచూడ్ ఆధ్వర్యంలోని బెంచ్ ఆదేశాలు

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 13:** కేసులలో మీడియా విచారణలకు సంబంధించి సుప్రీంకోర్టు తీవ్రంగాపరిగణించింది. దీనివల్లపక్షపాత రిపోర్టింగ్ వెలువడుతున్నదని, ఫలితంగా అటు బాధితుడు ఇటు నిందితుల గోప్యతకు భంగం వాటిల్లు తున్నదని సుప్రీంకోర్టు ధర్మాసనం హెచ్చరించింది. ఇందుకోసం హోం మంత్రిత్వశాఖ సరైన మార్గదర్శకాలు రూపొందించాలని, పోలీసులు మీడియా సమావేశాలు ఏసందర్భంలో చేయాలన్న అంశంపైస్పష్టమైన మార్గదర్శకాలుండాలని, ప్రత్యేకించి క్రిమినల్‌కేసుల్లో వ్యవహారశైలిపై స్పష్టత ఉండాలని సుప్రీం వివరించింది.




హోంశాఖ మూడునెలల్లోనే సమగ్ర నివేదికను రూపొందించాలని, ప్రతిరాష్ట్ర డిజిపిలు, జాతీయ మానవహక్కుల కమిషన్‌లు వారి అభిప్రాయాలను హోంశాఖకు నెలరోజుల్లోపు అందచేయాలని, ఈలోగా తదుపరి విచారణ జనవరిలో ఉంటుందని చీఫ్‌జస్టిస్ డివైచంద్రచూడ్‌తో కూడిన బెంచ్ ఆదేశాలుజారీ చేసింది. పోలీస్ సిబ్బందికి తగు అవగాహణ కూడా కల్పించాలని బెంచ్‌సూచించింది. న్యాయ వ్యవస్థలో విచారణలో ఉన్న కేసులకు మీడియా విచారణలు ప్రభావితం చేస్తాయని కేసు వివరాలను ఏ సమయంలో వెల్లడించాలన్నది కూడా ముందు పోలీస్‌శాఖ నిర్ణయించుకోవాలని బెంచ్ సూచించింది. ఇలాంటి సందర్భాల్లో అటు బాధితుడు, ఇటు నిందితుడి గోప్యతను కూడా కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. కేసు రుజువయ్యేంతవరకూ నిందితుడిని దోషిగా చూడలేమని అలాంటప్పుడే మీడియా ట్రయల్స్ తీరని చిక్కులు తెచ్చిపెడతాయన్నారు. ప్రాథమిక హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ ఉందని న్యాయవిచారణ చేయాల్సిన కేసుల్లో మీడియా విచారణలు అనర్థం కలిగిస్తా యని న్యాయ మూర్తులు అభి ప్రాయపడ్డారు. 2017లో దాకల యిన పిటిషన్‌ను విచారిస్తున్న సుప్రీంకోర్టు ప్రభుత్వం ఇందుకు సంబంధించి పోలీసులకు కచ్చితమైన నిబంధనలు రూపొందించి అందచేయాలన్నారు. అటు నిందితుడు, ఇటు బాధితుడు ఇద్దరికీ అన్యాయం జరగకుండా ఈ మీడియాట్రయల్స్ పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని సుప్రీం బెంచ్ సూచించింది. ముసాయిదా నివేదిక అందించేందుకు కోర్టు ఆరువారాల గడువు ఇచ్చింది. నిందితుడిపై విచారణ నిష్పక్షపాతంగాను, విచారణ స్వేచ్ఛగాను సాగేదిగా ఉండాలని, ప్రతి స్థాయిలోను ప్రతి నిందితుడు కూడా అమాయకుడుగానే చెప్పుకుంటారని, అయితే మీడియా రిపోర్టింగ్‌వల్ల కొన్ని సందర్భాల్లో నిందితుడు సరైనవాడు కాదన్న భావన కలిగే ప్రమాదం ఉందన్నారు. గత మార్చిలోనే ప్రధాన న్యాయమూర్తి జర్నలిస్టులు రిపోర్టింగ్‌లో ఖచ్చితత్వం, నిష్పాక్షికతను పాటించాలని, బాధ్యతా యుతమైన రిపోర్టింగ్ చేయాలని సూచించారు. ఎంపికచేసిన కొన్ని ప్రసంగాలు, తీర్పులను ఉటంకిస్తే కేసులో కక్షిదారులకు విఘాతం కలుగుతుందన్నారు. జడ్జిల నిర్ణయాలు కొన్ని సందర్భాల్లో సంక్లిష్టంగాను, సూక్ష్మస్థాయిలో ఉంటాయని, ఎంపికచేసిన కొటేషన్లను వెలికి తీయడం వల్ల న్యాయమూర్తి ఇచ్చే తీర్పుపై ప్రభావం కలిగిస్తుందని అన్నారు. కోర్టులు విచారణచేసి నిర్ణయించేలోపే మీడియా విచారణలు ఒక వ్యక్తిని దోషిగా మార్చే ప్రమాదం ఉందని చీఫ్‌జస్టిస్ అన్నారు.

ప్రతి వ్యక్తి లేదా నిందితుడికి ఖచ్చితమైన, నిష్పాక్షికమైన దర్యాప్తు కోరే ప్రాథమిక హక్కు ఉందని సుప్రీం బెంచ్ వ్యాఖ్యానించింది. ప్రభుత్వం తరపున కేసు విచారణలో పాల్గొన్న అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్యభాటి మాట్లాడుతూ ప్రభుత్వం ఇందుకు సంబంధించి కొన్ని మార్గదర్శకాలు రూపొందిస్తుందని, పోలీసులు మీడియాకు వివరాలిచ్చే సమయంలో కచ్చితత్వం ఉండేటట్లు ప్రభుత్వం కృషిచేస్తుందని చెప్పారు.

ఈ మీడియా విచారణలవల్ల బాధితుడు లేదా ఫిర్యాది దారుడి గోప్యతకు భంగం కలిగిస్తాయని బెంచ్ వ్యాఖ్యలు చేసింది. ఒకవేళ బాధితులు మైనర్ అయినా నిందితులు మైనర్ అయినా మరింత ఆందోళన కలిగించే వాతావరణం అలుముకుంటుందన్నారు. కేసు విచారణపూర్తి అయి తీర్పువెలువరించేంత వరకూ నిందితుడికి ఉన్న హక్కులను పరి రక్షించాల్సిన బాధ్యత న్యాయవ్యవస్థపై ఉందని సుప్రీం బెంచ్ హెచ్చరించింది.



# ఇండియా కూటమికి నేతృత్వం వహిస్తారా?

## మమతా బెనర్జీకి శ్రీలంక అధ్యక్షుడి ఆసక్తికర ప్రశ్న

**దుబాయి, సెప్టెంబరు 13:** విదేశీ పర్య టనలో ఉన్న బెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దుబాయి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమ్‌సింఘేను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇద్దరూ ఒకరినొకరు పలకరించుకుని పలు అంశాలపై కొద్దినిమిషాలపాటు చర్చలుజరిపారు. ఈసందర్భంగానే విక్రమ్‌సింఘే మమతా బెనర్జీని ఆసక్తికరమైన ప్రశ్న వేసారు. ప్రతిపక్ష కూటమి ఇండియాకు మీరు నాయకత్వం వహిస్తారా అని ప్రశ్నించడంతో మమతా కూడా ఎక్కడా తొణక్కుండా సమాధానం ఇచ్చారు. ఈ అంశం ప్రజలపై ఆధారపడి ఉంటుందని బెనర్జీ స్పందించారు. ప్రతిపక్షం కూడా ఇపుడు అధికారంలోకి వచ్చే సామర్థ్యంతో ఉందని ఆమె వెల్లడించారు. పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ 12 రోజులపాటు దుబాయి, స్పెయిన్ దేశాల్లో పర్యటనకు బయలుదేరారు. మ్యాడ్రిడ్‌కు వెళుతుండగానే ఆమె ఈలోపు దుబాయిలో ఆగారు. దుబాయి ఎయిర్‌పోర్టులోనే ఆమె శ్రీలంక అధ్యక్షుడిని కలిసారు. నవంబరులో కోల్‌కత్తాలోజరిగే ఇన్వెస్టర్ల బిజినెస్ సదస్సుకు రావాలని ఆహ్వానించారు. ఈసందర్భంగానే మమతా విక్రమ్‌సింఘేకు తాను సొంతంగా వేసిన పెయింటింగ్స్‌ను బహూకరించారు. నన్ను చూడగానే ఆయన దగ్గరికి వచ్చి సాదరంగా పలకరించారని మమతా గుర్తుచేసుకున్నారు. ఈసందర్భంగా అధ్యక్షుడువిక్రమ్‌సింగే కూడా మమతా బెనర్జీని శ్రీలంకకు రావాలని ఆహ్వానించారు.



# భూమిని పోలిన మరో గ్రహంపై జీవం ఉనికి

## కీలక ఆధారం గుర్తించామన్న నాసా

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** అంతరిక్షంలో భూమిని పోలిన గ్రహాలను, వాటిపై జీవం ఉనికికి సంబంధించిన పరిశోధనలు కీలకమైన విషయాన్ని గుర్తించినట్లు నాసా తాజాగా ప్రకటించింది. మన సౌర కుటుంబానికి ఆవల సుదూరంలో భూమిని పోలిన గ్రహాన్ని గుర్తించామని, దానిపై సముద్రం ఆనవాళ్లు కనిపించాయని చెప్పింది. భూమితో పోలిస్తే ఈ గ్రహం దాదాపు 8.6 రెట్లు పెద్దగా ఉంటుందని తెలిపింది. ఈ కొత్త గ్రహాన్ని నాసా శాస్త్రవేత్తలు కె2,18బిగా వ్యవహరిస్తున్నారు. ఇది భూమికి దాదాపు 120 కాంతి సంవత్సరాల దూరంలో, కె2, 18 అనే శీతల మరుగుజ్జు నక్షత్రం కక్ష్యలో తిరుగుతోందని వివరించారు. జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోప్ సాయంతోనే కె2, 18 బి గ్రహాన్ని గుర్తించినట్లు నాసా శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ గ్రహంపై మీథేన్, కార్బన్ డయాక్సైడ్ ఉనికిని గుర్తించినట్లు వివరించారు. ఇప్పటి వరకు జరిగిన పరిశోధనలు, మీథేన్, కార్బన్ డయాక్సైడ్ ఉనికి ఆధారంగా ఈ గ్రహం ఉపరితలం కింద మహా సముద్రం ఉండవచ్చని భావిస్తున్నట్లు తెలిపారు. అంతేకాదు, జీవం ఉన్న చోట మాత్రమే ఉత్పన్నమయ్యే డిమెథైల్ సల్ఫైడ్ ఆనవాళ్లను కూడా ఈ గ్రహంపై గుర్తించినట్లు నాసా శాస్త్రవేత్తలు తెలిపారు.

# కోటాలో మరో విద్యార్థి ఆత్మహత్య!

**జైపూర్, సెప్టెంబరు 13:** రాజస్థాన్‌లోని కోటాలో విద్యార్థుల ఆత్మహత్యలకు తెరపడడంలేదు. తాజాగా మరో విద్యార్థిని ఉసురు తీసుకుంది. దీంతో ఈ ఏడాది ఇప్పటివరకు ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థుల సంఖ్య 25కు పెరిగింది. నీట్ కోసం శిక్షణ తీసుకుంటున్న 16 ఏళ్ల బాలిక తాజాగా ఉరివేసుకుంది. రాంచీకి చెందిన బాధిత విద్యార్థిని నగరంలోని బ్లేజ్ హాస్టల్‌లో ఉంటూ నీట్‌కు శిక్షణ పొందుతోంది. రాజస్థాన్ పోలీసులు చెబుతున్న దానిని బట్టి 2022లో 15 మంది, 2019లో 18 మంది, 2018లో 20 మంది, 2017లో ఏడుగురు, 2016లో 17 మంది, 2015లో 18 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు. అయితే కరోనా కారణంగా కోచింగ్ సెంటర్లు మూతపడడంతో 2020, 21, ఒక్క విద్యార్థి కూడా ఆత్మహత్య చేసుకోలేదు. జెఇఇ, నీట్‌కు శిక్షణ పొందుతున్న విద్యార్థులు ఒత్తిడి కారణంగానే ప్రాణాలు తీసుకుంటున్నట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. దీంతో హాస్టల్ రూములు, విద్యార్థులు ఉండే పేయింగ్ గెస్ట్ నివాసాల్లో సీలింగ్ ఫ్యాన్లను తొలగించాలని ఆదేశించారు. ఆత్మహత్యల నివారణకు విద్యార్థులకు మానసిక ఆలంబన, భద్రత కల్పించాలని కూడా కోటా జిల్లా కలెక్టర్‌ఓం ప్రకాశ్ బంకర్ ఆదేశించారు. కోటాలో విద్యార్థుల మరణాలు ఆపేందుకు ప్రతిపాదనలు సూచించాలని రాజస్థాన్ హైకోర్టు ప్రభుత్వాన్ని కోరింది. విద్యార్థుల మానసిక కౌన్సిలింగ్‌పై దృష్టి సారించాల్సిన ఆవశ్యకతను కోర్టు నొక్కి చెప్పింది. కోచింగ్ సెంటర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన రాజస్థాన్ కోచింగ్ ఇనిస్టిట్యూట్ బిల్లు 2023ని ప్రవేశపెట్టడాన్ని పరిశీలిస్తోంది.



# పార్లమెంటు సిబ్బందికి డ్రెస్ కోడ్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** లోక్‌సభ, రాజ్యసభ సిబ్బంది ఇకపై కొత్త యూనిఫాంలో కనిపించబోతున్నారు. ఈ నెల 18 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో సిబ్బంది కొత్త డ్రెస్‌కోడ్‌తో దర్శనమివ్వబోతున్నారు. చాంబర్ అటెండెంట్స్, అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది, డ్రైవర్లు, మార్షల్స్ సహా అందరూ సరికొత్త యూనిఫాం ధరించనున్నారు. సిబ్బంది దర్శించే యూనిఫాంకు 'ఇండియన్' టచ్ ఇచ్చేందుకు ప్రయత్నించినప్పటికీ ఇది కాషాయీకరణలో భాగమేనన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సిబ్బంది ధరించే నెహ్రూ జాకెట్, ఖాకీ ప్యాంట్లను నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ (నిఫ్ట్) రూపొందించింది. ఉద్యోగులు బంద్‌గాల సూట్‌కు బదులుగా ఎరుపు, నీలం రంగు కలగలిసిన మెజెంటా లేదంటే ముదురు గులాజీ రంగు నెహ్రూ జాకెట్ ధరిస్తారు. వారి చొక్కాలపై కమలం పువ్వును డిజైన్ చేశారు. ఇప్పుడిదే విమర్శలకు కారణమైంది. రెండు సభల్లోని మార్షల్స్ దుస్తులు కూడా మారాయి. వారు ఇకపై మణిపురి తలపాగాలను ధరిస్తారు. పార్లమెంట్ భవనంలోని సెక్యూరిటీ సిబ్బంది సఫారీ సూట్‌కు బదులుగా మిలటరీ దుస్తులను తలపించేలా కామోఫ్లేగ్ డ్రెస్ ధరిస్తారు. కాగా ఈ నెల 18 నుంచి 22 వరకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సమావేశాల ఎజెండా మాత్రం ప్రకటించకపోవడంపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ సమావేశాల్లోనే దేశం పేరును భారత్‌గా మార్చే ప్రతిపాదన తీసుకొస్తారని సమాచారం.

## జి20 సెక్రటేరియట్‌కు ప్రధాని ఆకస్మిక పర్యటన



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** ప్రధాని నరేంద్రమోడీ సుష్మాస్వరాజ్ భవన్‌లోని జి20 సెక్రటేరియట్‌లో ఆకస్మికంగా పర్యటించారు. ఆయనతో పాటు విదేశాంగమంత్రి ఎస్‌జైశంకర్ కూడా పాల్గొన్నారు. భారత్ నేతృత్వంలో జి20 సదస్సు విజయవంతంగా ముగిసింది. అందుకు జి20 సెక్రటేరియట్‌లో ఉన్న విదేశాంగ మంత్రిత్వశాఖలోని అధికారుల కృషి ఎంతో ఉంది. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీ సెక్రటేరియట్‌ను సందర్శించారు. విధులు నిర్వర్తిస్తున్న అధికారులను పలకరించారు. ఈ సదస్సును విజయవంతం చేసేందుకు శ్రమించిన అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా జి20 సదస్సుకు సంబంధించి తమ అనుభవాలను కూడా పంచుకున్నారు. అంతేకాకుండా అన్ని స్థాయిల్లోని సిబ్బందితో మోడీ సంభాషించారు. ఇదిలా ఉండగా జి20 సదస్సును విజయవంతం చేసేందుకు విదేశీ మంత్రిత్వశాఖ నుంచి 114 మంది అధికారులను ఇందులో చేర్చారు. ఈ బృందానికి షెర్పా అమితాబ్ కాంత్, ప్రధాన సమన్వయకర్త హర్ష్ ష్రింగ్లా మార్గదర్శకత్వం వహించారు. దాదాపు 200 గంటలపాటు నిరంతర చర్చలు, 300 ద్వైపాక్షిక సమావేశాలు దౌత్యవేత్తల బృందం నిర్వహించింది.

# మరో 75 లక్షల గ్యాస్ సిలిండర్లు ఉచిత పంపిణీ

## రూ.7210 కోట్లతో ఇ కోర్టు ప్రాజెక్టుకు కేంద్ర కేబినెట్ ఆమోదం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** జి20 శిఖరాగ్రసదస్సును విజయవంతంచేసినందుకుగాను యావత్‌దేశప్రజలతరపునప్రధానమంత్రి నరేంద్రమోడీకి అభినందనలు తెలుపుతూ చేసిన తీర్మానానికి బుధవారం జరిగిన కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. అంతేకాకుండా రూ.7210 కోట్లతో ఈ-కోర్టుప్రాజెక్టు-3, కొత్తగా 75 లక్షల ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ వంటి పలు నిర్ణయాలను కేబినెట్ ఆమోదించింది. కేంద్ర సమాచార మంత్రి అనురాగ్ ఠాకూర్ కేబినెట్ నిర్ణయాలను మీడియాకు తెలిపారు. 7210 కోట్లతో ఈకోర్ట్స్ మిషన్ మోడ్ ప్రాజెక్టుమూడో దశకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. న్యాయవ్యవస్థలో మరింత పారదర్శకత, కాగిత రహిత కార్యకలాపాలకోసం రూపొందించిన ఈకోర్టులను వచ్చే నాలుగేళ్లలో అమలుచేస్తామని పేర్కొంది. ఈ ఫైలింగ్, ఈపేమెంట్ వ్యవస్థకు ఉపయుక్తంగా ఉండే కోర్టు కాంప్లెక్స్‌ల్లో 4400 ఈ సర్వీసు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వీటితోపాటు 1650 కోట్లరూపాయలతో మరో 75 లక్షల గ్యాస్ సిలిండర్లను ఉచితంగా పంపిణీచేయాలని కేంద్ర మంత్రివర్గం నిర్ణయించింది. ఉజ్వల యోజనకు అదనంగా మూడేళ్లలో వీటిని పంపిణీచేస్తామని తెలిపింది,. ప్రధానిమోడీ అధ్యక్షతన బుధవార ంజరిగిన కేబినెట్ సమావేశుశంలో పలు నిర్ణయాలకు ఆమోదం తెలిపింది, జి20లో ఆఫ్రికన్ యూనియన్ చేరిక, గ్లోబల్ బయోఫ్యూయల్ అలయెన్స్ ఏర్పాటు వంటి ప్రధానిమోడీప్రతిపాదించిన అంశాలపై ఏకాభిప్రాయం తీసుకురావడం దేశం మొత్తానికి ఎంతో గర్వకారణమని కేబినెట్‌ప్రశంసించింది. ఇలా జి20 సమావేశాలను విజయవంతంగా నిర్వహించినందుకుగాను ప్రధానిని కేబినెట్ సభ్యులు మొత్తంగా అభినందనలతో ముంచెత్తారు. కాగా ధన్యవాదాలు తెలుపుతూ చేసిన తీర్మానాన్ని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ప్రతిపాదించగా కేబినెట్ ఏకగ్రీవంగా ఆమోదించింది. అలాగే సైప్రస్ కేంద్రంగా ఉన్న ఔషధ ఉత్పత్తి కంపెనీ బెరహ్యాండా భారత్‌కు చెందిన సువెన్ ఫార్మాలో 9589 కోట్ల పెట్టుబడులను పెట్టేందుకు ముందుకురావడంతో కేబినెట్ ఏకగ్రీవంగా ఆమోదించింది.




# ఆజమ్‌ఖాన్ ఆస్తులపై ఐటి దాడులు

**నోయిడా, సెప్టెంబరు 13:** సమాజ్‌వాదిపార్టీ నాయకులు మాజీ ఎంపి ఆజమ్‌ఖాన్‌కు సంబంధించిన 30 స్థిరాస్థులపై ఆదాయపు పన్నుశాఖ బుధవారం దాడులునిర్వహించింది. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌ప్రాంతాల్లో ఈ 30 ఆస్తులున్నట్లు ఐటిశాఖ గుర్తించింది. ఈ దాడులన్నీ కూడా ప్రత్యేకించి ఆజమ్‌ఖాన్ స్థాపించిన ఆల్‌జవహార్ ట్రస్టుకు సంబంధించినవే ఉన్నాయి. పాత లక్నో ప్రాంతంలోని విభిన్న ప్రాంతాల్లో ఏకకాలంలో ఐటిశాఖ అధికారులు ఈ సోదాలు నిర్వహించారు. మీరట్, రామ్‌పూర్, లక్నో, సహరాన్‌పూర్, ఘజియా బాద్‌లలో ఈ దాడులు నిర్వహించారు. ప్రత్యేకించి పన్ను ఎగవేతలకు సంబంధించి మాత్రమే ఈ ఆదాయపు పన్నుశాఖ ఈ సోదాలుచేపట్టింది. వీటితోపాటే పొరుగుననే ఉన్న మధ్యప్రదేశ్‌లోకూడా ఆజమ్‌ఖాన్‌కు ఉన్న ఆస్తులపైనా సోదాలు నిర్వహించింది. ఖాన్ కుటుంబం నిర్వహిస్తున్న కొన్ని ట్రస్టులపైనే ఐటిశాఖ దృష్టిపెట్టింది. రామ్‌పూర్‌సదర్ నియోజకవర్గం నుంచి ఆజమ్‌ఖాన్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. రాష్ట్ర అసెంబ్లీ సెక్రటేరియట్ అంతకుముందు ఖాన్‌పై అనర్హత వేటు వేసింది. విద్వేషప్రసంగాల కేసుకు సంబంధించి ఆజమ్‌ఖాన్‌కు మూడేళ్ల జైలుశిక్ష పడటంతో ఆయనపై అనర్హత వేటు వేసింది. రామ్‌పూర్‌లో నియమించిన అధికారులపై తీవ్రస్థాయి ఆరోపణలుచేయడంతో 2019 ఏప్రిల్‌లో ఆయనపై కేసులునమోదుచేసారు. ప్రధానిమోడీ, యుపిసిఎం యోగి ఆదిత్యనాథ్‌లపై ఎన్నికల సమయంలో విద్వేష ప్రసంగాలుచేసారు. 2019 ఎన్నికల్లో ఉద్రేకభరిత ప్రసంగాలు చేసినందుకు ఆయనపూఐ కేసులునమోదయ్యాయి. మిలక్ కోటావాలి ప్రాంతంలో చేసిన ప్రసంగాలపై కేసులు నమోదుచేసారు. అలాగే 2022 మేనెలలో అలహాబాద్‌హైకోర్టు ఆయనకు తాత్కాలిక బెయిల్ మంజూరుచేసింది. వక్ఫ్‌బోర్డు భూములను అక్రమంగా పొందారన్న అభియోగాలపైనే ఆయనకు బెయిల్ ఇచ్చింది. 1980 అసెంబ్లీఎన్నికల్లో జనతాపార్టీ ఎస్ టికెట్‌పై రామ్‌పూర్ స్థానం నుంచి ఎన్నికై తన రాజకీయ కెరీర్‌నుప్రారంభించారు. అఖిలేష్ యాదవ్, ములాయం సింగ్‌కేబినెట్‌లలో మంత్రిగా పనిచేసారు.



# మహిళలకు స్టాలిన్ ప్రభుత్వం గుడ్‌న్యూస్

**చెన్నై, సెప్టెంబరు 13:** తమిళనాడులో మహిళలకు స్టాలిన్ ప్రభుత్వం గుడ్‌న్యూస్ అందించింది. రాష్ట్రంలో ఇప్పటికే అమలవుతున్న పథకాలకు తోడు మహిళలకు ఊరటనిచ్చే మరో కీలక పథకాన్ని ప్రారంభించేందుకు స్టాలిన్ ప్రభుత్వం సిద్ధమైంది. డిఎంకె సిద్ధాంతమైన సామాజిక న్యాయాన్ని చేతల్లో అమలు చేస్తూ ఇంటికి దీపమైన మహిళలకు కనీస ఆదాయాన్ని ఇచ్చేందుకు ప్రభుత్వం కొత్త పథకాన్ని ప్రారంభించబోతోంది. అదీ పార్టీ వ్యవస్థాపకుడు అన్నాదురై జయంతి అయిన సెప్టెంబరు 15న ఈ పథకాన్ని ప్రారంభిస్తోంది. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి డిఎంకె వ్యవస్థాపకుడు సిఎన్ అన్నాదురై జయంతి రోజై సెప్టెంబరు 15న సిఎం ఎంకె స్టాలిన్ కలైంజర్ మగళిర్ ఉరిమై తొగై (మహిళల ప్రాథమిక ఆదాయం) పేరుతో ఓ పథకాన్ని ప్రారంభించబోతున్నారు. దీని ద్వారా రాష్ట్రంలో అర్హులైన 1.06 కోట్ల మంది మహిళలకు నెలకు వెయ్యి రూపాయలు లభించబోతున్నాయి. స్టయిఫండ్ రూపంలో చెల్లించేందుకు స్టాలిన్ సర్కార్ ఏర్పాట్లు చేస్తోంది. తమిళనాడు ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం ఈ పథకం పేదరికాన్ని నిర్మూలించడానికి, లింగ సమానత్వాన్ని పెంచడానికి ఓ సాధనం అవుతుందని భావిస్తున్నారు. కాంచీపురంలో జరిగిన ఈ ప్రయోగం డిఎంకెకు ఉన్న చారిత్రక నిబద్ధతను చెప్పడానికి ఓ సందర్భమన్నారు.

# వియత్నాం అపార్ట్‌మెంట్‌లో అగ్ని ప్రమాదం - 54 మంది సజీవ దహనం

**హనోయ్, సెప్టెంబరు 13:** వియత్నాంలో ఓ అపార్ట్‌మెంట్ భవనంలో అర్ధరాత్రి వేళ ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి 50 మందికిపైగా సజీవదహనమయ్యారు. డజన్లకొద్దీ గాయపడ్డారు. అత్యంత భయంకరమైన ఈ దుర్ఘటన వియత్నాం రాజధాని హనోయిలో చోటుచేసుకుంది. మంటల్లో కాలిపోతున్న బాధితుల ఆర్తనాదాలు, హాహాకారాలతో ఆ ప్రాంతం అట్టుడికిపోయింది. అర్ధరాత్రి వేళ కొంతమంది నిద్రలో ఉండగా మరి కొందరు విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో అగ్ని ప్రమాదం సంభవించింది. ఏం జరుగుతుందో తెలుసుకునేలోపే తొమ్మిదంతస్తుల భవనం మంటల్లో కాలిపోయింది. పదంతస్తుల భవనం పార్కింగ్ ఫ్లోర్‌లో మొదట మంటలు చెలరేగాయి. అక్కడ నుంచి పై నున్న 9 అంతస్తులకు ఇవి వ్యాపించాయి. రాత్రి సమయం కావడంతో ప్రతి ఒక్కరూ ఇళ్లలోనే ఉన్నారు. ఆ భవనంలో మొత్తం 45 కుటుంబాలకు చెందిన 150 మంది వరకు నివాసం ఉంటున్నారు. ఇరుకైన ప్రదేశంలో భవనం ఉండటం వల్ల సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడింది. మంటల్లో చిక్కుకున్న చాలా మంది బయటపడలేక సజీవదహనమయ్యారు. క్షతగాత్రులను ఆసుపత్రిలో చేర్పించగా ఇప్పటివరకు 54 మంది చనిపోయినట్లు అధికారిక న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది. వీరిలో కనీసం ముగ్గురు చిన్నారులు ఉన్నట్లు తెలిపాయి. ప్రమాదం రాత్రి సమయంలో జరగడం వల్ల ప్రాణనష్టం అధికంగా ఉంది. కాగా ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. తొలుత పార్కింగ్ ఫ్లోర్‌లో మంటలు వచ్చినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. బాధితుల హాహాకారాలతో ఆ ప్రాంతం భీతావహంగా మారింది. మొత్తం 74 మందిని రిస్క్యూ సిబ్బంది రక్షించారు. ప్రమాదస్థలికి సమీపంలో ఉన్న ఓ మహిళ మాట్లాడుతూ సాయం కోసం బాధితులు కేకలు వేశారు కానీ మేము ఎక్కువ మంది రక్షించలేకపోయాం అని ఆవేదన వ్యక్తం చేశారు. అపార్ట్‌మెంట్ ఇరుకైన స్థలంలో ఉందని, తప్పించుకోవడానికి బాధితులకు అవకాశం లేకపోయిందన్నారు. అపార్ట్‌మెంట్ భవనంలో చుట్టూ ఇనుపగ్రిల్స్ ఉన్న చిన్న చిన్న బాల్కనీలతో పాటు ఒకే ఒక నిష్క్రమణ ద్వారం ఉందని, కనీసం బయట ఎమర్జెన్సీ మెట్టు కూడా లేవని అధికారులు పేర్కొన్నారు.



# పిల్లలకు జంక్ ఫుడ్ పెట్టడంపై కేరళ హైకోర్టు కీలక వ్యాఖ్యలు

**తిరువనంతపురం, సెప్టెంబరు 13:** రోజురోజుకి సాంకేతికత కొత్తపుంతలు తొక్కుతోంది. ఓవైపు టెక్నాలజీ అభివృద్ధి అవుతున్నా, మరోవైపు మనుషుల్లో బద్ధకం కూడా పెరిగిపోతోంది. ముఖ్యంగా ఆన్‌లైన్ ద్వారా ఫుడ్ డెలివరి చేసే యాప్‌లు వచ్చాక చాలామంది ఆహార అలవాట్లలో మార్పులు వచ్చేశాయి. కొంతమందైతే వండుకోవడమే మానేశారు. అలాగే ఇంట్లో ఉండే పెద్దలే కాదు, చివరికి వారి పిల్లలకు కూడా బయట నుంచి తెప్పించిన ఫుడ్‌నే పెడుతున్నారు. అయితే బయటి ఫుడ్ తినడంపై తాజాగా కేరళ హైకోర్టు పలు కీలక వ్యాఖ్యలుచేసింది. ఇంట్లోని పెద్దలు తమ పిల్లలకు ఇంట్లోనే వండి పెట్టాలని సూచనలు చేసింది. స్విగ్గీ, జోమాటో లాంటి వాటి నుంచి ఆర్డర్ చేసే బదులుగా, తల్లి వండిన రుచికరమైన ఆహారాన్ని పిల్లలకు తినిపించాలని తెలిపింది. అలాగే పిల్లలకు స్వేచ్ఛను కూడా ఇవ్వాలంటూ వ్యాఖ్యానించింది. ఖాళీ సమయంలో క్రికెట్, ఫుట్‌బాల్, లేదా వారు ఇష్టపడే క్రీడలను ఆడనివ్వడం అని కోరింది. అలాగే వారు ఇంటికి వచ్చినప్పుడు ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసే ఫుడ్‌కు బదులుగా తల్లి వండిన ఆహారాన్ని పెట్టండని పేర్కొంది. అంతేకాకుండా భావితరాలదే భవిష్యత్తు అని కేరళ హైకోర్టు స్పష్టం చేసింది. పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే ఇంటి వంట తింటేనే బాగుంటుందని చెప్పింది. ఇక యువతరాన్ని ఆరోగ్యవంతంగా ఉంచాలా లేదా అన్న అంశాన్ని తల్లిదండ్రుల విజ్ఞతకే వదిలేస్తున్నామని చెప్పింది. ఇప్పుడు కేరళ న్యాయస్థానం చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో చర్చనీయాంశమవుతోంది. ఇదిలా ఉండగా, మరోవైపు కేరళ హైకోర్టు చేసిన వ్యాఖ్యలను ఆలోచించాల్సిన అవసరం ఉందని పలువురు చెబుతున్నారు. బయటి ఫుడ్ ఎంతవరకు మంచిదో తెలియదని చెబుతున్నారు.

# కేరళలో 'బంగ్లాదేశ్ వేరియంట్' కలవరం స్కూళ్లు, బ్యాంకుల మూసివేత

**తిరువనంతపురం, సెప్టెంబరు 13:** అత్యంత ప్రమాదకర నిఫా వైరస్ వెలుగు చూడడంతో కేరళ మరోసారి అప్రమత్తమైంది. ఇప్పటికే ఇద్దరు ప్రాణాలు కోల్పోవడంతో వైరస్ కట్టడి చర్యలకు ఉపక్రమించిన అధికారులు, 7 గ్రామాలకు కంటైన్మెంట్ జోన్లుగా ప్రకటించారు. ముందు జాగ్రత్తగా అక్కడి బ్యాంకులు, పాఠశాలలతో పాటు ఇతర విద్యాసంస్థలను మూసివేశారు. ప్రస్తుతం వెలుగు చూసిన నిఫా వైరస్ బంగ్లాదేశ్ వేరియంట్ అని రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. మరణాల రేటు అధికంగా ఉండే ఈ వైరస్ నిర్ధారణను వేగవంతంగా చేపట్టేందుకుగాను పుణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ నిపుణులు కేరళకు బయలుదేరారు. కోజికోడ్‌లోని మెడికల్ కాలేజీలో మొబైల్ క్యాంపును ఏర్పాటు చేసి పరీక్షలు చేయనున్నట్లు కేరళ ఆరోగ్య శాఖ వెల్లడించింది. వీరితోపాటు చెన్నైలోని ఐసిఎంఆర్ ఎపిడమిక్ బృందాలు కూడా అక్కడికి చేరకొని సర్వే నిర్వహిస్తాయని పేర్కొంది. రాష్ట్రంలో నిఫా కేసులు వెలుగు చూడడంపై ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వీనాజార్జ్ స్పందించారు. రాష్ట్రంలో ప్రస్తుతం బయటపడిన నిఫా కేసు బంగ్లాదేశ్ వేరియంట్ అని పేర్కొన్నారు. ఇది మనుషుల మధ్య వ్యాపించగలదని, వ్యాప్తి తక్కువగా ఉన్నప్పటికీ మరణాల రేటు అధికమని చెప్పారు. ఇప్పటి వరకు నాలుగు కేసులు వెలుగు చూడగా, అందులో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలో బాధితులకు సన్నిహితంగా మెలిగిన 130 మందిని గుర్తించి పరీక్షించినట్లు సమాచారం. మెదడును అత్యంత తీవ్రంగా దెబ్బతీసే నిఫా వైరస్‌ను 1999లో తొలిసారి గుర్తించారు. మలేసియా, సింగపూర్‌లోని పందుల పెంపకందారుల్లో ఈ ఇన్‌ఫెక్షన్‌ను కనుగొన్నారు. కేరళలో ఈ వైరస్ 2018లో తొలిసారి వెలుగు చూసింది. అప్పటి నుంచి ఇప్పటివరకు నాలుగు సార్లు వ్యాప్తిలోకి వచ్చింది. 23 మందికి వైరస్ నిర్ధారణ కాగా అందులో 21 మంది ప్రాణాలు కోల్పోయారంటే అదెంతో ప్రాణాంతకమో అర్థం చేసుకోవచ్చు. 2019, 2021ల్లోనూ ఇద్దరు బాధితులు మరణించారు. మరోవైపు నిఫా వైరస్‌కు ప్రత్యేకమైన టీకాలు, చికిత్స లేకపోవడం భయాలను మరింత పెంచుతున్నాయి. కొవిడ్‌తో పోలిస్తే నిఫా వైరస్ అత్యంత ప్రమాదకరమైంది.

# ఎర్రచందనం స్మగ్లర్ల ఆటకట్టు

## - ఏడుగురు స్మగ్లర్లు అరెస్టు - లారీ, రెండు కార్లు, 4 కోట్లు విలువైన ఎర్రచందనం స్వాధీనం

**రేణిగుంట, సెప్టెంబరు 13 ప్రభాతవార్త:** తిరుపతి ఎస్పీ పరమేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు గాజులమండ్యం పోలీసులు బుధవారం ఉదయం చాకచక్యంగా వలపన్ని ఏడుగురు ఎర్రచందనం స్మగ్లర్లను అదుపులోకి తీసుకుని దాదాపు 3,70,80,000 రూపాయలు విలువైన ఎర్రచందనం దుంగలు, చెక్కలతో సహా ఒక లారీ రెండు కార్లను స్వాధీనం చేసుకుని ఉన్నతాధికారుల మన్ననలను పొందుతున్నారు.



వివరాలు ఇలా... ఎస్పీ పరమేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ కులశేఖర్ పర్యవేక్షణలో రేణిగుంట డీఎస్పీ భవ్య కిషోర్ సూచనలతో రూరల్ సీఐ సుబ్బరాయుడు, గాజులమండ్యం ఎస్ఐ ధర్మారెడ్డి, తమ సిబ్బందితో కలసి పోలీస్‌స్టేషన్ పరిధిలోని యోగానంద కాలేజీ వద్ద వాహనాలు తనిఖీ చేస్తూ మాటు వేసి ఉన్నారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా కనిపించిన ఒక లారీని మరో రెండు కార్లను తనిఖీ చేశారు. వాటిలో ఆశ్చర్యం కలిగించే విధంగా దాదాపు 4 కోట్ల రూపాయల విలువ చేసే ఎర్రచందనం దుంగలు, చెక్కలు కనిపించాయి. తక్షణ వాహనాలను స్వాధీనం చేసుకుని, తరలిస్తున్న ఏడుగురు స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నారు. వీరిలో అన్నమయ్య జిల్లా సింగమల గిరిబాబు(గిరి), యజ్బం చంద్రశేఖర్(చంద్ర), పులి హారీష్, జ్యోతి శ్రీనివాసులు, జవాది తిరుమల, వైఎస్ఆర్ కడప జిల్లా కొవ్వూరు హరికృష్ణ, తిరుపతి జిల్లా రేణిగుంట వివేకానంద కాలనీకి చెందిన మద్దెల విశ్వనాథ్‌గా గుర్తించారు. పట్టుబడిన వారిలో సింగమల గిరిబాబుపై 7 కేసులు, యజ్బం చంద్రశేఖర్‌పై 15 కేసులు ఉండడంతో వీరిపై పోలీసులు పీడీ యాక్టు నమోదు చేసినట్లు తెలిపారు. అయినా వీరి ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టడానికి ప్రత్యేక నిఘా బృందాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో కూడా నిఘా కట్టుదిట్టం చేశామన్నారు. శేషాచల సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. కేసు ఛేదించడంలో ఉత్తమ ప్రతిభ కనబరచిన పోలీసులను ఎస్పీ పాత్రికేయ సమావేశంలో అభినందించడమే కాకుండా రివార్డులను ప్రకటించారు.

# కొత్తూరు తాడేపల్లి ఫారెస్ట్ అక్రమైనింగ్‌పై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు ఆగ్రహం

**విజయవాడ,సెప్టెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** కొత్తూరు తాడేపల్లి ఫారెస్ట్ అక్రమైనింగ్‌పై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.బుధవారం అక్రమ మైనింగ్‌పై నేషనల్ గ్రీన్ ట్రబ్యునల్ వాదనలు జరిగాయి. గతంలో అక్రమ మైనింగ్ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో మాజీ సైనిక ఉద్యోగి పిల్లి సురేంద్ర ఫిర్యాదు చేసారు.న్యాయవాది పాలేటి మహేశ్వరరావు ఆన్‌లైన్‌లో వాదనలు వినిపించారు.జాయంట్ కమిటీ బృందం పరిశీలన సమయంలో నడక మార్గంలో గోతులు తవ్వి భీభత్సవం సృష్టించారని ఆధారాలతో సహా గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు దృష్టికి న్యాయవాది తెచ్చారు.120 ఎకరాల్లో అక్రమ మైనింగ్ జరిగినట్లు,వ్యక్తుల వివరాలు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌కు న్యాయవాది అందజేసారు.అక్రమ మైనింగ్ చేసిన వ్యక్తులపై వివరాలు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ న్యాయవాది అందజేసారు.

అక్రమ మైనింగ్ చేసిన వ్యక్తులపై సహకరించిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎన్జీటీ ఆదేశాలు జారీ చేసింది. కేసు త్వరితగతిన విచారణ చేపట్టాలంటూ కేసును చెన్నయి బెంచ్‌కు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు బదిలీ చేసింది.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

# బాలయ్యను విమర్శించే స్థాయి మీకు ఎక్కడిది?

## వైఎస్సార్సీపై మండిపడ్డ టిడిపి నాయకులు

**హిందూపురం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త** ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను విమర్శించే స్థాయి వైసిపి నాయకులకు లేదని తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురంలో స్థానిక ఎమ్మెల్యే నివాసం వద్ద టిడిపి నాయకులు ప్రెస్‌మీట్ ఏర్పాటు చేశారు. వాల్మీకి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మినారాయణ, మున్సిపల్‌మాజీచైర్మన్ జెవి అనిల్‌కుమార్, మున్సిపల్‌కౌన్సిలర్ విపక్షనేత డిఇ రమేష్, రాష్ట్ర కార్యదర్శులు రామాంజనమ్మ, పరిమళ, దేమకేతేపల్లి అంజినప్ప, కొల్లకుంట అంజినప్ప, తదితరులు మాట్లాడారు. అంబికా మాట్లాడుతూ బాలకృష్ణపై మాజీ మంత్రి కొడాలి నాని విమర్శలకు ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. మా బాలయ్య ఏ విగ్గు పెట్టుకుంటే నీకేంటి, ఆయన కాలిగోటికి కూడా నీవు సరిపోవు, అందరి బొచ్చులు పీకే పనైనా నీవు చేసేది లుచ్ఛా నా కొడకా టిడిపి అధికారంలోకి రాగానే నడిరోడ్డులో నిన్ను బట్టలు ఊడదీసి తన్నుకుంటూ ఊరేగిస్తామని హెచ్చరించారు. ఇటీవలే రాజకీయాలకు వచ్చిన వైసిపి ఇన్‌చార్జ్ దీపికకు హిందూపురం గురించి ఏమి తెలుసని ప్రశ్నించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, ఆమె భర్త అసాంఘిక కార్య కలాపాలకు పాల్పడిన చరిత్ర ప్రజలందరికి తెలుసని తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. కొన్ని రోజుల క్రితం మీ పార్టీ నాయకులే పోలీసు కేసులు ఏమి చేశారని ప్రశ్నించారు. వైసిపి నాయకులంతా పేటిఎం బ్యాచ్ అని ఎద్దేవా చేశారు. హిందూ పురాన్ని దోచుకోవడానికి వైసిపి నేతలు ప్రయత్నిస్తున్నారన్నారు. అక్రమ ఇసుక తరలింపులో వైసిపికి చెందిన నాయకుల మధ్య జరిగిన గొడవ ఆ పార్టీ అంటే ఒక ఉదాహరణ అన్నారు. ఎమ్మెల్యే బాలయ్య హిందూపురానికి ఎంతో చేశారన్నారు. ప్రభుత్వాసుపత్రిలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు, పట్టణానికి గొల్లపల్లి ప్రాజెక్ట్ ద్వారా తాగునీటి సరఫరా, సొంత ఖర్చుతో కరోనా సమయంలో లక్షల రూపాయలతో మెడికల్ కిట్లను అందించారన్నారు. మీ వైసిపి ప్రభుత్వం హిందూపురానికి ఏమి ఇచ్చిందని, ఎంత నిధులు తెస్తుందని ప్రశ్నించారు. లక్షల కోట్ల అవినీతిలో కూరుకపోయిన సిఎం జగన్ ఇప్పుడు తమ నేత చంద్రబాబును అక్రమంగా కేసులో ఇరికించారని గ్రహణం వీడిన చంద్రుడిలా త్వరలోనే జైలు నుండి బయటకు వస్తాడన్నారు. ఎన్నికలు రాగానే మీ ప్రభుత్వం పతనం తప్పదన్నారు. సమావేశంలో రాము, నాగరాజు, అమర్‌నాథ్, బాచి, నెట్టప్ప, రాఘవేంద్ర, హిదయతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో కార్యకలాపాలను ప్రారంభించనున్న ఇన్ఫోసిస్



ఇన్ఫోసిస్ అధికారులతో వైఎస్సార్సీ రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి- ఐటీ మంత్రి అమర్నాథ్

**విశాఖపట్నం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త** ఐటి దిగ్గజ సంస్థ ఇన్ఫోసిస్ అతి త్వరలోనే విశాఖ లో తన కార్యకాలపాలను ప్రారంభించనుంది. ఈ కంపెనీకి సంబంధించిన అధికారులు బుధవారం విశాఖ నగరానికి చేరుకున్నారు. ఐ.టి.సెజ్ హిల్ నెంబర్ 2లో మూడు అంతస్తుల భవనంలో ఏర్పాటు చేయనున్న ఇన్ఫోసిస్ కార్యాలయ ప్రాగణాన్ని వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ సుబ్బారెడ్డి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ బుధవారం పరిశీలించారు వీరితోపాటు ఇన్ఫోసిస్ కంపెనీకి చెందిన మౌలిక సదుపాయాల విభాగం వైస్ ప్రెసిడెంట్ గ్లోబల్ హెడ్ నీలాద్రి ప్రసాద్, మిశ్రా, మౌలిక సదుపాయాల అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ పునీత్ దేశాయ్ మౌలిక సదుపాయాల రీజనల్ హెడ్ కులకర్ణి, జయచంద్రన్ వెంకటేశ్, తదితరులు కార్యాలయం భవన పరిశీలనలో పాల్గొన్నారు. సుమారు 65నుంచి 70వేల ఎస్ ఎఫ్ టి కలిగిన ఈ భవనంలో కార్యకలాపాలు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. ఇన్ఫోసిస్ కంపెనీ కార్యకలాపాలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని వై.వి.సుబ్బారెడ్డి ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ హామీ ఇచ్చారు.

# చిరుధాన్యాలు ఆరోగ్యదాయకం

## - ఎఆర్ఎస్ ప్రిన్సిపాల్ సైంటిస్టు సివి.చంద్రమోహన్‌రెడ్డి - చిరుధాన్యాల వంటపై ఎఎఫ్ ఎకాలజీ శిక్షణ

**అనంతపురం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త బ్యూరో** చిరుధాన్యాలను ఆహారంలో తీసుకోవడం వలన ఎన్నో ఆరోగ్యప్రయోగాలున్నాయని ఎఆర్ఎస్ రేకులకుంట ప్రిన్సిపాల్ సైంటిస్టు సివి.చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. ఎఎఫ్ ఎకాలజీ ఆధ్వర్యంలో బుధవారం రోజు ఆత్మకూరు మండలంలోని ఒడ్డుపల్లి గ్రామంలో చిరుధాన్యాల వంటకం, వాడకంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యామ్నాయ జీవనోపాధుల కోఆర్డినేటర్ రిజ్వాన ఆధ్వర్యంలోజరిగిన ఈ కార్యక్రమంలో గ్రామీణ ప్రాంతాల్లో హోటళ్లు నిర్వహిస్తున్న మహిళలు, సస్యమిత్ర గ్రూపు సభ్యులకు చిరుధాన్యాలతో వంటకాలు చేయడంపై అవగాహన, శిక్షణనిచ్చారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి చంద్రమోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చిరుధాన్యాల వాడకం ఆవశ్యకతను ఆయన వారికి తెలియజేశారు. చిరుధాన్యం అవసరాన్ని ప్రపంచం గుర్తించిందని చెప్పారు. అందుకే ఈ ఏడాది అంతర్జాతీయ



చిరుధాన్యాల దినోత్సవంగా నిర్ణయించారని తెలిపారు. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పంట సాగును ప్రోత్సహిస్తునానయన్నారు. ఈ కార్యక్రమంలో సస్యమిత్ర గ్రూపు సభ్యులు, ఎఎఫ్ ఎకాలజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి దక్షిణ మధ్య రైల్వేలో త్రిప్లింగ్ రైలు మార్గం పనులు

## - తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే రైళ్ల నిర్వహణకు అంతరాయం - పలు రైళ్ల రద్దు.. మరికొన్ని దారి మళ్లింపు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని ఖాజీపేట-బల్హార్షాల మధ్య చేపట్టిన 3వ రైల్వే లైన్‌కు సంబంధించిన ఇంజినీరింగ్ పనులు జరుగుతున్నందున తెలుగు రాష్ట్రాల మీదుగా వివిధ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ నెల 14, 21 తేదీల్లో బెంగుళూరు-దానాపూర్- బెంగుళూరు నుంచి బయలు దేరవలసిన నెంబర్ 03260, 03247 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రద్దు చేశారు. అలాగే ఈ నెల 15, 22 తేదీల్లో దానాపూర్ నుంచి బెంగుళూరుకు బయలు దేరవలసిన నెంబర్ 03241 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను, ఈ నెల 16, 23 తేదీల్లో బెంగుళూరు నుంచి దానాపూర్‌కు బయల్దేరవలసిన నెంబర్ 03248 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 17, 24 తేదీల్లో బెంగుళూరు నుంచి దానాపూర్‌కు బయల్దేరవలసిన నెంబర్ 03242 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 18, 25 తేదీల్లో దానాపూర్ నుంచి బెంగుళూరుకు బయల్దేరవలసిన నెంబర్ 03251 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 19న, దానాపూర్ నుంచి బెంగుళూరుకు బయల్దేర వలసిన నెంబర్ 03259 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 20, 27 బెంగుళూరు నుంచి దానాపూర్‌కు బయల్దేరవలసిన నెంబర్ 03252 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 25న, బెంగుళూరు నుంచి దానాపూర్‌కు బయల్దేరవలసిన నెంబర్06509 ప్రత్యేక ఎక్స్ ప్రెస్‌ను, ఈ నెల 27న దానాపూర్ నుంచి బెంగుళూరుకు బయల్దేరవలసిన నెంబర్ 06510 ఎక్స్‌ప్రెస్‌ను, 20న, దానాపూర్ నుంచి బెంగుళూరుకు బయల్దేరవలసిన నెంబర్ 03245 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 22న, బెంగుళూరు నుంచి దానాపూర్‌కు బయల్దేరే నెంబర్ 03246బ ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను, ముజఫర్ పూర్ నుంచి యశ్వంతపూర్‌కు బయల్దేరవలసిన నెంబర్ 05271 ఎక్స్‌ప్రెస్‌ను, వాస్కోడిగామా నుంచి జసిధికి బయల్దేరవలసిన నెంబర్ 17321 ఎక్స్‌ప్రెస్‌ను, పట్లిపుత్ర నుంచి బెంగుళూరు బయల్దేరవలసిన నెంబర్ 22351 ఎక్స్‌ప్రెస్‌లను, ఈ నెల 25న, యశ్వంతపూర్ నుంచి ముజఫర్ పూర్‌కు బయల్దేరవలసిన నెంబర్ 05272 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను, జసిధి నుంచి వాస్కోడిగామాకు బయల్దేరవలసిన నెంబర్ 17322 ఎక్స్‌ప్రెస్‌ను, బెంగుళూరు నుంచి పుట్లిపుత్రకు బయల్దేరవలసిన నెంబర్ 22352 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రద్దు చేశారు. ఈ నెల 22 నుంచి 25 వరకు యశ్వంతపూర్ నుంచి హజరత్ నిజాముద్దీన్‌కు బయల్దేరవలసిన నెంబర్ 12649 కర్ణాటక సంపర్క్ క్రాంతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 18, 19, 21, 23, 24, 25 తేదీల్లో హజరత్ నిజాముద్దీన్ నుంచి యశ్వంతపూర్‌కు బయల్దేరవలసిన నెంబర్ 12650 కర్ణాటక సంపర్క్ క్రాంతి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ గుంతకల్లు, వాడి, కర్వండియ, మన్మాడ్, జాల్గాన్, భూసావల్, ఖండ్వా, ఇటార్సిల మీదుగా మళ్లించారు. ఈ నెల 21, 25 తేదీల్లో బెంగుళూరు- దానాపూర్- బెంగుళూరుల నుంచి బయల్దేరవలసిన నెంబర్ 12295/96 సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ధర్మవరం, వాడి, దోన్డ్, మన్మాడ్; ఇటార్సిల మీదుగా మళ్లించారు.

ఈ నెల 22న, మైసూర్ నుంచి దర్భాంగకు బయల్దేరవలసిన నెంబర్ 12578 సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను పెద్దపల్లి, ముద్ఖేడ్, పింపలకుట్టి, మజ్రిల మీదుగా, ఈ నెల 25న, యశ్వంతపూర్ నుంచి గోరఖ్ పూర్ కు బయల్దేరవలసిన నెంబర్ 12592 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలును సికింద్రాబాద్, ముద్ఖేడ్, పింపలకుట్టి, మజ్రిల మీదుగా మళ్లించారు.

# జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలో ఇక మట్టి రోడ్లు కనిపించవు

## జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** కోట్లాది రూపాయల నిధులు రప్పించి ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గాని ్న అభివృద్ధిలో అగ్రగామని చేస్తున్నామని, రానున్న రోజుల్లో పట్టణంలో మట్టిరోడ్డు అనేది లేకుండా అన్నీ సిమెంట్ రోడ్లుగా మార్చి వేస్తున్నామని ప్రభుత్వవిప్, టిటిడి ధర్మకర్త, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని 2వ సచివాలయం 5వ వార్డులో బుధవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని నివాశితుల సమస్యలు, ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకుని వాటి పరిష్కారాలకు సంబంధిత అధికారులకు సూచనలిచ్చారు. ప్రభుత్వ పథకాల పథకాల అమలు తేదీ క్యాలెండర్‌ను ప్రజలకు పంపిణీచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో రాష్ట్ర అగ్రభాగాన ఉన్నదన్నారు. రూ.15 లక్షలతో నిర్మించిన డ్రైనేజ్, రోడ్డు, రూ.8 లక్షలతో ఏర్పాటుచేసిన ట్రాన్స్ ఫార్మర్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం వైవై కాలనీలోని 250 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 5 సెంట్ల వంతున శాశ్వత ఇండ్ల పట్టాలను పంపిణీచేశారు. కార్యక్రమంలో కెడిసిసి మాజీచైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్ వట్టెం మనోహర్, ఎన్‌టిఆర్ జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు పెంటి శ్రీనివాసరావు, తదితరులు నాయకులు పాల్గొన్నారు. శ్రావణ మాసం సందర్భంగా పట్టణంలో వైఎస్ఆర్‌సిపి మహిళా విభాగం ఆధ్వర్యంలో శ్రీముత్యాలమ్మ తల్లికి బోణాలు సమర్పించారు. ప్రభుత్వవిప్ ఉదయభాను సతీమణి, విమలాభాను ఫౌండేషన్ అధ్యక్షురాలు విమలాభాను ఆధ్వర్యంలో మహిళలు పెద్ద సంఖ్యలో ఈకార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి బోణాలు, మొక్కులు చెల్లించుకున్నారు ఆకలితో



నూరు కెవి ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను.

బాధపడుతున్న నిరుపేదల కడుపు నింపేందుకే రాజన్న ఉచిత భోజన కార్యక్రమాన్ని ప్రారంభించామని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. బుధవారం 43వ రోజు ఉచిత భోజనాలకు ఆయన ప్రారంభించి స్వయంగా వడ్డించారు. అనంతరం పేదలతో కలిసి భోజనం చేశారు.

కాగా పట్టణంలోని తొర్రగుంటపాలెం నకు చెందిన పున్నావళి భవ్యశ్రీ పుట్టుకతోనే చెవుడు ఉండటంతో కాంక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ చేయించేందుకు స్తోమత లేక సాయం కొరటంతో ఉదయభాను స్పందించి సిఎం జగన్మోహనరెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి రూ.4.85 లక్షలు ముందస్తు వైద్యఖర్చులకు ఎల్‌ఓసి మంజూరు చేయించారు. బాలికకు చేసిన శస్త్రచికిత్స విజయవంతం కాగా తలిదండ్రులు సంతోషం వ్యక్తంచేస్తూ సిఎం జగన్మోహనరెడ్డితో పాటు, విప్ ఉదయభానుకు కృతజ్ఞతలు తెలిపారు.

# రాఘవేంద్రస్వామి సన్నిధిలో బ్రిటన్ ప్రధాని తల్లిదండ్రులు

**మంత్రాలయం,సెప్టెంబర్ 13,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై బ్రిటన్ ప్రధానమంత్రి రిషిసునక్ తల్లిదండ్రులు యశ్వీర్ సునక్,ఉషా సునక్‌లు ఇన్ఫోసిస్ ఛైర్మెన్ సుధానారాయణమూర్తితో పాటు బుధవారం మంత్రాలయం విచ్చేశారు.వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు.శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు.అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నార వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో,ఫల,పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.వీరివెంట మేనేజర్ ఎస్‌కెశ్రీనివాసరావు, వెంకటేష్‌జోషి,అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి తదితరులు ఉన్నారు.



# వైఎస్సార్సీ గూటికి మేయర్ స్రవంతి?

## - ప్రభుత్వ సలహాదారు సజ్జల సమక్షంలో పార్టీలో చేరినట్లు ప్రచారం

**నెల్లూరు సిటీ, సెప్టెంబరు 13,ప్రభాతవార్త** నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ స్రవంతి జయవర్ధన్ తిరిగి వైసీపీలోకి వెళ్లినట్లు తెలుస్తోంది.. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అండతో రూరల్ నియోజకవర్గం 12వ డివిజన్‌లో వైసీపీ కార్పొరేటర్‌గా గెలుపొంది మేయర్ పదవిని పొందారు. రెండున్నరేళ్లు నగర మేయర్ హోదాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలో పాల్గొన్నారు. కేవలం రూరల్ నియోజకవర్గంలోనే నిరంతరం పర్యటిస్తూ ఒకనొక సమయంలో సిటీ నియోజకవర్గ కార్పొరేటర్లు, ప్రజలు, మేయర్ కేవలం రూరల్‌కే పరిమితమయ్యారనే విమర్శలు ఎదుర్కొన్నారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తనకు మంత్రి పదవి రాలేదని తీవ్ర ఆందోళన చెందిన సమయంలోనూ మేయర్ స్రవంతి ఓదార్చారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీదర్‌రెడ్డి అనూహ్యంగా వైసీపీని వీడి టీడీపీలో చేరటంతో తనకు రాజకీయ జీవితం ఇచ్చిన శ్రీధరన్న వెంటే తాను నడుస్తానని మేయర్ స్రవంతి ప్రకటించారు. ఈ సమయంలోనే కౌన్సిల్ సమావేశం నిర్వహించడం సమావేశంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటం తొలగించారని వివాదంలో మేయర్ స్రవంతికి కొందరు కార్పొరేటర్లకి మధ్య వివాదం తలెత్తింది. ఈ వివాదం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ వివాదంలో తనను కౌన్సిల్ సమావేశ మందిరంలో అవమానించారని కులం పేరుతో దూషించారని మేయర్ స్రవంతి జయవర్ధన్ పలువురు కార్పొరేటర్లపై పోలీసు స్టేషన్లో కేసు సైతం పెట్టారు. ముఖ్యంగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీదర్‌రెడ్డి పట్ల పూర్తి స్థాయిలో వ్యతిరేకత చూపిన కార్పొరేటర్ వైఎస్సార్‌సీపీ నెల్లూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు మొయిళ్ళా గౌరికి మేయర్ స్రవంతికి మధ్య తీవ్ర వివాదం చెలరేగింది. తనను అవమానించిన కార్పొరేటర్లపై న్యాయస్థానంలో పోరాటం చేస్తానని మేయర్ స్రవంతి ప్రకటించారు.

# జగన్ పాలనకు అంతిమ ఘడియలు: ఎమ్మెల్యే గంటాశ్రీనివాసరావు

**జగదాంబ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త** తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్ర నారాచంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మాజీ మంత్రి విశాఖ ఉత్తర నియోజకవరగం శాసనసభ్యులు గంటాశ్రీనివాసరావు ఎంవిపి కాలనలో గల ఆయన నివాసం వద్ద బుధవారం రిలే నిరాహారదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా గంటాశ్రీనివాసరావు మాట్లాడుతూ నీతికి, నిజాయితీకి మారుపేరుగా ముఖ్యమంత్రి హోదాలో 14 ఏళ్ళు ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించిన చంద్రబాబునాయుడు పై తప్పుడు కేసులు బనాయించి అరెస్ఫుఏయడం జగన్మోహనరెడ్డి అధికార దుర్వినియోగానిక , పైశాచకత్వానికి పరాకాష్ట అని విమర్శించరు. 40 ఏళ్ళ సుదీర్ఘరాజకీయ చరిత్ర కలిగిన ఒక గొప్ప దార్శనీకుడని అక్రమంగా అరెస్టుచేయడాన్ని ఒక్క ఆంధ్రరాష్ట్రమే కాకుండా యావత్ భారతదేశం ముక్తకంఠంతో ఖండిసో ఒదని తెలిపారు. చివరికి ధర్మమే గెలుస్తుందని,చంద్రబాబు నాయుడు సచ్ఛీలురుగా విడుదలై, రాష్ట్ర ప్రజల ఆదరాభిమానాతో ముఖ్యమంత్రిగా ఎన్నికవుతారన్నారు. రాబోయే ఎన్నికల్లో జగన్మోహనరెడ్డిని గద్దె దించి గణపాఠం చెప్పడానిక ప్రజల ఎదురుచూస్తున్నారనిచెపా ్వరు. సైకోపాలనకు అంతిమఘడియలు వచ్చాయని, 2024 లో సైకిల్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బుద్దనాగజగదీశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ జనసేన నాయకురాలు శివలక్ష్మి, విశాఖ ఉత్తర నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.

# మన్యంలో జల ప్రళయం - గడిచిన రెండు రోజులుగా కుండపోత వాన

**ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త** అల్లూరి జిల్లాలో గడిచిన రెండు మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండటంతో మన్యమంతా జల ప్రళయంగా నిమిషం కూడా విరామం లేకుండా కుండ పోత వాన కురుస్తుండడంతో ఎక్కడికక్కడ చెరువులు వాగులు, గడ్డలు పొంగి ప్రవహించడంతో పాటు పలు గిరిజన గ్రామాల్లో కల్వర్టులు వంతెనలు కూలిపోవడమే కాకుండా వరి పొలాలు పూర్తిగా నీట మునగడం కాకుండా వరి పొలాలు వాగులను తలపిస్తున్నాయి. అదే విధంగా ముంచంగిపుట్టు మండలంలో లక్ష్మీపురం పంచాయితీలో బిర్లగూడ వాగు పొంగి ప్రవహిస్తుండడంతో పలు గిరిజన గ్రామాలకు మండల కేంద్రంలో సంబంధాలు తెగిపోయాయి. అంతేకాకుండా అల్లూరి సీతారామరాజు జిల్లాలో బుధవారం హృదయ విచారక ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ముంచంగిపుట్టు మండలం, లక్ష్మీపురం పంచాయితీలో గల తుమ్మిడిపుట్టు గ్రామానికి చెందిన బురిడి భాను (10) ఈ నెల 11న అనారోగ్యంతో మృతి చెందింది. అయితే గత రెండు రోజులుగా ఒక్క క్షణం తెరిపు ఇవ్వకుండా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. అయితే బాలిక అంత్యక్రియలు నిర్వహించాలంటే వాగు దాటాల్సి ఉంది. వాగును దాటాలంటే వరద ప్రవాహాన్ని అధిగమించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో తుమ్మిడిపుట్టు వాగు మరింత వరద ప్రవాహం అధికమవ్వడంతో వాగును దాటించలేక దిక్కు తోచని పరిస్థితుల్లో బాను మృతదేహాన్ని కుటుంబ సభ్యులు రెండు రోజుల పాటు ఇంట్లోనే



ఉంచాల్సిన దుస్థితి నెలకొంది. బుధవారం వర్షాలు కాస్త తెరిపునిచ్చి వరద ప్రవాహం కాస్త తగ్గుముఖం పట్టడంతో గ్రామస్తుల సహకారంతో కుటుంబ సభ్యులు అతి కష్టం మీద శవాన్ని మోసి వాగు దాటించి భాను అంత్యక్రియలు నిర్వహించారు. అయితే ఎన్నికల సమయంలో ఓట్లు కోసమే తమ గ్రామానికి నాయకులు అడుగు పెడుతున్నారని, ఇలాంటి వరదల సమయంలో ఎమ్మెల్యే, ఎంపీ, చైర్‌పర్సన్‌లు సందర్శిస్తే తమ కష్టాలు తెలుస్తాయని, 550కి పైబడి జనాభా ఉన్న తమ గ్రామానికి పాలకులు, అధికారులకు ఎందుకింత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రశ్నిస్తున్నారు.

# చంద్రబాబు రిమాండ్ నుంచి బయటపడాలి:రుషికేష్‌లో టిడిపి ఎంపి కేశినేని నాని

**విజయవాడ,సెప్టెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ కుంభకోణంలో చంద్రబాబు బయటపడాలని, రిమాండ్ నుంచి బయటకు రావాలని టీడీపీ ఎంపీ కేశినేని శ్రీనివాసరావు రుషికేష్‌లో హోమం నిర్వహించారు.తన భార్య పావనితో కలిసి రుషికేశ్‌లో హోమం నిర్వహించారు.పవిత్ర గంగానదీ తీరంలో ఈ హోమం నిర్వహించినట్లు కేశినేని ట్వీటరు(ఎక్స్)వేదుకగా వెల్లడించారు.చంద్రబాబు విజయవాడ ఎంపీ సీటును తప్పించి,ఆయన సోదరుడు చిన్నికి ఇస్తున్నట్లు టీడీపీ క్యాడర్ విస్తృత ప్రయత్నం చేస్తోంది.దాదాపు పార్టీ అధికార కార్యక్రమాలకు దూరంగా పెట్టారు.దాదాపుగా పార్టీ ఫ్లెక్సీల్లో నాని ఫోటో తీసేసారు.చంద్రబాబు,దేవినేని ఉమా,తంగిరాల సౌమ్య తదితర నేతలు ఫోటోలు ఉంచేవారు.ఈ క్రమంలో చంద్రబాబుకు స్కిల్ ఆరోపణలు



వచ్చినప్పుడు ఇదంతా కుట్ర అంటూ నాని తయమ నేతకు నిలంవబడ్డారు. చంద్రబాబుకు రిమాండ్ వ్యవహారం ఏసీబీ కోర్టులో ఉన్నప్పుడు కేశినేని నాని చంద్రబాబుతోనే ఉన్నారు.ఈ వ్యవహారాన్ని ఆయన ప్రధాని నరేంద్రమోడీ,అమిత్‌షాకు ఫిర్యాదు చేసారు.చంద్రబాబు నిజాయితీకి మారుపేరు అని,నిర్దోషిగా బయటకు వస్తారని నాని ట్వీట్‌లో స్పష్టం చేసారు.

# రాష్ట్రమంతటా ఓబిసి అమలుదిశగా బిల్లు చేయాలి

**విజయవాడ్న,సెప్టెంబరు 13, ప్రభాతువార్త' :** ఢిల్లీలో ఎన్‌సిబిసి చైర్మన్ హన్సరాజ్ గంగారామ్ అహిర్ ఎంపి జివిఎల్ నరసింహారావు నేతృత్వంలో ఓబిసి హియరింగ్ తూర్పు కాపు సంఘం నాయకులు కరణం రెడ్డి నరసింగరావు, గొర్లె శ్రీనివాస నాయుడు తదితరులు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తూర్పు కాపు సంఘం నాయకులు భారీగా తరలివెళ్లి తమ గోడును కమీషన్ ముందు వెలిబుచ్చారు.



బుధవారం గాంధీనగర్‌లో గుజరాత్ అసెంబ్లీనుద్దేశించి ప్రసంగిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# విచారణ 19కి వాయిదా

≫చంద్రబాబును కస్టడీకి అప్పగించాలన్న సీఐడీ దరఖాస్తు చేసింది.దాని ఎసిబి న్యాయస్ధానం న్యాయమూర్తి విచారణను నేటికి వాయిదా వేసింది.ఈ నేపథ్యంలో చంద్రబాబు న్యాయవాదులు హైకోర్టును ఆశ్రయించారు.దీనిపై హైకోర్టు పూర్వాపరాలు పరిశీలించి,చంద్రబాబు న్యాయవాది సిద్దార్ధ లూథ్రా చంద్రబాబును ఎసిబి కోర్టులో అయిదు రోజుల రిమాండ్ కోరుతూ పిటిషన్ వేసిందని,ఈ కేసులో ఎటువంటి ప్రమేయం లేని చంద్రబాబుపై సిఐడి అనుచితంగా వ్యవహరించే అవకాశం ఉందని కోర్టు దృష్టికి తీసుకుని వెళ్లారు.స్కామ్‌లు పలు అంశాలను చంద్రబాబు గోప్యంగా ఉంచారని,అందుకే కస్టడీ కోరుతున్నామని సిఐడి కోర్టుకు తెలిపింది.సిఐడి దాఖలు చేసిన పిటిషన్‌పై ఈ నెల 18వరకు విచారించవద్దని హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో సీఐడీ అధికారులు ఏసీబీ కోర్టుకు చేరుకున్నారు.కస్టడీ పిటిషన్‌పై హైకోర్టు ఆదేశాలను గురించి ఆ కోర్టు న్యాయమూర్తికి వివరించారు.దాంతో న్యాయమూర్తి హైకోర్టు ఉత్తర్వులు అందాకే తదుపరి ఆదేశాలు ఇస్తామని న్యాయమూర్తి స్పష్టం చేసారు.

**రింగ్ రోడ్డు కేసులో చంద్రబాబుకు బెయిల్‌పై దాఖలైన కేసుపై విచారణ ఈ నెల19కి వాయిదా**

రాజధాని నగర మాస్టర్ ప్లాన్,ఇన్నర్ రింగ్ రోడ్డు ఎనలైన్‌మెంట్ నిర్ణయవం వ్యవహారంలో అక్రమాలకు సంబంధించి చంద్రబాబునాయుడిపై సీఐడీ కేసు నమోదు చేసింది.ఈ కేసులో చంద్రబాబు నాయుడికి ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ ఆయన తరపు న్యాయవాదులు హైకోర్టును ఆశ్రయించారు.ఈ కేసులో విచారణను బుధవారం చేపట్టిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.సురేష్‌రెడ్డి సీఐడీని కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించారు.విచారణను ఈ నెల19కి వాయిదా వేసారు.ఏపీ రాజధాని నగరానికి సంబంధించి మాస్టర్ ప్లాన్ డిజైనింగ్,ఇన్నర్ రింగ్‌రోడ్డు దాన్ని అనుసంధానించే రహదారులు ఎలైన్‌మెంట్ వ్యవహారంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని మంగళగిరి అధికార పార్టీ శాసనసభ్యుడు ఆళ్ళ రామకృష్ణారెడ్డి 2022 ఎప్రిల్ 27న ఇచ్చిన ఫిర్యాదు చేసారు.ఈ కేసులో చంద్రబాబును సీఐడీ కీలక నిందితునిగా పేర్కొంది. అయితే ఈ కేసును 19వ తేదికి హైకోర్టు వాయిదా వేసింది.మొత్తమ్మీద చంద్రబాబుకు సంబంధించిన మూడు కేసుల్లో దాఖలైన పిటిషన్ల్లను హైకోర్టు నేడు వాయిదా వేసింది,

**టిడిపి నేతల గృహ నిర్బంధంపై దాఖలైన కేసులు రెండు వారాలు వాయిదా**

టిడిపి నేతల గృహ నిర్బంధంపై దాఖలైన కేసులువిషయంలో దాఖలైన పిటిషన్పఐ హైకోర్టులో విచారణ జరిగింది.ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ప్రతిపక్షనేతలను లక్ష్యం చేసుకుందని పేర్కొంటూ వినుకొండ మాజీ ఎంఎల్‌ఏ జీవీ ఆంజనేయులు పిటిషన్ దాఖలు చేసారు.ఆయన తరపున న్యాయవాది బాలాజీ వాదనలు విన్పించారు, గృహనిర్బంధం చట్ట వ్యతిరేకమైన చర్య అని న్యాయవాది హైకోర్టు దృష్టికి తీసుకుని వెళా ళ్ళరు.సుప్రీం కోర్టు నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం ఉల్లంఘిస్తోందని న్యాయవాది బాలాజీ వాదించారు.అధికార పార్టీ కార్యక్రమాలకు ప్రభుత్వం అనుమతిలిస్తూ, ప్రతిపక్షపార్టీలకు నిరాకరింస్తోందని న్యాయస్ధానానికి తెలిపారు.దీనిపై కౌంటర్ దాఖలు చేసేందుకు ప్రభుత్వం తరపు న్యాయవాది రెండు వారాల సమయం కోరారు.అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి,డీజీపీ, హోంశాఖ ముఖ్యకార్యదర్శికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది.తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

# జగనన్న ఆరోగ్య సురక్ష

≫ జగన్ ఆరోగ్యశ్రీ.జగనన్న ఆరోగ్య సురక్ష పథకాలపై ఉన్నత స్ధాయిలో అధికారులతో సమీక్షను నిర్వహించారు.ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా వైద్యం పొందడం ఎలా? అనే అంశాలతో కూడిన సమాచార పత్రికను సిఎం జగన్ ఆవిష్కరించారు. జగన్న ఆరోగ్య సురక్షకు సంబంధించి ప్రతి ఇంటి వెళ్లాలన్నారు.వారి సమస్యలను అడిగి తెలుసుకోవాలన్నారు.ఒక నిర్ణీత రోజున వారికి మంచి జరిగేలా హెల్త్ క్యాంపు నిర్వహించాలన్నారు. సురక్ష ద్వారా ప్రతి ఇంట్లో జల్లెడ పట్టి, ఆరోగ్య సమస్యలను తెలుసుకోవాలన్నారు.వాటికి పరిష్కారమిచ్చే గొప్ప బాధ్యతను మనం తీసుకుంటున్నామన్నారు.ప్రతి గ్రామంలో ఒక నిర్దేశిత తేదిన ఆరోగ్య శిబిర నిర్వహణ ఉండాలన్నారు. అలా మనం జల్లెడ పట్టిన గ్రామాన్ని మ్యాపింగ్ చేసి, ఆ గ్రామంలో ఏ సమస్యలున్నాయనేది తెలుసుకుని ఫ్యామిలీ డాక్టర్ అక్కడికి వెళ్లాలన్నారు.విలేజీ క్లినిక్ ద్వారా వాటిని పరిష్కరించచాలన్నారు.ఆ తరువాత ఆ గ్రామంలో ప్రతి ఇంట్లో ఎవరికి ఎలాంటి ట్రీట్‌మెంట్ జరగాలనేది నిర్ణయం తీసుకోవాలన్నది నిర్ణయించి, ఎలాంటి మందులు కావాలో సూచిస్తారన్నారు.ఒక వైపు తనిఖీలు చేస్తునే,మందులు కుడా ఇవ్వబోతున్నామన్నారు.ఇది చాలా పెద్ద మార్పు దీనికి సంబంధించిన బాధ్యత మీరు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో ప్రతి ఇళ్లు కవర్ కావాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో ఇబ్బంది పడుతున్న వారి ఇళ్లను మరింత ప్రత్యేకంగా లక్ష్యం చేసుకుని పనిచేయడంతో పాటు వారిని చేయిపట్టుకుని నడిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో గర్బవతులు,బాలింతలతో పాటురక్త హీనత ఉన్నవాళ్లను కూడా గుర్తించాలన్నారు. రక్తపోటు,మధుమేహం,నియోనేటల్ కేసుల వారికి గుర్తించి చికిత్స అందించాలన్నారు.ప్రతి మండలంలో నెలకు నాలుగు గ్రామాల్లో ఈ క్యాంపులు నిర్వహించాల్నారు. దీని వల్ల ప్రతి ఆరునెలలకు ఒక మారు ఆ మండలంలో ఉన్న ప్రతి గ్రామంలో ఆరోగ్యశిబిరం నిర్వహించినట్లు అవుతుందనా న్నరు. ఒక్క రూపాయి ఖర్చులేకుండా ప్రజలకు ఉచితంగా వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షను లైన్ డిపార్ట్మెంటు అధికారులు అందరు సమన్వయంతో వ్యవహరిస్తూ మంచి ఫలితాలను సాధించేలా కృషి చేయాలన్నారు. ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ఈ నెల 15 నుండి వాలంటీర్లు ఇంటింటి ప్రచారం, ఈ నెల 16 నుంచి ఏఎన్‌ఎం/సిహెచ్‌ఓల ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న నేపథ్యంలో అవసరమైన శిక్షణను, ప్రచార సామాగ్రిని టెస్టింగ్ కిట్లను, ఔషదాలను, అవసరమైన ఇతర సామాగ్రిని ముందుగానే వారికి అందజేయాలనిసూచించారు. ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించే సమయంలో సాధారణ వ్యాధులతో పాటు దీర్ఘకాలిక వ్యాధులు. గర్భిణీలు,బాలింతలు తగిన బరువులేని పిల్లలు,క్షయ,కుష్టు సంక్రమించని,సంక్రమించే వ్యాధులతో బాధపడేవారిపై ప్రత్యేక దృష్టి సారించేలా చూడాలన్నారు.

ప్రత్యేకించి గిరిజన ప్రాంతాల్లో సికిల్‌సెల్ అనీమియా,మలేరియా,డెంగ్యూ తదితర వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.పట్టణ ప్రాంతాల్లోని మురికివాడ ప్రజలకు పూర్తిస్థాయిలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు.వారిలో ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉన్నా వెంటనే తగిన వైద్యసేవలు అందజేయాలని ఆదేశించారు.అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్ధులకు ఈ వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాధులతో బాధపడే విద్యార్ధులను గుర్తించి,వారికి కుడా తగు వైద్య సేవలు అందజేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగాఉన్న మహిళా పొదుపుసంఘాల సభ్యులు అందరిని ఈ కార్యక్రమంలో విస్తృత స్ధాయిలో భాగస్వామ్యులను చేసి, ఈ వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకునేలా వారిని మోటివేట్ చేయాలని ఆదేశించారు.ఈ నెల 30 నుండి ప్రతి మండలంలో రోజుకీ కనీసం ఒక వైద్య శిబిరం చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 685 మండలాల్లో ప్రణాళికా బద్దంగా ఈ శిబిరాలు నిర్వహించేందుకు పటిష్టమైన కార్యచరణ ప్రణాళికను రూపొందించాలని ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ అధికారులకు ఆదేశించారు. ఈ శిబిరాల్లో సాధారణ వైద్యులతో పాటు ఆర్థో, గైనకాలజీ, పీడియాట్రిక్స్ తదితర విభాగాల వైద్యనిపుణులు పాల్గొనేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు,ప్రతి మండలంలోను నిర్వహించే ఈ వైద్యశిబిరాల్లో సంబంధిత మండల ఎంపీడీవో, ఎమ్మార్వో, స్ధానిక ప్రాథమిక ఆరోగ్య వైద్యులు తప్పని సరిగా పాల్గొనే విధంగా చూడాలన్నారు.ఈ శిబిరాలకు వచ్చే రోగులకు అవసరమైన మందులు వెంటనే అందజేయాలన్నారు.అందుకు అనుగుణంగా ముందుగానే మందుల నిల్వ చేసుకోవాలన్నారు. వైద్యఆరోగ్యశాఖా మంత్రి విడుదల రజని, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి, వైద్యఆరోగ్యశాఖ ప్రత్యేక సిఎస్ ముద్దా తిరుమల కృష్ణబాబు, పట్టణాభివృద్ధి శాఖ కమీషనర్ కోటేశ్వరరావు,మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి,పాఠశాల విద్యాశాఖ కమీషనర్ సురేష్,సెర్ప సీఈవో ఇంతియాజ్. రాష్ట్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ కమీషనర్ నివాస్, ఆరోగ్యశ్రీ ట్రస్టు సిఇఒ హారేంద్రప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



చంద్రబాబుకు మద్దతుగా సంతకాల సేకరణ కార్యక్రమంలో నేతలు అచ్చెన్నాయుడు, యనమల, పంచుమర్తి అనురాధ, దారపనేని తదితరులు

## చంద్రబాబుకు మద్దతుగా

# 'బాబుతో నేను' ప్రారంభం

**అమరావతి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని ఖండిస్తూ, ఇక్కడి జాతీయ టిడిపి కార్యాలయంలో 'బాబుతో నేను' అనే సంతకాల సేకరణ కార్యక్రమాన్ని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు యనమల, పయ్యావుల, టిడి జనార్దన్, రెడ్డివారి శ్రీనివాస్‌రెడ్డి, పొంగూరు నారాయణ, పంచుమర్తి అనురాధ, కొమ్మారెడ్డి పట్టాభిరామ్, పుత్త నరసింహారెడ్డి, బోర్ల రామాంజనేయులు, ఎవి రమణ, దారపనేని నరేంద్రబాబు, తదితదులు పాల్గొన్నారు.

# 20న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం

**విజయవాడ,సెప్టెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ మంత్రివర్గ సమావేశం ఈ నెల 20న సచివాలయంలో నిర్దేశిత బ్లాక్‌లో జరుగనున్నది. సీఎం జగన్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో అనేక కీలకంశాలపై మంత్రి మండలి కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.అసెంబ్లీ సమావేశాలపై ఈ బేటీలో చర్చిస్తారు.

ఉద్యోగులకు సీపీఎస్ రద్దు చేసి,దాని స్ధానే జీపీఎస్‌ను ప్రవేశపెట్టడం.నిర్దేశిత పరిమిత లేకుండా ప్రభుత్వం కాంట్రాక్టు పద్దతిలో పనిచేస్తున్న ఉద్యోగుల క్రమబద్ధీకరణ, వైద్య, ఆరోగ్య,కుటుంబ సంక్షేమ అంశాలు, ఈనెల, వచ్చే నెలలో అమలుచేసే వివిధ పథకాలు,అంటే లబ్దిదారులకు డిబిటి పద్దతిలో వారి ఖాతాలకు నగదు జమ,కొత్తగా రెండు కీలక పథకాలను అమలు చేసే అంశంపైన మంత్రి మండలి బేటీలో చర్చిస్తారు.

ఇక్కడ చెల్లించిన బేటీలను మరుసటి రోజు లేదా ఆ మరుసటి రోజు నిర్వహించే అసెంబ్లీ సమావేశాల్లో బిల్లుల ప్రవేశపెట్టి ఆమోదిస్తారు.ఇవే కాకుండా కొన్ని ఆర్డినెన్సులకు సంబంధించిన బిల్లులు,మరి కొన్ని కొత్త బిల్లులను సమావేశాల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టి అవకాశం ఉంది.తాజా సమాచారాన్ని అనుసరించి ఈ నెల 21నుంచి అసెంబ్లీ సమావేశాలు జరుగుతాయి.అయిదు నుంచి వారం రోజుల పాటు ఈ సమావేశాలు జరిగే అవకాశం ఉంది.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:13/09/23

DAY - SINGAM SERIES Dr No:204
1st Prize Rs.100000/- 422887
2nd Prize Rs.7000/- 61216
3rd Prize Rs.3500/-
25615 28390 41574 48000 51837
53354 76666 86235 90417 91719
4th Prize Rs.200/-
0750 0777 4066 4532 4857 5573 5604
6214 8014 9161
5th Prize Rs.100/-
0169 1319 3389 3972 4909 5183 5501
5724 7752 7956
6th Prize Rs.50/-
0080 1798 3663 4904 6100 7454 9248
0121 1967 3752 4928 6121 7545 9269
0183 2217 3845 4952 6167 7664 9273
0270 2554 4007 4964 6180 7757 9287
0293 2610 4037 4979 6296 8076 9365
0531 2655 4068 5077 6335 8114 9505
0557 2659 4289 5107 6345 8363 9551
0746 2966 4417 5373 6370 8535 9842
0851 3127 4525 5451 6378 8774 9913
1110 3187 4623 5473 6411 8783 9990
1225 3259 4670 5638 6477 8923
1299 3274 4684 5796 6615 9045
1454 3306 4735 5832 6645 9141
1481 3353 4743 5861 6948 9196
1778 3473 4871 6023 7374 9210

DAY - KUIL SERIES Dr No:204
1st Prize Rs.100000/- 841620
2nd Prize Rs.7000/- 95329
3rd Prize Rs.3500/-
02599 07922 10038 10828 12326
35548 36293 44826 70192 79882
4th Prize Rs.200/-
0640 2195 2443 2891 3598 4037 5646
8740 8862 9677
5th Prize Rs.100/-
1123 3120 5535 5846 6111 7538 8215
8510 8879 9740
6th Prize Rs.50/-
0016 1572 2795 4177 5636 6854 8316
0078 1576 2803 4205 5776 6906 8477
0100 1678 2983 4576 5912 6919 9007
0139 1827 3058 4721 5956 6943 9011
0243 1882 3198 4773 5996 7182 9078
0250 2059 3236 4776 6040 7388 9227
0329 2318 3399 4853 6148 7639 9297
0431 2345 3574 4909 6164 7673 9637
0441 2401 3620 4934 6202 7782 9803
0475 2415 3772 5062 6215 7883 9944
0503 2511 3893 5067 6315 7930
0736 2632 3930 5216 6323 7949
0875 2640 4062 5389 6326 8094
1423 2761 4067 5579 6519 8109
1565 2782 4136 5605 6812 8165

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:13/09/23

DAY - ROSA SERIES Dr No:204
1st Prize Rs.100000/- 756504
2nd Prize Rs.7000/- 00345
3rd Prize Rs.3500/-
05964 10959 18283 20756 33506
33598 33857 38020 73125 97083
4th Prize Rs.200/-
2256 2811 3026 3162 3296 5341 7993
8402 8584 9507
5th Prize Rs.100/-
0802 1813 2393 3149 4078 5135 6831
6840 7485 8437
6th Prize Rs.50/-
0019 0758 2936 4504 6414 7787 9044
0038 0863 2971 4629 6483 7816 9047
0133 0985 2980 4983 6498 7833 9211
0205 1241 3182 4985 6508 7841 9287
0222 1290 3312 5144 6551 7971 9459
0243 1414 3412 5215 6599 8057 9495
0287 1504 3637 5217 6695 8188 9542
0309 1520 3807 5439 6881 8242 9668
0356 1532 4010 5866 6957 8296 9818
0392 1977 4017 6080 7057 8324 9942
0478 1994 4050 6106 7131 8474
0539 2025 4299 6174 7347 8608
0574 2175 4306 6277 7589 8708
0601 2586 4404 6352 7736 8863
0637 2728 4423 6371 7756 8976

DAY - DEAR SERIES Dr No:204
1st Prize Rs.100000/- 232738
2nd Prize Rs.7000/- 27370
3rd Prize Rs.3500/-
00488 12235 23900 36492 40950
53712 62591 92349 92556 97782
4th Prize Rs.200/-
0883 1141 1773 1949 3108 3155 3776
3802 5774 9729
5th Prize Rs.100/-
0645 0939 1687 2212 2870 3211 4619
7934 8407 9238
6th Prize Rs.50/-
0061 1430 2865 4001 5516 6963 8764
0186 1436 2993 4048 5658 7045 8887
0287 1458 2999 4184 5797 7099 8898
0310 1600 3001 4213 5816 7197 8943
0544 1685 3105 4408 5951 7201 9262
0627 1748 3157 4540 6038 7630 9263
0637 1789 3171 4580 6076 7664 9293
0689 2069 3178 4766 6089 7847 9442
0772 2072 3186 4936 6188 7872 9810
0780 2141 3307 4988 6291 7903 9818
0968 2239 3400 5199 6415 8446
0982 2271 3635 5273 6578 8505
1146 2354 3830 5326 6691 8548
1186 2468 3854 5426 6786 8683
1376 2648 3910 5507 6812 8713

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:13/09/23

DAY - THANGAM SERIES Dr No:204
1st Prize Rs.100000/- 674672
2nd Prize Rs.7000/- 45025
3rd Prize Rs.3500/-
08386 29547 32045 34452 35805
36144 58383 59328 61718 79236
4th Prize Rs.200/-
3836 4266 5508 5518 5976 6433 6537
7322 7415 8913
5th Prize Rs.100/-
0051 2406 3652 4394 4751 5276 7574
8163 8183 8438
6th Prize Rs.50/-
0076 1716 3167 4617 5974 7404 9492
0381 1782 3278 4629 6118 7453 9584
0695 1884 3296 4631 6240 7613 9704
0698 1885 3525 4723 6319 7743 9729
0751 2318 3703 4818 6356 7842 9743
0805 2638 3753 4902 6524 7912 9746
0829 2722 3925 4992 6612 8111 9892
0900 2743 3962 5151 6656 8293 9911
1057 2807 4052 5154 6880 8294 9951
1094 2835 4109 5241 7052 8403 9959
1219 2914 4125 5295 7136 8781
1297 2928 4284 5525 7171 8855
1331 2980 4366 5869 7303 9057
1523 3027 4399 5900 7339 9331
1527 3098 4502 5962 7346 9487

DAY - VAIRAM SERIES Dr No:63
1st Prize Rs.50000/- 371306
2nd Prize Rs.7000/- 24115
3rd Prize Rs.3500/-
12747 15839 21514 45995 54656
81683 91900 93771 94961 98181
4th Prize Rs.200/-
0175 1882 4390 5216 5355 6300 7515
7805 8514 9692
5th Prize Rs.100/-
1322 1477 2932 2947 4231 6366 6952
7863 9225 9624
6th Prize Rs.50/-
0082 2349 3465 4468 5729 7117 8810
0306 2395 3518 4525 5747 7352 8930
0394 2439 3586 4676 6032 7436 8995
0521 2693 3597 4734 6062 7623 9036
0635 2854 3611 4798 6150 7748 9073
0792 2986 3701 4898 6253 7815 9090
1205 2992 3779 4924 6319 7896 9125
1284 3027 3840 4928 6322 7961 9282
1313 3121 3926 4980 6340 8322 9584
1512 3162 3985 4986 6523 8380 9799
1611 3178 4005 5083 6643 8383
1776 3304 4009 5234 6683 8444
1911 3411 4221 5246 6845 8464
2122 3425 4403 5639 6881 8548
2337 3458 4425 5666 7028 8690

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:13/09/23

DAY - NALLANERAM SERIES Dr No:204
1st Prize Rs.50000/- 549919
2nd Prize Rs.7000/- 82788
3rd Prize Rs.3500/-
08663 35301 44781 46750 78984
82006 85860 91495 97862 98427
4th Prize Rs.200/-
1260 2376 2516 4230 4239 4655 6157
7984 8398 9208
5th Prize Rs.100/-
0087 0504 1349 1523 2444 4275 5946
7277 9247 9993
6th Prize Rs.50/-
0173 2048 3521 4884 6194 7944 8897
0437 2076 3578 4919 6354 7962 9111
0887 2099 3975 4978 6538 8006 9452
0956 2222 4018 5144 6565 8237 9526
1075 2431 4083 5233 6777 8281 9560
1275 2539 4284 5241 6871 8382 9588
1355 2555 4332 5299 6927 8405 9689
1403 2572 4343 5443 7010 8447 9842
1410 2710 4525 5492 7169 8562 9911
1531 2808 4542 5493 7282 8595 9935
1620 2828 4587 5718 7296 8647
1841 2891 4694 5918 7335 8671
1919 2938 4759 5920 7399 8708
1939 2986 4770 6054 7446 8726
1958 3510 4775 6095 7713 8731

DAY - MANI SERIES Dr No:63
1st Prize Rs.50000/- 258593
2nd Prize Rs.7000/- 54862
3rd Prize Rs.3500/-
14426 17493 23221 25446 29140
38377 65349 70967 85522 90577
4th Prize Rs.200/-
1228 1430 2013 2854 4117 5797 7545
7935 8356 9264
5th Prize Rs.100/-
1049 1767 2342 3255 6894 7779 9200
9615 9616 9777
6th Prize Rs.50/-
0141 1560 2916 4880 6277 7517 9246
0176 1587 2936 4934 6313 7548 9272
0245 1692 3125 5144 6337 7700 9317
0382 1841 3190 5236 6353 7744 9373
0392 2143 3197 5241 6393 7764 9393
0442 2175 3434 5438 6469 8108 9553
0460 2272 3528 5444 6537 8116 9705
0635 2396 3781 5513 6588 8204 9831
0884 2516 3913 5530 6618 8260 9838
1067 2621 3998 5625 6782 8339 9955
1081 2624 4086 5829 6837 8629
1170 2683 4525 6002 6965 8656
1229 2867 4556 6021 7271 8773
1377 2884 4607 6107 7442 8881
1547 2904 4767 6123 7463 8945

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:13/09/23

DAY - KUMARAN SERIES Dr No:204
1st Prize Rs.50000/- 644960
2nd Prize Rs.7000/- 32436
3rd Prize Rs.3500/-
10681 11377 56593 62053 71649
77619 78818 96011 96458 96553
4th Prize Rs.200/-
0054 1643 2573 2683 3218 3409 4560
5424 8042 9082
5th Prize Rs.100/-
0164 0908 1292 5188 6225 6751 7386
7641 9473 9692
6th Prize Rs.50/-
0223 1894 3672 5116 6381 7769 9281
0381 1954 3709 5200 6387 8026 9289
0529 1968 3773 5236 6485 8069 9318
0594 2107 3799 5536 6609 8084 9325
0708 2541 3891 5539 7093 8205 9503
0724 2632 3915 5629 7113 8225 9547
0739 2720 4616 5755 7165 8227 9605
0774 2743 4666 5973 7269 8325 9644
0909 2789 4677 6020 7274 8349 9904
1191 2803 4685 6041 7510 8595 9978
1529 3074 4688 6081 7529 8772
1600 3119 4951 6165 7702 8877
1601 3153 5002 6180 7741 8948
1669 3524 5069 6220 7742 9034
1891 3572 5072 6342 7751 9132

DAY - VISHNU SERIES Dr No:204
1st Prize Rs.50000/- 236138
2nd Prize Rs.7000/- 45235
3rd Prize Rs.3500/-
14926 19297 21797 22071 79984
81945 87892 93572 93730 99252
4th Prize Rs.200/-
0297 1064 3057 3292 3375 3796 5344
6242 6682 8540
5th Prize Rs.100/-
2004 2864 4247 4320 5142 6293 7104
7572 7717 9165
6th Prize Rs.50/-
0129 2011 2854 4374 5827 7199 8694
0137 2066 2857 4441 5894 7318 8765
0183 2125 2873 4475 5949 7661 8860
0536 2175 2958 4493 6233 7723 8875
0715 2227 3044 4817 6274 7731 8951
0859 2265 3052 4995 6277 7808 9568
0959 2275 3120 5066 6394 7945 9587
0985 2278 3141 5287 6396 8043 9810
1149 2281 3176 5407 6421 8180 9860
1160 2306 3253 5414 6513 8196 9941
1320 2346 3464 5496 6721 8214
1327 2443 3784 5674 6792 8245
1499 2504 4140 5754 6827 8523
1793 2583 4299 5759 6972 8578
1991 2777 4315 5765 6992 8632

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:13/09/23

SWARNALAXMI SERIES Dr No:204
1st Prize Rs.50000/- 672129
2nd Prize Rs.7000/- 83530
3rd Prize Rs.3500/-
15521 26621 37323 48273 59249
59622 61662 72852 83801 94706
4th Prize Rs.200/-
0648 1740 3071 3449 3702 3956 6682
6917 8832 8858
5th Prize Rs.100/-
0845 1086 1297 4088 5385 6263 6894
7237 8339 8499
6th Prize Rs.50/-
0000 1496 2684 4865 6342 7943 9268
0084 1702 3002 4907 6572 8030 9284
0095 1703 3028 4992 6628 8069 9290
0109 1992 3371 5143 6631 8190 9588
0165 2019 3504 5195 6790 8197 9596
0254 2051 3895 5196 6819 8207 9695
0261 2154 3972 5250 6954 8239 9705
0355 2180 4118 5320 7026 8659 9844
0469 2228 4158 5399 7357 8745 9881
0860 2236 4313 5480 7425 8899 9895
1224 2283 4407 5538 7457 8978
1255 2363 4523 5563 7722 9079
1288 2462 4569 5758 7765 9089
1292 2504 4750 6034 7858 9198
1440 2657 4779 6128 7911 9251

DAY - LION SERIES Dr No:63
1st Prize Rs.50000/- 647937
2nd Prize Rs.7000/- 69715
3rd Prize Rs.3500/-
14649 25615 36795 47255 58266
69245 71502 82396 93269 93945
4th Prize Rs.200/-
1589 2734 3152 5769 6691 6933 7082
7401 8464 8871
5th Prize Rs.100/-
0157 0228 0289 1357 2488 4175 4455
4550 6858 7950
6th Prize Rs.50/-
0142 1054 2789 4831 6026 7647 9003
0186 1178 2835 4959 6140 7664 9060
0238 1350 2875 4996 6309 8092 9225
0316 1465 3270 5022 6491 8177 9246
0332 1829 3517 5121 6575 8320 9270
0343 1872 3522 5189 6585 8361 9328
0600 1898 3540 5238 6748 8414 9483
0631 2023 3588 5315 6967 8430 9628
0649 2141 3711 5374 7059 8433 9778
0670 2252 3809 5393 7145 8531 9934
0684 2370 4163 5589 7195 8737
0697 2391 4171 5719 7222 8878
0741 2422 4370 5781 7370 8947
0856 2598 4558 5808 7498 8962
0961 2685 4659 5825 7554 8991

# 17న అఖిలపక్ష భేటీ

≫ బదులుగా భారత్ అన్న పదాలనే అన్ని చోట్లా వినియోగించారు. దీనిపైనే ఇపుడు ఇండియాపేరును మార్చేందుకు కూఏడా ఈ సమావేశాల్లో చర్చకువస్తుందని విపక్ష నేతల అంచనాగా ఉంది. ప్రధానమంత్రి తన ప్రసంగాల్లో భారత్ అన్న పదాన్ని మాత్రమే వాడారు. ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ పేరిట విందు ఆహ్వానాలు అచ్చువేసారు. ప్రారంభ సభలో మోడీ నేమ్‌కార్డు కూడా భారత్ అనే ఉంది. ఇక వన్‌నేషన్ వన్ ఎలక్షన్‌కోసం ప్రభుత్వం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ నేతృత్వంలో ఎనిమిది మందితోకమిటీని వేసింది. లోక్‌సభ, అసెంబ్లీ, మున్సిపాలిటీలు, పంచాయత్‌లకు ఏకకాలంలో ఎన్నికల నిర్వహణకోసం ఈ కసరత్తు చేసినివేదిక ఇస్తుంది. కమిటీలో హోంమంత్రి అమిత్‌షా, కాంగ్రెస్‌నేత ఆధిర్‌రంజన్‌చౌదరి, మాజీ ప్రతిపక్షనేత గులామ్ నబీ ఆజాద్, ఆర్థికసంఘం మాజీ ఛైర్మన్ ఎన్కె సింగ్, సీనియర్ న్యాయవాది హరిష్ సాల్వే, లోక్‌సభ కార్యదర్శి జనరల్ సుభాష్ సి కశ్యప్, మాజీ సివిసి సంజయ్‌కొఠారిలున్నారు. కమిటీనుంచి ఆధిర్‌రంజన చౌదరి తప్పుకున్నారు. కమిటీ అజెండా కేంద్రం చేయాల్సిన వాటికి ముగింపు ఇచ్చేదిగా ఉందని ఏంచేయాలో కూడా కమిటీకి దిశానిర్దేశంచేసారని, అందుకే తప్పుకుంటున్నట్లు ఆధిర్‌రంజన్‌చౌదరి ప్రకటించారు. ఇక కాంగ్రెస్‌నేత సోనియా గాంధీ ప్రధాని నరేంద్రమోడీకి ప్రభుత్వ ప్రత్యేక సమావేశాల నిర్వహణపట్ల మోడీ మౌనం వహించడంపై లేఖరాసారు. ఈ ప్రత్యేకసమావేశాల్లో తొమ్మిది అంశాలను ప్రస్తావించి వీటిపై చర్చజరగాలని కోరారు. మరో విశేషం ఏమిటంటే కొత్త భవనంలో ఈప్రత్యేక సమావేశాలు జరుగుతున్నాయి. అంతేకాకుండా పార్లమెంటు సిబ్బందికి ప్రత్యేక కొత్త డ్రెస్‌కోడ్‌ను కూడా అమలుచేస్తున్నారు. ఛాంబర్ అటెండెంట్లు, అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది, డ్రైవర్లు, మార్షల్స్‌మొత్తం అందరికీ విభిన్న కొత్త యూనిఫామ్‌లు అందచేస్తారు.

# అప్రూవర్‌గా మారిన అరుణ్ పిళ్లై

**హైదరాబాద్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో కీలక నేరగాడుగా వున్న హైదరాబాద్‌కు చెందిన అరుణ్ రామచంద్ర పిళ్లై అప్రూవర్‌గా మారాడు. ఈ మేరకు ఆయన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ అధికారులకు 164 సెక్షన్‌కింద వాంగ్మూలం ఇచ్చారు. పిళ్లై అప్రూవర్‌గా మారడంతో ఆయనను ఈడీ అధికారులు బుధవారం నాడు విచారించి కీలక సమాచారం సేకరించారు. లిక్కర్ స్కాంలో బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి కవితకు, రామచంద్ర పిళ్లై బినామీగా వున్నట్లు ఆరోపణలు రావడం తెలిసిందే. లిక్కర్ స్కాంలో పిళ్లై అప్రూవర్‌గా మారడంతో ఈడీ అధికారులు కవితను వచారించే వీలుంది. మరోవైపు ఈ కేసులో ఇప్పటికే వైఎస్సార్సీ ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఆయన కుమారుడు మాగుంట రాఘవ రెడ్డి, అరబిందో పార్మ డైరక్టర్ శరత్‌చంద్రా రెడ్డిలు అప్రూవర్‌లుగా మారడం తెలిసిందే. వీరినుంచి కూడా ఈడీ అధికారులు కీలక సమాచారం సేకరించారు. ఇప్పుడు అప్రూవర్‌గా మారిన జా బితాలో పిళ్లై కూడా చేరిపోయాడు.

# సుప్రీం కోర్టు న్యాయవాది సిద్దార్థ లూథ్రా ఆసక్తికర ట్వీట్

**విజయవాడ,సెప్టెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** విపక్షనేత చంద్రబాబు కేసుల్లో కీలకన్యాయవాదిగా వ్యవహరిస్తున్న సుప్రీంకోర్టు సీనియర్ అడ్వోకేట్ సిద్దార్ధ లూథ్రా ఎక్స్(పూర్వపు ట్వీటరు)లో ఆసక్తికర కామెంట్‌ను ట్వీట్ చేసారు.న్యాయం కనుచూపుమేరలో లేనప్పుడు కత్తి పట్టడమే పోరాటానికి సరైన విధానమని నేటి సూక్తి అంటూ లూథ్రా వ్యాఖానించారు.గురుగోవింద్ సింగ్ సూక్తులను ప్రస్తావిస్తూ ఆయన ట్వీట్ చేసారు. చంద్రబాబుపై సిఐడి అబియోగించిన స్కిల్ డెవలప్‌మెంట్ కేసుకు సంబంధించిన ఆయన పక్షాన సిద్దార్ధ లూథ్రా వాదించారు.ఇంకా చంద్రబాబుపై పలు కేసులోపై ఆయన హైకోర్టులో వాదిస్తున్నారు.చంద్రబాబుకు రిమాండ్ విధింపులేకుండా విజయవాడ ఎసిబి కోర్టులో సిద్దార్ధ లూద్రా సుమారు 8గంటలపాటు వాదించారు. సిఐడి చంద్రబాబుపై ఆపాదించిన ఆరోపణలకు సంబంధించి ఆయన పలు తీర్పులను ఉదాహరిస్తూ వాదించారు. చంద్రబాబు ఆరోగ్యం,వయస్సు రీత్యా గృహఖైదు అంశంపైన ఆయన కోర్టులో కీలకంగా వాధించారు,ఏసీబీ కోర్టు ఆయన వాదనలతో ఏకీభవించలేదు.ఈ నేపథ్యంలో సీనియర్ అడ్వోకేట్ సిద్దార్ధ లూథ్రా ఎక్స్‌లో చేసిన కామెంట్ ఆసక్తికరంగా మారింది.

# కడప జిల్లాలో ముగ్గురు సబ్‌రిజిస్ట్రార్‌లు సస్పెన్షన్

**రాజంపేట అర్బన్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** అవినీతి అక్రమాలకు పాల్పడిన ముగ్గురు సబ్‌రిజిస్ట్రార్‌లను కడప జిల్లాలో సస్పెన్షన్ చేస్తూ ఆ శాఖ ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. కడప గ్రామీణ సబ్‌రిజిస్ట్రార్ పరిధిలోని చింతకొమ్మదిన్నె మండలం పబ్బాపురం గ్రామంలో 22ఎకరాల శోత్రియం భూములను రెవెన్యూ రికార్డుల్లో ఏ మాత్రం ఆధారాలు లేకపోయినా అక్ర మంగా రిజిస్ట్రేషన్ చేసిన వ్యవహారంలో సబ్‌రిజిస్ట్రార్‌ను సస్పెషన్ చేసినట్లుతెలుస్తోంది. ఆ సబ్‌రిజిస్ట్రార్ స్థానంలో కార్యాలయంలోనే సీనియర్‌అసిస్టెంట్‌గా పనిచేస్తున్న మరో అధికారికి ఇన్‌ఛార్జిబాధ్యతలను బుధ వారం అప్పగించినట్లు తెలిసింది. 20రోజుల క్రితమే ఈ సబ్‌రిజిస్ట్రార్ సస్పెన్షన్ ఉత్తర్వులు వెలువడినా ఇద్దరు ఉన్నతాధికారులు తొక్కిపెట్టి బయటకురాకుండా చేసినట్లు ఆరోపణలువినిపిస్తున్నాయి. మరోవైపు ప్రొద్దు టూరులో ఎపిఐఐసి భూముల రిజిస్ట్రేషన్‌లో గోల్‌మాల్‌జరిగినట్లు సమాచారం. ఈ వ్యవహారంలోనే క్రిస్టియన్ సొసైటి భూములను అక్రమ రిజిస్ట్రేషన్ చేయడంతో రామలక్ష్మి అనే సబ్‌రిజిస్ట్రార్‌ను సస్పెన్షన్ చేసినట్లు తెలి సింది. ఆమెస్థానంలో వెంకటరత్నమ్మ సబ్‌రిజిస్ట్రార్‌కు బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది. ఇదే కేంద్రంలో గతంలో పనిచేసి ప్రస్తుతం పక్క నియోజకవర్గ కేంద్రంలో పనిచేస్తున్న సబ్‌రిజిస్ట్రార్‌నుకూడా సస్పెన్షన్ చేసినట్లు తెలిసింది.

## వారం - వర్జ్యం

**14-9-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
నిజ శ్రావణ మాసం, వర్షఋతువు, కృష్ణ పక్షం
అమావాస్య పూర్తి; పుబ్బ తె.4.54
వర్జ్యం ఉ.10.58-12.46
దుర్ముహూర్తం ఉ.10.00-10.49
మరల మ.2.54-3.43
శుభ సమయం: లేదు
రాహుకాలం: మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** ఆత్మీయులకు మీ వంతు సహకారం అందిస్తారు. బాకీలు తీరుస్తారు. రాజకీయ సమీకరణలు చేస్తారు.

**వృషభం:** గృహ నిర్మాణ సంబంధమైన విషయాలు వేగం పుంజుకుంటాయి. వ్యక్తిగత పురోభివృద్ధికి ప్రాముఖ్యమిస్తారు.

**మిథునం:** మిత్రులతో కలిసి వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. భాగ స్వామ్య వ్యాపారులకు ప్రతికూలం.

**కర్కాటకం:** క్రీడల పట్ల ఆసక్తి కలిగి వుంటారు. పలుకుబడిని ఉపయోగించి పనులు పూర్తి చేస్తారు.

**సింహం:** గోప్యంగా వ్యవహరిస్తారు. కీలక వ్యవహారాలలో సొంత నిర్ణయాలకు ప్రాముఖ్యం ఇస్తారు.

**కన్య:** రోజువారి వాయిదాలు చెల్లించడం కష్టమవుతుంది. నిష్ణాతుల నుండి సలహాలు తీసుకుంటారు.

**తుల:** లీజులు, లైసెన్సులను పొడిగించుకోవడానికి ప్రయత్నాలు చేస్తారు. సహోదర వర్గంతో విభేదాలు.

**వృశ్చికం:** మాట మీద నిలబడే వ్యక్తిగా పేరు సంపాదిస్తారు. ఆర్థిక విషయాలు ప్రధాన ప్రస్తావనాంశాలవుతాయి.

**ధనుస్సు:** దూర ప్రాంతాల్లోనివారి క్షేమ సమాచారం తెలుస్తుంది. ఉమ్మడి కొనుగోళ్లను సాగిస్తారు.

**మకరం:** విలాసవంతమైన వస్తువులు కొనుగోలు చేస్తారు. చిన్న పెట్టుబడులతో వ్యాపారం ప్రారంభం చేస్తారు.

**కుంభం:** దేవాలయం సందర్శిస్తారు. ఆదాయ,వ్యయాలు సరిసమానంగా ఉంటాయి.

**మీనం:** సాహిత్య కళా రంగాల పట్ల ఆసక్తి కనబరుస్తారు. ఆర్థిక పురోగతి సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## సైకో పరిపాలనలో రాష్ట్రం అట్టుడుకుపోతుంది

**చంద్రబాబునాయుడు అరెస్టు అమానుషం రాష్ట టిడిపి మహిళా అధ్యక్షురాలు అనిత**



పాయకరావుపేట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

సైకో పరిపాలనలో రాష్ట్రం అల్లకల్లోలంతో అట్టడుకుపోతుందని టిడిపి రాష్ట్ర మహిళాఅధ్యక్షురాలుమాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత అన్నారు. బుధవారం పాయకరావుపేట మెయిన్‌రోడ్ ప్రాంగణంలోఅనిత ఆధ్వర్యంలో ఆపార్టీ నియోజకవర్గం 4మండలాల నాయకులు కార్యకర్తలతో చంద్రబాబు అరెస్టుపై రిలేనిరాహారదీక్ష చేపట్టారు. తెలుగుదేశం పార్టీనాయకులను, ప్రతిపక్షంలో ఉన్న ఎవరినీ వదలకుండా అక్రమకేసులు బనాయించి అన్యాయంగా అరెస్టులు చేయడం గత నాలుగున్నరఏళ్ళ నుండి ప్రస్తుత ప్రభుత్వహయాంలో జరుగుతున్నట్లు చెప్పారు. 20ఏళ్ళు ప్రతిపక్షనేతగానూ 40ఏళ్ళు రాజకీయ అనుభవంఉన్న 14ఏళ్ళు ముఖ్యమంత్రిగా ప్రపంచం గుర్తించేస్థాయికి ఆంధ్రప్రదేశ్‌ను తీసుకువెళ్ళిన టిడిపి జాతీయఅధ్యక్షులు చంద్రబాబును అర్ధరాత్రి సమయంలో అక్రమంగా అరెస్టులు చేయడం వారికే చెల్లిందన్నారు. కంపెనీ బినామీనాయకులు బైటకు వచ్చి తామెవ్వరివద్ద పొరపాట్లు అవినీతి తలెత్తలేదని చెప్పుతున్నా ఎటువంటి ఆధారాలు లేకపోయినాచంద్రబాబును అరెస్టుచేసిన తీరుతెన్నులు పట్ల యావత్‌రాష్ట్రం గమనిస్తున్నట్లు తెలిపారు. చంద్రబాబునాయుడు పెళ్ళిరోజు సమయంలో కూడా జైలులో పెట్టించే నైజం ఉన్నవ్యక్తిగా అన్నారు.చంద్రబాబునాయుడు మీద నేరం నిరూపితమవ్వడం కల్ల అని ఎట్టిపరిస్థితులలోనూ అది జరగదన్నారు. టిడిపి నాయకులను కార్యకర్తలనూ ఎన్నిఇబ్బందులకు గురిచేసినా అరెస్టులు చేసినా మేమంతా రోడ్డుమీదకు వచ్చి చంద్రబాబుకు అండగా ఉంటామన్నారు. ఈఒక్క స్టెప్‌తో జగన్ తనగొయ్యి 151 అడుగులు త్రవ్వుకున్నారని ఇంకొంచెం ఎక్కువ రోజులు త్రవ్వుకుంటే 175అడుగులు త్రవ్వుకున్నట్లే అని చెప్పారు. ఈకార్యక్రమంలో పేటమండలపార్టీఅధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు, పట్టణపార్టీఅధ్యక్షులు పెదిరెడ్డిశ్రీను, నక్కపల్లి మండలపార్టీఅధ్యక్షులు కొప్పిశెట్టివెంకటేష్, ఎస్‌రాయవరం అధ్యక్షులు అమలకంటి అబద్ధం,కోటఉరట్ల అధ్యక్షులు జానకిశ్రీను, వినోద్‌రాజు, లాలంకాశీనాయుడు, పేట నియోజకవర్గ మహిళాఅధ్యక్షురాలు మల్లపురెడ్డిరమాకుమారి, యాళ్ళవరహాలబాబు, పల్లావిలియంకేరి, చింతకాయలరాంబాబు, కంకిపాటివెంకటేశ్వరరావు, సూరా సుబ్రహ్మణ్యం, కాశీవిశ్వనాధం, లెక్కలగోవిందు, గుల్లానాగరాజు వేములపూడిఅప్పారావు, చిరుకూరిపేర్రాజు, సూర్యభాస్కరచౌదరి, రాజాన ఆది, గారాకృష్ణప్రసాద్, వంకావెంకటరమణ, కురందాసుశివ, దేవవరపు వెంకటరమణ, పెన్నింటిసూరిబాబు, పెదిరెడ్డిపండు,చిక్కాలశ్రీను, మలిపెద్దివెంకటరమణ, ఏడిదసురేష్, కట్టాశ్రీను, గంపలచినరాజు, ముంజులూరిదుర్గాప్రసాద్, శాంతమ్మ, సన్యాసమ్మ, పిర్లకళ్యాణి, సత్యవరం టిడిపినాయకులు పెదిరెడ్డిశ్రీరాములు, రావాడగోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్‌పేటలో నూతన పింఛన్లు పంపిణీ

పాయకరావుపేటరూరల్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం ఎంఎస్‌పేట గ్రామసచివాలయం వద్ద బుధవారం కొత్తపింఛన్‌దారులకు జిల్లావ్యవసాయ సలహా మండలిచైర్మన్ చిక్కాలరామారావు చేతులమీదుగా పింఛన్లను పంపిణీచేసారు. ప్రభుత్వం అందచేస్తున్న పింఛన్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవలసిందిగా చిక్కాలరామారావు కోరారు. ఈకార్యక్రమంలో గెడ్డమూరి నీలవేణిశ్రీనివాసరావు, ఉపసర్పంచ్ గంటాసూర్యనారాయణ, ఎంపిటిసి కొంతంనరేష్, సచివాలయకన్వీనర్లు, సచివాలయసిబ్బంది, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.కృష్ణయ్యకు శుభాకాంక్షలు చెప్పిన చోడిపల్లి శ్రీనివాస్



నక్కపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

బిసిసంక్షేమసంఘం జాతీయఅధ్యక్షులు రాజసభసభ్యులు ఆర్‌కృష్ణయ్య జన్మదిన వేడుకలను పురస్కరించుకుని రాష్ట్రమత్స్యకారకార్పోరేషన్ డైరెక్టర్ చోడిపల్లిశ్రీనివాస్ బుధవారం శుభాకాంక్షలు తెలియచేసారు. బిసిల అభివృద్ధికోసం అవిరామంగా పాటుపడుతున్న ఆర్‌కృష్ణయ్యకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆభగవంతుని కోరుకుంటున్నట్లు చోడిపల్లిశ్రీనివాస్ ఈసంధర్భంగా తెలియచేసారు.

## టిడిపి మద్దతుగా మాజీమంత్రి గంటా ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న జనసేన నాయకురాలు

**అంగూరి లక్ష్మీ శివకుమారి**



నక్కపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ టిడిపికి మద్దతు తెలియచేస్తూ జనసేనపార్టీ పాయకరావుపేట నియోజకవర్గవీరమహిళ మాజీ ఎమ్మెల్సీ అంగూరిలక్ష్మీశివకుమారి మాజీమంత్రి ఉత్తరనియోజకవర్గ ఎమ్మెల్యే గంటాశ్రీనివాస్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ రధసారధి గెడ్డంబుజ్జి ఆదేశాలమేరకు బుధవారం చేపట్టిన రిలేనిరాహార దీక్షలో పాల్గొన్నారు.

## పవన్ నేతృత్వంలో అండగా ఉంటాం



**నారాలోకేష్‌కు జనసేన నేతలు సంఘీభావం**

నక్కపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

టిడిపి జాతీయప్రధానకార్యదర్శి నారాలోకేష్‌కు విశాఖజిల్లా జనసేన నేతలు జనసేనపార్టీ రాష్ట్రకార్యదర్శి బోడపాటిశివదత్, చోడవరం ఇంచార్జ పిఎస్ఎన్‌రాజు, కార్పోరేటర్ పీతలమూర్తియాదవ్, బుధవారం రాజమహేంద్రవరంనకు స్వయంగా వెళ్ళి తమ సంఘీభావం తెలియచేసారు. టిడిపిజాతీయపార్టీఅధ్యక్షులు చంద్రబాబునాయుడుపై కక్షసాధింపుచర్యలుగా అక్రమఅరెస్టుపై ఆగ్రహం వ్యక్తం చేసారు. అక్రమకేసులు బనాయించి ప్రభుత్వం ప్రతిపక్షాలను నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. జగన్ చేష్టలపై ప్రజలు ఇబ్బందిపడుతున్నట్లు తెలిపారు. తనకు సంఘీభావం తెలియచేస్తూ జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ నేతృత్వంలో అండగా ఉంటామన్న జనసేన నేతలకు నారాలోకేష్ ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలియచేసారు.

## రాష్ట్రంలో బ్రిటీష్‌పాలన కొనసాగుతుంది

**చంద్రబాబు అరెస్టుపై క్రొవ్వొత్తులతో నిరసన**

పాయకరావుపేట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



జగన్ పాలన అలనాటి బ్రిటీష్‌సామ్రాజ్యాన్ని మైమరపిస్తుందని ఆరోపించారు ఆరాచకాలనేని టిడిపి సస్పెండ్‌నేతలు ఉమ్మడిజిల్లా టిడిపి రూరల్‌పార్టీ మాజీ ఉపాధ్యక్షులు గొర్లెరాజాబాబు, పేటపట్టణటిడిపి మాజీటౌన్‌ప్రెసిడెంట్ ముజ్జూరినారాయణ అన్నారు. బుధవారం పాయకరావుపేటలో టిడిపి అధినాయకునిసమక్షంలో క్రొవ్వొత్తులతో నిరసన చేపట్టారు ఈసందర్భంగా రాజాబాబు, నారాయణరావు వీరుమాట్లాడుతూ సైకోపాలన కొనసాగితే రాష్ట్రానికి అధోగతేనని అన్నారు. కక్షసాధింపుచర్యలతో స్కిల్‌స్కాం అభియోగాలు మోపి టిడిపిజాతీయఅధ్యక్షులు చంద్రబాబును అక్రమ అరెస్టుచేయించిన ఘనత జగన్‌ దక్కిందన్నారు. చంద్రబాబు అరెస్టు కాబడి నేటికి 4రోజులు అయ్యిందన్నారు. చంద్రబాబు సమర్ధతను ఎవరూ కాదనలేరన్నారు. ఆలాంటి నేతను జైల్లో పెట్టి జగన్ ఓటమి భయం పట్టుకుందన్నారు. రాజకీయానికి ఇది రక్షణ కాదని పరిరక్షకోనం ఏవైనా చేసుకోండన్నారు. కక్షసాధింపుచర్యలతో ఇబ్బందులకు గురిచేయడం మంచి పద్ధతి కాదన్నారు. ఈకార్యక్రమంలో మాజీసర్పంచ్‌ఫోరం అధ్యక్షులు దేవవరపుఅనంద్, పెదరామభద్రపురం మాజీసర్పంచ్ కలిగట్లశ్రీను,తేదేపాయువనాయకులు గొల్లపల్లికాసు, సీనియర్‌నాయకులు సుంకరసూరిబాబు, తలారిరాజా,భజంత్రీశివ, గంపలసుబ్బారావు, కోమాలిసూరిబాబు, బసవపోయిన అప్పారావు, గంటాధామస్, కోనేటిబుజ్జి, నారపురెడ్డినానాజీ, శివకోటిగణేష్, సత్తిలేటినాగేశ్వరరావు, ముత్తెగణేష్, రమణ, ధనరాజు, గోవింద తదితరులు పాల్గొన్నారు.



## 278 నూతన పింఛన్లు మంజూరు

**ఎంపిడిఓ ఎల్.యాదగిరీశ్వరరావు**

రాజవొమ్మంగి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో గల 16 సచివాలయాల పరిధిలో 278 నూతన పింఛన్లు మంజూరైనాయని యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు తెలిపారు. సచివాలయాలు వారీగా యంపిడిఓ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అమీనాబాద్..04 పింఛన్లు, బడదనాంపల్లి..18, చెరుకుంపాలెం..23 పింఛన్లు, చికిలింత..21, దూసరపాము..09, గడుతుర్తి..04 పింఛన్లు, కింద్ర..26, లబ్బర్తి..23, లోదొడ్డి..11, రాజవొమ్మంగి..1 సచివాలయం. 34, రాజవొమ్మంగి..2 సచివాలయం 26 పింఛన్లు, శరభవరం..22, తంటికొండ..24, వంచంగి...23 పింఛన్లు, వాతంగి..11, జెడ్డంగి..19 పింఛన్లు మంజూరైనట్లు యంపిడిఓ వెల్లడించారు.

## నేడు మండల మహిళా సమైఖ్య సమావేశం

**ఏపిఎం ఆదినారాయణ**

రాజవొమ్మంగి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల మహిళా సమైఖ్య సమావేశం మండల సమైఖ్య అధ్యక్షురాలు కొనకం వరలక్ష్మి అధ్యక్షతన బుధవారం మండల సమైఖ్య కార్యాలయంలో జరుగుతుందని ఏపిఎం ఆదినారాయణ తెలిపారు. మండలంలో గ్రామసమైఖ్య లీడర్లు, సిసిలు తప్పనిసరిగా హాజరు కావాలని ఏపిఎం అన్నారు.

## పోలింగ్ కేంద్రాల సమస్యలపై వైకాపా పార్టీ తరుపున తహాశీల్దారుకు వినతిపత్రం



రాజవొమ్మంగి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం 53 అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో గల రాజవొమ్మంగి మండలంలో కొనసాగుతున్న 50 పోలింగ్ కేంద్రాల్లో సమస్యలపై వైకాపా మండల కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ తరుపున జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు మండల తహాశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారికి వినతిపత్రాన్ని బుధవారం కార్యాలయంలో ఇచ్చారు. పోలింగ్ కేంద్రాలు ఇరుకుగా ఉన్న 72 రాజవొమ్మంగి పోలింగ్ కేంద్రం, 87 గొబ్బిలమడుగు కేంద్రం, 150 వంచంగి కేంద్రం, 156 ఒగిపాలెం పోలింగ్ కేంద్రాలను ఇరుకుగా ఉన్న కారణంగా కొత్తగా దగ్గరలో ఉన్న స్కూల్ భవనాల్లోకి మార్పు చేయాలని కోరారు. ఒక్కో పోలింగ్ కేంద్రాల్లో అధిక ఓట్లు ఉన్నందున ఇంకో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. వివరాలు ఇలా ఉన్నాయి, 56 కింద్ర పోలింగ్ కేంద్రం, 67 బడదనాంపల్లి పోలింగ్ కేంద్రానికి ఇంకో పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలన్నారు. 157 చికిలింత పోలింగ్ కేంద్రం, 153 వంచంగి పోలింగ్ కేంద్రం మధ్యలో కరుదేవపాలెం గ్రామంలో ఒక పోలింగ్ కేంద్రం కావాలన్నారు. శరభవరం గ్రామంలో ఉన్న రెండు పోలింగ్ కేంద్రాల్లో ఉన్న ఓటర్లను సమానంగా రెండు కేంద్రాలకు సర్దుబాటు చేయాలని వినతిపత్రంలో వివరించారు. ఈపోలింగ్ కేంద్రాల సమస్యలను పరిష్కరించాలని తహాశీల్దారు తమ పార్టీల తరుపున కోరినట్లు సిపియం, జనసేన నేతలు ప్రభాతవార్తకు తెలిపారు. ఈకార్యక్రమంలో వైకాపా జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, సిపియం నాయకులు, సర్పంచ్ కుంజం జగన్నాధం, జనసేన మండల అధ్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు, జనసేన యువనేత కొచ్చా లోకేష్ పాల్గొన్నారు.

## వర్షం వస్తే పాఠశాల భవనంలో జలభయం



రాజవొమ్మంగి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం కిర్రాబు పంచాయతీ బోయిపాడు గ్రామంలో యంపిపి పాఠశాల భవనంలో విద్యాబ్యాసం వర్షం వస్తే కష్టతరంగా మారింది. వర్షం వస్తే భవనం కారిపోతుంది. ఒకటో తరగతి నుండి ఐదో తరగతి వరకూ 12 మంది గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు విదాబ్యాసం చేస్తున్నారు.ఈవిషయంపై రాజవొమ్మంగి మండల విద్యాధికారి కె.తాతబ్బాయిదొరను ప్రభాతవార్త ఫోన్‌లో వివరణ కోరగా ఈ పాఠశాల భవనం పాతదని అన్నారు. మండలంలో ఇలాంటి పాఠశాల భవనాలు సుమారు 15 ఉన్నాయని అన్నారు. ఇంకా పరిశీలించి వివరాలు ఇవ్వాలని సిఆర్పీలను ఆదేశించామన్నారు. ఈభవనాల వివరాలను అల్లూరి జిల్లా విద్యాధికారికి ఇవ్వడం జరుతుందన్నారు. నాడు..నేడు పధకం పేజ్.3లో నూతన భవనాల నిర్మాణానికి అనుమతులు రావచ్చునని అన్నారు. ఇప్పటికే నాడు..నేడు పధకంలో మొదటి విడత 22 భవనాలు, రెండో విడత 31 భవనాలను నిర్మించడం జరిగిందని యంఇఓ తాతబ్బాయిదొర వెల్లడించారు.

## సంక్షేమం వైసిపితోనే సాధ్యం..అదే ప్రజలవిశ్వాసం

**రావణాపల్లి గడపగడపలోనూ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి ఆదరణ**

కొయ్యూరు, సెప్టెంబర్13, ప్రభాతవార్త



సంక్షేమం వైసిపిప్రభుత్వంతోనే సాధ్యమని ప్రజల నమ్మకమని, అందుకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమానికి ప్రజలనుండి విశేషాదరణ లభిస్తోందని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి అన్నారు. బుధవారం మండలంలోని రావణాపల్లి గ్రామసచివాలయం పరిధిలోని రావణాపల్లి, తోటలూరు, రేవడివీధి, పాతరావణాపల్లి గ్రామాల్లో నిర్వహించిన గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి 390గడపలను సందర్శించారు. సందర్శించిన ప్రతి గడపలోనే ఆమె ప్రజలనుండి విశేష ఆదరణ లభించింది. ఈ సంధర్భంగా సిఎం జగన్ నేతృత్వంలోని వైసిపిప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ,అభివృద్ధి పధకాలను ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి ప్రజలకు వివరించారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజలవద్దకే సంక్షేమపధకాలను అందిస్తుందని, అయితే టిడిపిప్రభుత్వం వస్తే ఈ సంక్షేమపధకాలను నిలుపుదల చేస్తుందని గుర్తించాలని ప్రజలను కోరారు. సంక్షేమాన్ని అందిస్తున్న ప్రభుత్వాన్నే ప్రజలు మరలా ఎన్నుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థాని ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, ఎఎంసి డైరెక్టర్ అచ్యుత్, ఎంపిపి బడుగురమేష్, వైస్‌ఎంపిపిలు అప్పనవెంకటరమణ, అంబటినూకాలమ్మ, వైసిపిమండలాధ్యక్షులు జల్లిబాబులు, బిసిడైరెక్టర్ గాడినాగమణి, ట్రైకార్‌డైరెక్టర్ సుమర్ల సరస్వతి, సచివాలయమండల కన్వీనర్ బండిసుధాకర్, జిల్లాఎగ్జిక్యూటివ్‌మెంబరు నీలాపుసూరిబాబు, సర్పంచ్‌ఫోరం అధ్యక్షులు ముసిలినాయుడు, సర్పంచులు జంపారాజకుమారి, కోడాచినతల్లి, సుర్లచంద్రరావు, రావుల సింహాచలం, కురుజుపెంటమ్మ, ఎంపిటిసి సడ్డామల్లేశ్వరి, సోషల్‌మీడియా కోకన్వీనర్ గాడిఅచ్చిరాజు, సీనియర్‌నేతలు గాడిసత్యనారాయణ, కాళ్లవనంబాబు, దూపంశ్రీను, ఎ.రామరాజు, బంటుబుజ్జి, వార్డుమెంబర్లు గొట్టుపల్లిలక్ష్మి, కె.లక్ష్మణరావు, మాదల ఉష, పలువురు మండలస్థాయి అధికారులు, స్థాని గ్రామసచివాలయ సిబ్బంది, గ్రామవాలంటీర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పాతరావణాపల్లి టిడిపి వైస్‌సర్పంచ్ వైసిపి తీర్ధం



కొయ్యూరు,సెప్టెంబర్13, ప్రభాతవార్త

మండలంలోని రావణాపల్లి పంచాయితీ, పాతరావణాపల్లి గ్రామానికిచెందిన టిడిపి వైస్‌సర్పంచ్ జంపారాంబాబు బుధవారం పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి సమక్షంలో వైసిపితీర్ధం పుచ్చుకున్నారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి టిడిపివైస్‌సర్పంచ్ జంపారాంబాబుకు వైసిపి కండువాకప్పి పార్టీలోనికి సాదరంగా ఆహ్వానించారు. ఈ సంధర్భంగా వైస్‌సర్పంచ్ జంపారాంబాబు మాట్లాడుతూ–వైసిపిఅధినేత, సిఎం జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి,సంక్షేమపాలన నచ్చి వైసిపిలో చేరుతున్నట్లు తెలిపారు. కాగా వైసిపిపార్టీలో క్రమశిక్షణగల నాయకత్వం ఉందని, ఇటువంటి పార్టీలోనికి నిబద్ధత కలిగిన నాయకులు ఎవరొచ్చినా ఆహ్వానిస్తామని ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి అన్నారు.కార్యక్రమంలో ఎంపిపి బడుగురమేష్, వైస్‌ఎంపిపిలు అప్పనవెంకటరమణ, అంబటినూకాలమ్మ, వైసిపిమండలాధ్యక్షుడు జల్లిబాబులు, ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, బిసిడైరెక్టర్ నాగమణి, ట్రైకార్‌డైరెక్టర్ సుమర్లసరస్వతి, సచివాలయ మండలకన్వీనర్ బండిసుధాకర్, ఎఎంసిడైరెక్టర్ అచ్యుత్, మండలసర్పంచ్‌ల ఫోరంఅధ్యక్షుడు ముసిలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎంతో సౌమ్యుడు మాజీసర్పంచ్ క్రీ.శే. అల్లంనూకరాజు

**ఘనంగా నివాళులర్పించిన జిసిసి మాజీచైర్మన్, సిపిఐ నేతలు**

కొయ్యూరు, సెప్టెంబర్13, ప్రభాతవార్త



మండలంలోని కొమ్మికపంచాయితీ మాజీసర్పంచ్ అల్లంనూకరాజు ఈ మంగళవారం గుండెపోటుతో మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ నేపధ్యంలో బుధవారం కొమ్మికపంచాయితీ, కర్నికపాలెంలో జరిగిన అల్లంనూకరాజు అంత్యక్రియల్లో జిసిసిమాజీ చైర్మన్,టిడిపినేత ఎంవివిప్రసాద్, ఎంపిపి బడుగురమేష్, సిపిఐనేతలు శివలంకకొండలరావు, ఇరువాడదేవుడు, వియ్యపునానాజి, మేకాభాస్కరావు, దర్శిసతీష్, దారమల్లేసు, మాజీజెడ్పీటిసి గాడిశ్రీరామ్మూర్తి,మాజీఎంపిటిసి చెల్లారావు తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు. అల్లంనూకరాజు ఎంతో సౌమ్యుడని, ప్రజలకు సేవచేసే స్వభావంగల నాయకుడని కొనియాడారు.

## ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



నక్కపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

నక్కపల్లి మండల ఎపిటిఎఫ్ సభ్యత్వ క్యాంఫెయిన్‌లో భాగంగా పలుపాఠశాలల సందర్శించిఅనేక సమస్యలు తెలుసుకున్నారు. ఈసంధర్భంగా జరిగిన కార్యక్రమంల వేణుమాట్లడుతూ ఇప్పటికే చాలామంది టీచర్లుకు జీతాలు అందలేదని తక్షణమేజీతాలు చెల్లించాలని, పాఠశాలలలో మెర్జింగ్‌వల్ల అనేక పోష్టులు రద్దుఅయ్యాయని వెంటనే నిలుపుదల చేయాలని, పెండింగ్‌లోఉన్న డిఎ ఎరియర్సు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో ఎపిటిఎఫ్ రాష్ట్రప్రధానకార్యదర్శి బివెంకటపతిరాజుతో పాటుగా ఎపిటిఎఫ్ అధ్యక్షులు కొండలరావు, రాష్ట్రకార్యదర్శి శ్రీను, ప్రధానకార్యదర్శి అప్పలరాజు, కృష్ణ, రంగబాబు, సింహాచలం, రాజేష్, సురేష్, వెంకటరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు అంగన్‌వాడీ హెల్పరు పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

**సిడిపిఓ ఎల్.దేవమణి**

రాజవొమ్మంగి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి ఐసిడియస్ ప్రాజెక్టు కార్యాలయం పరిధిలో నాలుగు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీ అయిన హెల్పరు పోస్టులకు ఈనెల 22 తేదీ సాయంత్రం ఐదు గంటలు లోపు రాజవొమ్మంగి ప్రాజెక్టు కార్యాలయానికి దరకాస్తులను అందించాలని సిడిపిఓ యల్.దేవమణి తెలియజేస్తున్నారు. రాజవొమ్మంగి బిసి కాలనీ, దూసరపాము..1, కింద్ర..2 అంగన్‌వాడీ కేంద్రం, బోయిపాడు గ్రామాల్లో గల అంగన్‌వాడీ కేంద్రాల హెల్పర్లు పోస్టుల అర్జీ చేసుకోవడానికి వివరాలు ఇలా ఉన్నాయి. పదోతరగతి ఉత్తీర్ణులు కావాలన్నారు. ఆగ్రామ స్థిరనివాస్థులుగా రెవిన్యూ అధికారులుతో నివాస ధ్రువీకరణ పత్రం, ఎస్టీ కులధ్రువీకరణ పత్రం, ఆధార్, రేషన్‌కార్డు జిరాక్సు కాఫీలపై గెజిటెడ్ అధికారితో అటెస్టేషన్ చేయించి రెండు సెట్లు, రెండు పాస్ పోటోలు, ఒక కవరుపై రూ.5లు స్టాంప్ అంటించి, చిరునామా వ్రాసి ఇవ్వాలన్నారు. మరిన్ని వివరాలను కార్యాలయం పనిచేసే వేళల్లో సంప్రదించాలని సిడిపిఓ అన్నారు.

## 2022-2023 టెంత్ ఇంటర్ సగర కుల విద్యార్ధులకు ప్రోత్సహకాలు

గాజువాక,సెప్టెంబర్013,ప్రభాతవార్త



విశాఖ ఉమ్మడి జిల్లాల సగరకుల సంఘం ఆధ్వర్యంలో 2022-2023సం.లో పదవతరగతి, ఇంటర్మీడియట్ చదువుకొని ఉత్తమ ఫలితాలను సాధించిన సగరకుల విధ్యార్ధులకు ఉమ్మడి జిల్లాల సగర కుల సంఘం అధ్యక్షుడు గుర్రం నూకరాజు అధ్యక్షతన ప్రోత్స హకాలు అందించారు. బుధవారం కూర్మన్న పాలెం అక్షిత పంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర బద్వాల జిల్లా స్పెషల్ డిప్యూటి కలెక్టర్ చీరాల శ్రీనివాసులు పాల్గొని మాట్లాడుతూ సగరకులస్తులందరూ ఐక్యంగా ఉండాలని, విద్య వైద్య రాజకీయ, వ్యపార, ఆర్ధిక రంగాలలో రాణించాలని కోరారు. సగరకులస్తుల అభివృద్దికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. పోలవరం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జె.రామాంజనేయులు మాట్లాడుతూ సగరజాతి ఔన్నత్యాన్ని, పుట్టుకను,చరిత్రలో జాతి గొప్పతానాన్ని తెలియజేసారు.ఎంతో ఘన చరిత్ర ఉన్న సగరజాతి అన్ని రంగాలలో వెనుకబడి ఉందని ఆవేదనలను వ్యక్తం చేసారు.ప్రభుత్వాల ఆదరణ, గుర్తింపు లేక సగర కులం వెనుకబడిపోతుందని,సమావేశాల ద్వారా చైతన్య పరిచి ఐక్యమత్యంతో ముందుకుసాగినప్పుడు అభివృద్ది చెందుతామని పిలపు నిచ్చారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా మన కులాభివృద్దికి ఎంతో దోహద పడతాయని,నిర్వాహాకులను ఈ సంధర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారి ప్రభాకర్, అంతర్జాతీయ వెయిట్ లిఫ్టర్ చిరంజీవి,డాక్టర్ నక్కఆశపావని, రాష్ట్ర సగర కార్పోరేషన్ డైరెక్టర్, ప్రముఖులు గుర్రం శంకరరావు, తంగిళ్ళ తేజ,సంఘం నాయకులు గండికోట తాతారావు,గుర్రం సింహాచలం, మొగలి సన్యాసిరావు, నక్కరాంబాబు, నక్క పెంటయ్య, సగర ఉద్యోగులు కాంట్రక్టర్లు, వ్యాపారులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా అరెస్టు చేసిన చంద్రబాబును బేషరతుగా తక్షణమే విడుదల చేయాలి



గాజువాక,సెప్టెంబర్013,ప్రభాతవార్త

స్కిల్ డవలప్మెంట్ కేసులో అక్రమంగా అరెస్టు చేసిన ఏపీ మాజీ ముఖ్యమంత్రి, తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడును ప్రభుత్వం తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని స్టీల్ టిఎన్‌టియుసి నాయకులు కోనసోమినాయుడు, నమ్మి సింహాద్రి డిమాండ్ చేసారు. జీవీయంసీ 74వ వార్డు కోనవానిపాలెంలో సోమినాయుడు ఆద్వర్యంలతో అరెస్టైన చంద్రబాబునాయుడు మచ్చలేని చంద్రుడులా ఆరోగ్యంగా తిరిగిరావాలని కోరుతూ శ్రీకృష్ణభగవానునికి ప్రత్యేకపూజలను నిర్వహించారు. ఈ సందర్బంగా 74వ వార్డు తెదేపా ఇంచార్జ్ వియ్యపు కొండబాబు, స్టీల్ టియన్‌టియుసి ప్రధాన కార్యదర్శి నమ్మి సింహాద్రి మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడుపై అక్రమంగా బనాయించిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేసారు. ముఖ్యమంత్రి జగనే పెద్ద అవినీతి పరుడని, దానిని కప్పి పుచ్చుకోవడానికి ప్రతి పక్షాలను అవినీతి పరులుగా చిత్రీకరించి ప్రజలకు తప్పుడు సంకేతం ఇస్తున్నారని దీనిని ప్రజలు గమనిస్తున్నారని, రానున్న ఎన్నికలలో ప్రజలే జగన్‌కు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వియ్యపు అప్పలనాయుడు,ఈగల శ్రీను, ఉరుకూటి అప్పారావు, వియ్యపు అప్పలరాజు, తెదేపా నాయకులు కోనరమణ, దుర్గప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ హైస్కూల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా దంత వైద్య పరీక్షలు

ములగాడ,సెప్టెంబర్013,ప్రభాతవార్త



పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం జీవీయంసీ 59వ వార్డు పరిధి ములగాడ హౌసింగ్ కాలనీలో ఉన్న ప్రతిభ హైస్కూల్ ఆవరణలో హైస్కూల్ ప్రధానోపాద్యాయురాలు తోనంగి వెంకటరమణి ఆధ్వర్యంలో గాజువాక వి డెంటల్ సౌజన్యంతో ఉచిత మెగా దంత వైద్యపరీక్షలను నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో గాజువాక వి డెంటల్ వైద్యుల పర్యవేక్షణలో దంత రోగులకు ఉచితంగా దంత పరీక్షలు నిర్వహించి, అవగాహన కల్పించారు. దంత వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు పరీక్షలు చేసుకోవాలని, అవసరమైన వైద్య సేవలను పొందాలని దంతరోగులకు వైద్యులు డైరెక్టర్ డా. హరికిషోర్,డా.పృధ్వి, డా.గాయిత్రిలు సూచించారు. దంత రోగులకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ఎటువంటి దంతసమస్యలున్న నయం చేసుకోవచ్చునని డాక్టర్లు తెలిపారు. ఈ సందర్బంగా తోనంగి వెంకటరమణి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలను రోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ స్కూల్ ఉపాద్యాయులు, విద్యార్ధులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్‌తో కలిసిన చోడవరం జనసేన ఇన్‌చార్జి



చోడవరం, సెప్టెంబరు 13, ప్రభాతవార్త

ఏపీ మాజీ ముఖ్యమంత్రి టీడీపీ పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేసిన సందర్భంలో వారి కుమారుడు టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను రాజమండ్రిలో కలిసి వారికి సంఘీభావం తెలియజేసినట్టు చోడవరం జనసేన పార్టీ ఇన్‌చార్జి పీవీఎస్ఎన్‌రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన లోకేష్‌తో మాట్లాడిన విషయాలు వెల్లడించారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం వ్యవస్థల్నీ అడ్డుపెట్టుకుని ముఖ్యంగా పోలీసు వ్యవస్థ ద్వారా ప్రతిపక్షాలని అణచివేయాలని చూడటం చాలా దుర్మార్గమని ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిన అవసరం ఎంతైనా వుందని తదెలియజేయశారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ చట్టబద్ధమైన ప్రజాస్వామ్య బద్ధమైన రాజకీయాలు చేయాలని ప్రయత్నిస్తున్నారని ఆ దిశగా వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి మమ్మల్ని అందరినీ ముందు నడిపిస్తున్నారని వారికి గుర్తు చేశారు. రాష్ట్రంలో ఈ నిరంకుశ అవినీతి వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి ప్రతిపక్షాలు కలిసి పోరాడాలని లోకేష్ చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్, రాష్ట్ర జనసేన కార్యదర్శి పాయకరావుపేట జనసేన పార్టీ నాయకులు బోడపాటి శివదత్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో వైఎస్ఆర్ కంటి వెలుగు

చోడవరం, సెప్టెంబరు 13, ప్రభాతవార్త



వైఎస్ఆర్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రం నుంచి పీవీరమేష్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి కంటి చూపుతో బాధపడుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా కంటి అద్దాలు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ఈ రోజు నిర్వహించి 23 మందిని గుర్తించారు. కార్యక్రమంలో ఎంఈవో ఎస్.జయలక్ష్మి మాట్లాడుతూ పిల్లలు నుంచి పోషక ఆహారం తీసుకోవాలి అలాగే పాఠశాలలో అందించే మధ్యాహ్న బోజన తీసుకోవడం వలన శారీరకంగా దృఢంగా వుండలమని పిల్లకు తెలియజేశారు. కార్యక్రమంలో బాలికల ఉన్నత పాఠవాల ప్రధాన ఉపాధ్యాయులు రామిరెడ్డి పాఠశాల చైర్మన్ కుమారి సీఆర్ఎంటీ కేవీఎం నాయుడు సహిత ఉపాధ్యాయులు దేముడునాయుడు పాల్గొన్నారు.

## సిబిఎన్ మిత్రమండలి ఆధ్వర్యంలో చంద్రబాబు కోసం ప్రత్యేక పూజలు




గాజువాక,సెప్టెంబర్011,ప్రభాతవార్త

స్కిల్ డవలప్మెంట్ స్కాం కేసులో అరెస్టైన మాజీ ముఖ్యమంత్రి, తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అరోగ్యంగా, కడిగిన ముత్యంలా బయటకు రావాలని కోరుతూ చంద్రబాబునాయుడు మిత్రమండలి ఆధ్వర్యంలో గాజువాక శ్రీకుంచమాంబ ఆలయంలో ప్రత్యేక పూజలతోపాటు, 101కొబ్బరి కాయలను కొట్టి అమ్మవారిని వేడుకున్నారు.అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను దుయ్యబడుతూ నినాదాలు చేసారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో సిబిఎన్ మిత్రమండలి ప్రతినిధులు మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షసపాలన నశించాలని, చంద్రబాబునాయుడను అక్రమంగా అరెస్టు చేసి పైశాచిక ఆనందం పొందుతున్న సైకో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. చంద్రబాబు నాయుడు అరెస్టు అక్రమం అని, తక్షణమే చంద్రబాబునాయుడపై బనాయించిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేసారు. త్వరలోనే చంద్రబాబునాయుడు జైలు నుంచి విడుదల అవుతారని అన్నారు.రానున్న ఎన్నికలలో జగన్‌కు ప్రజలు బుద్ధి చెబుతారని, 2024ఎన్నికలలో అఖండ మెజార్టీతో తేదేపా గెలుస్తుందని, తిరిగి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవుతారని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సిబిఎన్ మిత్రమండలి అధ్యక్షుడు పాండ్రంకి జయరాజు నయుడు, సభ్యులు దేవుపల్లి సీతారాం, ఉరుకూటి పైడిరాజు, పి.ధనరాజు, పూడి శాంతి, అండిబోయిన గురుమూర్తి,తిప్పల స్వాతి, ఈటి శ్రీను, పసుపులేటిశ్రీను, చంద్రమ్మ, రేణుక, అధిక సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేలమీద నిద్రిస్తున్న వసతిగృహ విద్యార్ధినులకు సౌకర్యాల కల్పన

పాయకరావుపేట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

నేలమీద నిద్రిస్తున్న సోషల్ వెల్ఫేర్ తుని గరల్స్ హాస్టల్ విద్యార్ధినులు 72మందికి 72పరుపులు అలాగే 72 పిల్లోస్, పుస్తకాలు తుని రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 15వతేదీన పంపిణీచేయనున్నట్లు ఆర్‌టిఎన్ సెక్రటరీ కెకిషోర్‌రెడ్డిబుధవారం తెలియచేసారు. పాయకరావుపేట, తుని జంటపట్టణాల పరిధిలోనే కాక అనేక ప్రాంతాలలో రెడ్డిసంక్షేమం పేరిట నిరుపేదలకు పలు సేవాకార్యక్రమాలు అందిస్తూ అందరిమన్ననలను పొందుతున్న కెకిషోర్‌రెడ్డి రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఆర్‌టిఎన్ సెక్రటరీగా కూడా సేవాకార్యక్రమాలు చేపట్టడం అలాగే కిషోర్‌రెడ్డి సేవాదృక్పదం పట్ల శ్రీసరస్వతీవిద్యాసేవాసమితి వ్యవస్థాపకఅధ్యక్షులు నిత్యాన్నదాత గొర్రెల శివరామకృష్ణతో పాటు అంతా అభినందిస్తున్నారు.

## ఎంపి జివిఎల్ నేతృత్వంలో 50 లక్షల మందికి వర్తించనున్న ఒబిసి రిజర్వేషన్



### -జివిఎల్‌ను కలిసిన ఒబిసి నాయకులు

జగదాంబ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

ఢిల్లీలో ఎన్‌సిబిసి చైర్మన్ హన్సరాజ్ గంగారామ్ అహిర్ ఎంపి జివిఎల్‌నరసింహారావు నేతృత్వంలో ఒబిసి హియరింగ్ తూర్పుకాపు సంఘంనాయకులు కరణంరెడ్డినరసింగరావు, గొర్లె శ్రీనివాసనాయుడు తదితరులు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తూర్పుకాపుసంఘం నాయకులు భారీగా తరలివెళ్లి తమ గోడును కమిషన్‌ముందు వెలిబుచ్చారు. ఈ సందర్భంగా ఎంపి జివిఎల్ మాట్లాడుతూ 2008లో రాష్ట్రం అంతటా తూర్పుకాపులకు బిసిరిజర్వేషన్లు ఇచ్చి రాష్ట్రం అంతటా ఒబిసి రిజర్వేషన్లు అమలుకు ప్రయత్నచేయలేదని, తూర్పుకాపులనుగత కొని సంవత్సరాలుగా మోసం చేసారనిఅన్నారు. తూర్పుకాపు సంఘం తరుపున కరణంరెడ్డినరసింగరావు, గొర్లెశ్రీనివాసనాయుడు తదితరులు మా దృష్టికిసంవత్సరం క్రితం ఈ విషయం లిఖితపూర్వకంగా తెలియచేయడంతో కేంద్రమంత్రి సంబంధత నేషనల్ బిసికమిషన్‌చైర్మన్ దృష్టికి తీసుకొని వెళ్ళడంతో ఈనెల 13న ఢిల్లీ మహారాష్ట్రభవన్‌లోజరిగేహియరింగ్‌లోపాల్గొన్నానని, రాష్ట్రప్రభుత్వంనకు, జివిఎల్‌కి హియరింగ్‌కు రావాలని జారీచేసారన్నారు. ఢిల్లీలో రాష్ట్రంతరుపున బిసి కమిషన్ అధికారులు అనుకూలంగా పత్రాలు సమర్పించారన్నారు. తదుపరి పార్లమెంట్‌లో బిల్లుపెట్టి ఆమోదం పొందిన వెంటనేరాష్ట్రవ్యాప్తంగా ఉన్న50లక్షల మంది తూర్పుకాపులకు ఒబిసి వర్తిస్తుందన్నారు. ఈ సందర్భంగా గొర్లెశ్రీనివాసనాయుడు, కెవిఆర్ ఎంపి జివిఎల్‌కిధన్య వాదాలు తెలిపారు. ఎంపి జివిఎల్‌చొవతోతూర్పుకాపుల చిరకాల వాంఛ త్వరలోనెరవేరనుందని అన్నారు. వీరితోపాటు శిష్టకరణాలు, కళింగకోమటి, శొండి, అరవ కుఆల ఘం నాకులుకడా తమతమ వినతులను సమర్పించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు ఒబిసి నేషనల్ చైర్మన్‌డాక్టర్‌లక్ష్మణ్, ఎంపి బెళ న్గనా చంద్రశేఖర్, కింజరాపురామ్మోహన్‌నాడుడు, తూర్పుకాపు చైర్మన్ మామిడిశ్రీకాంత్, వర్కింగ ప్రెసిడెంట్ బలగం సేఉబందు సీతాఆం, ఒమిసిసాథనకమిటి కన్వీనర్ సరిపిడకల రామారావు, పల్లావెంకటరావు, టి.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## 18 నుంచి వినాయక నవరాత్రి మహోత్సవాలు ప్రారంభం

జగదాంబ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



జాతీయరహదారి లో గల శ్రీశ్రీశ్రీ లక్ష్మీవినాయక ఆలయంలోఈనెల 18 నుంచి 26వతేదీ వరకు వినాయక నవరాత్రి మహోత్సవాలు శైవాగమ సాంప్రదాయంలో మంగళధ్వని, అభిషేకములు, హోమములు, అర్చన హారతి, సాంస్కృతిక కార్యక్రమాలతో ఘనంగా జరుగుతాయి. శ్రీలక్ష్మ వినాయకనవరాత్రిమహోత్సవాలకు సంబంధించి ఆహ్వానపత్రికను శైవాగమ పండితులు శ్రీబాలానంద శివాచార్య స్వామివారు ఆలయ సనినథానంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తు స్వామివారికినిర్వహించే ఉత్సవాల్లోభక్తులు యావన్మంది పాల్గొనిశ్రీలక్ష్మీ వినాయక స్వామి వారి పరిపూర్ణమైన అనుగ్రహాన్ని పొందాలని కోరారు. ఈ తొమ్మిది రోజులపాటు ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటల నుండి 2 గంటల వరకు నారాయణసేవ అన్నప్రసాద వితరణ నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమ పత్రికా విష్కరణ కార క్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్తఎంవి రాజశేఖర్, యుఎస్‌శర్మ, రైల్వేమూర్తి, జివిస్టీ వేణుగోపాల్, శ్రీగురుపాద సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 5న సన్ పై ఓవర్సీస్ వెబ్ సైట్ ఆవిష్కరణ



విశాఖపట్నం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

అక్టోబర్ 5వ తేదీన సన్ పై ఓవర్సీస్ వెబ్ సైట్‌ను విఎంఆర్డిఏ చిల్డ్రన ఏరినా లో ఘనంగా ఆవిష్కరిస్తామని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర కె శృతి తెలిపారు. ఆంధ్రా యూనివర్సిటీ దిగ్విజయం గా 100వ వసంతంలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంలో ఈకార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను ఆంధ్రా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి జి వి డి ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. విదేశాలకు వెళ్లి చదువు కోవాలనే అర్హత గల విద్యార్థులకు తమ సన్ పై సంస్థ ద్వారా అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అటువంటి విద్యార్థులు అక్టోబర్ 5వ తేదీన విఎంఆర్డిఏ చిల్డ్రన్స్ ఏరీనాలో తాము ఆవిష్కరించ బోయే తమ సంస్థ వెబ్ సైట్ ను అనుసరించాలన్నారు. అటువంటి విద్యార్థులు అక్టోబర్ 5వ తేదీన విఎంఆర్డిఏ చిల్డ్రన్ ఏరీనాలో తాము ఆవిష్కరించ బోయే తమ సంస్థ వెబ్‌సైట్ ను అనుసరించాలన్నారు. ఈపోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నేషనల్ మీడియా చైర్మన్ కమల్‌కనూకసమర్ రైట్‌స నేషనల్ చైర్మన్ వాసు కన్స్యూమర్ రైట్స్ చైర్మన్ బల్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. తమ సంస్థ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్లు డా.సూర్యతేజ నరేన్ రెడ్డి (ఎన్ఆర్ఐ, కెనడా) తిరుపతిరెడ్డి తదితరులు సంస్థ కార్యాకలాపాల్లో తమ సమర్థ వంతమైన సేవలను అందించడానికి సంసిద్ధంగా ఉన్నారన్నారు.

## పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుదలకు పౌష్టికాహారం కీలకం

### -ఎపిసిఆర్పీసి సభ్యులు సీతారాం

జగదాంబ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుదలకు పౌష్టికాహారాన్ని అందించడమే కీలకమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొందుసీతారాం అన్నారు. బుధవారం మర్రిపాలెంలోని ఐసిడిఎస్ సిడిపిఒ కార్యాలయంలో నిర్వహించన పౌష్టికాహార మాసోత్సవ వేడుకలకు సితారం ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. సిబ్బంది తయారుచేసిన పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు లక్షలకోట్లు బడ్జెట కేటాయంపులు జరుపుతున్నాయన్నారు. కార్బోహైడ్రేట్లు, విటమిన్లు, ప్రటీన్లు, జింక్, కాలిషయం, సిలినియం, ఖనిజలవణాలు వంటిసూక్ష్మ పోషక పదార్థాలు పిల్లలకు ప్రతీరోజూ అందేలా ప్రతీ అంగన్వాడీ కార్యకర్త విధిగా తల్లిదండ్రుల్లో, మాజలోనుఅవగాహన కల్గించే కార్యక్రమాలకుశ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. పౌష్టికాహార లోపాన్ని అధిగమించే చర్యలకు కమిషన్‌ప్రభుత్వానికి వివిధ సిఫార్సులు చేస్తున్నట్లు తెఇపారు. ఐసిడిఎస్, సిడిపిఒలు శ్రీలత, వెంకటేశ్వరిమాట్లాడుతూ పిల్లల్లో మానసిక, శారీరక ఎదుగుదలకు పౌష్టికాహారం కీలకమని, ఇద లోపిస్తె ఎదుగుదల లేకపోవడం అర్థచేసుకునే శక్తి కోల్పోవడం, వివిధ వ్యాధులు చుట్టిముట్టడంతో విద్యకు దూరంగాఉండడం తదితర అంశాలను దృష్టిలో ఉంచుకుని పౌష్టికాహారం క్రమం తప్పకుండా అందిస్తుండడమే కాకుండా, అవగాహనాకార్యక్రమాలు నిర్వహిస్తున్నాని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాబాలల సంరక్షణ అధికారి రమేష్, సిఆర్‌ఎంటిలు భాగ్యలక్ష్మి, సైదా, అంగన్వాడీ సూపర్వైజర్‌లు, కార్యకర్తలు, .శేఖర్, లవకళ, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియాను భారత్‌గా పేరు మార్చాలి అని ప్రతిపాదపై చర్చ



విశాఖపట్నం సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

ప్రజాభిప్రాయం ప్రసంగాన్ని రూపొందించడంలో జర్నలిస్టులు కీలకపాత్ర పోషిస్తున్న వ్యక్తులు వివిధ సంఘాల ప్రతినిధులందరూ దృష్టి సారించి ప్రతిపాదిత మార్పులు వాటి వెనుక నున్న చారిత్రిక సాంస్కృతిక నేపథ్యంపై ప్రజల అవగాహనకు గణనీయంగా తోడ్పడుతుంది త్రిభువన్‌సింగ్ బుధవారం ఉదయం డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్లెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియాను భారత్ గా పేరు మార్చాలని ప్రతిపాదన పై చర్చ గోష్టి జరిపారు.

## సూరేంద్రపాలెంలో ఐసిడిఎస్, వెలుగు పోషణ



కొయ్యూరు, సెప్టెంబర్13, ప్రభాతవార్త

బుధవారం మండలంలోని కొయ్యూరు ఐసిడిఎస్‌పరిధిలో కొయ్యూరు, రాజేంద్రపాలెం సెక్టార్లపరిధిలోని సూరేంద్రపాలెం, రాజేంద్రపాలెం అంగనవాడికేంద్రాల్లో వేర్వేరుగా వెలుగు, ఐసిడిఎస్ శాఖల అధికారులు సంయుక్తంగా పోషణమహ కార్యక్రమం నిర్వహించారు. వేర్వేరుగా జరిగిన ఈ వినూత్నకార్యమంలో వెలుగుహెచ్‌డి సిసి గాంధీప్రసాద్, ఐసిడిఎస్‌సూపర్‌వైజర్‌లు మహాలక్ష్మి, కొండమ్మ, సెక్టార్‌పరిధిలోని అంగనవాడికేంద్రాల కార్యకర్తలు పివిరమణమ్మ, ఎల్.రత్నకుమారి, పి.సోములమ్మ, ఎ.అమ్మాజి, బి.సింహాచలం, జె.వెంకాయమ్మ, కె.లక్ష్మి, కె.రమణమ్మ, కె.బేబి, పి.బేబీ, బి.సత్యవతి, పి, అనితలక్ష్మి, వి.వరలక్ష్మి, జి.చినాలమ్మ, జి.దేవమణి, ఎస్.రాజేశ్వరి, పి.ఉషాలక్ష్మి, ఎస్.జోగులమ్మ, కె.జమున, చిలకమ్మ, కె.రాణి, పి.నారాయణమ్మ, ఎన్.ఉమాభారతి, అలాగే సూరేంద్రపాలెంలో జిపిరమ్యలత, డివిరమణమ్మ, కె.రాజేశ్వరి తదితరులు అలాగే మహిళాపోలీసు ఎంఎస్‌కె భవాని, అలాగే హెల్పర్లు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు. సూరేంద్రపాలెం కార్యక్రమంలో ఒకరికి అన్నప్రాసనం చేయడం జరిగింది.

## సారాబట్టీపై పోలీసులు దాడులు

రాజవొమ్మంగి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం దూసరపాము నుండి సుబ్బంపాడు గ్రామం వైపు వెళ్ళే రహదారి ప్రాంతంలో దూసరపాము శివారున అటవీప్రాంతంలో సారాబట్టీ నిర్వహిస్తున్నట్లు బుధవారం ఉదయం రాజవొమ్మంగి ఎస్.హెచ్.ఓ తోర్లపాటి గోపి నరేంద్రప్రసాద్‌కు వచ్చిన సమాచారంతో రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్ అడిషనల్ ఎస్ఐ జాన్‌కుమార్ సిబ్బందితో కలిసి దాడి చేసారు. జాన్‌కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సారా బట్టీ వద్ద 50 లీటర్లు బెల్లం ఊట, అల్యూమినియం పాత్రను స్వాదీనం చేసుకున్నామన్నారు. 10 లీటర్లు నాటుసారాతో దూసరపాము గ్రామానికి చెందిన జి.వెంకన్నబాబు (32) అనే వ్యక్తిని పట్టుకుని అరెస్టు చేసి కేసు నమోదు అనంతరం అడ్డతీగల కోర్టులో హాజరు పర్చగా రిమాండ్ విధించారన్నారు.

## 15 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటింటా సర్వే ప్రారంభం

### -16నుంచి ఏఎన్‌ఎంలు, సిహెచ్వోలు ఆశ వర్కర్లు ఇంటింటి సర్వే



### -ఈనెల 30 న మెడికల్ క్యాంపులు ప్రారంభం

అనకాపల్లి , సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

ఒక్కరూపాయి కూడా ఖర్చు లేకుండా ప్రజలకు వైద్యసేవలు అందించాలన్నదే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి సి ఎస్ జవహర్ రెడ్డి వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణబాబు లతో కలసి ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లు వైద్య ఆరోగ్య శాఖ విద్య స్త్రీ శిశు సంక్షేమ శాఖల అధికారులు మున్సిపల్ కమిషనర్లతో ఈనెల 15నుంచి ప్రారంభం కానున్న జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటింటి సర్వే, ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ నుంచిపార్లమెంట్ సభ్యురాలు సత్యవతి ,జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి జాయింట్ కలెక్టర్ జాహ్నవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హేమంత్ ఇతర అధికారులు వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్‌స ద్వారా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఒక్కరూపాయి కూడా ఖర్చులేకుండా ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమన్నారు. గతంలో జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో సుమారు 98లక్షల వివిధ రకాల సర్టిఫికేట్లును ప్రజలకు ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు. సమన్వయంతో పనిచేసి విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈనెల 15నుంచి వలంటీర్ల గృహ సారధులు ప్రజా ప్రతినిధులు ఇంటింటికి వెళ్లి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించడం , ఈనెల 16నుంచి ఏ యన్ యం లు, చి హెచ్‌ఓ లు, ఆశావర్కర్లు ప్రతి ఇంటింటికి వెళ్లి వారి ఆరోగ్యసమస్యలు తెలుసుకొని యాప్ లోడ్ చేసి ఏడు రకాల వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సెప్టెంబర్ 30 నుంచి గ్రామ మండల స్థాయిలో నిర్వహించే మెడికల్ క్యాంపులు నిర్వహణ కు సంబంధించి మండల ఎంపిడిఓలు బాధ్యతలు తీసుకొని మెడికల్ క్యాంపులు నిర్వహణకు సంబంధించిన పాఠశాలలను గుర్తించాలన్నారు. వైద్య సేవలు పొందిన వారికి మందులు ఉచితంగా అందజేయాలని ఎవ్వరు కూడా మాకు మందులు ఇవ్వలేదని చెప్పకూడదన్నారు. ఈనెల 30 న మెడికల్‌క్యాంపులు ప్రారంభం అని తెలిపారు.

## అల్లూరి జిల్లా ఏజెన్సీలో వ్యాప్తంగా భారీ వర్షం



### స్తంభించిన జనజీవనం

### పెదబయిలు రికార్డు స్థాయిలో వర్ష పాతం నమోదు

పాడేరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

అల్లూరిసీతారామరాజు జిల్లా ఏజెన్సీలో కుండపోతగా భారీ వర్షం బుధవారం కూడా కురిసింది. దీంతో జనజీవనం స్థంభించుకు పోయింది. ఇళ్ల నుంచి బయటకు రావడానికి వీలు లేకుండా భారీ వర్షం సాయంత్రం వరకూ కురుస్తునే ఉంది. దీంతో అల్లూరిజిల్లావ్యాప్తంగా కుండపోతగా వర్షం కురిసింది. పెదబయలు, ముంచంగిపుట్టు, పాడేరు, చింతూరు. హుకుంపేట, చింతపల్లి, డుంబ్రిగుడ మండలాల్లో కుండపోతగా వర్షం కురిసింది. ముంచంగిపుట్టు మండలంలో 63.5 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదు అయింది. ఈ మండలంలో భారీ వర్షానికి గెడ్డలు, వాగులు, వంకలు పొంగి ప్రవహించాయి. అలాగే భారీ నీటి ప్రవామానికి సొలాగాంపుట్టు నుంచి గోళీపుట్టుకు మధ్యలో ఉన్న వంతెన పూర్తిగా కొట్టుకు పోయింది. దీంతో ఈ రహదారి మార్గంలో వెళ్లే గ్రామాలకు రాకపోకలు పూర్తిగా స్థాంభించుకుపోయాయి. గెడ్డలు, వాగులు వర్షం నీటితో ఉదృతంగా ప్రవహిస్తున్నాయి. అంతేకాకుండా భారీ వర్షానికి వంరి పంట పొలాల్లో నిండిపోయి పోలాలపై నుంచి నీరు ప్రవహించడంతో కొన్ని చోట్ల వరి పంటకు నష్టం వాటిల్లడంతో గిరిజన రైతులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. పాడేరు డివిజన్ ఏజెన్సీలో భారీ వర్షం కురవడంతో జనజీవనం స్థంభించుకుపోయింది. రహదారులు, పంట పొలాలు, గెడ్డలు, కాల్వల్లో నుంచి వర్షం నీటితో నిండి పోయి ఉన్నాయి. పంట పొలాల్లో నీరు చేరింది. ఇదే విధంగా వర్షం రోజూ కురిస్తే వరిపంటకు తీవ్ర నష్టంవాటిల్లే ప్రమాదం పొంచి ఉందని గిరిజన రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని చోట్ల చెట్టు కూడా కూలినట్లు సమాచారం. అల్లూరి సీతారామరాజు జిల్లాలో మంగళవారం కురిసిన వర్ష పాతం నమోదు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పెదబయిలు మండలంలో 121.5 మిల్లీమీటర్లు అత్యధికంగా వర్షపాతం నమోదు కాగా, ముంచంగిపుట్టు మండలంలో 99.6 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదు అయింది. కాగా, చింతూరు లో 56.6 మిల్లీ మీటర్లు, పెదబయలు మండలంలో 48.3 మిల్లీమీటర్లు, డుంబ్రిగుడ మండలంలో 48.7 మిల్లీమీటర్లు, అనంతగిరి మండలంలో 4.7 మిల్లీమీటర్లు, గంగవరంలో 2.7 మిల్లీమీటర్లు, మారేడిమిల్లిలో 25.3 మిల్లీ మీటర్లు, అరకువ్యాలీలో 22.6 మిల్లీ మీటర్లు, రాజవొమ్మంగి 15.6 మిల్లీమీటర్లు, ఎటపాక1.1మిల్లీమీటర్లు, కూనవరం 4.2 మిల్లీమీటర్లు, వరరామచంద్రపురం 8.6మిల్లీమీటర్లు, హుకుంపేట 55.8 మిల్లీమీటర్లు, జి.మాడుగుల 38.1 మిల్లీమీటర్లు, చింతపల్లి 48.1 మిల్లీమీటర్లు, గూడెంకొత్తవీధి 39,2మిల్లీమీటర్లు, కొయ్యూరు 12.8 మిల్లీమీటర్లు, దేవీపట్నం 0.1 మిల్లీమీటర్లు, వై.రామవరం24.1 మిల్లీమీటర్లు, అడ్డతీగల 2.6 మిల్లీమీటర్లు, రంపచోడవరం 3.7 మిల్లీమీటర్లు, జిల్లా కేంద్రం పాడేరులో 61.9 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదు కాగా, అయినట్టు జిల్లా అధికారులు పేర్కొన్నారు. అల్లూరి జిల్లాలో మొత్తం వర్షపాతం 692.6 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదు కాగా 31.7 శాతం వర్షం నమోదు అయింది. దీంతో అల్లూరిసీతారామరాజు జిల్లాలో ఎడతెరుపు లేకుండా భారీ వర్షం కురవడంతో జనజీవనం స్థంభించుకుపోయింది.

## 68వ వార్డు పరిధిలో తాగునీటికి అంతరాయం

విశాఖపట్నం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

జివిఎంసీ 6వ జోన్ 68వ వార్డు పరిధిలోని పలు ప్రాంతాలకు తాగునీటికి ఈనెల 15, 16 తేదీలలో అంతరాయం కలుగునని జివిఎంసీ మంచినీటి సరఫరా విభాగం కార్యనిర్వాహక ఇంజనీర్ ఎస్ శేఖర్ బుధవారం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. మింది నీటి శుద్ధి కేంద్రం 4.50ఎంజిడి ప్లాంట్ పైప్ లైను ఫిల్టర్ చాంబర్ కు అనుసంధానం చేయడం జరుగుతుందని అందువలన సెప్టెంబర్ 15, 16తేదీలలో బిహెచ్ ఈ ఎల్, విశాఖ డైరీ, ఐఎస్ఎస్ ఏకశిల ,విశాఖ వైర్ రోప్స్ ప్రైవేట్ లిమిటెడ్ అలాగే 68వ వార్డు ప్రాంతంలోని మింది రామనగర్ కాలిక నగర్, అప్పన్న కాలనీ రాజీవ్ నగర్ తదితర ప్రాంతాలలో తాగునీటికి అంతరాయం ఏర్పడుతుందన్నారు. ప్రజలకు తాగునీటి కొరకు కలుగు అసౌకర్యానికి చింతిస్తున్నామని కావున జీవీఎంసీ కమిషనర్ మంచినీటి విభాగం వారికి నగర ప్రజలు సహకరించవలసిందిగా తెలయజేశారు.

## చంద్రబాబుపై మరిన్ని కేసులకి జగన్‌రెడ్డి కుతంత్రాలు



### -బుద్ధ నాగజగదీష్

అనకాపల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి విదేశీ పర్యటన రాష్ట్రానికి వచ్చిన వెంటనే రాష్ట్రంలో ఉన్న కరువు పరిస్థితులు రైతాంగం ఎదుర్కొంటున్న పరిస్థితులు వర్షాభావ పరిస్థితులు ముచ్చటించవలసిన జగన్‌రెడ్డి కక్షలు కార్పన్యాలు ప్రతిపక్ష నేత చంద్రబాబు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలుగుదేశం పార్టీ ఇతరముఖ్య నేతలపై నాయకులుపై అక్రమ కేసులు బనాయించాలని సిఐడి విభాగాన్ని జగన్‌రెడ్డి మెచ్చుకోవడం చూస్తుంటే ఇతిని ముమ్మాటికి పెత్తందారీ వ్యవస్థ కళ్ళల్లో కనపడుతుందని ప్రతిపక్ష ప్రత్యర్థులను అంతం వందించాలని దురుద్దేశ్యంతోఉన్నారని వచ్చే ఎన్నికలలో జగన్ ఓటమి తప్పదని భావించే ఈ దుశ్చర్యలకు పాల్పడుతున్నాడని టీడీపీ జిల్లా అధ్యక్షులు పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీష్ పార్లమెంట్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. చంద్రబాబు బోనులో పెట్టి అరెస్టు చేయడంలో కీలక పాత్ర పోషించారు అంటూ ఎడిషనల్ అడ్వకేట్ జనరల్ పెన్నవోలు సుధాకర్ రెడ్డిని జగన్ ప్రత్యేకంగా అభినందించారంటే అదే విధంగా కేసును ఎస్టాబ్లిష్ చేయడంలో జగన్ ప్రత్యకంగా అభినందించారు. ఆయన తీవ్ర పదజాలంతో జగన్‌రెడ్డిపై విరుచుకుపడ్డారు. రాష్ట్ర ప్రజలు బాగోగులు గురించి కాకుండా చంద్రబాబునాయుడు కుటుంబాన్ని ఎలాగైనా తప్పుడు కేసులతో బోనులో నిలబెట్టాలని చూస్తున్నారని కల నెరవేరిందన్న జగన్‌రెడ్డి లాంటి నియంత్రత పోకడ కలిగిన వ్యక్తులకే ఇటువంటి ఆనందం ఉంటుందని జగదీష్ ఎద్దేవా చేశారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో అనినీతి జగరలేదని డిజైన్ టెక్ ఎండి వికాస్ కాన్వెల్కర్ ఒప్పందం చేసుకున్న ప్రకారం 10శాతం ప్రభుత్వ వాటాగా 371 కోట్లకు విలువైన సామాగ్రిని సరఫరా చేసామని దానికి తగిన విధంగా ప్రభుత్వం చెల్లింపులు చేశారని మా వద్ద అన్ని రకాల బిల్లులు ఉన్నాయని మీ ఆడిటర్లు వస్తే అభ్యంతరం లేదని చూపిస్తామని జీఎస్టీ కేసులు లేవని నిర్దేశిత లక్ష్యాలు చేరుకునే లాగా సిమెన్స్ డిజైన్ టెక్‌ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సమిష్టిగా విద్యార్థులకు ఉద్యోగులు వచ్చే విధంగా 2,13,000 ఉద్యోగాలు రావడానికి ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి ఫలితంగానే ఉద్యోగాలు సాధించారని అన్నారు. వాటిని కొనసాగించడంలో ప్రస్తుత ప్రభుత్వం వైఫల్యం చెందడం వల్ల ఉద్యోగ అవకాశాలు లేకుండా పోయాయని నాగజగదీష్ వైసీపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. విలేకరుల సమావేశంలో కోట్ని రామకృష్ణ బోడి వెంకటరావు కుప్పిలి జగన్ అండిబోయిన శేషు సూరే సతీష్ విల్లూరి రమణబాబు మల్ల గణేష్య బర్నికాన శ్రీనివాసరావు, సారిపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కిన్లీ వైజాగ్ బే మారథాన్ ఎడిషన్6 టిషర్ట్ ఆవిష్కరించిన

### -ఎంపి ఎంవివి సత్యనారాయణ



జగదాంబ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

కిన్లీ వైజాగ్ బే మారథాన్ ఎడిషన్ 6, అధికారిక ఈవెట్ టి-షర్ట్‌ను వెల్లడించడంపట్ల నిర్వాకులు థ్రిల్‌గా ఉన్నారు. ఈనెల 24న జరగనున్న మారథాన్, విశాఖపట్నంలోని డెస్టినీలోని మంత్రముగ్ధులను చేసే సిటీలో దేశవ్యాప్తంగా ఉన్న ఫిట్‌నెస్ ఔత్సాహికులను మరింత ఉదేవ్గభరితమైన రన్నర్‌లను ఒకచోటుకు తీసుకువస్తానని హామీ ఇచ్చింది. టి-షర్ట్ లాంచ్ ఈవెంట్ నగర లాయడ్‌సే క్లబ్‌లో చెరగని ముద్రవేసిన విశిష్టవ్యక్తులచే అలంకరించబడింది. ఎంవివి విశాఖపట్నం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న పార్లమెంటుసభ్యుడు సత్యనారాయణ,, పొల్లాక్స్ ఎడ్యుకేషన్ సొసైటీ డైరెక్టర్ సందీప్ చిత్రతో కలిసి ఈ ప్రత్యేకమైన క్రీడా దుస్తులను ఆవిష్కరించారు. వారి ఉనికిఈ ఈవెంట్‌యొక్క ప్రాముఖ్యతను కేవలం క్రీడా దుస్తులను ఆవిష్కరించారు. వారిఉనికి ఈ ఈవెంట్ యొక్కప్రాముఖ్యతను కేవలం క్రీడా దృశ్యంగా మాత్రమే కాకుండా నగరం యొక్క ఆత్మ, ఐక్యతకు నిదర్శనంగా ప్రతిబింబిస్తుంది. ఈ సందర్భంగా ఎంపి ఎంవివి సత్యనారాయణ మాట్లాడుతూ కన్లీవైజాగ్ బే మారథాన్‌మా నగరం యొక్క గుర్తింపులో అంతర్భాగంగా మారింది ఇదిఫిట్‌నెస్‌నుమాత్రమే కాకుండా ఐక్యత మరియు సహజ స్ఫూర్తిని కూడా ప్రోత్సహిస్తుందని, పార్లమెంటు సభ్యుడు ఎంవివి సత్యనారాయణ తన ఉత్సాహాన్ని పంచుకున్నారు. ఆరోగ్యం మరియు ఆరోగ్యానికి విలువనిచ్చేనగరంలో భగం కావాలన్నారు.

## క్వాంటమ్ కంప్యూటింగ్‌పై గీతంలో సదస్సు

విశాఖపట్నం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



దేశ రక్షణ ఆర్థిక రంగాలలో సమాచార భద్రతకు ఉపకరించే క్వాంటమ్ కంప్యూటింగ్ పై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక సదస్సును నిర్వహించారు. కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం మరియు ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ (ఐఇఇఇ) విభాగం సంయుక్తంగా నిర్వమించిన ఈసదస్సుకు కలకత్తా విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఇన్ఫరేమ్షన్ టెక్నాలజీ డైరెక్టర్ డాక్టర్ వి కె చౌదరి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. వివిధ రంగాలలో క్వాంటమ్ కంప్యూటింగ్ ప్రయోజనాలను ఆయన వివరించారు. క్వాంటమ కంప్యూటింగ్ నిపుణులకు ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు. గీతం కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ సి విజయశేఖర్, గీతం కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగాదిపతి ప్రొఫెసర్ ఆర్ శిరిష ఐఇఇఇ విద్యార్థి విభాగం అధ్యక్షురాలు ఎమ్ ఎల్ ఐశ్వర్య ఫ్యాకల్టీ సలహాదారు డాక్టర శ్రీనివాస్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## సరుకు రవాణాలో మూడో స్థానంలో విశాఖ పోర్టు అధారిటీ



విశాఖపట్నం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

సరుకు రవాణాలో విశాఖపట్నం, పోర్టు అన్ని మేజర్ పోర్టులతో పోటీ పడి మూడో స్థానంలో నిలిచింది 2023 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి జూలై నెల వరకూ పోర్టుల పనితీరుపై కేంద్ర పోర్టుల పనితీరుపై కేంద్ర పోర్టులు నౌకాయాన జలరవాణా శాఖ కార్యదర్శి సమీక్షను నిర్వహించారు. కేంద్ర మంత్రిత్వ శాఖ మేజర్ పోర్టుల పనితీరుపై కొన్ని కీలకమైన అంశాలను పరిశీలిస్తోంది. ఇందులో సరుకు పరిమాణం (కార్గో వాల్యూమ్) ప్రిబెర్తింగ్ డిటెన్షన్ సమయం టర్నెరౌండ్ సమయం ఔట్ పుట్ పర్ షిప్ బెర్త్ డే ఐడల్ టైం ఎట్ బెర్త్ వంటి అంశాలను మంత్రిత్వ శాఖ పరిగణలోకి తీసికుంటోంది ఈ అన్ని సూచీలలోనూ విశాఖపట్నం పోర్టు ఆధారిటీ ప్రగతిని కనబరిచింది. గత ఏడాదితో పోల్చుకుంటే నిర్దిష్ట సమయంలో పోర్టు 33.14 మిలియన్ టన్నులు సరుకును రవాణా చేసి సరుకు పరిమాణంలో 3శాతం వృద్ధిని నమోదు చేసింది. ప్రిబెర్తింగ్ డిటెన్షన్ లో 65శాతం టర్నెరౌండ్ సమయంలో 16శాతం ఐడల్ టైం ఎట్ బెర్త్ 64శాతం వృద్ధిని నమోదు చేసింది. పోర్టు సాధించిన ప్రగతి పట్ల పోర్టు డిప్యూటీ చైర్‌పర్సన్ విభాగాధిపతులు సీనియర్ అధికారులు ఉద్యోగులను పోర్టు చైర్ పర్సన్ డా.ఎం అంగముత్తు ప్రసంసించారు. పోర్టు ఈ ఘనతను సాధించడంలో మద్దతుగా నిలిచిన పోర్టు భాగస్వామ్యులను (సివెడోర్స్) చైర పర్సన్ అభినందించారు. ఈ ప్రగతిని కొనసాగించాల్సిందిగా ఆయన సూచించారు. పోర్టు కార్యదర్శి టి వేణుగోపాల్ ఈ వివరాలను తెలియజేశారు.

## బ్యాంక్ ఆఫ్ బరోడా కె సంగ్ తోహార్ కెఉమంగ్ ఫెస్టివ్ క్యాంపేన్ ఆవిష్కరణ

విశాఖపట్నం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

గృహ రుణాలు సంవత్సరానికి 8.4శాతం నుంచి ప్రారంభమవుతాయి సంవత్సరానికి 8.70శాతం చొప్పున కారు రుణాలు, సంవత్సరానికి 8.55శాతం విద్యా రుణం సున్నా ప్రాసెసింగ్ రుసుముతో సంవత్సరానికి 10.10శాతం వ్యక్తిగత రుణాలు ప్రయోజనాలు రాయితీల హోస్ట్ కస్టమర్ల వివిధ అవసరాలను తీర్చడానికి సేవింగ్స్ ఖాతాల శ్రేణిని ప్రారంభించడం డెబిట్ క్రెడిట్ కార్డులు ఈఎంఐ ఆఫర్‌లపై ప్రముఖ వినియోగదారు బ్రాండ్‌లలో పండుగ ఆఫర్‌లు తగ్గింపులు వున్నాయి. బ్యాంక్ ఆఫ్ బరోడా గృహ రుణాలు ప్రాసెసింగ్ రుసుము పూర్తిగా మాఫీ చేయబడి సంవత్సరానికి 8.40శాతం అత్యంత పోటీ రేటుతో అందుబాటులో ఉంటాయి. బరోడా కార్ లోన్‌లు ఏటా 8.70శాతం. బ్యాంక్ ప్రత్యేక రేటును సవత్సరానికి 8.55శాతంతో ప్రారంభించింది. 60బేసిస్ పాయింట్ల వరకు తగ్గింపు దేశంలోని గుర్తించపడిన ప్రముఖ విద్యాసంస్థల్లో అడ్మిషన్ లు పొందిన విద్యార్థులకు కొలేటరల్ లేకుండా ఎడ్యుకేషన్ లోన బరోడా పర్సనల్ లోన్‌లు సంవత్సరానికి 10.10శాతం నుంచి 80బేసిస్ పాయింట్ల వరకు తగ్గింపుతో ప్రారంభమవుతాయి. వేగవంతమైన మార్ట గేజ్ ఆధారిత లోన్ ప్రాసెసింగ్ కోసం బ్యాంక్ వివిధ నగరాల్లో 112 రిటైల్ అసెట్ ప్రాసెసింగ్ సెంటర్‌లను ఏర్పాటు చేసింది. మేనేజింగ్ డైరెక్టర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దేబదత్తచంద్ మాట్లాడుతూ పండుగల సీజన్ లో కార్ల విక్రయాలు క్రెడిట్ కార్డు ఖర్చులు రికార్డు గరిష్టాలను నమోదు చేయడం వంటి అధిక ఫ్రీక్వెన్సీ ఇండికేటర్‌లతో ఇప్పటికే ప్రారంభ సంకేతాలను చూస్తున్నాము. కన్స్యూమర్ డ్యూరబుల్స్, ట్రావెల్ ఫుడ్, ఫ్యాషన్ ఎంటర్‌టైన్‌మెంట్ లైఫ్‌స్టైల్ గ్రోసరి హెల్త్ వంటి విభాగాల్లో ప్రముఖ బ్రాండ్‌లతో బ్యాంక్ టై అప్ చేసింది. ఇప్పటికే ఉన్న కొత్త కస్టమర్‌లు ఇద్దరూ బాబ్ వరల్డ్ మొబైల్ బ్యాంకింగ్ యాప్ నెట్ బ్యాంకింగ్ లేదా బ్యాంక్ ఆఫ్ బరోడా వెబ్‌సైట్ ద్వారా సులభంగా దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలిపారు.

## భారతీయ సంప్రదాయానికి ప్రతీక మన జానపద కళలు

### -ప్రేక్షకులను ఆకట్టుకున్న కళారూపాలు

### -మారుమ్రోగిన పౌరగ్రంథాలయం ఆవరణ

జగదాంబ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



జానపద కళాకారులను ఆదరించాలని లీడర్ దినపత్రిక అధినేత వి.వి.రమణమూర్తి పేర్కొన్నారు. బుధవారం ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో జరిగిన నవచైతన్య కళానాట్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సరగడ చిన్నరెడ్డి సారథ్యంలో నిర్వహించన జానపద సంబరాలు అంబరాన్నిఅంటాయి. కళాకారులు ప్రదర్శించిన వివిధ జానపద కళలతో కూడిన అంశాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముందుగా ఈ కార్యక్రమాన్ని లీడర్ సంపాదకుడు వివిరమణమూర్తి, ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్, కొణతాలరాం, బాదంగీరుసాయి, సిహెచ్‌విసత్యనారయణ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జానపద కళారూపాలను నమ్ముకుని జీవనంకొనసాగిస్తున్నజానపద కళాకారులను అందరూ ఆదరించాలన్నారు. భారతీయ సంప్రదాయానికి ప్రతీకగా జానపద కళలు నిలిచాయన్నారు. జానపద ళారూపాలతో వివిధ డప్పువాయిద్యాలో సమావేశ ప్రాంగణం ప్రతిధ్వనించింది. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు పిల్లి వీర్రాజు, వి.ప్రభాకర్, ఎఎస్ మాధవ్, మేడామస్తాన్ రెడ్డి, చెన్నా తిరుమలరావు పలువురు కళాకారులు ,కళాభిమానులు కళాసంస్థల అధినేతలు పాల్గొన్నారు.


స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
SME సెంటర్ (కోడ్ - 05016), కలక్టరేట్ కాంపౌండ్, విశాఖపట్నం-530002.

స్వాధీనత నోటీసు
(రూల్-8(1)) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME సెంటర్ (05016), కలెక్టరేట్ కాంపౌండ్, విశాఖపట్నం-530002 యొక్క అధీకృత అధికారి ...

షెడ్యూల్-సి భాగం-1 ...
భాగం-2 ...

తేది : 11.09.2023
సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME సెంటర్

## చంద్రబాబుకి జగన్ అరెస్టు చేయిస్తే చంద్రబాబుకి దేశ నాయకుల మద్దతుంది



**ఇదంతా కుట్రని ప్రజలకి తెలుసు : టీడీపీ డివిజన్ నాయకుడు పాండు రంగ స్వామి**

ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా, అన్యాయంగా అరెస్ట్ చేశారని అంబేద్కర్ విగ్రహం ముందు అర్ధనగ్న ప్రదర్శన చేపట్టారు. చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండించాలని చంద్రబాబుని వెంటనే విడుదల చెయ్యాలని ప్రజాస్వామ్యాన్ని వెంటనే కాపాడాలంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టిడిపి డివిజన్ నాయకుడు పాండు రంగ స్వామీ మాట్లాడుతూ చంద్రబాబును కుట్రపూరితంగా జగన్ అరెస్ట్ చేయించడని స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్లు పెట్టడం వల్ల అనేకమంది నైపుణ్యం చెంది వివిధ రంగాల్లో ఉద్యోగాలు చేసుకుంటున్నారని చంద్రబాబు హయాంలోనే అసెంబ్లీ, హైకోర్టు కట్టారని చంద్రబాబు హయాంలోనే శాస్త్ర సాంకేతిక రంగాలలో అనేక మంది పరిజ్ఞానం చెందారని దేశంలోనే గొప్ప నాయకుడు చంద్రబాబు అనీ, అటువంటి నాయకుడుపై అక్రమ కేసు పెట్టి జైల్ లో పంపించిన జగన్కు గతంలో 43000 వేల కోట్లు ఆస్తిని ఈడీ జప్తి చేసిందని జగన్ మోహన్ రెడ్డి అక్రమ ఆస్తుల కేసులు అనేక ఉన్నాయని శాశ్వతంగా జగన్ కు జైల్ కు పంపించే పరిస్థితి 2024లో వస్తుందని అహంకారం యెవ్వడు పనికి రాదని, చంద్రబాబు నిజాయితీ గల నాయకుడు కాబట్టి వివిధ పార్టీల నాయకులు జాతీయ నాయకులు అక్రమ అరెస్టును కండిస్తున్నారని చంద్రబాబు విడుదల అయ్యేంత వరకు పోరాటం ఆపేది లేదని టిడిపి డివిజన్ నాయకుడు పాండు రంగ స్వామి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అదికరిమ ఈశ్వర రావు, ఆనందరావు, చేంద సంతులు, సవితియ గోపాల్, చెంద గోపాల్, గడుతుల బుజ్జి, అంబిడి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మిడిపుట్టు వాగులో తక్షణమే వంతెన నిర్మించాలి

**లక్ష్మీపురం సర్పంచ్ కొర్రా త్రినాథ్ డిమాండ్**



ముంచింగిపుట్టు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

లక్ష్మీపురం పంచాయతీ తుమ్మిడిపుట్టు గ్రామ వాగులో వంతెన లేక అక్కడ గిరిజనులు నిత్యం అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం అధికారులు తక్షణమే స్పందించి బ్రిడ్జి నిర్మించాలని లక్ష్మీపురం సర్పంచ్ కొర్రా త్రినాథ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తుమ్మిడిపుట్ గ్రామంలో వంతెన లేక వర్షాలలో అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులకి వెళ్లలేక అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. అలాగే విద్యార్థిని, విద్యార్థులు నిత్యం పాఠశాలలకు వాగు దాటి వెళ్లేందుకు ప్రాణాలకు తెగించి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గత రెండురోజులు పాటు భారీ వర్షాల కారణంగా గ్రామంలో పదేళ్ల బాలిక మృతి చెందగా మృతదేహాన్ని అంత్యక్రియలు నిర్వహించేందుకు వాగు దాటించలేక ఆ కుటుంబం తమ ఇంట్లోనే రెండురోజులు పాటు శవాన్ని ఉంచుకోవాల్సిన దుస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో మొత్తం 130 పివిటిజి కుటుంబాలు, 550కి పైగా జనాభాను నివసిస్తున్నప్పటికీ ప్రభుత్వాలు, పాలకులు,అధికారులు ఎందుకు ఆ గ్రామం వైపు మొగ్గు చూపడం లేదని ఆయన ప్రశ్నించారు. వాగులో బ్రిడ్జి నిర్మించాలని గతంలో అనేక మార్లు జిల్లా కలెక్టర్,పిఓలకు స్పందనలో సైతం వినతి పత్రాలు అందించామని, అయినప్పటికీ నేటికి స్పందన లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి తుమ్మిడిపుట్ వాగులో వంతెన నిర్మాణం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్‌లో పంచాయితీ ప్రజలతో జిల్లా కేంద్రంలో భారీ ఎత్తున ఉద్యమం ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## మాచ్‌ఖండ్ జల విద్యుత్ కేంద్రంలో మొదలు కాని విద్యుత్ ఉత్పాదన



ముంచింగిపుట్టు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

ఆంధ్రా, ఒడిశా రాష్ట్రాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న మాచ్‌ఖండ్ జల విద్యుత్ కేంద్రంలో బుధవారం సాయంత్రం నాటికి కూడా విద్యుత్ ఉత్పాదన మొదలు కాలేదు. ఈ నెల 12న మంగళవారం సాయంత్రం జలవిద్యుత్ కేంద్రానికి నీటిని శుద్ధి చేసి పంపించే టన్నెల్ పాయింట్ (టీపీ) డ్యామ్ సమీపంలో గల సొరంగ మార్గం వద్ద ఇన్ టెక్ గేట్ చెయిన్ తెగి విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయిన విషయం తెలిసిందే. అయితే ప్రాజెక్టు సిబ్బంది టిపి డ్యాం పనులను తీవ్రంగా శ్రమిస్తూ మరమ్మతులు చేపడుతున్నప్పటికి బుధవారం నాటికి కూడా మరమ్మతులకు సాధ్యం కాలేదు. జలాశయంలో మొత్తం ఆరు జనరేటర్ల సహాయంతో 120 మెగావాట్ల విద్యుదుత్పాదన జరుగాల్సి ఉంది. నీటి సరఫరా ఆగిపోవడంతో మంగళవారం సాయంత్రం ఆరు గంటల నుంచి బుధవారం సాయంత్రం నాటికి ఉత్పాదన నిలిచిపోయింది. దీంతో ప్రతి గంటకు 120 మెగావాట్ల చొప్పున విద్యుత్ ఉత్పత్తి నష్టం వాటిల్లుతుంది. డుడుమ డ్యాం వద్ద పవర్ గేట్లు మూసుకోకపోవడంతో నీటిని నిలుపుదల చేయడం సాధ్యపడలేదని, పవర్ గేట్లు మూసుకుంటే డ్యాంలో నీటిని ఖాళీ చేసి మరమ్మతులు చేపట్టడం జరుగుతుందని ప్రాజెక్టు ఎస్.ఈ ఏ.వి సుబ్రహ్మణ్యేశ్వర రావు తెలిపారు. ప్రస్తుతం ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది ఉత్పత్తి పునరుద్ధరణ కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు.

## ఇది అన్యాయం.. మన నాయకుడ్ని రక్షించుకుందాం



పాయకరావుపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

స్కిల్ డెవలప్మెంట్ కేసులో అన్యాయంగా అరెస్టు చేసిన మాజీ ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును మనమందరం రక్షించుకుందామని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు దూలపల్లి నాగేశ్వరరావు అన్నారు. పాయకరావుపేటలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ ద్వారా చర్మకారులకు ఉపాధి అవకాశాలు దొరికే విధంగా శిక్షణ ఇచ్చిన ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని అటువంటి వ్యక్తి అవినీతికి పాల్పడ్డాడంటే నమ్మలేనిదని ఇది కక్ష సాధింపు చర్య మాత్రమేనని అన్నారు. ఆ మహానుభావుడు దయవలనే నా కుమారుడు ఉచితంగా డిగ్రీ వరకు బసవ తారక రామ విద్యాలయంలో చదివించుకో గలిగానని, అటువంటి వ్యక్తికి జైల్లో గడిపే రోజులు వచ్చాయంటే నమ్మలేకపోతున్నామని, ప్రతి ఒక్కరు ఈ అరెస్టును ఖండిస్తూ నాయకుని రక్షించుకునేందుకు ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. న్యాయం గెలుస్తుందని ప్రతి ఒక్కరు చంద్రన్నకు అండగా నిలవాలని కోరారు.

## చర్మకారులకు పింఛన్లు పంపిణీ



నక్కపల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

నూతనంగా మంజూరైన చర్మకారుల డప్పు కళాకారులకు మంజూరైన పెన్షన్ లబ్ధిదారులకు మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ చేతుల మీదుగా బుధవారం అందజేశారు. మండలంలోని డొంకాడ సచివాలయం పరిధిలో ఆ గ్రామంలో మంజూరైన డప్పు చర్మ కళాకారులకు సర్పంచ్ చెందిన కొండలరావు ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దూలపల్లి నాగేశ్వరరావు సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## పింఛన్లు పంపిణీ



నక్కపల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

అర్హత కలిగిన వారికి పింఛన్లు మంజూరు చేసే ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అని వేంపాడు పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మణి రాజు బంగారు రాజు అన్నారు. మండలంలోని వైఎస్సార్ పెన్షన్ కానుకలో భాగంగా నూతనంగా మంజూరు అయిన 24 మంది లబ్ధిదారులకు గ్రామ సచివాలయం నందు బుధవారం పంచాయతీ కార్యదర్శి మజ్జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతినెల అర్హత కలిగిన వారికి పింఛన్లను మంజూరు చేసే ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. ఏ కార్యక్రమంలో వేంపాడు గ్రామ సర్పంచ్ ఏడిద నూకరత్నం, ఉపసర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, వార్డ్ మెంబర్ అయినంపూడి సురేష్ రాజు, స్కూల్ చైర్మన్ మొల్లి శ్రీను, వెల్ఫేర్ అసిస్టెంట్ జి.శివ బాబు, డిజిటల్ అసిస్టెంట్ సి.హెచ్.నవ్య దీప్తి, గాయత్రి, బాబ్జీ రాజు, నానాజీ, గ్రామ సచివాలయం ఉద్యోగులు, గ్రామ వాలంటీర్లు ఉన్నారు.

## పనులు పరిశీలన...



నక్కపల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త)

నక్కపల్లి పట్నంలోని పలు కాలనీలో మండల పరిషత్ అభివృద్ధి నిధుల నుంచి చేపడుతున్న అభివృద్ధి పనులను మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ బుధవారం పరిశీలించారు. పంచాయితీ కార్యదర్శి పివిపి రాజశేఖర్ ఆధ్వర్యంలో కాలనీలో పైలట్ ప్రాజెక్టు ద్వారా ఇంటింటికి నిర్మించే మంచినీటి కొళాయిలను ప్రధానంగా పారిశుధ్య పనులను నూతనంగా నిర్మించే చేతిపంపు పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎక్కడ మురుగునీరు నిల్వ ఉండడానికి వీల్లేదని ప్రజల ఆరోగ్యం ముఖ్యమని కార్యదర్శి సూచించారు. అభివృద్ధి లక్ష్యంతో పనిచేస్తున్నామని సమస్యలు ఏమైనా ఉంటే దృష్టికి తీసుకురావాలని కాలనీవాసులకు కోరారు. వీరితోపాటు ఉప సర్పంచ్ వీసం అచ్చి రాజు (రాజు), మన బాల తాతారావు వార్డు సభ్యులు గొడుగుల బంగార్రాజు, అల్లాడ కొండబాబు, కొల్నాటి నానాజీ, తాతాజీ, కాలనీవాసులు ఉన్నారు.

## ఏ ఒక్కరూ పస్తులు ఉండకూడదు.. ఇది జగనన్న లక్ష్యం : వీసం నానాజీ

నక్కపల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



రాష్ట్రంలో ఏ ఒక్కరు పస్తులు ఉండకూడదు అందులో ప్రధానంగా వృద్ధాప్యంలో ఉన్నవారు ఎటువంటి ఇబ్బంది పడకూడదనే ఏకైక లక్ష్యంతో వృద్ధులు, వితంతువులు, వికలాంగులు అందరికీ అర్హతలు ఉంటే పింఛను మంజూరు చేయాలని ఏకైక ధ్యేయంతో ప్రతి నెల నూతనంగా పింఛన్లు అందజేస్తున్నారని మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ అన్నారు. నక్కపల్లి పట్టణంలో నూతనంగా మంజూరైన వివిధ రకాలకు చెందిన పింఛన్లను కార్యదర్శి పివిపి రాజశేఖర్ ఆధ్వర్యంలో సర్పంచ్ నేతల జయ రత్నకుమారి సారథ్యంలో బుధవారం సచివాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్నకు మీ అందరి ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వీసం రాజు, వార్డు సభ్యులు గొడుగుల బంగార్రాజు, అల్లాడ కొండబాబు, కోల్నాటి నానాజీ, దుర్గాప్రసాద్, కర్రి బాబ్జి, సురేష్ లతోపాటు సీనియర్ అసిస్టెంట్ కుమారస్వామి, ఎల్లేటి సత్యనారాయణ, ముద్ద శ్రీను తదితరులు ఉన్నారు.

## రిలే దీక్షలకు కదలిరండి -తెలుగుదేశం పార్టీ నాయకులకు కొప్పిశెట్టి పిలుపు...

నక్కపల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపైన ఈ ప్రభుత్వం అక్రమంగా కేసులు పెట్టి నిర్బంధించినందుకు నిరసనగా పార్టీ పిలుపుమేరకు పాయకరావుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి, రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆధ్వర్యంలో గురువారం రిలే నిరాహార దీక్షలను చేపట్టనున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. గురువారం ఉదయం 9గం.కు నక్కపల్లి ఎన్టీఆర్ విగ్రహం దగ్గర రిలే నిరాహార దీక్షలు ప్రారంభించడం జరుగుతుంది. ప్రతి కార్యకర్త, నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రధానంగా మండలంలో ఉన్న ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఎంపీటీసీలు, సర్పంచులు గ్రామ శాఖ కమిటీలు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, బూత్ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్‌చార్జిలు, అందరూ ఈ రిలే నిరాహారదీక్ష శిబిరంలో పాల్గొని నిరసన కార్యక్రమం విజయవంతం చేయవలసిందిగా కొప్పిశెట్టి వెంకటేష్ కోరారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



ఎస్. రాయవరం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

తను ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఎదురుగా వస్తున్న వేరే వాహనం ఢీకొన్న సంఘటనలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన. మండలంలోని ఉప్పరపల్లికి చెందిన ఉప్పలపు అయ్యప్ప స్వామి యలమంచిలిలో కాపురం ఉంటున్నాడు. ఉప్పరపల్లిలో ఉన్న తన తండ్రిని చూసేందుకు బండిపై వస్తుండగా జంగులూరు బిఈడి కళాశాల వద్దకు వచ్చేసరికి ఎదురుగా వస్తున్న వాహనం ఢీకొట్టడంతో తలకు బలమైన గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం కేజీహెచ్‌కి తరలించగా చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందినట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు. తండ్రి నూకరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విశాఖ చేరుకున్న పోలీస్ బాస్ రవిశంకర్ అయ్యనార్

### నేడు బాధ్యతల స్వీకరణ

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగర పోలీస్ బాస్ డాక్టర్ రవిశంకర్ అయ్యనార్ విశాఖ చేరుకొన్నారు. విజయవాడ నుండి ఇండిగో విమానంలో బుధవారం సాయంత్రం ఆయన విమానాశ్రయం చేరుకున్నారు. అనంతరం పోలీస్ అధికారులు కొత్త పోలీస్ కమిషనర్ రవిశంకర్‌కు సాదర స్వాగతం పలికారు. అక్కడ నుండి బీచ్ రోడ్‌లో ఉన్న పోలీస్ మెస్ కు చేరుకొన్నారు. సమర్ధవంతమైన పోలీస్ అధికారిగా పేరొందిన 1994 ఐపీఎస్ బ్యాచ్ కు చెందిన రవిశంకర్ అయ్యనార్ అడిషనల్ డీజీ ర్యాంకుతో మొట్టమొదటి సిపిగా నేడు బాధ్యతలు స్వీకరించనున్నారు.

**డైనమిక్ పోలీస్ అధికారి...**

సమర్ధవంతమైన పోలీస్ విధులకు నిర్వచనంగా చెప్పుకొనే రవిశంకర్ అయ్యనార్ 1968 అక్టోబర్ 20న ఉత్తరప్రదేశ్ రాష్ట్రం కాన్పూర్లో జన్మించారు. పుదుచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీలో ఎంబీబీఎస్ పూర్తి చేశారు. అలాగే ఉస్మానియా యూనివర్సిటీలో పోలీస్ మేనేజ్మెంట్లో మాస్టర్స్ డిగ్రీ, సింబయాసిస్ యూనివర్సిటీలో హాస్పిటల్ అండ్ హెల్త్ కేర్ మేనేజ్మెంట్లో పీజీ డిప్లమో చేశారు. కొన్నాళ్లు జిప్మర్ క్యాజువాలిటీ ఎమర్జెన్సీ మెడికల్ ఆఫీసర్గా విధులు నిర్వర్తించారు. 1994లో ఐపీఎస్గా ఎంపికైన తరువాత 1996 గ్రేహౌండ్స్ అసాల్ట్ కమాండర్ గా నియమితులయ్యారు. 1997-98లో బెల్లంపల్లి సబ్ డివిజన్ ఏఎస్పీగా సింగరేణి బెల్లో గెరిల్లా ఆపరేషన్స్‌కు నాయకత్వం వహించి మావోయిస్టుల నుంచి భారీగా ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. 1998-99లో వరంగల్ ఓఎస్‌గా మావోయిస్టు చర్యల నిరోధానికి చట్టపరమైన, సంస్థాగత ప్రణాళికలు రూపొందించారు. ఉత్తర తెలంగాణ, ఛత్తీస్గఢ్ సరిహద్దు జిల్లాల మీదుగా మావోయిస్టుల రాకపోకలు, తప్పించుకొనే మార్గాలు, ఆశ్రయ స్థలాలు, శిక్షణా శిబిరాలను సెస్నా ఎయిర్ క్రాఫ్, జీపీఎస్ ద్వారా మ్యాప్ చేశారు. 1999-2002 వరకు నిజామాబాద్ ఎస్పీగా పాకిస్తాన్కు చెందిన రెసిడెంట్ ఏజెంట్ ఆషిక్ అలీపై జీహాదీ కేసు దర్యాప్తును పర్యవేక్షించారు. అలాగే ఇండియన్ మహ్మద్ ముస్లిమిన్ ముజాహిదీన్ మాడ్యూల్ను ఛేదిండంలో ఈయన కీలక పాత్ర పోషించారు. 2002లో హైదరాబాద్ నార్త్ జోన్ డీసీపీగాను, 2002-2004 మధ్య గుంటూరు ఎస్పీగాను పనిచేశారు. అదే సమయంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబుపై జరిగిన ఐఈడీ బ్లాస్ట్ కేసును దర్యాప్తు చేశారు. 2004-2005లో కొసావోలో యునైటెడ్ నేషన్స్ మిషన్ సీరియస్ క్రైమ్స్ ఇన్వెస్టిగేషన్ యూనిట్ ఇన్వెస్టిగేటర్గా విధులు నిర్వర్తించారు. ఈ సమయంలో కొసావో పోలీస్ ఆఫీసర్ హత్యకేసు, అక్రమ ఆయుధాల కేసు, కొసావో అధ్యక్షుడు హరగినాక్పై హత్యాయత్నం కేసుతో పాటు మరో రాజకీయ నాయకుడిపై హత్యాయత్నం కేసుల దర్యాప్తు చేపట్టారు. 2005-2006లో హైదరాబాద్ లా అండ్ ఆర్డర్ ఏఐజీగాను, 2006-2008 మధ్య స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్, 2008-2009లో ఏసీబీ అడిషనల్ డైరెక్టర్గాను, 2009-2010లో కరీంనగర్/వరంగల్ రేంజ్ డీఐజీగా విధులు నిర్వర్తించారు. 2010-2015 మధ్య నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ డీఐజీ ఇండియన్ ముజాహిద్దీన్ (ఐఎం) భారీ పేలుళ్ల కేసు, దిల్సుఖ్నగర్, మక్కా మస్జిద్, మాలేగాన్, బెంగుళూరు చర్చి, అజ్మీర్ ఛార్జిషీట్ దాఖలు చేశారు. అలాగే నకిలీ కరెన్సీ కేసులు, టెర్రర్ ఫైనా లింకులు, మావోయిస్ట్ ల్యాండ్మైన్ బ్లాస్ట్ కేసులు, ఇటాలియన్ మెరైన్ కేసు ఇలా అనేక కీలక కేసులను దర్యాప్తు చేసారు. 2015-2018 మధ్య డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జనరల్గా, 2015-2018లో ఆరోగ్యశ్రీ సీఈఓగా, 2018-2019లో ప్రొవిజన్స్ అండ్ లాజిస్టిక్స్ ఐజీగా, 2019లో లా అండ్ ఆర్డర్ అడిషినల్ డైరెక్టర్ జనరల్ విధులు నిర్వర్తించారు. ప్రస్తుతం విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అడిషినల్ డైరెక్టర్ జనరల్ ఉన్న రవిశంకర్ విశాఖ సీపీగా నియమితులయ్యి బుధవారం విశాఖ చేరుకున్నారు. నేడు ఉదయం 11 గంటల ప్రాంతంలో బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ సందర్భంగా పలువురు పోలీస్ ఉన్నతాధికారులు, అధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసారు.

## పలు అభివృద్ధి పనులకై శ్రీకారం చుట్టిన అవంతి

విశాఖపట్నం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

లండన్ పర్యటన ముగించుకొని వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు కలిశారు. కలయికలో భాగంగా భీమిలి నియోజకవర్గంలో సింహాచలం దేవస్థానం పంచ గ్రామాలు నివాసితులు గత 50సం నుంచి గృహాలు నిర్మించుకొని నివశిస్తున్నారు. ఆ స్థలం కోర్టులో కేసు ఉండటం వలన పగుళ్లు ఏర్పడిన ఇళ్ళు మరమ్మతులు చేపట్టలేకపోతున్నారు. మరమ్మతులు చేసుకునే విధంగా అనుమతులు ఇప్పించాలని, ఆనందపురం కనుమాం పంచాయితీలో 150 ఎకరాలు ఇండస్ట్రీయల్ పార్కు నిర్మాణంకి స్థలం కేటాయించడం జరిగిందని నిర్మాణంకి, భీమిలి మండలంలో గల లక్ష్మీపురం మజ్జివలస వాసులకు పద్మనాభం మండలం కోరాడ వారికి జగనన్న ఇళ్ళు పట్టాలను అందజేయడం జరిగింది. వారికి చాలా దూరంలో స్థలం కేటాయించడం జరిగింది. అంత దూరం వెళ్ళే అవకాశం లేనందున సింగనబంద పంచాయితీలో ఉన్న రైతులు భూమిని ప్రభుత్వం కొని వారికి అక్కడ జగనన్న ఇళ్ళు నిర్మాణం చేపట్టాలని భీమిలి నియోజకవర్గంలో గల నాగవంశం, యాదవ్, మత్స్యకారులు, నగరాలు వీరు సమావేశాలు శుభకార్యాలు నిర్వహించుకోవడానికి సామాజిక భవనాలు నిర్మాణం చేపట్టాలని అవంతి శ్రీనివాసరావు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కలిసి వినతి పత్రాలు సమర్పించడం జరిగింది. వినతులు స్వీకరించిన ముఖ్యమంత్రి జగన్ వెంటనే స్పందించి త్వరితగతిన పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## ఉత్తమ ఉపాధ్యాయరాలకు సత్కారం

మాడుగుల, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందిన జిఎం సుజాతను బుధవారం ఘనంగా సత్కరించారు. స్థానిక ఆర్సీఎం బాలికిన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న ఆమెను పాఠశాల యాజమాన్యం ఏపీటీఎఫ్ యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘాలు పూర్వపు విద్యార్థులు ఘనంగా సత్కరించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉపసర్పంచ్ శ్రీనివాసరావు, ఎంఈఓ బి దేవుడమ్మ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు కే కొండలరావు ఆర్.రామ కొండలరావు, బిబి జగన్నాధ రావు ఎస్.సూర్యనారాయణ ఎస్ కోటేశ్వరరావు ఏ.ప్రసాదరావు పి శ్రీనివాసరావు, ప్రకాష్ రావు, బి సూర్యారావు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## లోకేషన్ కలిసి సంఘీభావం తెలిపిన జనసేన రాజు

చోడవరం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి టిడిపి పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుని అక్రమంగా అరెస్ట్ చేసిన సందర్భంలో వారి కుమారుడు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ని బుధవారం చోడవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి పివిఎస్ఎన్ రాజు రాజమండ్రిలో కలిసి వారికి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వ్యవస్థల్ని అడ్డుపెట్టుకుని ముఖ్యంగా పోలీసు వ్యవస్థ ద్వారా ప్రతిపక్షాలని అంచివేయాలని చూడడం చాల దుర్మార్గమని ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చట్టబద్ధమైన ప్రజాస్వామ్య బద్ధమైన రాజకీయాలు చేయాలని ప్రయత్నిస్తున్నారని ఆ దిశగా వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని గద్దింపడానికి మమ్మల్ని అందరినీ ముందు నడిపిస్తున్నారని వారికి గుర్తు చేయడం జరిగింది. రాష్ట్రంలో ఈ నిరంకుశ అవినీతి వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి ప్రతిపక్షాలు కలిసి పోరాడాలని లోకేష్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ రాష్ట్ర జనసేన పార్టీ కార్యదర్శి పాయకరావుపేట జనసేన పార్టీ నాయకులు బోడపాటి శివదత్ పాల్గొన్నారు.

## రాష్ట్ర తూర్పు కాపు సంఘం రిజిస్టర్ ప్రధాన కార్యదర్శిగా దాసరి అచ్యుత రావు నియామకం

చోడవరం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

మాడుగుల మండలం వీరనారాయణం గ్రామానికి చెందిన దాసరి అచ్యుత రావు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర తూర్పు కాపు సంఘం రిజిస్టర్ ప్రధాన కార్యదర్శిగా నియామకం అయ్యారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షులు చంద్రమోహన్, రాష్ట్ర అధ్యక్షులు ఆకుల అప్పలసూరినాయుడు చేతుల మీదుగా నియామకం పత్రం అందుకున్నట్టు బుధవారం తెలిపారు. ఈ పదవిని నాకిచ్చిన జాతీయ అధ్యక్షులు పిసినీ చంద్ర మోహన్‌కు కృతజ్ఞతలు తెలియజేసారు. తూర్పు కాపు జాతి కోసం నేను అహర్నిశలు పనిచేస్తానని చెప్పారు.

## చంద్రబాబునాయుడు విడుదల కోరుతూ...

విశాఖపట్నం సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుపై మాజీ మంత్రి విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు బుధవారం విశాఖలో సంపత్ వినాయక స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని నారా చంద్రబాబునాయుడు త్వరలో విడుదల కావాలని రాబోవు ఎన్నికల్లో పార్టీ అత్యధిక మెజారిటీ సీట్లను గెలిచి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవ్వాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేసి నూటొక్క కొబ్బరికాయలు కొట్టి స్వామివారికి ప్రార్ధన చేశారు.

## జగన్‌పాలనకు అంతిమ ఘడియలు

7వ పేజీ తరువాయి..

ఎన్నికవుతారన్నారు. రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డిని గద్దె దించి గుణపాఠం చెప్పడానికి ప్రజల ఎదురు చూస్తున్నారన్నారని చెప్పారు. సైకో పాలనకు అంతిమ ఘడియలు వచ్చాయని 2024లో సైకిల్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చయడం ఖాయమన్నారు ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీష్, మాజీ ఎమ్మెల్సీ జనసే నాయకురాలు శివలక్ష్మి, విశాఖ ఉత్తర నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో అడుగుపెట్టనున్న ఇన్ఫోసిస్

7వ పేజీ తరువాయి..



విభాగం వైస్ ప్రెసిడెంట్ గ్లోబల్ హెడ్ నీలాద్రి ప్రసాద్, మిశ్రా, మౌలిక సదుపాయాల అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ పునీత్ దేశాయ్ మౌలిక సదుపాయాల రీజనల్ హెడ్ కులకర్ణి, జయచంద్రన్ వెంకటేశ్, తదితరులు కార్యాలయం భవన పరిశీలనలో పాల్గొన్నారు. సుమారు 65నుంచి 70వేల ఎస్ ఎఫ్ టి కలిగిన ఈ భవనంలో కార్యకలాపాలు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. ఇన్ఫోసిస్ కంపెనీ కార్యకలాపాలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని వై.వి.సుబ్బారెడ్డి ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ హామీ ఇచ్చారు. ఈకంపెనీ ప్రారంభోత్స వానికి సంబందించి తేదీలను త్వరలోనే ప్రకటిస్తామని వారు తెలియజేశారు.

## ఎంపీ జీవీఎల్ నరసింహారావు చొరవతో సాకారం కానున్న ...

7వ పేజీ తరువాయి..

సొండి కులాలకు రాష్ట్ర బీసీ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించడం జరిగినప్పటికీ ఇటీవల తాఉ ఈ అంశాన్ని ఎన్సీబీసీ కేంద్ర సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లే వరకు వారిని ఓబీసీల కేంద్ర జాబితాలో చేర్చే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వాలు చేయలేదని జీవీఎల్ అన్నారు. ఈ సుదీర్ఘ జాప్యం వల్ల ఈ కులాలకు చెందిన లక్షలాది మంది తమ అభ్యున్నతి కోల్పోయారనే వాస్తవాన్ని జీవీఎల్ ఎత్తిచూపారు. నేటి ఎన్సీబీసీ సమావేశంలో పై నాలుగు కులాలను త్వరలో ఓబీసీల్లో చేర్చనున్నట్లు ఎన్సిబిసి స్పష్టమైన సంకేతాలు ఇచ్చిందని అందువలన ఈ కులాలకు సామాజిక న్యాయం లభించనుందని ఎంపీ జీవీఎల్ నరసింహారావు హర్షా తిరేకాలు వ్యక్తం చేశారు. తెలంగాణలో ఉత్తరాంధ్ర బీసీ కులాల రిజర్వేషన్ ప్రయోజనాలను నిరాకరించడం రాజ్యంగ విరుద్ధం అని 2014లో రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ రాష్ట్ర బీసీ జాబితా నుంచి ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన 26కులాలను తొలగించినందుకు ఎన్సీబీసీ సమావేశంలో ఎంపీ జీవీఎల్ నరసింహారావు సమావేశంలో ఎంపీ తెలంగాణ రాష్ట ప్రభుత్వాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. ఉత్తరాంధ్ర బీసీ కులాలకు తెలంగాణ రాష్ట్ర జాబితా నుంచి తొలగిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసికొన్న నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని అన్ని ప్రధాన విధానపరమైన విషయాల్లో ప్రతి రాష్ట్ర ప్రభుత్వం ఎన్సీబీసీ సంప్రదించాలని ఆర్టికల్ 328 (బి)ను ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు. వాటిని తెలంగాణ రాష్ట్ర బీసీ జాబితాలో పునరుద్ధరించడంలో ఎన్సీబీసీ జోక్యం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర విభజన వల్ల కొన్ని కులాలు ఎందుకు నష్టపోతాయని ఎందుకు నష్టపోవాలనీ ఎంపీ జీవీఎల్ ప్రశ్నించారు. ఎన్సీబీసీ సమావేశానికి ముందు ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన వివిధ వెనుకబడిన కులాలకు చెందిన నాయకులు తమకు సామాజిక న్యాయం కోసం అలుపెరగని కృషి చేస్తున్న జీవీఎల్ తమ వాణిని ఎన్సీబీసీ ముందు గట్టిగా వినిపిస్తుందన్నందుకు జీవీఎల్ ను ఘనంగా సన్మానించారు.

## మన్యంలో జల ప్రళయం...

**వంతెన లేక లక్ష్మీపురం పంచాయితీ ప్రజలు... గడిచిన రెండు రోజులుగా కుండపోత వాన - కూలిపోతున్న వంతెనలు -కొట్టుకుపోతున్న మునిగిపోతున్న పంట పొలాలు -పేరాసి జనజీవనం అస్తవ్యస్తం - అనారోగ్యంతో పదేళ్ల బాలిక మృతి - రెండు రోజుల పాటు ఇంట్లోనే మృతదేహం -వరద ఉధృతిలో శవాన్ని మోసుకెళ్లి అంత్యక్రియలు నిర్వహించిన గ్రామస్తులు - వంతెన లేక తమకు ఇన్ని కష్టాలని గ్రామస్తులు ఆవేదన**

ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



అల్లూరి జిల్లాలో గడిచిన రెండు మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండటంతో మన్యమంతా జల ప్రళయంగా నిమిషం కూడా విరామం లేకుండా కుండ పోత వాన కురుస్తుండడంతో ఎక్కడికక్కడ చెరువులు వాగులు, గడ్డలు పొంగి ప్రవహించడంతో పాటు పలు గిరిజన గ్రామాల్లో కల్వర్టులు వంతెనలు కూలిపోవడమే కాకుండా వరి పొలాలు పూర్తిగా నీట మునగడం కాకుండా వరి పొలాలు వాగులను తలపిస్తున్నాయి. అదే విధంగా ముంచంగిపుట్టు మండలంలో లక్ష్మీపురం పంచాయితీలో బిర్లగూడ వాగు పొంగి ప్రవహిస్తుండడంతో పలు గిరిజన గ్రామాలకు మండల కేంద్రంలో సంబంధాలు తెగిపోయాయి. అంతేకాకుండా అల్లూరి సీతారామరాజు జిల్లాలో బుధవారం హృదయ విచారక ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ముంచంగిపుట్టు మండలం, లక్ష్మీపురం పంచాయితీలో గల తుమ్మిడిపుట్టు గ్రామానికి చెందిన బురిడి భాను (10) ఈ నెల 11న అనారోగ్యంతో మృతి చెందింది. అయితే గత రెండు రోజులుగా ఒక్క క్షణం తెరిపు ఇవ్వకుండా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. అయితే బాలిక అంత్యక్రియలు నిర్వహించాలంటే వాగు దాటాల్సి ఉంది. వాగును దాటాలంటే వరద ప్రవాహాన్ని అధిగమించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో తుమ్మిడిపుట్టు వాగు మరింత వరద ప్రవాహం అధికమవ్వడంతో వాగును దాటించలేక దిక్కు తోచని పరిస్థితుల్లో బాను మృతదేహాన్ని కుటుంబ సభ్యులు రెండు రోజుల పాటు ఇంట్లోనే ఉంచాల్సిన దుస్థితి నెలకొంది. బుధవారం వర్షాలు కాస్త తెరిపునిచ్చి వరద ప్రవాహం కాస్త తగ్గుముఖం పట్టడంతో గ్రామస్తుల సహకారంతో కుటుంబ సభ్యులు అతి కష్టం మీద శవాన్ని మోసి వాగు దాటించి భాను అంత్యక్రియలు నిర్వహించారు. అయితే ఎన్నికల సమయంలో ఓట్లు కోసమే తమ గ్రామానికి నాయకులు అడుగు పెడుతున్నారని, ఇలాంటి వరదల సమయంలో ఎమ్మెల్యే, ఎంపీ, చైర్‌పర్సన్‌లు సందర్శిస్తే తమ కష్టాలు తెలుస్తాయని, 550కి పైబడి జనాభా ఉన్న తమ గ్రామానికి పాలకులు, అధికారులకు ఎందుకింత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ పాలకులు, అధికారులు స్పందించి తమ గ్రామంలో వంతెన నిర్మించి కష్టాలు తీర్చాలని తుమ్మిడిపుట్టు గ్రామ గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు.

## నారా లోకేష్‌కు విశాఖ జిల్లా ...

విశాఖపట్నం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు విశాఖ జిల్లా జనసేన నేతలు సంఘీభావం తెలిపారు. జనసేన రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ చోడవరం ఇంచార్జి పి ఎస్ ఎన్ రాజు, కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ బుధవారం రాజమహేంద్రపురంలో లోకేష్ ను కలిసి పరామర్శించారు. చంద్రబాబును తప్పుడు కేసులతోనే జైలుపాలు చేశారని మండిపడ్డారు. అక్రమ కేసులతో ప్రభుత్వం ప్రతిపక్షాలను ఇబ్బందులు పెడుతోందని అన్నారు. జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు ఛీత్కరించుకుంటున్నారని మండిపడ్డారు. తనకు అండగా నిలుస్తున్న జనసేన నేతలకు లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. వైసీపీని రాష్ట్ర నుంచి తరిమికొట్టేందుకు అంతా కలిసి పోరాడతామన్నారు.


VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, Goruputi Rajeswari W/O Goruputi Sankar Rao R/O FNO. 203, Sr Brundavanam Apts., Sanivada, Aganampudi, VIZAG, changing my name from Goruputi Rajeswari to Paila Rajeswari W/O Goruputi Sankar Rao henceforth being called as Paila Rajeswari for all purposes.

(Ro.No.26307)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## నేటి నుంచి జగనన్నకు చెబుతాం కార్యక్రమం



పెదబయలు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

ఎంపీడీఓ ఎల్.పూర్ణాన్నయ్య మాట్లాడుతూ స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నుండి జగననకు చెబుతాం కార్యక్రమం నిర్వహిస్తునట్లు బుధవారం తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ఏజెన్సీలో అన్ని మండలంలో ఈ కార్యక్రమం నిర్వహించుటకు ఉన్నత అధికారులు నుండి ఆదేశాలు జారీ చేశారు. మండలంలో అన్ని వర్గాల ప్రజలు అధికారుల సమక్షంలో సద్వినియోగం చేసుకోవాలి అన్ని అన్నారు. గతంలో పాడేరు వెళ్లివారి సమస్యలు వినవించేవరని ఇపుడు ప్రతి మండల కేంద్రంలో జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమం నిర్వహిస్తునట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అందుబాటులో ఉంటున్నందు వలన ప్రజల సమస్యలు పరిష్కారం కోసం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## వర్షానికి నేల కూలిన ఇళ్లు ... కొట్టుకు పోయిన పశువులు

పెదబయలు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



మూడురోజులు కురిసిన భారీ వర్షానికి ఇల్లు నేలకూలింది. ఒక ఆవు 3 గేదెలు పంటపొలాలలో కొట్టుకుపోయాయి. మండలంలో మూడురోజులు పాటు భయంకరంగా కురిసిన భారీ వర్షాల వల్ల ఆదివాసీ గిరిజన రైతులు వివిధ రూపంలో ఆర్థికంగా నష్ట పోయారు. ప్రభుత్వం స్పందించి ఏరియల్ సర్వే నిర్వహించి బాధిత కుటుంబాలకు ఆర్థికంగా ఆదుకోవాలని కోరుతున్నారు. గోమాంగి పంచాయితీ సంతవీధి గ్రామంలో కుంభిడి బాలకృష్ణకు చెందిన మట్టి ఇళ్లు వర్షపు ధాటికి నేలకూలడంతో తలదాచుకోవడానికి నిలువ నీడలేకుండా పోయిందని ఉన్న కొద్దో గొప్పో ఆహార పదార్థాలు తడిసి ముద్దయి దిక్కు తోచని స్థితిలో తన కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వానికి వేడుకొంటున్నారు. ఇళ్లు నేలకూలడంతో నిద్రలేని రాత్రులు గడుపుతున్నామన్నారు. అదే పంచాయితీకి చెందిన కారుగొండ గ్రామంలో వర్షపు ధాటికి వాగులు పొంగి ప్రవహిస్తుడటంతో మేతకు వెళ్లిన బత్తిరి చిన్నయ్యకు చెందిన గేదె, అతనికి చెందిన మేకలు వరద ధాటికి కొట్టుకు పోయి మృతి చెందడంతో గేదె మేకలపై ఆధారపడిన రైతు లబోదిబో మంటూ రోధిస్తూ ఆవేదన వ్యక్త పరిచాడు. వర్షపు బురద నీటి పంట పొలాల్లో నేరుగా పోవడంతో వారి నారుమడులు పూర్తిగా ధ్వంసం అయ్యాయి.

## అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులకు పౌష్టికాహారం



రంపచోడవరం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలంలోని ఐ.పోలవరం పంచాయితీ సీతాపల్లి గ్రామం అంగన్వాడీ సెంటర్లో పోషణ మాసోత్వం కార్యక్రమంలో ఎంపీపీ బందం శ్రీదేవి, సర్పంచ్ కుంజం వెంకటలక్ష్మి, ఎంపీటీసీ వంశి కుంజం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బంధం శ్రీదేవి మాట్లాడుతూ గర్భిణీలు పౌష్టికాహారం తినాలని గతంలో మాదిరిగా శిశు మరణాలు లేకుండా అంగన్వాడీ స్థాయి నుంచి పరిశీలిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం పౌష్టికాహారం కిట్టులు ఇవ్వడం జరిగిందిని గర్భిణులు ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఎల్లవేళలా కృషిచేస్తుందని తెలిపారు. ఎంపీటీసీ మాట్లాడుతూ గర్భిణీలు అందరూ పౌష్టికాహారం తిని ఆరోగ్యంగా ఉండాలని ఏజెన్సీ ప్రాంతంలో ఆకు కూరలు ఎక్కువగా దొరుకుతుంది కాబట్టి వాటిని కూడా మీరు సద్వినియోగం చేసుకోవాలని మీరు ఎంత ఆరోగ్యంగా ఉంటే బిడ్డ అంత ఆరోగ్యంగా ఉంటుందిని తెలిపారు. సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో మీకు మంచి పౌష్టికాహారం దొరుకుతుందని ఎప్పుడు ఆరోగ్యం విషయంలో అజాగ్రత్తగా ఉండకూడదని తెలిపారు. అనంతరం గర్భిణులకు శ్రీమంతం చేసి, ఫ్రీ స్కూల్ పిల్లలకు పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ కుంజం రామకృష్ణ, సీడీపీఓ సంధ్యారాణి, సూపర్‌వైజర్, అంగన్వాడీ టీచర్లు, మహిళ పోలీస్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ కన్వీనర్లు, గృహసారధులకు రూ.5లక్షల పార్టీ బీమా వెన్నుముకలాంటిది

వి.ఆర్.పురం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



సచివాలయ కన్వినర్లు, గృహసారధులకు రూ.5లక్షల పార్టీ బీమా సౌకర్యం, బాధిత కుటుంబాలకు వెన్నుదండుగా నిలుస్తుందని, సచివాలయాల మండల కన్వీనర్ బొడ్డు సత్యనారాయణ, ఎస్సి, ఎస్టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ డివిజన్ సభ్యులు చిక్కాల బాలులు పేర్కొన్నారు. బుధవారం రాజుపేట సచివాలయంలో, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇటివల ప్రవేశ పెట్టిన రూ.5లక్షల బీమా సౌకర్యంపై అవగాహన సదస్సు జరిగింది. సచివాలయ కన్వినర్లు, గృహసారధులు ఎవరైనా, ప్రమాదవశాస్తు మరణిస్తే, ఈ బీమా ద్వారా మరణించిన వ్యక్తి బాధిత కుటుంబానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున రూ.5 లక్షలు చెల్లించటం జరుగుతుందన్నారు. ఈ భీమా సౌకర్యం మండలంలో ఉన్న 30మంది సచివాలయ కన్వీనర్లు, సుమారు 300 మంది గృహసారధులకు వర్తిస్తుందన్నారు. ఈ బీమా సౌకర్యం వారి కుటుంబాలకు వెన్నెదండుగా నిలవబోతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతీ ఒక్క సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు ఈ బీమా పట్ల పూర్తిస్థాయిలో అవగాహన కల్గి ఉండాలన్నారు. సచివాలయ పరిధిలోని ముగ్గురు సచివాలయ కన్వీనర్లు 52మంది గృహసారధులకు ఈ బీమా నమోదు చేయాలని సూచించారు. వారంతా తమ వాలంటీర్ పరిధిలో ప్రభుత్వ పథకాలు, ప్రజలకు అందుతున్నాయో, లేదో అని ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పథకాలకు అర్హులను గుర్తించి, వారికి పథకాలు అందేలా, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వద్దనాల నరదా, ఉప సర్పంచ్ ముంజులూరు రాము, వైసిపి నాయకులు ముత్యాల గౌతమ్, సచివాలయ కన్వీనర్లు వద్దాలు చిన రాజారావు, జొన్నద నాగేశ్వరరావు, ముత్యాల శ్రీనివాసు, గృహసారధులు ముత్యాల అనుసూర్య, కోట్ల సత్యనారాయణ, గణిత్రి రామకృష్ణ, గణిత్రి సీతయ్య, మాచర్ల వెంగళరావు, సోషల్ మీడియా ఇంచార్జ్ పాలివెల పవన్, ముంజులు పోని, గూటాల జోగరావు, ముత్యాల శ్రీరామ్, గూటాల రమేష్, వెదకనగిరి ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ని ఇబ్బందులు ఎదురైనా చంద్రబాబు నాయుడు వెనకే జనం



**జెడ్.పి.టి.సి వాళ్ళ రంగారెడ్డి, సిపిఎం నేత సత్యనారాయణ**

వి.ఆర్.పురం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై, వైసిపి ప్రభుత్వం అధికారం ఉందనే దుర అహంకారంతో, అక్రమంగా ఎన్ని కేసులు పెట్టి, ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన, జనం చంద్రబాబు వెనకే ఉంటారని, జడ్.పి.టి.సి సభ్యులు వాళ్ళ రంగారెడ్డి, సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణలు స్పష్టం చేశారు. బుధవారం మండల కేంద్రం రేఖపల్లిలో చంద్రబాబు అరెస్టుకు నిరసనగా, టిడిపి శ్రేణులు నిరసన దీక్ష నిర్వహించారు. దీక్షలో వి.ఆర్.పురం, కూనవరం, ఎటపాక, చింతూరు మండలాలకు చెందిన టిడిపి శ్రేణులు పాల్గొన్నారు. దీక్షా శిబిరాన్ని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూనెం సత్యనారాయణ, ఆ పార్టీ మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణలు సందర్శించి, దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు చంద్రబాబు నాయుడిపై బనాయించి పెట్టిన అక్రమ కేసులు కోర్టుల్లో నిలబడలేవన్నారు. చంద్రబాబు మక్కువొని ధైర్యంతో, కడిగిన ముత్యంలా అతి త్వరలో బయటికి వస్తారని ప్రజల్లోకి వస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. వైసిపి కుట్రలను, కుతంత్రాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు ఆయుధంతో జగన్ సర్కార్కు తగిన బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు వాళ్ళ వెంకటేశ్వర రెడ్డి, వద్దాణపు భాగ్యలక్ష్మి, తుమ్మిలేరు సర్పంచ్ అందెల సీతారామి రెడ్డి, మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి బురకా కన్నారావు, ఆ పార్టీ మండల నాయకులు బీరకా సూర్యప్రకాష్ రావు, బొర్రా నరేష్, ముత్యాల రమేష్, సవలం రాజేంద్రప్రసాద్, సిపిఎం నాయకులు గూటాల శ్రీనివాస్ రావు, సోడి మల్లయ్య, వీర్ల నాగేశ్వరరావు, కూనవరం, ఎటపాక, చింతూరు మండలాలకు చెందిన టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుడు మృతి చెందడంతో కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

అడ్డతీగల, సెప్టెంబరు13, ప్రభాతవార్త



స్థానిక అడ్డతీగల మండల కేంద్రంలో గల వినాయక తాపీ పని వారి సంక్షేమ సంఘం అధ్యక్షుడు నక్కా పెంటారావు, వైస్ ప్రెసిడెంట్ ఆదినారాయణ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుడు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. భవన నిర్మాణ కార్మికుడైన మట్టా అంజనేయులు మృతి చెందడంతో మట్టి ఖర్చుల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు రూ.5వేలసాయలు ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రంపచోడవరం భవన నిర్మాణ కార్మికుల అధ్యక్షులు చీకట్ల సామ్యూల్ మాట్లాడుతూ వినాయక తాపీ పని వార్ల సంక్షేమ సంఘంలో ఉన్నటువంటి కార్మికులు కష్టాల్లో ఉన్నప్పుడు సంఘం ఆర్థిక సహాయం అందజేయడం ఆనందిగా వస్తుందని అన్నారు. అదేవిధంగా చనిపోయిన మట్టా అంజనేయులు కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేసినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో తాపీ పని వారి సంక్షేమ సంఘం కార్యదర్శి గుల్లల సురేష్‌బాబు, చింతోజి అబ్బులు, కార్పెంటర్స్ యూనియన్ నాయకులు నానాజీ, పెద్దకాపు, దాకమూరి శ్రీను, లోవరాజు, తలారి శ్రీను, రాజు, కర్రి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడుగా వంతల రామకృష్ణ నియామకం



హుకుంపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

హుకుంపేట మండల కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడుగా వంతల రామకృష్ణ నియామకం చేయడం అయినదని కాంగ్రెస్ పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జ్ శాంతకుమారి తెలిపారు. తడిగిరి పంచాయతీ కొండ శిఖరి బీడిపుట్టుకి చెందిన రామకృష్ణను నియమించడం వలన మండలంలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం సాధించగలదని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కొత్త పింఛన్లు పంపిణీ చేసిన సర్పంచ్

కోటవురట్ల, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



కోటవురట్ల మండలంలో కొత్తగా మంజూరైన పింఛన్లను కోటవురట్ల సర్పంచ్ అనిల్‌కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కోటవురట్ల గ్రామానికి గాను కొత్తగా 50 పెన్షన్లు మంజూరైనట్లు వాటిని పంపిణీ చేశామని ఆయన తెలిపారు. అదే విధంగా మండలానికి మొదటి విడతగా 140 పింఛన్లు రెండో విడతగా 144 పింఛన్లు మొత్తం 284 పింఛన్లు వచ్చినట్లుగా ఎంపీడీవో కాశీ విశ్వనాధరావు తెలియజేశారు. అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ సర్పంచ్ గవ్వ రాధాకృష్ణ, ఎంపీటీసీ రాంబాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడి ఆయా, మినీ కార్యకర్త పోస్టులకు దరఖాస్తులు చేసుకోండి : సిడిపిఓ వి.దీప్తి

అడ్డతీగల, సెప్టెంబరు13, ప్రభాతవార్త

అడ్డతీగల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గల అడ్డతీగల మండలంలో అడ్డతీగల-2లో ఆయా, చాకిరేవులు అంగన్వాడీ కేంద్రంలో మినీ కార్యకర్త పోస్టులు ఖాళీగా ఉన్నాయని అర్హులైన గిరిజన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుచున్నట్లు అడ్డతీగల ఐసిడిఎస్ సిడిపిఓ వి.దీప్తి పత్రికా ప్రకటనలో తెలియజేశారు. అంగన్వాడీ మినీ కార్యకర్త, ఆయా పోస్టులకు కనీస విద్యార్హత పదవ తరగతి పాస్ అయి ఉండాలని తెలిపారు. విద్యార్హతలకు సంబంధించిన సర్టిఫికెట్స్, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, రేషన్ కార్డుల జిరాక్స్ కాపీలపై గెజిటెడ్ అధికారిచే అటస్టేట్ చేయించి, ఒక సెట్‌ను, ఫోటో, కవర్ లను కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. దరఖాస్తులు ఈనెల 14వ తేదీ నుండి 22వ తేదీ వరకు స్వీకరిస్తారని తెలిపారు. మిగిలిన వివరముల కొరకు అడ్డతీగల ఐసిడిఎస్ కార్యాలయంలో సంప్రదించవలసినదిగా సిడిపిఓ వి.దీప్తి కోరారు.

## అడ్డతీగల నూతన ఎంపీడీవోగా ఎం.వి.రంగారావు



అడ్డతీగల, సెప్టెంబరు13, ప్రభాతవార్త

అడ్డతీగల మండలం నూతన ఎంపీడీవోగా ఎం.వి.రంగారావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. శ్రీకాకుళం జిల్లాలో విధులు నిర్వహించిన ఆయన ఎంపీడీవోగా పదోన్నతి పొంది వచ్చారు. అడ్డతీగల మండల ఎంపీడీవోగా పనిచేస్తున్న కె.బాపన్నదొర ఎటపాక మండల పరిషత్ కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన ఎం.వి.రంగారావుకు అడ్డతీగల మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## సీతం అధ్యాపకుడు ఎస్.ప్రశాంత్‌కు లెఫ్టినెంట్ హోదా

మాధవధార, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన అధ్యాపకుడు ఎస్.ప్రశాంత్, 28 టి.ఆర్., ఎన్.సి.సి. విశాఖపట్నం తరఫున, ఎన్.సి.సి ఆఫీసర్ ట్రైనింగ్ అకాడమీ, కాంప్టి, మధ్యప్రదేశ్ లో మూడు నెలలపాటు శిక్షణను పూర్తిచేసుకుని లెఫ్టినెంట్ హోదాను సాధించినందుకు కళాశాల యాజమాన్యం సత్కరించింది. ఈ సందర్భంగా లెఫ్టినెంట్ హోదా సాధించినందుకు తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు, కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి, లెఫ్టినెంట్ మజ్జి.వరలక్ష్మి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ దామోదర్ నాయుడు, వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్ వెంకటలక్ష్మి, సిఎస్ఓ సత్యనారాయణ పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్ట్ చేయడం అన్యాయం



**తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్**

నర్సీపట్నం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గం నాతవరం మండలంలో ఈరోజు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా నిరసన దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ పాల్గొన్నారు. చంద్రబాబు నాయుడు అరెస్టుకు వ్యతిరేకంగా నాతవరంలో పార్టీ నాయకులు చేపట్టిన నిరసన దీక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ నారా లోకేష్ యువగలం పాదయాత్ర, భవిష్యత్తుకు గ్యారెంటీ భరోసా కార్యక్రమాలకు ప్రజల నుండి వస్తున్న స్పందన చూసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి భయం పట్టుకుందని అన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డికి భయం పుట్టి 2024లో తను గెలవనని తనకు వచ్చిన రిపోర్ట్ చెప్తున్నాయని అందుచేత ఎటువంటి కేసులు లేని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు పెట్టి ఇరికించారని, తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలు ముఖ్యమని వారందరూ ఈరోజు రోడ్డు మీదకు వచ్చి తెలుగుదేశం పార్టీని బతికించుకుంటున్నారని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా ఎంతోమంది నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగ కల్పన చేయడం జరిగిందని దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నిలబెట్టారని అన్నారు. అటువంటి చంద్రబాబు నాయుడు ను అరెస్టు చేయడం ఎంతవరకు కరెక్ట్ అన్నది ఆలోచించాలని అన్నారు. సైకో ముఖ్యమంత్రి చేస్తున్న వికృతి చేష్టలను తరిమి కట్టవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. ఈ రాష్ట్రాన్ని ఎన్నో విధాలుగా అభివృద్ధి చేసి ఎన్నో కంపెనీలు తెచ్చి యువతకు ఉపాధి కల్పించిన వ్యక్తికి ఇటువంటి పరాభవం జరగడం దురదృష్టమన్నారు. వారికి తోడుగా మనమందరం నిలవవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ సైకో ముఖ్యమంత్రి చేస్తున్న అక్రమాలను ప్రజలందరికీ చేరే విధంగా ప్రతీ కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాతవరం మండల పార్టీ ప్రెసిడెంట్ నందిపల్లి వెంకటరమణ మాజీ జెడ్పిటిసి కనక సత్యనారాయణ మాజీ ఎంపీపీ సింగంపల్లి దేవుడు తాండవ ప్రాజెక్ట్ మాజీ చైర్మన్ పారుపిల్లి కొండబాబు నర్సీపట్నం జడ్పిటిసి సుకల రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 16వ వార్డులో నూతనంగా మంజూరైన పింఛన్లు పంపిణీ చేసిన కౌన్సిలర్

నర్సీపట్నం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపాలిటీ 16వ వార్డు కౌన్సిలర్ వీరమాచినేని జగదీశ్వరి బుధవారం వార్డు సచివాలయంలో నూతనంగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా పింఛన్ల మంజూరు చేస్తున్నామని, వార్డులో ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ కృషి ఫలితంగా కొత్తగా 18 పింఛన్లు మంజూరు కావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ దాడి గోవింద్, వెల్ఫేర్ రామ్మోహన్, వలంటీర్లు పాల్గొన్నారు.

## దొంగ ఓట్లతో గెలవాలనుకుంటున్న సీఎం జగన్



**జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర**

నర్సీపట్నం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్ రానున్న ఎన్నికల్లో దొంగ నోట్లను అడ్డం పెట్టుకొని గెలవాలనుకుంటున్నారని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర ఆరోపించారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో 27లక్షల దొంగ ఓట్లను ఎన్నికల సంఘం గుర్తించిందన్నారు. రాష్ట్రంలో ఏదో ఒక అలజడి సృష్టించి ప్రజలంతా ఆ గొడవలో ఉంటే మీరు మాత్రం దొంగ ఓట్లు సృష్టించడంలో నిమగ్నమయ్యారన్నారు. దొంగ ఓటర్లతో పాటు ప్రోత్సహించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వైసిపి ప్రభుత్వంలో ఆంధ్ర రాష్ట్రం దొంగ ఓట్లకు నిలయంగా మారిందన్నారు. జనసైనికులు దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని, దొంగ ఓట్లను గుర్తించి. అధికారులకు ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, టౌన్ నాయకులు మారిశెట్టి రాజా, మాకవరపాలెం నాయకులు కర్రి సంతోష్, నాతవరం మండల నాయకులు మాకిరెడ్డి వెంకటరమణ, వేగిశెట్టి శ్రీను, గొలుగొండ మండల నాయకులు వాసం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## 19 కొత్త పెన్షన్లు మంజూరు



హుకుంపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

హుకుంపేట పంచాయతీ సచివాలయ పరిధిలో 19 కొత్త పెన్షన్లను అందించామని సర్పంచ్ వెంకట పూర్ణిమ తెలిపారు. బుధవారము సచివాలయంలో లబ్ధిదారులకు చేతుల మీదుగా పెన్షన్లు అందించారు. ఆమె మాట్లాడుతూ వృద్ధాప్య పెన్షన్లు 5, వితంతు పెన్షన్లు మూడు, వికలాంగుల పెన్షన్ ఒకటి పంపిణీ చేశామని ముందు పది పెన్షన్లు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పెన్షన్ లబ్ధిదారులు, వాలంటీర్స్ వెల్ఫేర్ అసిస్టెంట్ శిరోమణి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పింఛన్లు పంపిణీ



ఎఎల్ పురం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

ప్రభుత్వం ఇటీవలే మంజూరు చేసిన నూతన పింఛన్లను పుత్తడి గైరం పేట పంచాయితీలో సర్పంచ్ పత్తి రమణ లబ్ధిదారులకు అందజేశారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పంచాయితీలో అర్హులైన 16 మందికి కొత్తగా పింఛన్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. పంచాయితీలో ప్రభుత్వ పథకాలన్నీ అర్హతను బట్టి మంజూరు చేస్తున్నామని అన్నారు. అర్హత ఒక్కటే కొలమానంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని పార్టీలకు అతీతంగా పనిచేస్తుందని సర్పంచ్ అన్నారు.

## గంజాయి అక్రమ రవాణాపై పోలీసులు ఉక్కుపాదం

**అంతరాష్ట్ర ముఠాను పట్టుకున్న డొంకరాయి ఎస్సై శివ కుమార్**

మోతుగూడెం, సెప్టెంబరు 13, ప్రభాతవార్త



4గురు అరెస్ట్ రూ.6లక్షల విలువైన 200కేజీల గంజాయి ఒక హోండా కారు 5 సెల్ ఫోన్లు సీజ్ అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా చింతూరు ఇన్‌చార్జి ఎస్డిపిఓ కె.మహేశ్వర రెడ్డి (రంపచోడవరం ఓఎస్డీ) ఆదేశాల మేరకు చింతూరు సీఐ అప్పలనాయుడు పర్యవేక్షణలో బుధవారం డొంకరాయి ఎస్సై స్టేషన్ సిబ్బంది, సిఆర్పిఎఫ్ సిబ్బందితో పోలీసు స్టేషన్ ఎదురుగా ఉన్న చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా హోండా యకార్డ్ కారులో 200కేజీల గంజాయిని తరలిస్తున్న 4గురు వ్యక్తులను అరెస్ట్ చేసి రూ.6లక్షల విలువగల 200కేజీల గంజాయిని పట్టుకోవటం జరిగినదని ఎస్సై శివకుమార్ తెలిపారు. 5సెల్ ఫోన్లు సీజ్ చేసి 4గురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించామని అన్నారు. 4గురు నిందితుల్లో ఇద్దరు మహారాష్ట్ర చెందునవారు ఒకరు తెలంగాణ మరొకరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారన్నరు. ఈ కేసులో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నట్లు తెలిపారు. గంజాయి సాగు చేసినా రవాణా చేసి స్మగ్లర్లపై ఉక్కుపాధం మోపుతూ విధినిర్వహణ చేస్తామన్నారు. ఎవరిని ఉపేక్షించవద్దని, అవసరమయితే పిడి యాక్ట్ కేసు నమోదు చేసి గంజాయి అక్రమ రవాణా అడ్డుకోవాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సూచించినట్లు తెలిపారు. ఎస్సై శివ కుమార్ డొంకరాయి పోలీస్ స్టేషన్ ఛార్జ్ తీసుకున్న దగ్గర నుండి ఇప్పటి వరకూ 5 గంజాయి కేసులను నమోదు చేసినట్లు సుమారు 15మందిని అరెస్ట్ చేసి రూ.9లక్షల విలువగల 300కేజీల గంజాయి 5 వాహనాలను సీజ్ చేసినట్లు, 5 వాహనాలు సీజ్ చేసారు స్థానికులు ఎస్సై విదినిర్వహణ పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారుల ఈయనకు అభినందనలు తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ ఆనంద్ కానిస్టేబుల్లు కన్నప్పరెడ్డి నరేష్ పాల్గొన్నారు.

## మాజీ సీఎం చంద్రబాబు నాయుడు అరెస్టు నిరసనగా రిలే నిరాహార దీక్షలు



యలమంచిలి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమ అక్రమ అరెస్టు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు నుంచి చేపట్టిన రిలే నిరాహార దీక్షలు యలమంచిలి పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం దగ్గరలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పప్పల చలపతిరావు, నియోజకవర్గం ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ సీనియర్ నాయకులు పప్పల చలపతిరావు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమంగా అరెస్టు చేసి రిమాండ్‌కి తరలించడం కుట్రపూరంతో కూడుకున్న పనిని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పుడు నుంచి చంద్రబాబు నాయుడు మీద ఏదో విధంగా కేసు పెట్టాలని ఉద్దేశంతోటే ఉన్నారని ఈ విధంగా అక్రమ కేసు బనాయించారని అన్నారు. నియోజవర్గం ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు మీద ఏదో విధంగా కేసు పెట్టాలని ఉద్దేశంతోటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ నాలుగున్నర సంవత్సరాలు పరిపాలన చేశారని అభివృద్ధి సంక్షేమ పథకాలు ఏమీ లేవని అన్నారు ఏదేమైనా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యం ఇలా తిరిగి బయటకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రంగనాయకులు, రాజాన రమేష్ కుమార్ అనకాపల్లి జిల్లా పార్లమెంటరీ ఉపాధ్యక్షులు విజయబాబు, యలమంచిలి నియోజకవర్గం 4 మండలాల పార్టీ అధ్యక్షులు ఈతంశెట్టి రాజు, వసంతవాడ దిన్‌బాబు జిల్లా పార్టీ మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, కొటారు సాంబ పట్టణ పార్టీ అధ్యక్షుడు గొర్ల నానాజీ ఆడారి ఆదిమూర్తి ఆడారి రమణబాబు సంబంధించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.

## సహకార సంఘానికి ఆర్థికంగా సహకారం అందించాలి

యలమంచిలి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



కొకరాపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు మళ్ళ కొండబాబు విజయవాడ ఆప్కాబ్ ప్రధాన కార్యాలయంలో మేనేజింగ్ డైరెక్టర్ డా.ఆర్ఎస్ రెడ్డిని కలిసి యలమంచిలి సహకార సంఘం ఆర్థిక పరిస్థితిని వివరించి సంఘానికి ఆర్థికంగా సహకారం అందించాలని కోరారు. అందులో భాగంగా 2014 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ సంఘ రైతులకు వర్తించని కారణంగా రైతులపై అధిక వడ్డీ భారం జరిగిందని వారికి చెల్లించిన అదనపు వడ్డీ 11.45% వల్ల సంఘం నష్టాల్లో ఉన్నదని కావున వాయిదా మీరిన రైతులందరికీ వడ్డీ మాఫీ చేయాలని దానిని ఆప్కాబ్‌వారు డిసిసిబికి ఆర్థికంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిమ్మరాజుపేట పిఎసిఎస్ అధ్యక్షులు కాండ్రేగుల అప్పారావు చూచుకొండ పిఎసిఎస్ అధ్యక్షులు పెంటకోట హరే రామ్ మునగపాక అధ్యక్షులు కోన రామ్మోహన్రావు పాల్గొన్నారు.

## అల్లూరి నడయాడిన ప్రదేశాలను సందర్శించిన గుజరాత్ బృందం



గొలుగొండ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు నడియాడిన ప్రదేశాలల్లో గుజరాత్ నుండి వచ్చిన బృందం సందర్శించారు. భారత గిరిజన సాంస్కృతిక పరిశోధనా సంస్థ తరఫున బృందం అల్లూరి నడయాడి, పితూరి పోరాటం చేసిన ప్రాంతాల్లో పర్యటించి జీవిత చరిత్రను తెలుసుకొనేందుకు వచ్చినట్లు బృంద సభ్యుల్లో ఒకరైన మర్గి పాటిల్ తెలిపారు. అల్లూరి పార్కులో అల్లూరి సమాధులను సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గుజరాత్ రాష్ట్రం గాంధీ నగర్‌లో ఏర్పాటు చేస్తున్న అంతర్జాతీయ మ్యూజియంలో పితూరి పోరాటం ఆవిష్కరించేందుకు నేడు ఈ పర్యటన చేస్తున్నామన్నారు. అలాగే అల్లూరి పోరాటం చేసిన స్మారక ప్రాంతాలు నడయాడిన ప్రదేశాలు తిరుగుతూ అల్లూరు పార్కు చేరుకున్నట్లు తెలిపారు. అల్లూరి పుట్టిన ఊరు, పెరిగిన ఊరుతో పాటు ఏఎల్ పురం, పంప, రంపచోడవరంతోపాటు అనుచరులు నివసించిన ప్రదేశాలు తిరిగి వారి వారసులతో మాట్లాడి చరిత్ర రచిస్తామని తెలిపారు. ఆజాద్ కా అమృత్ మహోజ్ కార్యక్రమంలో భాగంగా గుజరాత్లో దేశంలోనే పోరాటయోధుల జీవిత చరిత్రలతో మ్యూజియం రూపుదిద్దుకున్నట్లు తెలిపారు. ఆ మ్యూజియంలో రంప పితూరి పోరాటం కూడా ఉంచాలనే అల్లూరి జీవిత చరిత్రను తెలుసుకుంటున్నామన్నారు. గుజరాత్ బృందం మర్గి పాటిల్,హనోజ్ పాటిల్, విపుల్ రమణి, రాహుల్ ధర్వకార్ తోపాటు ఆంధ్రప్రదేశ్ గిరిజన సాంస్కృతి పరిశోధన శిక్షణ సంస్థ నుండి డాక్టర్ పి.శంకర్రావు, ఎన్ .సీతారామయ్య పాల్గొన్నారు.

## ఏఎల్ పురంలో గణేశుని విగ్రహాలు అమ్మకానికి సిద్ధం

గొలుగొండ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



వినాయక చవితి దగ్గర పడటంతో మండలంలో ఏఎల్ పురం మేజర్ పంచాయతీలో విగ్రహాల తయారీదారులు గణేశుని విగ్రహాలు అమ్మకానికి సిద్ధం చేశారు. ఒక్కరోజు తమ కష్టానికి తగిన ఫలితం ఆశించి గణేష్ విగ్రహాలు తయారు చేస్తూ ఉంటారు. పట్టణాల్లో కాకుండా పల్లెలకు అందుబాటులో వినాయకుని విగ్రహాలు అందుబాటులో ఉండడం ఈ ప్రాంతాల ప్రజలకు సంతోషాన్ని కల్పిస్తుంది. వినాయక చవితికి గ్రామాల్లో నిలిపే గణేష్ విగ్రహాలు పోటీపడి మరి యువకులు కొనుగోలు చేస్తుంటారు. అన్ని రకాల విగ్రహాలు, భారీ విగ్రహాలు తయారీదారులు ఇప్పటికే సిద్ధం చేసి ఉంచారు.

## ఏఎల్ పురం బస్టాండ్... అడుగు పెట్టేందుకు బెంబేలెత్తుతున్న ప్రయాణీకులు

ఎఎల్ పురం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



ఏఎల్.పురం ఆర్టీసీ బస్టాండ్‌లో అడుగు పెట్టాలంటే ప్రయాణికులు బెంబేలెత్తిపోతున్నారు. చిన్నపాటి చినుకుబడినా బస్టాండ్ మొత్తం చిత్తడిగా మారి కాలుమోపలేని పరిస్థితులు ప్రయాణీకులకు ఎదురవుతున్నాయి. ఏజెన్సీ ప్రాంతాలకు ముఖద్వారం కావడం నర్సీపట్నం డిపో, ఏలేశ్వరం, పాడేరు డిపో నుండి నిత్యం బస్ సర్వీసులు ఏఎల్ పురం బస్టాండ్‌కి వచ్చి నిత్యం రద్దీగా బస్ సర్వీసులు తిరుగుతుంటాయి. ఇక్కడనుండి ఏజెన్సీకి వెళ్లాలంటే బస్సు మార్గం ఒకటే ప్రయాణికులకు సురక్షితం కాగా ఈ బస్టాండ్‌ని ఎక్కువమంది ఆశ్రయిస్తున్నారు. ఈ క్రమంలో ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను డిపోలు పట్టించుకోకపోవడం నిత్యం ఇబ్బందులు పడుతూనే తమ ప్రయాణాలను కొనసాగిస్తున్నారు. అయితే ప్రయాణీకులు పడుతున్న బాధలు ఏమాత్రం జారిన బురదలో దొరలాల్సిన పరిస్థితి కనిపిస్తుంది. దమ్ము పట్టిన మాదిరిగా బస్టాండ్ ఆవరణ మొత్తం దర్శనమిస్తుంది. ఎన్ని ఫిర్యాదులు చేసిన నర్సీపట్నం డిపో అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. ప్రతినిత్యం ఇదే పరిస్థితి ఎదురవుతున్న మరో మార్గం లేక ఈ బస్టాండ్‌ని ప్రయాణికులు ఆశ్రయిస్తున్నారు. ఇప్పటికైనా బస్టాండ్ మరమ్మతులు చేసి ప్రయాణీకులకు మెరుగైన సౌకర్యం కల్పించాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

## రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురంధేశ్వరి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మీడియా సెల్ సమావేశం

చోడవరం, సెప్టెంబర్ 13,ప్రభాతవార్త



విజయవాడలో రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురంధేశ్వరి ముఖ్య అతిథిగా రాష్ట్ర మీడియా సెల్ సమావేశం జరిగింది. అందు స్పోక్ పర్సన్ మీడియా ప్యానల్ లిస్టులు వారి వారి అభిప్రాయాల్ని తీసుకుని రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ బలపడే విధంగా వివిధ సమస్యలపై చర్చించి అనేక నిర్ణ యాలు తీసుకోవడం జరిగింది. ఈ సమావేశానికి అందరూ హాజరైనారు. మీడియా ఇన్‌చార్జి పాతూరి నాగభూషణం పర్యవేక్షణలో జరిగింది. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర బిజెపి మీడియా ప్యానలిస్టు అయినటువంటి ఈర్లే శ్రీరామ్ మూర్తి పాల్గొన్నారు.

## విశాఖ శంకర్ ఫౌండేషన్‌లో కంటి వ్యాధి బాధితులను పరామర్శించిన కిరసాని రాందాస్



అరకులోయ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

అరకులోయలో ఇటీవల జరిగిన ఉచిత మెగా కంటి వైద్య శిబి రంలో వైద్యసేవలు పొందిన గిరిజన, గిరిజనేతర్లకు విశాఖ శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రిలో వైద్యాధికారు చికిత్స అందిస్తున్నారు. ఈ మేరకు అరకులోయలో ఉచిత శిబిరం నిర్వహించిన కిరసాని రాందాస్ బుధవారం శంకర్ ఫౌండేషన్‌కు చేరుకొని అక్కడ చికిత్స పొందుతున్న కంటి వ్యాధి బాధితుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని వారికి పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. అదేవిధంగా వైద్యాధికారులతో మాట్లాడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం అందివ్వాలని ఆయన కోరారు. అలాగే అవసరమైన వారికి కంటి శస్త్ర చికిత్సలు సకాలంలో నిర్వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆసుపత్రిని సందర్శించిన వారిలో సన్నపల నారాయణస్వామి, ఎన్.రవీంద్ర, వి.వినోద్ కుమార్ పాల్గొన్నారు.

## పాఠశాలకు వెళ్లేందుకు విద్యార్థుల అవస్థలు

**చినుకొస్తే చిత్తడిగా కుమ్మరివీధి దారి పట్టించుకునే నాధులేరి**

**-వంతెనతో బీటీ రోడ్డు నిర్మించి విద్యార్థుల కష్టాలు తీర్చాలంటున్న గ్రామస్తులు**

గూడెంకొత్తవీధి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



మండలంలో చాపగడ్డ పాఠశాలకు వెళ్లేందుకు సమీపంలో కుమ్మరవీధి విద్యార్థులు నిత్యం తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. గ్రామం నుండి పాఠశాలకు వెళ్లేందుకు రహదారి సదుపాయం లేకపోవడంతో నడుచుకుంటూ రాకపోకలు సాగిస్తున్నారు వర్షాకాలం వచ్చిందంటే ఆ రహదారి గుండా నడవడం నరకమే అన్నట్లుగా అక్కడి పరిస్థితి ఉంటుంది. అధిక వర్షాలు కురుస్తుం డడంతో ఆ దారి గుండా వరదలు ప్రవహిస్తున్నాయి. దీంతో పిల్లలను ఒంటరి గా పాఠశాలకు పంపిస్తే ప్రమాదం జరిగే అవకాశముండడంతో ప్రతిరోజు పిల్లలను తల్లితండ్రులు పాఠశాలకు తీసుకు వెళ్తూ తీసుకు వస్తున్నామని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. పలుమార్లు అధికార ప్రజాప్రతి నిధులకు తమ గోడును వినిపించిన పట్టించుకునే నాధులే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారి మంజూర అయిందని ప్రజాప్రతినిధులు చెప్పడమే తప్ప పనులు ప్రారంభించిన దాఖలాలు కనిపించడం లేదని ప్రతిరోజు తమ పిల్లలను అస్తవ్యస్తంగా ఉన్న రహదారి గుండా పాఠశాలకు వెళ్తుంటే ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయాందోళనగా ఉంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి మా విద్యార్థుల కష్టాలను గుర్తించి చిన్నపాటి కల్వర్టుతో బిటి రోడ్డు నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# సచివాలయ వ్యవస్థ దేశానికి ఆదర్శం

## పెదవలసలో సచివాలయ భవనం రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించిన పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



గూడెంకొత్తవీధి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

గ్రామ సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సచివాలయ వ్యవస్థ ద్వారా సాకారమైందన్నారు. మండలంలోని పెదవలసలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని, రైతు భరోసా కేంద్రాన్ని బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాలన ప్రజలకు మరింత చేరువ చేయాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టారన్నారు. గతంలో సమస్యలు పరిష్కారం కోసం మండల కేంద్రాలకు లేదా జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి వచ్చేదన్నారు. దీని మూలంగా గిరిజనులు చాలా రకంగా ఇబ్బందులు పడే వారని గుర్తు చేశారు. సీఎం జగనన్న రెండు వేల జనాభాకు ఒక సచివాలయాన్ని ఏర్పాటుచేసి ప్రజలకు అవసరమైన అన్ని రకాల సేవలను అందిస్తున్నారు. మన రాష్ట్రంలో జగనన్న పాలనలో కొనసాగుతున్న సచివాలయ వ్యవస్థను ఇతర రాష్ట్రాలు కూడా ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు.

**రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం.......**

రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం నిలుస్తుందని, ఇందుకు రైతుల చెంతకే రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల కోసం వివిధ రకాల సబ్సిడీవిత్తనాలు రాయితీపై యంత్రాలు ఎరువులు రైతులు సాగు చేస్తున్న పంటలపై వ్యవసాయ అధికారులు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారని గత ప్రభుత్వ హయాంలో విత్తనాలు ఎరువులు కోసం దూర ప్రాంతాల నుంచి మండల కేంద్రాలకు జిల్లా కేంద్రానికి వస్తే అవి పూర్తిస్థాయిలో అందుతున్నాయో లేదో తెలియని పరిస్థితి ఉండేదన్నారు. తద్వారా జగనన్న రైతు సంక్షేమం కోసం రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశారని ఆమె సూచించారు. అలాగే మారుమూల గ్రామాలకు అభివృద్ధి కోసం ముందడుగు వేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, చింతపల్లి ఎంపీటీసీ కోరాబు అనూషదేవి జడ్పీటీసీ శివరత్నం, చింతపల్లి జెడ్పిటిసి పోతురాజు బాలయ్య, వైస్ ఎంపీపీలు ఆనంద్, దేముడు, అల్లూరి జిల్లా ఎస్టీ సెల్ సభ్యులు బొబ్బిలి లక్ష్మణ్. పిఏసిఎస్ చైర్మన్ వసుపరి ప్రసాద్. అల్లూరి జిల్లా కార్యదర్శి గిరిప్రసాద్ సర్పంచ్‌లు, కృష్ణవంశీ, రామకృష్ణ, బొబ్బిలి లక్ష్మి, నాగేంద్రకుమార్, నాగులమ్మ, ఎంపీటీసీలు, కృష్ణమూర్తి, నాగమణి, సత్యనారాయణ, ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు, పంచాయతీరాజ్ జేఈ జ్యోతి బాబు, మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మచ్చేరాజు, వైసీపీ సీనియర్ నాయకులు అరుణ్ కుమార్, పార్టీ కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# మండలంలో 4 అంగన్వాడి ఆయా పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

## జీకేవీధి శిశు సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీదేవి ప్రకటన



గూడెంకొత్తవీధి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

మండలంలో దేవరపల్లి, కడుగుల, గూడెం కాలనీ, చామగడ్డ గ్రామాలలో అంగన్వాడీ కేంద్రంలో ఆయా పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జీకేవీధి మండల శిశు సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీదేవి ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14 తారీకు నుండి 22 సాయంత్రం 5 గంటల వరకు శిశు సంక్షేమ కార్యాలయంలో నేరుగా గాని పోస్ట్ ద్వారా గాని దరఖాస్తులు స్వీకరించబడతాయని గడువు తర్వాత ఇచ్చిన దరఖాస్తులు తిరస్కరించబడతాయని తెలిపారు. ఈ పోస్టుకు పదవ తరగతి విద్యార్హతతో పాటు 21సం.ల నిండి స్థానిక స్థిరనివాసం కలిగిన ఎస్టి వివాహిత స్త్రీ అభ్యర్థులకు అధిక ప్రాధాన్యత కల్పించబడుతుందని 21సం.ల లోపు అభ్యర్థులు లభించని పక్షంలో 18సం.ల పూర్తయిన వారి దరఖాస్తులు పరిశీలించబడతాయని ఎస్టీ అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని ఆమె తెలిపారు.

# బాల్యవివాహాలు విద్య రహిత బాలబాలికల నిర్మూలనపై సమీక్ష

## గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించండి : ఎంపీడీవో ఉమామహేశ్వరరావు



గూడెంకొత్తవీధి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

మండలంలో బాల్యవివాహాలు అరికట్టుట విద్యారహిత బాల బాలికలను గుర్తించి పోషకాహార లోపాలతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి చర్యలు చేపట్టాలని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల శిశు సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీదేవి మండలంలో అన్ని పంచాయితీ కేంద్రాల మహిళా పోలీసులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పోషకాహార లోపంతో బాధపడుతున్న చిన్నారులను గుర్తించి తగిన పోషకాహారం అందించే విధంగా శిశు సంక్షేమ శాఖ చర్యలు చేపట్టాలని సూచించారు. అన్నివేళలా పాఠశాలలను సందర్శిస్తూ విద్యకు దూరమైన బాలబాలికలను పాఠశాలలకు చేర్పించి గ్రామాలలో బాల్యవివాహాలు జరగకుండా అరికట్టేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి పాపారావు, అంగన్వాడీ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

# నేరం ఋజువైంది... శిక్ష ఖరారైంది

## ఈ కేసుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదు -మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి వెల్లడి



గూడెంకొత్త, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

ఎవరు చేసిన తప్పుకు వారే బాధ్యులని చట్టం ముందు ఎవరు తప్పించుకోలేరని చేసిన తప్పుకు శిక్ష అనుభవించక తప్పదని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. బుధవారం పెదవలస గ్రామంలో సచివాలయం రైతు భరోసా కేంద్ర ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఆమె ప్రారంభోత్సవ అనంతరం మీడియాతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నటరత్న నందమూరి తారక రామారావును వెన్నుపోటు పొడిచి ఆక్రమంగా పదవిని పొందటమే కాకుండా కుటుంబాన్ని సైతం దగ్గరకు చేరనీయకుండా కుతంత్ర రాజకీయాలు చేసిన చంద్రబాబు నాయుడు దానికి కారణంగానే ఇప్పుడు శిక్షను అనుభవిస్తున్నారని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం కూడా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కుటుంబాన్ని నడిరోడ్డులో చంద్రబాబు కూర్చోబెట్టారని చంద్రబాబు నాయుడు చేసిన పాపం పండి నేడు శిక్ష అనుభవిస్తున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు ఎంతోమంది యువత ఆశల మీద నీళ్లు చల్లారని అన్నారు. యువతకు మార్గదర్శిని నేనే, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాము.. ప్రతి ఇంటికి ఉద్యోగం ఇప్పిస్తాము అని చంద్రబాబు మాటిస్తూ ఇంటికి ఒక ఉద్యోగం ఇవ్వలేని సందర్భంలో నిరుద్యోగ భృతిగా రూ.2వేలు ఇస్తామని వాగ్దానాలు చేశారు. వాటన్నిటినీ పక్కనపెట్టి స్కిల్ డెవలప్మెంట్ స్కీం ద్వారా 3396 కోట్లు స్కామ్‌లో ఆయన సూత్రధారి కావడం ప్రజలందరూ నివ్వెరపోయే అంశంగా భావించవచ్చని అన్నారు. మంత్రుల సమక్షంలో క్యాబినెట్ సమావేశంలో చర్చించిన అంశం ఒకటైతే తీర్మానాలు వేరేగా చేసుకుని అడ్డగోలుగా 371 కోట్లు ఆక్రమంగా దోచుకున్నారని అన్నారు. జీఎస్టీ ఇంటెలిజెన్స్ ఐటీ శాఖలన్నీ పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసిన తర్వాతనే ఈ స్కాం బయటకు రావడం జరిగిందని అన్నారు. అంతేగాని వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగంగా చంద్రబాబు నాయుడును అరెస్టు చేశారనటం హాస్యాస్పదమన్నారు. యువత భవిష్యత్తును రోడ్డుకు ఈడ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఓనాయుడుదని వీటన్నిటినీ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కచ్చితంగా తప్పు చేసిన వాడు తప్పించుకోవడం సాధ్యం కాదని, చట్టం ఎవరికి చుట్టం కాదు అని ఆమె అన్నారు. జీకేవీధి చింతపల్లి,జెడ్పిటిసిలు కిముడు శివరత్నం, పోతురాజు బాలయ్య, జీకేవీధి, చింతపల్లి ఎంపీపీలు బోయిన కుమారి, అనూష దేవి, అల్లూరి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రామకృష్ణ, వైస్ ఎంపీపీలు ఆనంద్ దేముడు, మండల కన్వీనర్ కృష్ణమూర్తి, సర్పంచులు వంశీ కృష్ణ, వీరేంద్ర ప్రసాద్, పిఏసిఎస్ చైర్మన్ వసుపరి ప్రసాద్, ఏఎంసి డైరెక్టర్ వీరోజి త్రిమూర్తులు, జిల్లా వైసీపీ కార్యదర్శి గిరిప్రసాద్, మండల యువత అధ్యక్షుడు వంతల అరుణ్ కుమార్, వైసిపి సీనియర్ నాయకులు మత్యరాజు, వనపల రాజేష్, రమేష్, కంకిపాటి శ్రీరాములు, వైసిపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

గాజువాక, సెప్టెంబర్13, ప్రభాతవార్త

జీవీఎంసీ 74వ వార్డులో ఆరు సచివాలయంలో నూతనంగా మంజూరైనా 49 పెన్షలను బుధవారం లబ్ధిదారులకు 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి పంపిణి చేశారు. వార్డులోని దయాల్ నగర్ 3 సచివాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో వంశీరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలన్నదే సీఎం జగన్మోహన్ రెడ్డి లక్ష్యం అని అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల పంపిణిలో ఎక్కడ అలసత్వం చేయవద్దని సచివాలయ సిబ్బందికీ, వాలంటీర్ సిబ్బందికీ అలాగే గృహసారాధులు, కన్వీనర్‌లకు సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది. వాలంటీర్స్, కన్వీనర్స్, గృహ సారధులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండించిన సీపీఐ



గాజువాక, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

తెదేపా జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజమండ్రి జైలుకు అక్రమంగా తరలించడాన్ని నిరసిస్తూ గాజువాక టిడిపి కార్యాలయం వద్ద బుధవారం టిడిపి నాయకులు ,కార్యకర్తలు చేపట్టిన నిరసన ఆందోళనకు సీపీఐ పార్టీ సంపూర్ణ మద్దతు ను ప్రకటించి సంఘీభావం తెలిపింది. సీపీఐ గాజువాక నియోజక వర్గ కార్యదర్శి కసిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టును సీపీఐ పార్టీ ఖండిస్తున్నా దని అన్నారు. చంద్ర బాబును అరెస్ట్ చేసిన తీరు సరైంది కాదన్నారు. తక్షణమే చంద్రబాబును బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేసారు. సంఘీభావం తెలిపిన వారిలో సీపీఐ నాయకులు జి.ఆనంద్, కె.అచ్యుత రావు తదితరులు ఉన్నారు.

# పేకాట రాయుళ్లు అరెస్ట్

నక్కపల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

మండలంలోని గొడ్డిచెర్ల ఊరు సమీపంలో పేకాట ఆడుతున్న శిబిరంపైన బుధవారం సాయంత్రం ఎస్సై శిరీష ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఏడుగురు వ్యక్తులను అదుపులో తీసుకొని వారి వద్ద నుంచి పదివేల రూపాయలు స్వాధీనపరచుకొని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై శిరీష స్థానిక విలేకరులకు తెలిపారు.

# స్టీల్ ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్‌ను పరామర్శించిన తిప్పల దేవన్ రెడ్డి

గాజువాక, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో గాయపడిన స్టీల్ ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్‌ను బుధవారం మోయిల్ సంస్థ డైరెక్టర్ (కమర్షియల్) పీవీవీ.పట్నాయక్, గాజువాక వైసీపీ ఇన్చార్జీ తిప్పల దేవద్రెడ్డి, పాఠశాల అధినేత కె.గోవిందరావు, కొణతాల శ్రీను, రాథోడ్లు పరామర్శించారు. నగరంలోని అరిలోవ అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రాజశేఖర్‌ను కలిసి త్వరగా కోలుకోవాలని ఆకాం క్షించారు. ప్రమాదం జరగటం దురదృష్టకమని పేర్కొంటూ విచారం వ్యక్తం చేశారు. ప్లాంట్ ఇంటక్ పూర్వ అధ్యక్షుడు రాంజీ, ఆర్ఎం హెచ్చ్ విభాగాధిపతి పరుచూరి శ్రీనివాసులు, అధికారులు జయ, డీవీఎస్.రావు, వై.గోవిందరావు, యల్లాజీ, డి.కృష్ణ, ఎం.నాగేశ్వరరావు వి.శ్రీనివాసరావు, జెఎస్వీ ప్రసాద్, మహేష్ పరామర్శించిన వారిలో ఉన్నారు.

# వెంకన్న స్వామివారి ఆలయాన్ని సందర్శించిన బ్రహ్మశ్రీ బ్రహ్మచారి సునీల్ చైతన్య మహారాజ్



గాజువాక, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

జీవీఎంసీ 65వ వార్డు పరిధి వాంబే కాలనీ కొండపై కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని ఉత్తరప్రదేశ్ రాష్ట్రం వారణాసి మహా పుణ్యక్షేత్రం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బ్రహ్మశ్రీ బ్రహ్మచారి సునీల్ చైతన్య మహారాజ్ బుధవారం శిష్య బృందంతో కలిసి సందర్శించారు. ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్, శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు దొడ్డి రమణ ఆధ్వర్యంలో 74వ వార్డు కార్పొరేటర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశీరెడ్డి స్వామీజీకి శాస్త్రోక్తంగా ఘనంగా స్వాగతం పలికేరు. ఆలయాన్ని సందర్శించిన స్వామీజీ మాట్లాడుతూ ఈ ఆలయ నిర్మాణం స్వామివారి అశీసులతో సంపూర్ణం అవుతుందన్నారు. ఆలయ పరిసరాలను పరిశీలించి ఆలయ నిర్మాణం అలాగే విగ్రహాల ఏర్పాటు ముఖ్యంగా వాస్తుపై కీలక అంశాలపై పలు సూచనలు చేశారు. వంశీరెడ్డి మాట్లాడుతూ సనాతన హిందూ ధర్మ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రం వారణాసి మహా పుణ్యక్షేత్రం నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మన గాజువాక ప్రాంతానికి బ్రహ్మశ్రీ బ్రహ్మచారి సునీల్ చైతన్య మహారాజ్ జి రావడం చాలా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆల కమిటీ బాంబే కాలనీ గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఉత్తమ విద్యార్థులకు ఘన సత్కారం



ములగాడ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

విద్యార్థులకు ఉత్తమ భోదనలతో బంగారు బాటలు వేసే ఉపాధ్యాయులకు, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలను అందించి, ఘనంగా సత్కరించారు. ఏపి సూక్ష్మ చిన్న, మధ్య తరహా ఎంటర్‌ప్రైజెస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్ సీపీ పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ ఆదేశాలు మేరకు 59వ వార్డు పాత చెక్ పోస్టు ఏరియా వద్ద గల వైఎస్సార్సీపీ క్యాంప్ కార్యాలయం వద్ద బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కలిదిండి బద్రినాథ్ పాల్గొని పలువురు ఉత్తమ ఉపాధ్యాయులను, పది, ఇంటర్ చక్కటి ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయన శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు ఇచ్చి, జ్ఞాపికలను అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థి తల రాతను మార్చే సత్తా ఒక్క ఉపాధ్యాయుడుకే ఉందన్నారు. అలాంటి ఉపాధ్యాయుడు ఎచేసే పాఠశాలలో, లేదా కళాశాలలో ఉత్తమ బోధనలు అందిస్తు ఆ తరగతి గదిలో ఉన్న విద్యార్థులకు ఇలాంటి చక్కటి ఫలితాలే వస్తాయన్నారు. ప్రతి విద్యార్థి తమకు బోధనలు అందించే ప్రతి ఉపాధ్యాయుడు పట్ల గౌరవంగా మెలుగుతూ వారి సూచనలను పాటిస్తు తన భవిషతుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు అంగ రామ్ ప్రసాద్, ఆడారి హరీష్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆనాధలకు, భిక్షాటకులకు గోడుగులు, పౌష్టికాహారం పంపిణీ



గాజువాక, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతంలో పలు చోట్ల ఫుట్పాత్లపై తల దాచుకునే నిరుపేదలకు, భిక్షాటన చేసుకున్న వారికి గోడుగులు, పౌష్టికాహారాన్ని బుధవారం పంపిణీ చేశారు. హెచ్పీసీఎల్ (విశాఖ రిఫైనరీ)లో వివిధ హోదాలలో పని చేస్తున్న అధికారుల సతీమణులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారి సొంత నిధులతో సుమారు వంద మందికి గోడుగులు, పౌష్టికాహారాలను పంపిణీ చేశారు. సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. జింక్ నుండి సింధియా వరకు గల ఫుట్పాత్లపై ఉండే వారికి పంపిణీ చేశామని తెలిపారు. నెలలో ఓ రోజు తాము ఇలాంటి సేవలను పలు ప్రాంత నిరుపేదలకు అందిస్తున్నామని తెలిపారు.

# జిల్లాలో 54 అంగన్వాడీ పోస్టుల భర్తీకి ధరఖాస్తుల ఆహ్వానం : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజక వర్గ ఫరిధి పాడేరు దివిజన్‌లో గల పాడేరు, జి.మాడుగుల, చింతపల్లి, జి.కె వీధి, కొయ్యూరు, మండలాలలో 12ఖాళీలు, రంపచోడవరం నియోజక వర్గ ఫరిధి రంపచోడవరం డివిజన్‌లో గల రంపచోడవరం, మారేడుమిల్లి, అడ్డతీగల, రాజవొమ్మింగి, గంగవరం మండలాలలో 17 ఖాళీలు, చింతూరు డివిజన్‌లో గల చింతూరు, కూనవరం, ఏటపాక మండలాలలో 25 ఖాళీలు మొత్తం కలిపి ఖాళీగా ఉన్న 54 అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, మినీ అంగన్వాడీ కార్యకర్తల పోస్టుల భర్తీకి అర్హులనుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన మహిళ అభ్యర్థులు 2023 సెప్టెంబర్ 14 నుండి 22వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోగా సంబంధిత శిశు అభివృద్ధి పథకం అధికారికి నేరుగా గాని పోస్ట్ ద్వారా గాని దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కార్యకర్త, ఆయా, మినీ కార్యకర్తల పోస్టులకు దరఖాస్తు చేయదలచిన మహిళలు తప్పనిసరిగా పదోతరగతి ఉత్తీర్ణత పొంది ఉండాలని, ప్రధానంగా స్థానికంగా నివాసం కలిగి ఉండాలని వివాహిత స్త్రీ అయి ఉండాలని కలెక్టర్ తెలిపారు. 2023 జూలై 1 నాటికి అభ్యర్థులు 21 సంవత్సరములు పూర్తి చేసి 35సం.ల లోపు వయసు కలిగి ఉండాలని తెలిపారు. 21సం.ల లోపు అభ్యర్థులు లభించని పక్షంలో 18సం.లు పూర్తయిన వారి దరఖాస్తులు పరిశీలించబడతాయని అయితే కేవలం ఎస్సి, ఎస్టి అభ్యర్థులకు కేటాయించిన కేంద్రాలకే ఇది వర్తిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎంపికలో పదవ తరగతి ఉత్తీర్ణతకు 50 మార్కులు, ప్రీ స్కూల్ టీచర్ ట్రైనింగ్, ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తిచేసిన అభ్యర్థులకు ఐదు మార్కులు, వితంతువులకు ఐదు మార్కులు, మైనర్ పిల్లలు కలిగి ఉన్న వితంతువులకు ఐదు మార్కులు, పూర్తి అనాధ, క్రెచ్, హోమ్, ప్రభుత్వ సంస్థలలో నివశించు సత్ప్రవర్తన సర్టిఫికెట్ కలిగిన వారికి 10 మార్కులు, అర్హత కలిగిన వికలాంగ వ్యక్తులకు ఐదు మార్కులు మౌఖిక పరీక్షకు 20 మార్కులు మొత్తం 100 మార్కులకు లెక్కించబడుతుందని తెలిపారు. మార్కుల ఆధారంగా పూర్తి పారదర్శకతతో నియామకాలు జరుగుతాయని ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అభ్యర్థులు మధ్యవర్తులను, దళారులను నమ్మి మోసపోవద్దని, వారి అర్హతలను, మార్కులను పరిశీలించి ఎంపిక చేయటం జరుగుతుందని కలెక్టర్ వివరించారు.

# మాజీ మావోయిస్ట్ నేత చెండా భూషణం, కుమారి నూతన వధూవరులను అభినందించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



పాడేరు,సెప్టెంబర్13,ప్రభాతవార్త

ఇటీవల మవోయిస్ట్ మాజీ నేత చెండా భూషణం, మాజీ మావోయిస్ట్ కుమరినీ పాడేరులో ఆదర్శవివాహం చేసుకున్నారు. అయితే వివాహానికి జిల్లా ఎస్పీ అందుబాటులో లేని కారణంగా హాజరు కాలేక పోయారు. దీంతో అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హాను జిల్లా ఎస్పీ కార్యాలయంలో నూతన వధూవరులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి ఎస్పీ తుహిన్ సిన్హా ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ నూతన వధూవరులను, మాజీ మావోయిస్టులను ఎస్పీ అభినందిస్తూ పెళ్లికానుకాగా బహుమతిని అందజేసారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అనిల్, అల్లూరి జిల్లా వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్, డా.వైఎస్ఆర్ టీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తెడబారికి సురేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 14న సెకండరీ గ్రేడ్ టీచర్‌ల నుండి స్కూల్ అసిస్టెంట్‌గా

## పదోన్నతులపై సర్టిఫికెట్స్ పరిశీలన : డీడి కొండలరావు

పాడేరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

పాడేరు గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో గల అనగా పూర్వపు విశాఖపట్నం జిల్లా ప్రస్తుతం అనకాపల్లి, విశాఖపట్నం మరియు అల్లూరి సీతారామ రాజు జిల్లాలో గల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల నందు ఖాళీగా ఉన్న స్కూల్ అసిస్టెంట్ పోస్టులను అర్హత గల సెకండరీ గ్రేడ్ టీచర్‌ల నుండి స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతులు కల్పించుటకు సర్టిఫికేట్ పరిశీలన నిర్వహించనున్నామనీ పాడేరు గిరిజన సంక్షేమశాఖ ఉపసంచాలకులు ఐ.కొండలరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున సదరు సెకండరీ గ్రేడ్ టీచర్‌లు ఫిజికల్ సైన్స్ సబ్జెక్టు నందు ఉత్తీర్ణత పొంది ఉన్న ఉపాధ్యాయులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో ఉపసంచాలకులు (గి.సం), ఐటిడిఎ పాడేరు, కార్యాలయానికి ఈ నెల 14వ తేదీలోగా హాజరు కావాలని డిడి కొండలరావు తెలిపారు.

# మా నేత చంద్రబాబుకు దేవుడు మంచి ఆరోగ్యం ప్రసాదించాలి : కె.వి.ఎస్



నక్కపల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఆ దేవుడు మంచి ఆరోగ్యం ప్రసాదించాలని, అత్యంత వేగంగా ప్రజల మధ్యకు దేవుడు అనుగ్రహంతో రావాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నామని టిడిపి నక్కపల్లి మండల పార్టీ కార్య నిర్వహణ కార్యదర్శి కర్రీ వెంకట సత్యనారాయణ బుధవారం తెలిపారు. నీతికి నిజాయితీకి మారుపేరుగా నిలిచిన చంద్రబాబు నాయుడుకు న్యాయం జరుగుతుందని ఆ దేవుడు అనుగ్రహం, ప్రజల దీవెనలు ఉన్నాయని, ఎన్ని కుతంత్రాలు జరిగినా చంద్రబాబు న్యాయంగా బయటికి వస్తారని అన్నారు. మన నాయకున్ని రక్షించుకునేందుకు ప్రతి ఒక్కరం చేయి చేయి కలుపుదామని శాంతియుతంగా మనం నిరసనలను తెలియ చేద్దామని అన్నారు. ఇప్పటికే నక్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో పలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఆ కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని అదే స్ఫూర్తితో రానున్న కాలంలో జరిగే కార్యక్రమాల్లో భాగస్వాములు అవుదామని వెంకటేష్ కోరారు.

# అల్లూరి జిల్లాలో గంజాయి నిర్మూలన లక్ష్యంగా చర్యలు

## 524 మంది గంజాయి స్మగ్లర్లు అరెస్ట్.... పరారీలో ఉన్న 207 మందిని అరెస్ట్ చేసి రిమాండ్ తరలింపు.. అంతర్ రాష్ట్ర గంజాయి నిందితులపై నిఘా పెట్టి అరెస్ట్ చేశాం.. జిల్లాలో 12,397 కేజీలు గంజాయి,9.5 కేజీలు అషీస్ అయిల్ సీజ్.. 51 మందిపై పిడి యాక్ట్ కేసులు నమోదు.. గంజాయి స్మగ్లర్లపై పోలీసులు నిఘా అల్లూరి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



పాడేరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

2023 సంవత్సరంలో గంజాయి అక్రమ రవాణాకు సంబంధించి అల్లూరి సీతారామరాజు జిల్లాలో గల వివిధ పోలీస్ స్టేషన్లో 153 కేసులు నమోదు చేసి ఈ కేసులలో 12,397 కేజీల గంజాయితో పాటు 9.5 కేజీల గంజాయి' నుండి తీసిన ఆశివ్ ఆయిల్‌ను నిందితుల నుంచి స్వాధీనం చేసుకొని సీజ్ చేశామని అల్లూరి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా వెల్లడించారు. మంగళవారం పాడేరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడారు. ఈ గంజాయి కేసులకు సంబంధించి 524 నిందితులను అరెస్టు చేసి జైలుకు రిమాండ్ తరలించామన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన గంజారు అక్షమ రవాణాకు చెందిన పరారీలో ఉన్న 207 స్మగ్లర్లను అరెస్టు చేసి జైలుకు పంపడం జరిగిందన్నారు. వివిధ రాష్ట్రాలకు సంబందించిన గంజాయి అక్రమ రవాణాకు చెందిన 34 మంది పై నిమాపెట్టి జైలుకు పంపడం జరిగిందన్నారు. గంజాయి అక్రమ రవాణాకు సంబంధించి తరచుగా నేరాలు చేసిన 51 మంది నిందితులపై పిడి యాక్ట్ పెట్టీ జైలుకు పంపడం జరిగిందని ఎస్పీతుహిన్ సిన్హా తెలిపారు. అదేవిధంగా గంజాయి అక్రమ రవాణాకు నింబందించి నేరస్తులను కట్టడి చేయడంలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసులు నేరస్తులపై నిఘాఉంచి, వారి యొక్క సెల్ ఫోన్ నెంబర్లు ద్వారా కాల్, లొకేషన్ ద్వారా విశ్లేషణ చేసి 1979 మంది అనుమానితులను పరిశీలన చేసామన్నారు. గడిచిన మూడు సంవత్సరాల (2001) 2023)లో గంజాయి అక్రమ సాగును 8,937 ఎకరాలలో ధ్వంసం చేయడం జరిగిందన్నారు. 2023 సంవత్సరంలో సదరు భూములను సాగు నిమిత్తం ప్రభుత్వం మరియు పోలీసు వారు చొరవ ద్వారా 7896 ఎకరాలలో జీడిపప్పు, స్వీట్ ఆరంజ్, యాసిడ్ లైమ్, జామ, కొబ్బరి, సపోటా, చింతపండు, మొరింగ, మామిడి, అవకాడో, నూనె మొక్కలు, డ్రాగన్ ఫ్రూట్, దానిమ్మ, జామున్, జాఫ్రా, కాఫీ, రాజమా మొదలైన పంటలను సాగు కోసం పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో ప్రధాన పంట అయిన సిల్వర్ మొక్కలను 1516.5 ఎకరాలకుగాను 10,62,061 మొక్కలను ఈ సంవత్సరం పంపిణీ చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. మొక్కలను యువత గంజాయికు బానిస కాకుండా ఉండేందుకు గాను, కాలేజీల్లోనూ, స్కూళ్లలోనూ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పరివర్తన కార్యక్రమంలో ద్వారా ఎడ్యుకేట్ చేయడం జరుగుతుందన్నారు.అదేవిధంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో జరుగు సంతల్లో కళా జాతర ద్వారా ప్రజలని గంజాయికు బానిస కాకుండా ఎడ్యుకేట్ చేయడం జరుగుతుందన్నారు. అక్రమ గంజాయి, రవాణాకు సంబంధించి, జిల్లా ఎస్పీ వారి ఆధ్వర్యంలో ఒక పటిష్టమైన జిల్లా గంజాయి నివారణ విభాగం ఏర్పాటు చేసి, ఉన్నత అధికారుల పర్యవేక్షణలో ఎప్పటికప్పుడు నేరస్తుల సమాచారం సేకరించి వారిపై నిఘా ఉంచడం జరుగుతుందన్నారు. ఇటీవల కాలంలో గంజాయి అక్రమ సాగు చేసినందుకు గాను జి.మాడుగుల మండలంలో గాదిగుంట గ్రామం, సుర్మతి -పంచాయతీకి చెందిన ముగ్గురు వ్యక్తుల పైన, మరియు జీకే వీధి మండలంలో వై.కట్టువీధి గ్రామం, వంచుల పంచాయతీకి చెందిన ఇద్దరు వ్యక్తుల పైన, పాడేరు మండలంలో బొంజంగి గ్రామం, కించూరు పంచాయితీకి చెందిన ఒకరి పైన, కేసులు నమోదు చేసి అరెస్టు చేసి, జైలుకు పంపామన్నారు. ప్రస్తుతం ఒడిశా రాష్ట్రంలో గంజాయి సాగు ఎక్కువగా ఉందని అక్కడ నుండి అల్లూరి సీతారామరాజు జిల్లాకి రవాణా జరుగుతోందనీ దీనిని నిర్మూలించడానికి అల్లూరి సీతారామ రాజు పోలీస్ ఒడిశా పోలీస్ వారితో సమన్వయం చేసి ఒడిశా ఏరియాలో ఉన్న గంజాయిని సాగునీ ధ్వంసం చేసెందుకు ప్రయత్నిస్తున్నామనీ ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. ఎన్‌డిపిఎస్ యాక్ట్ 1995 సెక్షన్ 46 ప్రకారం, భూమి యజమాని తన భూమిలో అక్రమ గంజాయి సాగుకి సంబంధించి సమాచారం. ఇవ్వని యెడల, సిక్షన్ 47 ప్రకారం గ్రామస్థాయి అధికారులు గంజాయి అక్రమ సాగుకు సంబంధించి సమాచారం ఇవ్వడంలో విఫలమైన ఎడల ఎన్‌డిపిఎస్ యాక్ట్ 1985 సెక్షన్ 32 ప్రకారం ఆరు నెలలు జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండూ శిక్షగా విధించనున్నామని అయన హెచ్చరించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో ఎక్కడైనా, ఎవరైన అక్రమార్జన కోసం ఆశపడి, గంజాయి సాగు చేసినట్లయినా, అమ్మినట్లయినా, కొన్నట్లయినా, రవాణా చేసినట్లయినా, మీ దృష్టికి వచ్చినట్లయితే తక్షణమే జిల్లా గంజాయి నివారణ విభాగం సెల్ నెంబర్ 9381123100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి యొక్క వివరములు గోప్యముగా ఉంచ నున్నామాని ఎస్పీ హామీ ఇచ్చారు. ఎవరైనా గంజాయి సాగు చేసిన యెడల వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుని, కేసులు నమోదు చేసి అరెస్టు చేస్తామన్నారు. అడిషనల్ ఎస్పీ పీ.అనీల్, డిఎస్పీ వేణుగోపాల్ పాల్గొన్నారు.

# టిడిపి అధినేత చంద్రబాబునాయుడుపై పెట్టిన కేసులు ఎత్తివేసి తక్షణమే ప్రభుత్వం విడుదల చేయాలి

## పాడేరులో టిడిపి రిలే నిరాహార దీక్షలు



పాడేరు,సెప్టెంబర్13, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి, తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ నిరసనగా చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ టిడిపి పాడేరు ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరి అధ్వర్యంలో పాడేరు ఆర్టీసి కాంప్లెక్స్ అవరణలో రిలే నిరాహార దీక్షలు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేపట్టారు. ఈసందర్భంగా ఇంచార్జి గిడ్డి ఈశ్వరి,రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు మాట్లాడుతూ పార్టీ అధినేత చంద్రబాబునాయుడుపై పెట్టిన కేసులు ఎత్తివేసి తక్షణమే ప్రభుత్వం విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. దేశంలోనే పారదర్శక పాలనకి పెట్టింది పేరు చంద్రబాబు. ప్రపంచ దేశాల అధినేతలు మెచ్చిన విజనరీ లీడర్ సీబీఎన్ వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి బొర్రా విజయ రాణి, రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు సోమేలి చిట్టిబాబు, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి గబ్బాడ సింహాచలం, రాష్ట్ర ఎస్టీ సెల్ అధికార ప్రతినిధి కొట్టగుల్లి రమేష్, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి కోడ వెంకట సురేష్ కుమార్, మాజీ జెడ్పి చైర్పర్సన్ వంజంగి కాంతమ్మ సీనియర్ నాయకులు చల్లంగి లక్ష్మణరావు, అరకు పార్లమెంట్ మహిళా కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి అరకు పార్లమెంట్ అధికార మహిళా కార్యదర్శి డిప్పల కుమారి, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి గంగపూజ శివకుమార్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు డప్పోడి వెంకటరమణ, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు బుక్క జగదీష్, ఐ టీడీపీ ఇన్‌చార్జ్ బుద్ధ జ్యోతి కిరణ్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు రొబ్బి రాము, మండల తెలుగు యువత అధ్యక్షులు డుంబేరు విశ్వనాథం,బొడ్డేటి వరలక్ష్మి,మరల మని,రైతు సంఘ అధ్యక్షులు కిల్లో రాధాకృష్ణ సీనియర్ నాయకులు పాటిబింబాబు, కొండపల్లి పిన్నయ్యదొర, బస్సింగి శ్రీనివాస్, కోటి, రాజేష్, శోభన్,కొంతేలి వెంకట్ ప్రసాద్, వరలక్ష్మి, కొరబు రూపవతి, మునగ, కానకలక్ష్మీ, డప్పోడి విజయలక్ష్మి, మండి కొండమ్మ, ఎం.కొండమ్మ, డి.భవాని, ఎస్.సుమలత, కళ్యాణం, నాగేష్, సుమన్, బొంజుబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నకిలీ కుల ధృవపత్రం జారీపై చర్యలకు ఉపక్రమించిన కలెక్టర్

పాడేరు, సెప్టెంబర్13, ప్రభాతవార్త

అరకులోయ మండలంలో నకిలీ కుల ధృవపత్రం జారీపై జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అందుకు బాధ్యులైన సిబ్బంది పై చర్యలకు ఉపక్రమించారు. ఒక వాలంటీర్‌తో పాటు మండల కార్యాలయం రెవెన్యూ సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని, కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా భవిష్యత్తులో ఎక్కడైనా ఎవరైనా ఇటువంటి చర్యలకు పాల్పడితే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. అరకులోయ మండలం పెదలబుడు సచివాలయం పరిధిలో గల కొండ వీధికి చెందిన పిట్టల రాంబాబు అనే వ్యక్తికి ఎస్టీ భగత కుల ధృవీకరణ పత్రం జారీపై ఆదివాసీ ప్రజా సంఘాల ఐక్య వేదిక చేసిన ఫిర్యాదుపై జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పందించి వెంటనే విచారణకు ఆదేశించారు. జిల్లా కలెక్టర్, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి ఆదేశాల మేరకు అరకులోయ తహశీల్దార్ వేణుగోపాలరావు మంగళవారం విచారణ చేపట్టిన విషయం విధితమే. సంబంధిత వ్యక్తిని ఆధారాలతో విచారణకు హాజరు కావలసినదిగా కోరినప్పటికీ ఎటువంటి ఆధారాలు లేకుండా విచారణకు హాజరైనందున విచారణను ఈ నెల 20వ తేదీకి వాయిదా వేసినట్లు తహశీల్దార్ వేణుగోపాలరావు తెలిపారు. కాగా 20వ తేదీన విచారణ చేపట్టి పూర్తి నివేదికను జిల్లా స్థాయి కమిటీకి సమర్పించి గతంలో జారీ చేసిన ధృవపత్రం రద్దు చేయటంతో పాటు నిభంధనల మేరకు సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసు బుక్ చేయటం జరుగుతుందని తహశీల్దార్ వేణుగోపాలరావు వివరించారు. అదేవిధంగా శరభగుడ గ్రామంలో ఒడిషాకు చెందిన వ్యక్తి వాల్మీకి ధృవపత్రంతో చలామణి అవుతున్నట్లు దృష్టికి వచ్చిందని, దానిపై కూడా విచారణ జరిపి తగు నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు.

# వేటకు వెళ్లే మత్స్యకారులు తగు జాగ్రతలు పాటించాలి

## భారీ వర్షంతో కొట్టుకుపోయిన పంటలను పరిశీలిస్తున్న సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామీ



ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 13,ప్రభాతవార్త

ముంచింగిపుట్ మండలం వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు గిరిజన మత్యకారులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను సర్పంచ్ పాండు రంగ స్వామీ సూచలను చేశారు. ఈ సందర్భంగా పంట నష్టం జరిగినా ప్రదేశాలలో పరిశీలించారు. అనంతరం అయన మాట్లాడుతూ భారీ వర్షానికి పంటలు పూర్తి స్థాయిలో నీట మునిగాయని పెద్దపేటలో గణపతి అనే గిరిజనుడి ఇళ్లు కూలిందని, భారీ వర్షానికి పంటలు నీట మునిగాయని, రైతులకు నష్టరిహారం ఇచే విధంగా చర్యలు తీసుకోవాలని గత యేడాది మురళీ పుట్ గ్రామంలో రేకుల గోడ కూలితే ఒక్కా రూపాయి కూడా ప్రభుత్వం ఇవ్వలేదని ఇప్పుడైనా ప్రభుత్వము వర్షం వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే వర్షం కారణంగా గిరిజన మత్యకారులు ఈదురు గాలులు వచ్చినప్పుడు వేటకి వెల్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ సర్పంచ్ పాండు రంగ స్వామీ సూచనలు చేశారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్ గిరీష్ దొర, విఅర్ఓ శ్రీనువాస్, పంచాయితి కార్యదర్శి ఆర్జయ్య, వీఆర్ఎ లోహిదస్, గ్రామస్తులు మధు, గణపతి గ్రామస్తులు పాల్గొన్నారు.

# పింఛన్లు పంపిణీ



నక్కపల్లి, ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక పంచాయితీ శివారు గ్రామమైన సారిపల్లివానిపాలెం గ్రామంలో నూతనంగా మంజూరైన వివిధ రకాల పింఛన్లను వైకాపా మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి, పిఏసిఎస్ అధ్యక్షులు ఎలమంచిలి తాతబాబు, మాజీ సర్పంచ్ మనబాల తాతారావుల చేతుల మీదుగా బుధవారం అందజేశారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
గురువారం, 14 సెప్టెంబర్, 2023



మాజీ మంత్రి వర్యులు విశాఖ ఉత్తర నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కి నిరసనగా క్యాండిల్స్‌తో నిరసన దృశ్యం

### చంద్రబాబునాయుడు విడుదల కోరుతూ
## శ్రీ సంపత్ వినాయగర్‌కి ప్రత్యేక పూజలు


11లో

### దక్షిణాది రాష్ట్రాల రాజ్యసభ ఎంపీల విప్‌గా
## మరోసారి జీవీఎల్ నియామకం



విశాఖపట్నం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

బిజేపి పార్లమెంటరీ పార్టీ రాజ్యసభలో దక్షిణాది రాష్ట్రాల విప్‌గా బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావును మరోసారి నియమించినట్లు బుధవారం బీజేపీ పార్లమెంటరీ పార్టీ ప్రకటన జారి చేసింది. ఏపీ, తెలంగాణ, కర్ణాటక, పుదుచ్చేరి రాష్ట్రాల ఎంపీలకు ఎంపీ జీవీఎల్ విప్‌గా వ్యవహరిస్తారు. ఈసందర్భంగా పలువురు జీవీఎల్ నరసింహారావుకి అభినందనలు తెలిపారు.

## విశాఖ చేరుకున్న పోలీస్ బాస్ రవిశంకర్ అయ్యనార్
### నేడు బాధ్యతల స్వీకరణ


11లో

# జగన్‌పాలనకు అంతిమ ఘడియలు




### మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మాజీ మంత్రి విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఎం.వి.పి.కాలనీలోని ఆయన నివాసం వద్ద బుధవారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ నీతికి నిజాయితికి మారుపేరుగా ముఖ్యమంత్రి హోదాలో 14ఏళ్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించిన చంద్రబాబునాయుడు పై తప్పుడు చేసులు బనాయించి అరెస్టు చేయడం జగన్మోహన్‌రెడ్డి అధికార దుర్వినియోగానికి పైశాచికత్వానికి పరాకాష్ట అని విమర్శించారు. 40ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్ర గలిగిన ఒక గొప్ప దర్శానికుడిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఒక్క ఆంధ్ర రాష్ట్రమే కాకుండా యావత్ భారతదేశం ముక్తకంఠంతో ఖండిస్తోందని తెలిపారు. చివరికి ధర్మమే గెలుస్తుందని చంద్రబాబునాయుడు సచ్చీలురుగా విడుదలై రాష్ట్రా ప్రజల ఆదరాభిమానాలతో ముఖ్యమంత్రిగా మిగతా 11లో

# విశాఖిలో అడుగుపెట్టనున్న ఇన్ఫోసిస్

### ఇన్ఫోసిస్ అధికారులతో వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి -ఐటీ శాఖ మంత్రి అమర్నాధ్ భేటీ -కార్యాలయ భవనాలను పరిశీలించిన వై.వి., గుడివాడ






విశాఖపట్నం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

ఐటి దిగ్గజ సంస్థ ఇన్ఫోసిస్ అతి త్వరలోనే విశాఖ లో తన కార్యకాలపాలను ప్రారంభించనుంది. ఈ కంపెనీకి సంబంధించిన అధికారులు బుధవారం విశాఖ నగరానికి చేరుకున్నారు. ఐ.టి.సెజ్ హిల్ నెంబర్ 2లో మూడు అంతస్తుల భవనంలో ఏర్పాటు చేయనున్న ఇన్ఫోసిస్ కార్యాలయ ప్రాగణాన్ని వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ సుబ్బారెడ్డి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ బుధవారం పరిశీలించారు వీరితోపాటు ఇన్ఫోసిస్ కంపెనీకి చెందిన మౌలిక సదుపాయాలమిగతా 11లో

### పలు అభివృద్ధి పనులకై
## శ్రీకారం చుట్టిన అవంతి


11లో

### స్టీల్ ఇంటక్ ప్రధాన కార్యదర్శి
## మంత్రి రాజశేఖర్‌ను పరామర్శించిన తిప్పల దేవన్ రెడ్డి


11లో

## మన్యంలో జల ప్రళయం...
11లో

### ఎంపీ జీవీఎల్ నరసింహారావు చొరవతో సాకారం కానున్న
## తూర్పు కాపులు కళింగ వైశ్యులు శిష్టికరణాలు సోందీల కేంద్ర ఓబీసీ రిజర్వేషన్లు



విశాఖపట్నం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

జివిఎల్ నరసింహారావు తీవ్ర యత్నంతో ఎన్సీబీసీ ఆధ్వర్యంలో ఢిల్లీలో మహారాష్ట్ర సదన్లో ఆయా సామాజికవర్గ ప్రతినిధులతో పబ్లిక్ హియరింగ్ జీవిఎల్ చొరవతో ఈ కుల సంఘాలతో ఢిల్లీలో ఎన్సీ బీసీ బహిరంగ విచారణ త్వరలో పై నాలుగు కులాలను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చమని కేంద్రానికి సిఫారసు చేయనున్నట్లు స్పష్టమైన సంకేతాలు ఇచ్చిన ఎన్‌సిబిసి తెలంగాణలో ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన 26కులాల రిజర్వేషన్లను తొలగించినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా దుయ్య బట్టిన జీవీఎల్ తూర్పుకాపులు కళింగ వైశ్యులు శిష్టకరణాలు సోంధీలకు కేంద్ర ఓబీసీ రిజర్వేషన్లు కల్పించాలని బీజేపీ రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు చేసిన త్రీవ ప్రయత్నాలతో ఎన్సీ బీసీ ఆధ్వర్యంలో ఢిల్లీలో మహారాష్ట్ర సదన్లో ఆయా సామాజిక వర్గ ప్రతినిధులతో పబ్లిక్ హియరింగ్ జరిగింది. దాదాపు మూడు గంటలకు పైగా ఈసమావేశం కొనసాగగా నాలుగు బిసి కులాలకు చెందిన 150మందికి పైగా నాలుగు సామాజిక వర్గ నాయకుల బృందానికి నాయకత్వంవహించిన బిజెపీ రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహరావు ఎన్సిబిసి బహిరంగ విచారణలో ఆయా కులాల సామాజిక ఆర్ధిక విద్యా పరమైన వెనుకబాటు తనం గురించి వివరనాత్మక ప్రెజెంటేషన్ ఇవ్వడం జరిగింది. తూర్పు కాపుల గురించి జీవీఎల్ ఇప్పటికే ఓబీసీల కేంద్ర జాబితాలో చేర్చిన తూర్పు కాపులకు మూడు ఉత్తరాంధ్ర జిల్లాలకు సంబంధించి మాత్రమే ఈ ప్రయోజనం ఉందని రాష్ట్ర బీసీల జాబితా లో రిజరే వ్షన్ ప్రయోజనాన్ని తూర్పు కాపులకు 2008లోనే రాష్ట్రంలోని అనిన జిల్లాలకు వర్తింపుచేయబదిందనేదనీ ఎంపీ జీవీఎల్ ఎనీసబీసీకి తెలిపారు. గత రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సమాజిక వర్గాన్ని నిర్లక్ష్యం చేయకపోయి ఉంటే ఆంధ్రప్రదేశ్ అంతటా నివసిస్తున్న తూర్పు కాపులకు కేంద్ర ఓబీసీ రిజర్వేషన్లు చాలా ఏళ్ల క్రితమే లభ్యమయ్యేవి అని జీవీఎల్ కళింగ వైశ్య కులానికి 2014లో బీసీ హోదా ఇచ్చినా కూడ ఓబీసీ ల కేంద్ర జాబితాలో చేర్చాలని ఎన్సీ బీసీకి కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి విజ్ఞప్తులు చేయలేదు అని జీవీఎల్ తెలిపారు.

**శిష్టకరణాలు సొండి కులాల గురించి ఎన్సిబీసీ కి జీవీఎల్ వివరణ**

2009లో దలవ సుబ్రహ్మణ్యం కమిషనర్ సిఫారసుల మేరకు శిష్టకరణాలు మిగతా 11లో

## రాష్ట్రపతి అధ్యక్షతన ఆయుష్మాన్ భవ కార్యక్రమం
### -రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



విశాఖపట్నం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

అందరికీ ఆరోగ్యం అన్న నినాదంతో ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల వైద్య ఆరోగ్య సేవలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు వీలుగా అంత్యోదయ తరహాలో ఆయుష్మాన్ భవ పేరుతో విస్తృత స్థాయిలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించందుకు కేంద్ర, రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ నిర్ణయించిందని సెప్టెంబర్ 17నుంచి ప్రారభంమయ్యే ఆయుషా ్మన్ భవ కార్యక్రమం డిసెంబర్ 31వరకూ కొనసాగుతుందని దేశ వ్యాప్తంగా భారత రాష్ట్రపతి ద్రౌపది మూర్ములో అధ్యక్షతన ఏర్పాటు వీడియో సమావేశంలో ఉపముఖ్యమంత్రి పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గడర్నర్ నజిర్ పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఉన్నాతాధికారులు పాల్గొన్నారు.

### నారా లోకేష్‌కు విశాఖ జిల్లా
## జనసేన నేతల సంఘీభావం




11లో




జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా సంఘీభావం తెలిపిన మహిళలు మాజీ మంత్రి వర్యులు విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు సతీమణి గంటా శారదా, ఆమె మిత్రులు విశాఖ ఎంవిపి కాలనీలో గల గంటా నివాసం నుంచి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై నిరసనకు సంఘీభావం తెలిపారు.



టూర్ ఫొటో : ప్యారిస్‌లో రామ్‌చరణ్, ఉపాసన

## బాలనటుడు నుంచి హీరోగా...

# కెరీర్‌లో 20 ఏళ్లు కంప్లీట్

బాలనటుడిగా.. కెరీర్ మొదలుపెట్టి విశ్వకార్తికేయ నేటితో 20 ఏళ్ల పూర్తి చేసుకున్నారు. బాలకృష్ణ, రాజశేఖర్, బాపు, రాజేంద్రప్రసాద్ ఇలా ఎంతో మంది వద్ద చైల్డ్ ఆర్టిస్టుగా పనిచేశాడు.. బాలనటుడిగా దాదాపు 50కి పైగా చిత్రాల్లో నటించార.. ఆయన నటించిన చిత్రాల్లో గోరింటాకు, జానకి వెడ్స్ శ్రీరామ్, విష్ణు, లేత మనసులు, శివశంకర్, అదినాయకుడు, వంటివి



ఉన్నాయి.. నంది అవార్డు, అంతర్జాతీయ అవార్డుల సొంతం చేసుకున్నారు. జైసేన చిత్రంతో హీరోగా ఎంట్రీ ఇచ్చారాయన.. ఇపుడు కలియుగదైవం పట్టణంలో అంటూ ఓ ఇంటెన్స్ ఎమోషనల్ యాక్షన్ డ్రామాలో నటిస్తున్నారు. నాని మూవీ వర్క్స్, రామా క్రియేషన్స్ ప్రొడక్షన్స్ అధినే తలు డాక్టర్ కె.చంద్ర ఓబుల్‌రెడ్డి, జీ మహేశ్వరరెడ్డి , కట్టం రమేష్ సంయుక్తంగా కలిసి ఈచిత్రాన్ని నిర్మిస్తు న్నారు.. ఈ మూవీలో ఆయూష్ పటేల్ హీరోయిన్‌గా నటిస్తోంది.. రమాకాంత్‌రెడ్డి ఈసినిమాతో దర్శకు డిగా పరిచయం అవుతన్నారు. ఇప్పు టికే రిలీజ్ అయినటైటిల్ పోస్టర్‌కు మంచి స్పందన వచ్చింది. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. సింగిల్‌షెడ్యూల్‌లోనే సినిమాను పూర్తి చేయబోతున్నారు. కాగా,ఎన్త్ అవర్.. అనే పాన్‌ఇండియా మూవీలో విశ్వకార్తికేయ ఇపుడు ఫుల్ బిజీగా ఉన్నారు. యాక్షన్ అడ్వెంచర్‌గా ఉండనుంది. రాజు గుడిగుంట్ల దర్శక, నిర్మాణ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

# 'అష్టదిగ్బంధనం' ట్రైలర్ రిలీజ్

ఎంకెఎకెఎ ఫిలిం ప్రొడక్షన్ సమర్పణలో బాబా పిఆర్ దర్శకత్వంలో మనోజ్‌కుమార్ అగర్వాల్ నిర్మించిన చిత్రం అష్టదిగ్బంధనం... సూర్య , విషిక జంటగా నటించారు.. ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు.. ప్రసాద్ ల్యాబ్స్‌లోజరిగిన కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు సాయి



రాజేష్ ముఖ్యఅతిథిగా ట్రైలర్‌ను విడుదల చేశారు. సినిమా ఈనెల 22న విడుదల కానుందని తెలిపారు. టైటిల్ చాలా పవర్‌ఫుల్‌గా ఉందన్నారు మంచి సస్పెన్స్ ఉందన్నారు. ఈచిత్రం ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. నిర్మాత మనోజ్‌కుమార్, దర్శకుడు బాబా పిఆర్. హీరోసూర్య, హీరోయిన్ విషిక తదితరులు మాట్లాడారు.

# 'రాక్షస కావ్యం' నుంచి అమ్మ పాట లిరికల్ సాంగ్

అభయ్ నవీన్, అన్వేస్ మైఖేల్, పవన్ రమేష్, దయానంద్ రెడ్డి, కుశాలిని, రోహిణి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా రాక్షస కావ్యం. ఈచిత్రాన్ని గరుడ ప్రొడక్షన్స్ ఫింగో పిక్చర్స్, సినీ వ్యాలీ మూవీస్ బ్యానర్‌పై దామురెడ్డి, శింగనమల కల్యాణ్ నిర్మిస్తున్నారు.. నవీన్‌రెడ్డి,



వసుంధర దేవి సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.. ఉమేష్ చిక్కు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్... ఈచిత్రాన్ని దర్శకుడు శ్రీమాన్ కీర్తి రూపొందిస్తున్నారు.. అక్టోబర్ 6న ఈసినిమా ప్రేక్షకు ల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది.. తాజాగా సినిమా నుంచి అమ్మపాట లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. మిట్టపల్లి సురేందర్ సాహిత్యం అందించారు. మైథాలజీని నేటి సామాజిక పరిస్థితులకు అన్వయించి తెరకెక్కించారు. కొత్త తరహా చిత్రంగా ఉండనుంది అక్టోబర్ 6న విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు.




# 'అతిథి' వెబ్‌సిరీస్ ప్రీరిలీజ్ ఈవెంట్

వేణు తొట్టెంపూడి, అవంతిక మిశ్రా లీడ్ రోల్‌లో నటించిన వెబ్‌సిరీస్ అతిథి.. రాండమ్ ఫ్రేమ్స్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై దర్శకుడు భరత్ వైజీ రూపొందించారు. డిస్నీప్లస్ హాట్‌స్టార్‌లో ఈనెల 19 నుంచి స్ట్రీమింగ్ కానుంది. తాజాగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. యాక్టర్



రవివర్మ, యాంకర్ వెంకీ కాకుమాను. దర్శకుడువైజీ భరత్, సినిమాటోగ్రాఫర్ మనోజ్, హీరోయిన్ సియా గౌతమ్, సంగీత దర్శకుడు కపిల్, హీరోయిన్ అవంతిక మిశ్రా, హీరో వేణు మాట్లాడారు.

# 'తంతిరం' మూవీ రిలీజ్ డేట్

కొంతకాలంలో చిన్న సినిమా పెద్ద సినిమా అని లేకుండాకంటెంట్ ఉంటే చాలు కలకలం సృష్టిస్తున్నాయి.. ఈ క్రమంలోనే రూపొందిన చిత్రం తంతిరం... తాజాగా ఈసినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు.. దీనికి అద్భుతమైన స్పందన వస్తోంది... ఈ తంతిరం హారర్ అంశాలతో కూడిన కుటుంబ కథా చిత్రంగా, భార్యభర్తల మధ్య ఒక ఆత్మ ప్రవేశిస్తే వారి దాంపత్య జీవితం ఎలా అనేది ఒక అందమైన ప్రేమకథతో తెరకెక్కిన సైకలాజికల్ థ్రిల్లర్ ఇది.. ఉత్కంఠ



రేకెత్తిస్తూ రక్తి కట్టిస్తుంది... థ్రిల్లింగ్ కాన్సెప్ట్‌తో నవతరం నటీనటులతో తీసిన సినిమా కంటెంట మాత్రమే నమ్మిన నిర్మాతఎక్కడా రాజీపడకుండా నిర్మించారు.. దర్శకుడు మాట్లాడుతూ,టీం అంతా కష్టపడిందన్నారు. ప్రియాంక శర్మ మాట్లాడుతూ, నా లైఫ్‌లో చాలా పెద్ద మూవీ అవుతుందన్నారు.. అందరినీ అలరిస్తుందన్నారు.శ్రీకాంత్ గుర్రం మాట్లాడుతూ,ఈ సినిమా ప్రతిఒక్కరికీ గుర్తుండిపోతుందన్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్ కంద్రగుల మాట్లాడుతూ, ఈనెల 22న విడుదల అవుతుందన్నారు.

# విక్రాంత్ 'స్పార్క్ లైఫ్' సాంగ్

విక్రాంత్, మెహరీన్ ఫిర్జాదా, రుక్సార్ ధిల్లాన్ నటించిన భారీ బడ్జెట్ మూవీ స్పార్క్స్ లైఫ్... యాక్షన్‌థ్రిల్లర్‌గా తెరకెక్కుతోంది..హీరోగా నటిం చటంతో పాటు విక్రాంత్ కథ ,స్క్రీన్‌ప్లే, దర్శకత్వం వహించారు. డెఫ్ ఫ్రాగ్ ప్రొడక్షన్ బ్యానర్‌పై నిర్మించారు.. సైకలాజికల్ థ్రిల్లర్‌గా రాబో తోంది. మలయాళ దర్శకుడు హేషం అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నారు. తాజాగా మొదటి పాటను విడుదల చేశారు. విశాఖలో ఓ కళాశాలలో ఈ కార్యక్రమం జరిగింది. విక్రాంత్, రుక్సార్‌పై ఈపాటను చిత్రీకరించారు.విజువల్‌గా చాలా బాగుంది.



టీజర్ ఇప్పటికే అంచనాలను పెంచేసింది. నవంబర్ 17న ఈచిత్రం విడుదల కానుంది. షూటింగ్ పూర్తిచేసుకుంది. గురు సోమసుందరం విలన్‌గా నటిస్తున్నారు. నాజర్, సుహాసిని మణిరత్నం, వెన్నెల కిశోర్, సత్య, బ్రహ్మాజీ, శ్రీకాంత్ అయ్యంగార్ నటిస్తున్నారు.తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కాబోతోంది.

# 'చాంగురే బంగారు రాజా' ఫ్యామిలీ ఎంటర్‌టైనర్

మాస్ మహారాజా రవితేజ ప్రొడక్షన్ బ్యానర్‌లో మరో కాన్సెప్ట్ చిత్రం చాంగురే బంగారు రాజా.. సెప్టెంబర్ 15న విడుదల కానుంది... సతీష్ వర్మ దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రాన్ని ఫ్రేమ్‌బైఫ్రేమ్ పిక్చర్స్‌తో కలిసి రవితేజ నిర్మిస్తున్నారు.కార్తీక్ రత్నం హీరోగా నటిస్తున్నారు.. గోల్డీ నిస్సీ హీరోయిన్...ఈసందర్భంగా హీరోయిన్ గోల్డీ నిస్సీ మీడియాతో మాట్లాడారు..



నేను తెలుగమ్మాయిని.. ఇంజనీరింగ్ చదువుకునే రోజులు నుంచి నటనపై ఆసక్తి ఉండేది. కొన్ని షార్ట్‌ఫిల్మ్స్ చేశాను. సినిమా ఆడిషన్స్ ఇచ్చాను. రవితేజగారి ప్రొడక్షన్‌లో సినిమాకు ఆడిషన్స్ జరుగుతున్నపుడు వెళ్లాను. అందులో సెలక్ట్ అయ్యాను.. ఇది నా తొలి బిగ్ చిత్రం. మా అమ్మ చాలా ప్రోత్సహించింది.ఇందుకు ఆమెకు థాంక్స్ చెప్పాల్సిందే.. ఇందులో అన్ని పాత్రలకు ప్రాధాన్యత ఉంటుంది. నా పాత్ర మొదటి నుంచి చివరి వరకూ ట్రావెల్ అవుతుంది. నలుగురి కోణంలో చూపించే కథ. ఇందులో అన్నీ పాత్రలు కీలకంగా ఉంటాయి. రవితేజగారి నిర్మాణంలో సినిమా చేయటం అదృష్టంగా భావిస్తున్నాను.. ఇందులో నాపాత్ర కూడ చాలా బాగుంటుంది. భవిష్యత్‌లో మంచి కంటెంట్ ఉన్న కథలు వస్తే అన్ని రకాల పాత్రలు చేయాలని ఉంది. షూటింగ్ పూర్తయ్యాక రవితేజ గారిని కలిశాక ఏం మాట్లాడలేకపోయాను. ఆయన మాత్రం సినిమా చూశాను అందరూ చాలా బాగా చేశారని అన్నారు.. నువ్వు కొత్త అయినా భయం లేకుండా నటించావ్ అని మెచ్చుకున్నారు.. చాలా ఆనందంగా అన్పించింది. నటిగా ప్రయోగాత్మక చిత్రాలు చేయాలని ఉంటుంది.. అన్ని రకాల పాత్రలతో అలరించాలని ఉంది.

**విరాట్ కర్ణ హీరోగా శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం పెదకాపు 1. ద్వారకా క్రియేషన్స్‌పై మిర్యాల రవీందర్‌రెడ్డి నిర్మిస్తున్నారు.. ఈచిత్రం ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వస్తోంది...ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచేసింది. ఈనెల 29న ఈచిత్రం విడుదలకానుంది.. డిఓపీగా పనిచేసిన స్టార్ సినిమాటోగ్రాఫర్ చోటా కె.నాయుడు మీడియాతో మాట్లాడారు.**

# నా కెరీర్‌లో గర్వంగా చెప్పుకునే సినిమా



**పెదకాపు 1కథ విన్నపుడు ఏం అన్పించింది?**

శ్రీకాంత్ అడ్డాల తొలిచిత్రం కొత్తబంగారు లోకం చేసేటపుడు మా జర్నీ మొదలైంది. అప్పటి నుంచి ఆయన తనుచేసే కథ గురించిచెప్తారు.. కలిసి చేద్దామని అనుకుంటాం. కానీ డేట్స్ కుదరవు.. పెదకాపు1 వచ్చే సరికి, కొత్తబంగారు లోకంలా ఇదొక డిఫరెంట్ మూవీ.ఎలాగైనా కలిసి చేయాల అవసరమైతే మీ కోసం వెయిట్ చేస్తానని శ్రీకాంత్ అన్నారు.. అయితే నారప్పతో ఆయనలో ఒక కొత్త ట్రాన్స్‌పర్మేషన్ వచ్చింది.. పెదకాపు 1 కథ చెప్పినపుడు కూడ ఇపుడు ట్రైలర్‌లో ఏది చూశామో అంత ఇంటెన్స్‌గా చెప్పారు.. ఇందులో తన నటన కూడ మొదలుపెట్టారు. శ్రీకాంత్ ఇలాంటి ఒక సినిమా డైరెక్టర్ చేసి ఇలాంటి అవుట్‌పుట్ ఇవ్వటం ఒక కెమెరామెన్‌గా నాకు షాక్ ఇచ్చింది.

**ఇలాంటి యాక్షన్ సినిమాలకు డిఓపీగా మీరు కూడా కష్టపడాల్సివస్తుంది కదా?**

కష్టం అనే మాట నేను వాడనండి. పనిచేయటం నాకు చాలా ఇష్టం. నేనే చాలా కష్టపడి పనిచేస్తాను. ఈ కథ కొత్త ప్యాట్రన్, కొత్త కలర్స్, మేకింగ్‌ను డిమాండ్ చేసింది. ఇది నాకు సవాల్‌గా అన్పించింది.

**ట్రైలర్ చూసినపుడు విజువల్‌గా చాలా ఇంపాక్ట్‌గా ఉన్నాయి? ఇలాంటి బెస్ట్ అవుట్‌పుట్‌కి కారణం?**

ఈ విషయంలో క్రెడిట్ దర్శకుడిదే. దర్శకుడిహెల్ప్‌తోనే ఇలాంటి అవుట్‌పుట్ వస్తుంది.. కొత్త బంగారులోకం విజువల్‌కి కూడ ఇలానే మాట్లాడారు.. .చాలా బాగా తీశారని మెచ్చుకున్నారు తర్వాత నేనుచేసిన సినిమాకు అలా మాట్లాడలేదు..మళ్లీ ఇపుడు శ్రీకాంత్‌తో చేసిన గురించి ఇలా మాట్లాడుతున్నారు.. ఇందులో తెలుసుకోవాల్సిన విషయం ఏంటంటే నా గొప్పదనం కంటే డైరెక్టర్ విజన్ ముఖ్యం.

**మీరు స్టార్‌హీరోలతో చేశారు కదా.. విరాట్‌తో చేయటం ఎలా అన్పించింది?**

హీరోస్థానానికి ఎపుడూ గౌరవిస్తాను.. నాకు కథానాయకుడు ముఖ్యం... చిన్నాపెదనద అని కాదు.. ఒక కథతోనాయకుడు గానే చూసాను. ఆ కథానాయకుడు ఎలా ఉండాలో కెమెరామెన్‌గా నాకొక విజన్ ఉంటుంది.. విరాట్‌తో పనిచేస్తున్నపుడు తనుకొత్తవాడు అనే ఫీలింగ్ రాలేదు. అనుభవం ఉన్న నటుడిగానే చాలా అద్భుతంగా చేశాడు.

**ఈ సినిమా షూటింగ్ చేస్తున్నపుడు మిమ్మల్ని ఎక్సయిట్ చేసిన అంశాలు ఏంటి?**

చాలా ఉన్నాయి... మీరు ట్రైలర్‌లో చూస్తే ఒక అమ్మాయి ఎండిపోయిన చెట్టుకు హ్యాంగ్ చేయబడి కన్పిస్తుంది.. సినిమాలో ఆ సన్నివేశం చాలా కీలకంగా ఉంటుంది. రెండు ఎకరాల పొలం అంది..మొత్తం బురదతో ఉంది. అక్కడ ఒక ఎండిపోయిన చెట్టు పెట్టటం పెద్ద టాస్క్ . ఆ బురదలో క్రేన్‌లు పనిచేయవు.. ఒక చెట్టుని మనుషులు మోయటం ఇంపాజిబుల్ మరి ఎలా పెట్టామనేది మీరు సినిమా చూసిన తర్వాత చెప్తా.

# 'దిల్‌సే' విజయం సాధిస్తుంది: బాబీ కొల్లి

రాజా విక్రమ్ ప్రధాన పాత్రలో భరత్‌నరేన్ దర్శకత్వంలోశ్రీ అక్కియన్ ఆర్ట్స్ బ్యానర్‌పై శ్రీధం మరిసా నిర్మించిన చిత్రం దిల్‌సే... ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు.. స్టార్ డైరెక్టర్ బాబీ కొల్లి ట్రైలర్‌ను విడుదల చేశారు. దర్శకుడు భరత్ నరేన్ యూనిక్ లవ్‌స్టోరీతో తెరకెక్కించారు. కాన్సెప్ట్ చాలా డిఫరెంట్‌గా ఉంది.



మాస్క్ వేసుకున్న అమ్మాయి ఎవరు ? అనేక్యూరియాసిటీ కల్గిస్తోంది. రాజా విక్రమ్ చక్కటి ప్రతిభకను కనబర్చారు. దర్శకుడు బాబీ మాట్లాడుతూ, ట్రైలర్ చాలా బాగుందన్నారు. టీం చాలా కష్టపడిందన్నారు. రాజా విక్రమ్ మంచినటుడిగా ఎదుగుతాడని అన్నారు. భరత్‌కు ఆల్‌ది బెస్ట్ విషెస్ అని తెలిపారు. కార్యక్రమంలో రాజా విక్రమ్, దర్శకుడు భరత్ మాట్లాడుతూ, సినిమా కచ్చితంగా అందరికీ రీచ్ అవుతుందన్నారు.

# పేదపిల్లల విద్యాభివృద్ధి సేవలో..



భర్తతో జీవితం మాత్రమే పంచుకోలేదావిడ. ఆయన సేవనీ పంచుకున్నారు. అందుకే ఆయన చనిపోయినా ఆ ఆశయాన్ని బతికిస్తున్నారామె. ఉన్నదాంట్లో కాదు. ఉన్నదంతా సేవకే వెచ్చిస్తున్నారు. పిల్లలు బాగుంటే.. సమాజానికే కదా మేలంటూ విద్యాభివృద్ధికి పాటుపడుతున్నారు ఇరుకు గిరిజాదేవి.

పేదరికం కారణంగా ఎవరూ చదువుకు దూరమవ్వకూడదు. వసతులు కల్పిస్తే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులూ రాణిస్తారని బలంగా నమ్ముతారు గిరిజాదేవి. అందుకే విద్యాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఈవిడది డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అదుర్రు గ్రామం. ఆర్టీసీలో సూపర్‌వైజర్‌గా చేసి, ఉద్యోగ విరమణ చేశారు. ఈమె భర్త ఐ.ఎల్.నారాయణ ఎస్పీగా పనిచేశారు. సంపాదనలో కొంతభాగం సేవకి ముఖ్యంగా పేద విద్యార్థులకు చదువు కోసం ఆర్థికసాయం చేసేవారు. పదవీ విరమణ అనంతరం కూడా సాయాన్ని ఆపలేదు. అప్పటిదాకా ఆయన నిర్ణయానికి తోడ్పాటు నిస్తున్న గిరిజాదేవి 2013లో భర్త చనిపోయాక ఆ బృహత్కార్యాన్ని తను కొనసాగిస్తూ వచ్చారు.

**ఇల్లు అమ్మి....** ఈ దంపతులకు పిల్లల్లేరు. పేద విద్యార్థులనే కన్నబిడ్డలుగా భావిస్తున్నారామె. ఆయన సంపాదనలో కొంత వెచ్చిస్తే గిరిజాదేవి మాత్రం ఉన్నదంతా ధారుపోస్తున్నారు. కాకినాడలో ఉన్న డాబా ఇల్లు. బంగారం ఆస్తి అమ్మేసి, అద్దె ఇంటికి మారారు. ఆ వచ్చిన సొమ్ము మొత్తాన్ని సేవకే వినియోగిస్తున్నారు. భర్త పేరిట 'ఐ.ఎల్.నారాయణ ట్రస్టు' ప్రారంభించి.. సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆదుర్రు జెడ్పీ ఉన్నత పాఠశాలలకు ఇటీవల రూ.40 లక్షలతో ఆరు తరగతి గదులతో అదనపు భవనాన్ని నిర్మించారు. గతంలోనూ రూ.10 లక్షలతో సైన్సు బోధన కోసం ఓ భవనాన్ని కట్టించి ఇచ్చారు. ఏలూరు పోలీస్ క్వార్టర్స్‌లో రూ.16 లక్షలతో విద్యార్థుల కోసం శాశ్వత వసతి సౌకర్యాన్ని కల్పించారు. కాకినాడలోని ఓ ఆధ్యాత్మిక కేంద్రానికి రూ.12 లక్షలు విరాళం ఇచ్చారు. ఏటా కొంతమంది పేద విద్యార్థులను ఎంపిక చేసి, వారి విద్యాభ్యాసానికయ్యే ఖర్చు భరిస్తున్నారు.



**విద్యా సేవకే...** మా వారు విద్యకు అధిక ప్రాధాన్యమిచ్చేవారు. ఎంతోమంది పేద విద్యార్థులకు ఆర్థికంగా అండగా నిలిచారు. ఆయన చలవతో కొందరు చదువు పూర్తిచేసి మంచి స్థాయికి చేరగలిగారు! మా వారి ఆశయాన్ని నేను కొనసాగిస్తున్నా. ప్రతి నెలా వచ్చే ఫింఛనులో కొంత భాగాన్ని కూడా విద్యాభివృద్ధికే వెచ్చిస్తున్నా. మావారి స్వగ్రామంలోనూ, ఉద్యోగ విరమణ చేసిన ప్రాంతంలోనూ ప్రభుత్వ పాఠశాలల్లో తరగతి గదుల కోసం శాశ్వత భవనాల నిర్మాణాలు చేపట్టా. నా నిర్ణయానికి అందరి సహకారమూ తోడవ్వడం వల్లే ఇవన్నీ చేయగలుగుతున్నా. విద్యార్థులకు సాయం చేస్తే అది వారొక్కరికే ఉపయోగపడదు. సమాజాభివృద్ధికీ సాయమవుతుందని నమ్ముతా. విద్యకే కాదు.. మానసిక ప్రశాంతతనిచ్చే ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలకు కూడా కొంత వెచ్చిస్తున్నాను. ఊపిరి ఉన్నంతవరకూ విద్యాభివృద్ధికి నిరంతరాయంగా సేవలందించడానికి నా వంతు కృషి చేస్తానంటారు 63 ఏళ్ల గిరిజాదేవి. విరాళాలు, భవనాలు కట్టించి ఊరుకోరామె. పాఠశాలకొచ్చి పిల్లలతో గడుపుతుంటారు. వారితో ప్రేమగా మాట్లాడుతూ చదువు గొప్పదనాన్ని చెబుతారు. వారి కలలు, ఇబ్బందుల గురించి తెలుసుకుంటారు. లక్ష్యాలు ఏర్పరుచుకొని వాటిని సాకారం చేసుకోవాలంటూ ప్రేరణ కలిగిస్తుంటారు. వారి అవసరాలను తెలుసుకొని ఎవరికీ తెలియకుండా చేసే సాయాలూ ఎన్నో ఇంత చేస్తున్నారు కదా. అని ఎవరైనా పొగడబోతే మాత్రం 'ఇదంతా నా పిల్లల శ్రేయస్సు కోసమే కదా' అనేస్తారు. నిరాడంబరతకు ప్రాధాన్యమిచ్చే గిరిజాదేవి ఆ సేవల గురించి ఎక్కడా ప్రస్తావించడానికి ఇష్టపడరు. సేవకు ప్రచారమెందుకు? నా భర్త ఆశయాలను ఇలా నెరవేస్తున్నానంతే.. ఇందులో నా గొప్పదనం ఏముంది. అనే ఆవిడ సత్కారాలు చేస్తామంలూ ఎందరొచ్చినా సున్నితంగా తిరస్కరిస్తారు. ❑



# చిన్న పొరపాట్లతో పెద్ద అనారోగ్యం

ఉరుకుల పరుగుల జీవితంలో పడి ఆరోగ్యానికి సంబంధించిన కొన్ని పొరపాట్లు చేస్తుంటాం. వీటితో జ్ఞాపక శక్తి క్రమంగా తగ్గిపోవడం, మెదడు కణజాలం దెబ్బతినడం, అల్జీమర్ లాంటి సమస్యలు ఉత్పన్నం కావొచ్చు. కొన్ని అలవాట్ల వల్ల మెదడు, శరీరం రెండూ దెబ్బ తినే ప్రమాదం ఉంది. మరి ఆ అల వాట్లు ఏంటో, వాటిని ఎలా నియంత్రించు కోవాలో చూద్దామా.

**అల్పాహారం :** మనలో చాలామంది ఉదయం అల్పా హారం తినరు. ఇలా చేయడం వల్ల రక్తంలో చక్కెర స్థాయులు పడిపోతాయి. దాంతో మెదడుకు కావాల్సిన పోషకాలు అందవు. ఫలితంగా మెదడు అభివృద్ధి, అది చేసే పనుల్లో ఆటంకాలు ఏర్పడతాయి.

**తీపి :** కొందరు తీపి పదార్థాలు అతిగా తింటుంటారు. అధికంగా తీపి తింటే మెదడుపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఊబకాయం, మధుమేహం, చర్మ సంబంధ, ఇతర అనారోగ్య సమస్యలు చుట్టుముడతాయి.

**శారీరక శ్రమ :** ఒకే చోట ఎక్కువ గంటలు కూర్చొని ఉండటం వల్ల మెదడు స్తబ్దుగా మారి పోతుంది. ఒత్తిడి పెరుగు తుంది. వీటిని ఆపా లంటే రోజూ తప్పనిసరిగా ఓ అరగంట యోగా లేదా వ్యాయామం చేయాలి. దీంతో మెదడు ప్రశాంతంగా, ఆరోగ్యంగా ఉంటుంది. మెదడు కణాలు ఆరోగ్యంగా ఉన్నప్పుడు అది చక్కగా పనిచేస్తుంది.

**నిద్రలేమి:** రాత్రి నిద్ర పోయాక మన శరీరం మరమ్మతులు చేసుకుంటుదని నిపుణులు చెబుతారు. దీంతో తర్వాత రోజు మెదడు బాగా పని చేస్తుంది. ఆందోళనలు తగ్గుతాయి. నిద్రలేమితో వ్యక్తులు అలసిపోతారు. బలహీనపడతారు. రోజంతా నిరుత్సాహంగా ఉంటారు. చేసే పనిపై శ్రద్ధ పెట్టలేరు. అంతేకాదు నిద్రలేమి వల్ల మెదడు, గుండెకు సంబంధించిన జబ్బులు వస్తాయి. కాబట్టి రోజుకు ఏడెనిమిది గంటలు నిద్ర పోవాల్సిందే. ❑



# వీటితో కేన్సర్ దూరం

ఉల్లిగడ్డలు, అరటి, వెల్లుల్లి వంటి ప్రీబయాటిక్స్‌తో కేన్సర్ పెరుగుదలను నిరోధించవచ్చని తాజా అధ్యయనం వెల్లడించింది. ఎలుకలపై చేసిన ప్రయోగంలో పై పదార్థాల కారణంగా ప్రీబయాటిక్స్ వల్ల వ్యాధి నిరోధక వ్యవస్థను బలోపేతం అయిన విషయాన్ని పరిశోధకులు గుర్తించారు. శరీరంలోని కేన్సర్ కణాల పురోగతిని ఇవి నియంత్రించినట్టు క నుగొన్నారు. కణితి నిరోధక ఇమ్యూనిటీని పెంచడం ద్వారా ప్రీబయాటిక్స్ క్యాన్సర్ వృద్ధిని అడ్డుకుంటాయని తొలిసారిగా పై పదార్థాలను చేర్చుకోవడం వల్ల శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతందని వారు అంటున్నారు. ఇక ప్రీబయాటిక్స్ నీర్ణవ్యవస్థలో మంచి బాక్టీరియాకు దోహదకారిగా ఉంటాయని ఎముకలు బలం పుంజుకునేందుకు అవస రమైన కాల్షియమ్‌ను శరీరం సంగ్రహించేందుకు అను కూలంగానూ పనిచేస్తాయని కూడా వారంటు న్నారు. ❑





# లక్ష్మీరూపం మగువకు హారం !

ధగధగ మెరిసే బంగారు నగ అమ్మాయి మెడలోకి చేరిందంటే లక్ష్మీకళ వచ్చేసినట్లే. కానీ, అచ్చంగా సిరుల తల్లి రూపాన్నే నగగా మార్చి వేసుకుంటే.. ఇంకెంత అందమో కదా! పసిడికి వజ్రాలు, తెలుపు రంగు రాళ్లను అద్ది చేసిన ఈ ఆభరణాలు అలాంటివే, బాగున్నాయి కదూ! శోభను తెచ్చిపెడుతోన్న ఇవి మీకూ చక్కగా నప్పేస్తాయి.

**చెలి చిట్కా**

ఎంత ముచ్చటపడి చేయించుకున్నా.. కప్‌బోర్డులు కొద్ది కాలానికే కళ తప్పినట్లుగా తయారవుతాయి కదా! ఒక గిన్నెలో కొబ్బరి నూనె తీసుకుని, వస్త్రతో తుడవండి. మళ్లీ కొత్తవాటిలా మెరిసి పోతాయి. ❑

















# కౌన్సెలింగ్ చేయించండి



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**ప్రశ్న:** మా రోజుల్లో చాల చిన్న వయసు లోనే అమ్మాయి లకు పెళ్ళిళ్లి జరిగేవి. 20 ఏళ్ళ వయసుకే ఇద్దరు ముగ్గురు పిల్లల్ని కనే వాళ్లం. అయితే మా తరువాతి తరం అంటే మా కూతుళ్ళ కొడుకులు చదువుకోసం కొంత ఆలస్యంగా పెళ్ళిళ్ళు చేసుకున్నారు. అలాగే సమాజంలో పెళ్ళి చేసుకునే వయస్సు కొద్దిగా పెరిగింది. ఏది ఏమైనా అబ్బాయిలు, అమ్మాయిలు 25 సంవత్సరాలకు ముందే పెళ్ళిళ్ళు చేసుకునేవారు. ఇప్పుడు 30 ఏళ్ళ వయస్సు వచ్చినా చాల మంది పెళ్ళి చేసుకోవడం లేదు. కొద్ది శాతం మంది అసలు పెళ్ళీ వద్దంకున్నారు. కొందరు పెళ్ళి చేసుకోవడానికి భయపడటం ఆశ్చర్యం కలిగిస్తోంది. మా రోజుల్లో ఎక్కువ మంది పిల్లలు ఉండేవారు. ఒకరు కాక పోయినా ఒకరు తల్లి తండ్రులను ఆఖరి దశలో చూసుకునేవారు. ఇప్పుడు ఒకరు లేక ఇద్దరు పిల్లలతో ఆపేస్తున్నారు. వారు విదేశాలకు వెళ్ళిపోతే వృద్ధ తల్లిదండ్రులు అవస్థలు పడుతున్నారు. మనవళ్లతో ఆడుకోవాలన్న ఆశలు తీరడం లేదు. ఆఖరి దశలో గొంతులోగుక్కెడు నీళ్ళుపోసే వాళ్ళు కరవవుతున్నారు. నా మనవరాలు పెళ్ళి చేసుకోవడానికి ఇష్టపడటం లేదు. ఇద్దరు పిల్లలు అమ్మాయి చిన్న వయసులోనే చనిపోయింది. నా కోడలు ఒక్క పాపతో చాలనుకున్నది. ఇప్పుడు ఆమె పెళ్ళి వద్దనడంతో నా కొడుకు, కోడలు చాల బాధపడుతున్నారు. ఆమె ఎం.టెక్ చదివి ఒక కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా పనిచేస్తున్నాది. 30 ఏళ్ళ వయసు వచ్చినా పెళ్లి వద్దంటోంది. ఈ కాలం అబ్బాయిలకు నమ్మలేమంటోంది. అసలు పెళ్లంటేనే అయిష్టం అంటున్నది. ఈ నేపథ్యంలో 84 ఏళ్ల వయస్సు ఉన్న నేను కూడ బాధపడుతున్నాను. నా మనుమరాలిని ఎలా మార్చాలో తెలియడంలేదు. ఆమెకు ఎన్ని విధాలుగా చెప్పినా ప్రయోజనంలేక పోతున్నది. మాకు పదికోట్ల ఆస్తి ఉంది. నా మనవరాలుకూడ బాగా పొదుపు చేస్తున్నది. పెద్ద ఇల్లు ఉంది, సంపద ఉన్నప్పటికి ఇంట్లో ఎవరికీ సుఖం లేదు. పెళ్ళి చేసుకోకుండా ఒంటరిగా ఉంటే నా మనమరాలి ఆఖరి దశ చాల ఘోరంగా ఉంటుందన్న బాధ నన్ను వేధిస్తోంది. అయితే ఆమెను మార్చడానికి వీలుకావడం లేదు. మీరే ఏదైనా మార్గం చూపగలరు.

- శాంతమ్మ, అనంపురం.



**జవాబు :** అమ్మా మీ సమస్య అర్థం అయ్యింది. మీ తరంలో చాగా చిన్న వయస్సులో పెళ్ళి చేయడం మంచిదికాదు. అలా అని వయసు ముదిరిపోయేవరకు పెళ్ళి చేసుకోక పోయినా సమస్యలు వస్తాయి. ఇప్పటి పరిస్థితులను బట్టి 25 ఏళ్ళ వయస్సులో పెళ్ళి చేసుకోవడం చాలా మంచిది. ఉద్యోగం, కెరీర్ పేరుతో ఆలస్యం అయినా 30 సంవత్సరాలు దాటకుండా చేస్తే మంచిది అబ్బాయిలకు ఆలస్యం అయినా ఫరవాలేదు. అమ్మాయిల విషయంలో పలు సమస్యలు వస్తాయి. వయస్సు పెరిగే కొద్ది సంతానం కలిగే అవకాశాలు సన్నగిల్లుతాయి. అలాగే ఇతర సమస్యలు తలెత్తే అవకాశాలు ఉంటాయి. ఏ వయసులో ముచ్చట ఆ వయస్సులో తీర్చుకుంటే మంచిది. అయితే ఇప్పటి పరిస్థితులలో వివిధ కారణాల వల్ల పెళ్ళిళ్ళు ఆలస్యం చేస్తున్నారు. కొందరు సరైన సంబంధాలు వెదుకుతూ ఆలస్యం చేస్తున్నారు. కొందరు జాతకాల పిచ్చిలోపడి వచ్చిన వాటిని అంతా వదిలేస్తున్నారు. కొందరు సమాజంలో జరుగుతున్న ప్రేమ వైఫల్యాలు, దాంపత్య కలహాలు చూసి విరక్తి పెంచుకుంటున్నారు. కొంత మంది భయం, ఆందోళన అనుమానం లాంటి మానసిక సమస్యల వల్ల పెళ్ళి వద్దనుకుంటున్నారు. మీ మనవరాలు భయపడుతున్నాదని భావించాలి. దానికి కారణం దాంపత్య జీవితం పట్ల ఆసక్తి సన్నగిల్లడం లేదా జడత్వం ఒక కారణం కావచ్చు. లేదా ఇంకేదైనా వ్యక్తిగత కారణాలు ఉండవచ్చు. కాబట్టి సైకాలజిస్టు ద్వారా కౌన్సెలింగ్ చేయిస్తే మార్పు వస్తుంది. మానసిక సమస్యలు, హార్మోన్ల అసమతుల్యత కారణం అయితే చికిత్స చేయించండి. ❑

**వ్యథ**

# గురుత్వాన్నిచ్చిన సాయి

**ఆధ్యాత్మికం**



**ఏ తండ్రి అయినా** తన తనయుడు తనను మించిపోవాలనే కోరుకుంటాడు. ఇక అధ్యాత్మిక పథంలో సద్గురువు తన శిష్యులు తనంటివారు కావాలని కోరుకుంటాడు. సాయి బాబా కాశీనాథ గోవింద ఉపాసనీని తనంతటివాడు కావాలని కోరుకున్నారు. ఉపాసనీ 14 అశ్వత్థ వృక్షాలను నాటు అని అంతరార్థ యుక్తంగా పలికారు. అంతే కాదు సాయిబాబా 1913 జులై గురుపూర్ణిమ రోజున గురుత్వాన్ని కూడా ఇచ్చారు. సాయిబాబా ఆదేశానుసారం ఉపాసనీ ఖండోబా ఆలయంలో ఆధ్యాత్మిక సాధన చేస్తున్నాడు. సాయిబాబా తన భక్తురాలైన చంద్రాబాయి బోర్కరును పిలచి, ఖండోబా ఆలయంలో ఉంటున్న ఉపాసనీకి గురుసేవ చేసిరమ్మని పంపారు. సేవ అంటే గురువుగా సేవించటం. ఆమె మంచి మానసిక ధారుఢ్యముకల వ్యక్తి కనుకనే బాబా ఆమెను ఆ పనికి పురమాయించాడు. ఆమె పూజా సామాగ్రితో ఖండోబా ఆలయానికి వెళ్లి ఉపాసనీ పాదాల చెంత కూర్చున్నది. ఉపాసనీ ఆశ్చర్యపోయి 'నా పాదాలను తాకవద్దు. వెళ్లిపో' అన్నారు. సాయి తనకు ఇచ్చిన ఆజ్ఞను అవేమీ వద్దు. నా పదాలను తాకవద్దు, వెళ్లు ' అంటూ కసురుకుంటూ పాదాలను వెనుకకు తీసుకున్నాడు ఉపాసనీ. 'కసిరినా సరే, కొట్టినా సరే. నేను సాయి ఆజ్ఞను పాటించవలసినదే అంటే ఆమె, ఆయన పాదాలను తన వైపుకు త్రిప్పుకున్నది. ఉపాసనీకి కోపం హెచ్చి పిడికిలి బిగించారు. ఆమె స్వరం పెంచి ' ఈ పాదాలు, ఈ శరీరం మీవేనా? మీ పాదాలు, శరీరం మాకు చెందుతాయి. ఈ ప్రపంచానికి చెందుతాయి. మీరేమి చెప్పి వినును అని ఆయన పాదాలపై పుష్పాలు ఉంచి, నైవేద్యంగా పాలను సమర్పించింది. ఉపాసనీ శాంతించలేదు. ఆమె ఊరుకోలేదు. 'మీరేమి మాట్లాడవద్దు. నన్ను చేసేది చేయనివ్వండి. ఈ గురుపూర్ణిమనాడు నా చేత మీకు గురుపూజ ప్రారంభింపచేశారు సాయి. మీరు వద్దంటే ఆగుతానా?' అన్నది ఆమె. ఉపాసనీ శ్రీ సాయినాథుని ఉన్నత సృజన వ్యక్తిగానే గాక, దేశ, విదేశాలను కూడా రక్షించి సరియగు మార్గాన్ని నిర్దేశింపగల మహా మహోన్నతుడని పేరుగడించాడు. షిరిడీకి కూతవేటు దూరంలో గల సాకూరీలో సాయిచే నిర్దేశింపబడిన ఉపాసనీ గురువయ్యాడు ఆయన ఆశ్రమం సాకూరీలో ఉంది.



- యం.పి.సాయినాథ్



## ఐసిసి ర్యాంకుల్లో టాప్-10లో
# ముగ్గురు బ్యాటర్లు

**కొలంబో:** ఆసియాకప్‌లో చెలరేగుతున్న భారతక్రికెటర్లు ఐసిసి ర్యాంకింగ్‌లో పైపైకి వెళ్లారు. పురుషుల వన్డే బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో భారత్‌నుంచి ముగ్గురు ఆటగాళ్లు టాప్10లో చోటు సాధించారు. పాకిస్థాన్‌నుంచి కూడా ముగ్గురు ఐసిసి ర్యాంకుల జాబితాలోచేరారు. పాక్ కెప్టెన్ బాబర్ ఆజమ్ 863 రేటింగ్‌తో అగ్రస్థానంలో ఉంటే ఆసియాకప్‌లో రెండు అర్ధశతకాలుచేసిన భారత యువ ఓపెనర్ శుభ్‌మన్‌గిల్ 759 పాయింట్లతో రెండోస్థానానికి వచ్చాడు. ఇపుడు గిల్ బాబర్‌మధ్య రేటింగ్‌పాయింట్లు తేడా భారీగా తగ్గింది. పాకిస్థాన్‌పై అజేయశతకం బాదిన కోహ్లీ రెండుస్థానాలు పెరిగి ఎనిమిదోస్థానానికచేరుకోగా ఆసియాకప్‌లో వరుసగామూడు అర్ధశతకాలుచేసిన కెప్టెన్ రోహిత్‌శర్మసైతం రెండుస్థానాలు మెరుగుపడి తొమ్మిదోస్థానానికి చేరాడు. ముగ్గురుభారత బ్యాటర్లు ఐసిసి వన్డే ర్యాంకింగ్స్‌లో టాప్10లో నిలవడం నాలుగున్నరేళ్ల తర్వాత ఇదే తొలిసారి. 2019జనవరిలో ధావన్, రోహిత్, కోహ్లీ టాప్10లో చోటు దక్కించుకున్నారు. పాక్ ఆటగాళ్లపరంగాచూస్తే ఇమాముల్ హక్ ఓస్థానం దిగజారి ఐదోర్యాంక్‌కు పడిపోయాడు. ఓపెనర్ ఫకర్‌జమాన్ మూడుస్థానాలు దిగజారి పదో ర్యాంక్‌కుపడిపోయాడు. ఆసియాకప్ సూపర్‌ఫోర్‌లో రెండు మ్యాచ్‌ల్లో తొమ్మిది వికెట్లు తీసిన భారత స్పిన్నర్ కుల్దీప్ యాదవ్, వన్డే బౌలర్ల ర్యాంకింగ్స్‌లో ఐదుస్థానాలు మెరుగుపడి ఏడోస్థానానికిచేరాడు. హార్ధిక్ పాండ్య నాలుగుస్థానాలు మెరుగుపడి వన్డే ఆల్‌రౌండర్ల జాబితాలో ఆరోస్థానానికి చేరాడు. పాక్ బౌలర్లలో హారిస్ రవూఫ్ 8స్థానాలు మెరుగుపడి 21వ ర్యాంకుకు చేరుకోగా నసీమ్‌షా 11 స్థానాలు పెరిగి 51వ స్థానంలో ఉన్నాడబు. ఆస్ట్రేలియా పేసర్ జోష్ హేజిల్‌వుడ్ ఐసిసి వన్డే బౌలర్ల జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు.



# టిమ్‌కూక్‌తో సింధు సెల్ఫీ

**శాన్‌ఫ్రాన్సిస్కో:** కాలిఫోర్నియాలో జరిగిన యాపిల్ ఈవెంట్‌లో పాల్గొన్న బ్యాడ్మింటన్ స్టార్‌క్రీడాకారిణి పివిసింధు యాపిల్ సిఇఒ టిమ్‌కూక్‌తో కలిసి సెల్ఫీ తీసుకుంది. ఈ ఫోటోను సోషల్‌మీడియాలో షేర్‌చేస్తూ ఈరోజు యాపిల్ ఈవెంట్‌లో మునిగిపోయాను. ఇదొక మరపురాని క్షణం, అద్భుతమైన యాపిల్‌పార్క్‌ను చూడటం మిమ్మల్ని కలవడం చాలా ఆనందంగా ఉంది. మీరు ఎప్పుడైనా ఇండియాకు వస్తే కచ్చితంగా మీతో కాలిసి బ్యాడ్మింటన్ ఆడతాను. ధన్యవాదాలు టిమ్‌కుక్ ఎంతో ఉత్సాహం, ఆశ్చర్యం గొప్ప సంభాషణ మీతోఅని క్యాప్షన్ జోడించింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫోటో సామాజిక మాద్యమాల్లో వైరల్ కావడంతో క్రీడాభిమానులు కామెంట్లుపెడుతున్నారు. టెక్ దిగ్గజంతో బ్యాడ్మింటన్ దిగ్గజం కలుసుకోవడం సంతోషఫించాల్సిన క్షణం ఒకే ఫ్రేమ్‌లో ఇద్దరు గొప్ప వ్యక్తులు హ్యాపీ మూవ్‌మెంట్ అంటూ రాసుకొచ్చారు.

## నేను తీసిన ఆ రెండు వికెట్ల క్రెడిట్ రాహుల్‌భాయ్‌దే: కుల్దీప్ యాదవ్

**కొలంబో:** టీమిండియా వికెట్‌కీపర్ కెఎల్‌రాహుల్‌కారణంగానే తనకు వికెట్లు దక్కాయని చైనామెన్ బౌలర్ కుల్దీప్ యాదవ్ అన్నాడు. బౌలింగ్‌కంటే బ్యాటింగ్‌పై ఎక్కువఫోకస్‌పెట్టానన్నాడు. ఏదో ఒకరోజుతనబ్యాటింగ్‌తో జట్టుకు విజయాన్ని అందిస్తానని ధీమాతో ఉన్నాడు. ఆసియాకప్ 2023లో తన స్పిన్‌తో ప్రత్యర్థులను ఇబ్బందిపెడుతున్న కుల్దీప్‌యాదవ్ టీమిండియాకుప్రధానబౌలర్‌గా మారిపోయాడు. పాకిస్థాన్‌తో ఐదు వికెట్లు తీసిన కుల్దీప్ యాదవ్ శ్రీలంకతో నాలుగు వికెట్లు తీసి భారత విజయంలో కీలకపాత్రపోషించాడు. తన సూపర్‌బౌలింగ్‌తో లోస్కోరింగ్‌గేమ్‌లో టీమిండియాను గెలిపించాడు. ఆ తర్వాత మీడియాతో కుల్దీప్ మాట్లాడుతూ కెఎల్‌రాహుల్‌కు క్రెడిట్ ఇచ్చాడు. రాహుల్‌ప్లానింగ్ అద్భుతమని, గడచిన రెండు మ్యాచ్‌ల్లో నేను తీసిన కొన్ని వికెట్లు ఆతని సలహాలతోనే వచ్చాయన్నాడు. సమర విక్రమ స్టంపౌట్, పాకిస్థాన్‌తో షాదాబ్‌ఖాన్ వికెట్ రాహుల్ ప్లానింగ్‌వల్లే పడేసినట్లు చెప్పానడు. ఇద్దరం కలిసి ఉచ్చుబిగిస్తే ప్రత్యర్థి బ్యాటర్లు చిక్కుకోవాల్సిందేనని ఈక్రెడిట్ అంతా కూడా రాహుల్‌భాయ్‌దేనని అన్నాడు.



# ఆసియా కప్ టోర్నీలో ఫైనల్‌మ్యాచ్‌పై ఉత్కంఠ

### భారత్ ప్యాక్‌మ్యాచ్‌లకే పోటీ తప్పదా?

**న్యూఢిల్లీ:** ఆసియాకప్ 2023టోర్నీలో హ్యాట్రిక్ విజయంతో దుమ్మురేపిన టీమిండియా మెరుగైన రన్‌రేట్‌తోఫైనల్‌కు వెళ్లింది. మరో మ్యాచ్‌ఫలితంతో సంబంధం లేకుండా ఫైనల్ బెర్త్ ఖరారుచేసుకుంది. బంగ్లాదేశ్‌పై గెలిచిన శ్రీలంక పాకిస్థాన్ మరో బెర్త్‌కోసం తీవ్రంగా పోటీపడుతున్నాయి. ఈక్రమంలో ఇరుజట్లమధ్య గురువారం జరిగే మ్యాచ్‌కీలకంగా మారుతోంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టేఫైనల్‌కు చేరుతుంది. వర్షంతో మ్యాచ్‌రద్దయితే మెరుగైన రన్‌రేట్ ఉన్న శ్రీలంక టోర్నీలో ముందంజవేస్తుంది. పాకిస్థాన్ శ్రీలంక చేతిలో ఓడిన బంగ్లాదేశ్ ఇప్పటికే ఇంటిదారిపట్టిన సంగతి తెలిసిందే. ఆసియాకప్ చరిత్రలో భారత్ పాకిస్థాన్ ఇప్పటివరకూ ఫైనల్‌లో ఆడలేదు.

టీమిండియా ఆరుసార్లు టైటిల్ గెలిచినా పాకిస్థాన్ రెండుసార్లు విజేతగా నిలిచినా ఇరుజట్లు ఫైనల్ ఆడలేదు. ఈటోర్నీ ప్రారంభానికిముందునిర్వహించిన మీట్‌లో కెప్టెన్ రోహిత్‌శర్మ స్పందిస్తూ ఈసారి గట్టిగా అనుకోండి అయిపోతుందని ఛలోక్తివేసాడు. భారత్‌ప్యాక్ ఫైనల్‌మ్యాచ్ ఆడాలంటే శ్రీలంక ఓటమి అవసరం. ఈటోర్నీలో రెండుసార్లు తలపడగా లీగ్‌మ్యాచ్ వర్షంతో రద్దయింది. సూపర్‌ఫోర్ మ్యాచ్‌లో భారత్ బ్యాటర్లు చెలరగేడంతో పాకిస్థాన్ 228 పరుగుల తేడాతో చిత్తయింది. ముందురోజ శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 41 పరుగుల తేడాతో గెలిచి ఫైనల్ బెర్త్ ఖరారుచేసుకుంది. ఈమ్యాచ్ ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా 49.1 ఓవర్లలో 213 పరుగులకు ఆలౌట్ అయింది. అయినా కట్టుదిట్టమైన వ్యూహంతో 41 పరుగుల తేడాతో గెలిచి ఫైనల్‌కు వచ్చింది.

## వన్డేప్రపంచకప్‌కోసం అఫ్ఘాన్‌జట్టు రెడీ



**కాబూల్:** భారత్ వేదికగా వచ్చేనెల ఐదో తేదీనుంచి ప్రారంభం కానున్న వన్డేప్రపంచకప్‌కోసం ఆఫ్ఘనిస్తాన్ తన జట్టును ప్రకటించింది. హష్మతుల్లా షాహిదీ కెప్టెన్‌గా వస్తున్నాడు. ఐపిఎల్‌లో లక్నో సూపర్‌ఝెయింట్ తరపున ఆడిన పేసర్ నవీనుల్‌హక్ రెండేళ్ల తర్వాత జట్టులోకి వచ్చాడు. ఆశ్చర్యకర విషయం ఏంటంటే ఆసియాకప్‌లో మంచి ప్రదర్శనచూపించిన గుల్బాదిన్‌నౌఇబ్‌కు ప్రపంచకప్‌లో చోటు రాలేదు. మాజీ కెప్టెన్ కరీం జనత్, షరాపుద్దీన్ ఆష్రఫ్, సులేమాన్ సఫీలకు కూడా నిరాసే ఎదురయింది. రషీద్‌ఖాన్, మహ్మద్‌నబీ, ముజిబుర్‌రెహ్మాన్, నూర్ అహ్మాద్‌లతో ఆఫ్ఘన్ స్పిన్ విభాగం బలంగా ఉంది. నవీనుల్‌హక్, ఫజల్‌ఫారూకీ అబ్దుల్ రెహమాన్, ఒమర్జాయ్‌పేస్ బౌలింగ్ బాధ్యతలు తీసుకుంటున్నారు. ప్రపంచకప్‌లో ఆఫ్ఘనిస్తాన్ తన తొలిమ్యాచ్ అక్టోబరు ఏడున బంగ్లాదేశ్‌తో ఆడనుంది. అక్టోబరు 11న భారత్ ఆఫ్ఘనిస్తాన్‌లు ఢిల్లీలో తలపడతాయి. హష్మతుల్లా షాహిదీ, రెహ్మానుల్లా గుర్బాజ్ ఇబ్రహీం జద్రాన్, రియాజ్‌హసన్, రహ్మత్‌షా, నజీబుల్లా, జద్రాన్ మహ్మద్‌నబీ, ఇక్రమ్ అలీఃల్, అజ్మతుల్లా, ఒమర్జాయ్ రషీద్‌ఖాన్, ముజిబుర్ రెహ్మాన్, నూర్ అహ్మద్ ఫజల్ హక్వీన్, ఫజల్ ఫారూఖీలు ఉంటారు.

# పోటీ ఇవ్వకపోతే మ్యాచ్‌ఫిక్సింగా?

### పాక్ మీమ్స్‌పై షోయబ్ అక్తర్ ఆగ్రహం



**కొలంబో:** భారత శ్రీలంక మ్యాచ్‌ఫిక్స్ అయిందంటూ పాక్ అభిమానులుచేసిన ట్రోలింగ్‌పై ఆదేశ మాజీ క్రికెటర్ షోయబ్ అక్తర్ మండిపడ్డాడు. చెత్తవాగుడు ఆపి ఆటను అర్థంచేసుకోడం నేర్చుకోవాలని హితవు పలికాడు. ఆసియాకప్ 2023లో భాగంగా శ్రీలంకతో జరిగిన సూపర్4 మ్యాచ్‌లో టీమిండియా 41 పరుగుల తేడాతో గెలిచి ఫైనల్ బెర్త్ ఖరారుచేసుకుంది. పాకిస్థాన్‌పై సెంచరీలుమోగించిన భారత్ ఆటగాళ్లు శ్రీలంకపై దారుణంగా విఫలం కావడంతో మ్యాచ్‌ఫిక్స్‌చేసారని ఆదేశ అభిమానులు ఆరోపించారు. పాక్‌ఫైనల్‌కు రావద్దని టీమిండియా కావాలనే ఓడిపోతున్నదని కామెంట్‌చేసారు. బ్యాటింగ్ విఫలం అయినా బౌలింగ్‌లో భారత్ సత్తాచాటి అసాధారణ విజయం అందుకుంది. దాంతో పాక్ అభిమానులు నోరుమూసుకున్నారు. ఈ ట్రోలింగ్‌పై షోబయ్ అక్తర్ తన యూట్యూబ్ ఛానెల్‌లో స్పందించాడు. అసలు పాక్ అభిమానులకు ఏమయిందో అర్థం కావడంలేదు. భారత్ మ్యాచ్‌ఫిక్స్‌చేసిందంటూ మీమ్స్ ట్రెండ్‌చేసారు. ఈమీమ్స్ చూసాక వీళ్లంతా బాగానే ఉన్నారా అనే సందేహం వస్తోందని, శ్రీలంక బౌలర్లు అసాధారణప్రదర్శనతో భారత్‌ను కట్టడిచేస్తే ఫిక్సింగ్ అని ఆరోపించడం భావ్యమేనా 20 ఏళ్ల వెల్లలాగే ఎలాంటి ప్రదర్శన ఇచ్చాడు బౌలింగ్‌లో ఐదు వికెట్లుతీసి బ్యాటింగ్‌లో 43 పరుగులుచేసింది గుర్తుకురాలేదా అని ఆగ్రహం వ్యక్తంచేసాడు. భారత్‌తరపున కుల్దీప్‌యాదవ్ నాలుగు వికెట్లు తీసి తన జట్టును గెలిపించాడు. రెండుజట్లమధ్యపోరు అద్భుతంగా ఉంది. పాక్‌జట్టు ఆటగాళ్లు పోటీ ఇవ్వలేకపోయారు. మన పేసర్లు సరిగ్గా ఆడలేదు. అప్పుడు ఇలాంటి ఫిక్సింగ్‌మాటలు ఎలా చెపుతారు అయితే తప్పకుండా పాక్ జట్టు పుంజుకుంటుందని అక్తర్ పేర్కొన్నాడు.

# స్థిరాస్తి రుణాలకు ఆర్‌బిఐ కొత్త గైడ్‌లైన్స్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** తమకు రావాల్సిన డబ్బుల విషయంలో బ్యాంకులు ఎంత చురుకుగా ఉంటాయో, రుణాలు పొందిన వారిని కొన్ని సార్లు అలాగే తమ చుట్టూ తిప్పించుకుంటాయి. ఇలాంటి నిర్లక్ష్యాన్ని అరికట్టేందుకు రిజర్వ్ బ్యాంకు కీలక నిర్ణయం తీసుకుంది. ప్రాపర్టీ లోన్స్ విషయంలో వినియోగదారులకు అనుకూలంగా ఆర్‌బిఐ పెద్ద నిర్ణయం తీసుకుంది. ఇప్పుడు బ్యాంకులు, ఎన్‌బిఎఫ్‌సిలు లేదా హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలు లోన్ చెల్లింపులు పూర్తయ్యాక ఆస్తి పత్రాలను సకాలంలో తిరిగి అందించకుంటే కస్టమర్లకు నష్టపరిహారం చెల్లించాలని రిజర్వ్ బ్యాంకు తెలిపింది. ఈ మేరకు కొత్త ఉత్తర్వులను బుధవారం జారీచేసింది. ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులతో పాటు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్స్, రూరల్ బ్యాంక్స్, సహకార బ్యాంకులకు కూడా ఆర్డర్స్ పంపింది. రుణ చెల్లింపులు పూర్తయ్యాక డాక్యుమెంట్లను ఫైనాన్స్ సంస్థలు, బ్యాంకులు తిరిగి అందించడంలో జాప్యం చేస్తున్నాయని ఎక్కువగా ఫిర్యాదులను అందుకోవడంతో రిజర్వ్ బ్యాంకు ఈ నిర్ణయం తీసుకుంది. ఆర్‌బిఐ కోడ్ ఆఫ్ ఫెయిర్ ప్రాక్టీస్ ప్రకారం కస్టమర్ ప్రాపర్టీ లోన్ వాయిదాలు పూర్తి చెల్లింపు తర్వాత వెంటనే ఆస్తిపత్రాలను పొందాలి. ఇకపై రుణ సంస్థలు లోన్ సెటిల్‌మెంట్ తర్వాత 30 రోజుల్లోపు కస్టమర్లకు ఒరిజినల్ డాక్యుమెంట్లను తిరిగి అందించాల్సి ఉంటుంది. కస్టమర్లు తమ సౌకర్యం ప్రకారం



బ్రాంచ్ నుంచి పత్రాలను పొందవచ్చు. లోన్ మంజూరు సమయంలో బ్యాంకులు ఇచ్చే లేఖలో డాక్యుమెంట్ పత్రాలను ఎప్పుడు తిరిగి అందిస్తారనే తేదీని, డాక్యుమెంట్లు కలెక్ట్ చేసుకోవాల్సిన స్థలాన్ని బ్యాంకులు ముందుగానే సూచించాలని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా స్పష్టం చేసింది. రుణ గ్రహీత మరణించినప్పుడు చట్టపరమైన వారసులకు వాటిని తిరిగి ఇచ్చే విధానాన్ని నిర్ణయించాలని తెలిపింది. అలాగే ప్రాపర్టీ లోన్ పూర్తిగా చెల్లించిన 30 రోజుల్లోపు అన్ని ఒరిజినల్ డాక్యుమెంట్లను 30 రోజుల్లోగా తిరిగి అందించడంలో బ్యాంకు, ఫైనాన్స్ సంస్థవిఫలమైతే కస్టమర్లకు లేటు చేసిన ప్రతిరోజుకూ రూ.5 వేలు పరిహారంగా చెల్లించాల్సిందేనని రిజర్వ్ బ్యాంకు తన తాజా ఉత్తర్వుల్లో వెల్లడించింది.

## రాబడులు దాటేస్తున్న లీగల్ ఫీజులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** ఆర్థిక మాంద్యం చుట్టుముడుతుందన్న సంకేతాలతో ప్రపంచ దేశాల వృద్ధి రేటు మందగించింది. ఈ సమయంలో మంచి జోరు మీదున్న ఇండియా పెట్టుబడులకు స్వర్గధామంగా మారింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న చర్యల వల్ల గత నాలుగేళ్లలో దేశానికి ఇన్వెస్ట్‌మెంట్స్ వెల్లువెత్తాయి. ఇదే సమయంలో వివిధ రకాల ఖర్చులు ఆయాకంపెనీలకు గుదిబండగా మారినట్లు నివేదికలు చెబుతున్నాయి. పెరుగుతున్న వ్యాజ్యాలు, విలీనాలు, ఎక్విజిషన్ వల్ల దేశంలోని పలు కంపెనీల వృత్తిపరమైన, లీగల్ ఖర్చులు భారీగా పెరిగినట్లు ఏస్ ఈక్విటీ డేటా వెల్లడించింది. 2023లో 73 వేల కోట్ల మార్కును దాటినట్లు తెలిపింది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది 23.4 శాతం పెరిగినట్లు పేర్కొంది. బిఎస్‌ఇ500 కంపెనీల మొత్తం లీగల్



ఖర్చులను పరిగణనలోకి తీసుకుంటే 2019 -2023 మధ్య 14.7 శాతం పెరిగినట్లు నివేదిక తెలిపింది. అదే కాలంలో రాబడిలోనూ 12.9 శాతం వృద్ధి నమోదైనట్లు పేర్కొంది. బిఎస్‌ఇ500 ఇండెక్స్‌లోని 29 కంపెనీల ప్రొఫెషనల్, లీగల్ రుసుములు రెట్టింపు అయినట్లు వెల్లడించింది. హిందుస్థాన్ ఏరోనాటిక్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఆదిత్య బిర్లా కేపిటల్ వంటి కంపెనీలు ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నట్లు చెప్పింది. ఇక దేశంలోని అతిపెద్ద కంపెనీలు రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ కూడా అత్యధికంగా ఖర్చు చేశాయి. 2023లో టిసిఎస్ 21,337 కోట్లను ఎక్స్‌టర్నల్ కన్సల్టెంట్ల ఫీజుల కోసం వెచ్చించింది. ఇదే సమయంలో రిలయన్స్ ప్రొఫెషనల్ ఫీజులు కూడా 80శాతం పెరిగి 2,916 కోట్లకు చేరుకున్నాయి. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఫైనాన్షియల్ సర్వీసెస్ రంగంలోని కంపెనీలు డేటా నిర్వహణ, గోప్యతా నిబంధనలు పాటించడంలో విఫలం కావడంతో ఆర్థికజరిమానాలు, వ్యాజ్యాల వల్ల చట్టపరమైన రుసుములు పెరిగే అవకాశం ఉంది. వీటికి తోడు రెగ్యులేటరీ ఫైలింగ్స్, బ్రోకరేజ్ సహా ఇతర ఖర్చులు అదనం. ఇవన్నీ కలిసి లీగల్ రుసుముల పెరుగుదలకు కారణం అని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు.

# అమెరికన్ ఆపిల్స్‌పై అదనపు టాక్స్ రద్దు..

**వాషింగ్టన్, సెప్టెంబరు 13:** జి20 శిఖరాగ్ర సమావేశానికి ముందు, భారత ప్రభుత్వం అమెరికన్ ఆపిల్స్ దిగుమతిపై అదనపు సుంకాన్ని తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై విమర్శలు వెల్లువెత్తడంతో వాణిజ్య మంత్రిత్వ శాఖ ఓ క్లారిటీ ఇచ్చింది. ఈ నిర్ణయం స్థానిక వ్యాపారుల వ్యాపారంపై ఎలాంటి ప్రభావం చూపదని మంత్రిత్వ శాఖ తెలిపింది. అమెరికా ఆపిల్స్ దిగుమతి తక్కువగా ఉన్నప్పటికీ 50శాతం బేస్ డ్యూటీని అలాగే ఉంచామని, అదనపు సుంకాన్ని మాత్రమే రద్దు చేశామని ప్రభుత్వం తన వివరణలో పేర్కొంది. వాణిజ్య మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి పీయూష్ కుమార్ మాట్లాడుతూ, ఏదైనా నిర్ణయం ప్రతికూల ప్రభావాన్ని చూపితే, స్థానిక ఆపిల్ పండించే రైతుల ప్రయోజనాలను పరిరక్షించడానికి ప్రభుత్వం వద్ద తగినంత విధానపరమైన బాధ్యత ఉందని చెప్పారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం దేశీయ ఆపిల్స్‌తో పాటు వాల్‌నట్‌లు, బాదం పప్పులను పండించే ఉత్పత్తిదారులపై ఎలాంటి ప్రభావం



చూపబోదని వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. మంత్రిత్వ శాఖ ప్రకారం, ప్రభుత్వం ఈ నిర్ణయం ఆపిల్స్, వాల్‌నట్‌లు, బాదం ప్రీమియం విభాగంలో పోటీని చూస్తుంది. ఇది దేశీయ వినియోగదారులకు మంచి ధరలకు మంచి నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తుంది. 2019లో అమెరికన్ ఇండియన్ స్టీల్, అల్యూమినియం ఉత్పత్తులపై సుంకాన్ని పెంచిన తర్వాత అమెరికన్ యాపిల్స్, వాల్‌నట్‌లపై 20శాతం, బాదంపై కిలోకు రూ.20 చొప్పున అదనపు సుంకం విధించాలని ప్రభుత్వం నిర్ణయించింది. భారతీయ స్టీల్ అల్యూమినియం ఉత్పత్తులకు అమెరికా మార్కెట్లోకి ప్రవేశం కల్పిస్తామని అమెరికా హామీ ఇవ్వడంతో ప్రభుత్వం ఈ సుంకాన్ని ఉపసంహరించుకుంది. ఎంఎఫ్‌ఎన్ సుంకం కింద, అమెరికన్ ఆపిల్స్, వాల్‌నట్‌లు, బాదం పప్పుల దిగుమతిపై విధించిన కిలోకు 50శాతం, 100 శాతం, 100 రూపాయలు సుంకంలో ఎటువంటి మార్పులేదని ప్రభుత్వం తెలిపింది. వాస్తవానికి అమెరికన్ ఆపిల్ దిగుమతులు 2018-19లో 1,27,908 టన్నుల నుంచి 2022-23 నాటికి 4,486 టన్నులకు తగ్గాయి. అమెరికన్ ఆపిల్స్‌పై అదనపు సుంకం విధించిన తర్వాత, ఇతర దేశాల ఆపిల్‌లు భారతీయ మార్కెట్‌లో దాని స్థానంలో నిలిచాయి. ప్రపంచ వాణిజ్య సంస్థలో భారత్, అమెరికా వివాదాల న్నింటినీ పరిష్కరించుకున్నాయని ప్రభుత్వం చెబుతోంది.

## వాణిజ్యం

# ఫ్రీడమ్ సిప్‌తో మరింత రాబడి

**ముంబై, సెప్టెంబరు 13:** ప్రస్తుతం దేశంలో చాలా మంది తమ డబ్బును స్టాక్ మార్కెట్లలో ప్రత్యక్షంగానో లేదా పరోక్షంగానో పెట్టుబడిగా పెట్టాలని చూస్తుంటారు. ఈ క్రమంలో మ్యూచువల్ ఫండ్స్ బాగా ప్రాచుర్యం పొందాయి. అలా సిప్ అనే పదం చాలా మందికి పరిచయమైంది. క్రమపద్ధతిలో కొంత మొత్తాన్ని క్రమం తప్పకుండా పెట్టుబడిగా పెట్టడాన్ని సిప్ అని పిలుస్తారు. ఇది ఆర్థిక క్రమశిక్షణను ప్రజలకు అలవాటు చేస్తుంది.

పైగా చిన్న మొత్తంలో దాచుకోవడాన్ని ప్రోత్సహిస్తుంటుంది. సాధారణంగా ఈ పద్ధతిలో క్రమం తప్పకుండా నిర్దిష్ట తేదీన ముందుగా ఎంపిక చేసిన మొత్తాన్ని ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేస్తుంటారు. అయితే ఈ మొత్తాన్ని ఎప్పుడు కావాలనుకుంటే అప్పుడు విత్‌డ్రా చేసుకునేందుకు కూడా వెసులుబాటు ఉంటుంది.

ఇది సాధారణ సిప్ విధానం. అయితే ఇప్పుడు మనం ఫ్రీడమ్ సిప్ గురించి తెలుసుకుందాం. ఫ్రీడమ్ సిప్ అనేది మీ సాధారణ సిప్ ముగిసిన తర్వాత అమల్లోకి వస్తుంది. ఇందులో సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్, సిస్టమాటిక్ విత్‌డ్రావల్ ప్లాన్ (ఎస్‌డబ్ల్యూపి) అని రెండు భాగాలుంటాయి. ఉదాహరణకు మీరు 8 సంవత్సరాల పాటు ప్రతినెలా రూ.10వేలు పెట్టుబడి పెట్టాలని ఎంచుకుంటే, ఆ తర్వాత మీ ఎస్‌డబ్ల్యూపి ప్లాన్‌ని ఎంచుకునే అవకాశం ఉంటుంది. మీరు దానిని చేయకపోతే డిఫాల్ట్ ఎస్‌డబ్ల్యూపి ఆప్షన్ ఎంపికచేయబడుతుంది.

# బ్లూ డార్ట్ ఇక 'భారత్ డార్ట్'

**ముంబై, సెప్టెంబరు 13:** ఇండియా పేరును భారత్‌గా మార్చాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోన్న విషయం విదితమే. అయితే కార్పొరేట్ కంపెనీలు కూడా దీనిని క్యాష్ చేసుకోవాలని ముందుగానే తమ సేవల పేర్లలో మార్పులను చేస్తూ ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ క్రమంలో లాజిస్టిక్స్ మేజర్ బ్లూ డార్ట్ బుధవారం దేశంలో తన ప్రీమియం సర్వీస్ డార్ట్ ప్లస్ పేరును భారత్ ప్లస్‌కి రీబ్రాండ్ చేసినట్లు ప్రకటించింది. ఇది కంపెనీ ప్రయాణంలో కీలక మైలురాయిగా కంపెనీ పేర్కొంది. ప్రజల విభిన్న అవసరాలను తీర్చేందుకు తమ నిబద్ధతను నొక్కి చెబుతుందని అన్నారు. రీసెర్చ్ తర్వాత పేరు మార్పు ఆలోచన పుట్టినట్లు కంపెనీ వెల్లడించింది.



బ్లూ డార్ట్ ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్ భారత్‌ను ప్రపంచానికి, ప్రపంచాన్ని భారత్‌కు అనుసంధానం చేయడం కొనసాగించినందును ఈ పరివర్తన ప్రయాణంలో చేరాలని అన్ని వాటాదారులను ఆహ్వానిస్తున్నదని ప్రకటన పేర్కొంది. దీంతో కంపెనీ స్టాక్‌మార్కెట్లో 2.32 శాతం పెరిగి రూ.6,769 వద్ద ట్రేడయింది. భారత్‌డార్ట్ అనేది టైమ్ సెన్సిటివ్ డెలివరీ సర్వీస్, ఇందులో వేగం, భద్రత, వాల్యూ యాడెడ్ సర్వీసులతో డిజిటల్ పేమెంట్స్ ఎంపికలను కలిగి ఉన్న సేవగా కంపెనీ తెలిపింది. కంపెనీ ఇండియాలో తన భారత్ డార్ట్ ఎక్స్‌ప్రెస్ లాజిస్టిక్స్‌ను పునర్నిర్వచించడానికి సిద్ధంగా ఉంది. ప్రస్తుతం కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 220 దేశాల్లో తన వ్యాపారాన్ని నిర్వహిస్తోంది. జూన్ 30, 2023తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ పన్ను తర్వాత 59.74 కోట్ల రూపాయల లాభాన్ని నమోదు చేసింది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబరు 13:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. వరుస లాభాల నుంచి మంగళవారం నిఫ్టీ స్వల్ప విరామం తీసుకున్న విషయం విదితమే. తిరిగి బుధవారం లాభాల పరంపరను అందుకుంది. ఉదయం తీవ్ర ఊగిసలాట మధ్య ప్రారంభమైన మార్కెట్లకు మధ్యాహ్నం తర్వాత కొనుగోళ్ల మద్దతు లభించింది. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడం, పారిశ్రామికోత్పత్తి పుంజుకోవడం వంటి సానుకూల పరిణామాలు మార్కెట్లకు కలిసొచ్చాయి. చివరికి సెన్సెక్స్ 245.86 పాయింట్లు పెరిగి 67,466.99 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 76.80 పాయింట్లు



పెరిగి 20,070 పాయింట్ల వద్ద స్థిరపడింది. భారతీఎయిర్‌టెల్, టైటాన్ కంపెనీ, ఇండస్ ఇండ్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఎస్‌బిఐ, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా మోటార్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఏసియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్‌అండ్‌టి, నెస్లే ఇండియా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఇన్ఫోసిస్, టిసిఎస్, టెక్ మహీంద్రా, మారుతి సుజుకి, హెచ్‌సిఎల్ టెక్, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ప్రముఖ లాజిస్టిక్స్ కంపెనీ గతి లిమిటెడ్ షేరు 6.55 శాతం పెరిగి రూ.170.40 వద్ద నిలిచింది. ఐఒఎల్ కెమికల్స్ అండ్ ఫార్మా షేర్లకు గత కొన్ని రోజులుగా డిమాండ్ పెరిగింది. దీంతో కంపెనీ షేరు 19.62 శాతం పెరిగి రూ.525 వద్ద నిలిచింది. ఏరోఫ్లెక్స్ ఇండస్ట్రీస్ ఏరోస్పేస్ రంగంలోకి ప్రవేశించబోతోందన్న వార్తలతో షేరు 5.15శాతం పెరిగి రూ.156.30 వద్ద నిలిచింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.